www.andhrajyothy.com

# ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

ఆదివారం | 2-2-2025 | పేజీలు: 16 + 28 పేజీల ఆదివారం అనుబంధం | వెల (Price) : Rs. 8.00 | సంపుటి (Volume) : 65 సంచిక (Issue) : 288 | శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరఋతువు, మాఘమాసం, శుక్లపక్షం; తిథి: చవితి ఉ. 9.15 తదుపరి పంచమి; నక్షత్రం: ఉత్తరాభాద్ర రా. 12.52 తదుపరి రేవతి; వర్జ్యం: ఉ. 11.28-12.57; దుర్ముహూర్తం: సా. 4.37-5.22; అమృతఘడియలు: రా.8.24-9.53; రాహుకాలం: సా.4.30-6.00; సూర్యోదయం: 6.50; సూర్యాస్తమయం: 6.07 | విజయవాడ సిటీ**

Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

# మోడీ సర్ ప్రైజ్

## వేతన జీవులకు పన్ను బొనాంజా

## రూ. 12.75 లక్షల వరకు ఐటీ లేదు

### కోటి మందికి ఊరట.. కేంద్రానికి తగ్గనున్న లక్ష కోట్ల ఆదాయం

### వృద్ధి రేటు పెంచడమే ధ్యేయంగా వ్యూహం

కోటి మంది గిగ్ వర్కర్లకు సామాజిక బీమా

కిసాన్ కార్డు రుణాలు రూ. 5 లక్షలకు పెంపు

ధన ధాన్య మిషన్ సహా ఆరు కొత్త పథకాలు

ఢిల్లీ, బిహార్ ఎన్నికలు లక్ష్యంగా పలు నిర్ణయాలు

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు 2 కోట్ల రుణం

బీమా రంగంలో ఎఫ్‌డీఐలు 100%కు పెంపు

ఐదేళ్లలో కొత్తగా 75 వేల మెడికల్ సీట్లు

క్యాన్సర్ చికిత్సకు ప్రతి జిల్లాలో ఓ డే కేర్

10 లక్షల దాకా విద్యా రుణాలపై నో టీసీఎస్

ప్రభుత్వ స్కూళ్లకు అటల్ ల్యాబ్స్, బ్రాడ్ బ్యాండ్

వృద్ధులకు వడ్డీలు, అద్దెలపై టీడీఎస్ ఊరట

రాష్ట్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు

లక్షన్నర కోట్ల వడ్డీ రహిత రుణాలు

లోక్‌సభలో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి

ఏటా బడ్జెట్‌కు ముందు వేతన జీవుల ఎదురుచూపులు! కనీసం ఈసారైనా ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితి పెంచుతారా అని! అయినా.. బడ్జెట్లో వారికి నిరాశ తప్పేది కాదు! ఈసారి కూడా బడ్జెట్‌కు ముందు రకరకాల ఊహాగానాలు! ఆదాయ పన్ను పరిమితిని రూ.10 లక్షల వరకూ పెంచవచ్చంటూ అంచనాలు! అయినా.. ఎక్కడో అనుమానం.. ఈసారి కూడా ఊరట ఉండదేమోనని! కానీ, బడ్జెట్లో ఊరట ఇవ్వడం కాదు.. ఎవరూ ఊహించని విధంగా భారీ బొనాంజానే ప్రకటించారు! కొత్త పన్ను విధానంలో ఏకంగా రూ.12.75 లక్షల వరకూ ఆదాయంపై పన్ను మినహాయించారు! ఈ పరిమితికి మించి ఒక్క రూపాయి పెరిగినా మళ్లీ శ్లాబుల పరిధిలోకి వెళ్లక తప్పదు! కానీ, ఈసారి శ్లాబుల్లోనూ ఉపశమనం కల్పించారు! వెరసి, వరుసగా ఎనిమిదోసారి కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వేతన జీవులపై వరాల వర్షం కురిపించారు! దాదాపు కోటి మందికి లబ్ధి చేకూర్చారు! వ్యవసాయానికి మరింత సాయం చేశారు! యువత ఉపాధికి హామీ ఇచ్చారు! ఎంఎస్ఎంఈలకు చేయూత అందించారు! విద్య, వైద్య రంగాలపై ఫోకస్ పెంచారు! ఎప్పట్లాగే, మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేశారు! అభివృద్ధి రాగంలో సంక్షేమ

మిగతా 11వ పేజీలో...

**తగ్గేవి..**

ఎలక్ట్రిక్ వాహనాలు, మొబైల్ ఫోన్లు, 36 రకాల క్యాన్సర్ ఔషధాలు, లెదర్ చెప్పులు, బూట్లు, బెల్టులు, జాకెట్స్, లిథియం అయాన్ బ్యాటరీలు, లెడ్, జింక్, విదేశాల నుంచి దిగుమతి చేసుకునే కార్లు, బైక్‌లు, ఎలక్ట్రానిక్ బొమ్మలు, బంగారు, వెండి నగలు.

**పెరిగేవి..**

స్మార్ట్ మీటర్లు, సోలార్ సెల్స్, విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న పాదరక్షలు, పడవలు, కొన్ని రకాల వస్త్రాలు, పీవీసీ ఫ్లెక్స్ ఫిల్మ్స్, పీవీసీ ఫ్లెక్స్ షీట్స్, పీవీసీ ఫ్లెక్స్ బ్యానర్.

బడ్జెట్ కథనాలు 6, 11, 12, 13, 14, 15, 16 పేజీల్లో..

**● జేబులు నింపే బడ్జెట్..**

ఇది ప్రజల జేబులు నింపే బడ్జెట్. పన్ను మినహాయింపులతో మధ్య తరగతికి, ఉద్యోగులకు పెద్ద ఎత్తున ప్రయోజనం చేకూరుతుంది. పొదుపు, పెట్టుబడులు పెరుగుతాయి. వినియోగం, వృద్ధి సాధ్యమవుతాయి. ఈ బడ్జెట్ ద్వారా వికసిత్ భారత్ వైపు దృఢంగా అడుగులు పడినట్లే.

- నరేంద్ర మోదీ

**● మధ్య తరగతికి ఊరట**

ఈ బడ్జెట్ దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అయిన మధ్యతరగతి ప్రజలకు పన్ను ఉపశమనం కలిగిస్తుంది. బడ్జెట్లో మహిళలు, పేదలు, యువత, రైతుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చారు. రాబోయే ఐదేళ్లలో వృద్ధికి ఆరు కీలక రంగాలను గుర్తించి బడ్జెట్ రూపొందించారు.

- సీఎం చంద్రబాబు

**మొత్తం బడ్జెట్ (రూ. కోట్లలో)**

**50,65,345**

**కొత్త విధానంలో ఆదాయ పన్ను**

| | |
|---|---|
| రూ.4 లక్షల వరకు | పన్ను లేదు |
| రూ.4-8 లక్షలు | 5 శాతం |
| రూ.8-12 లక్షలు | 10 శాతం |
| రూ.12-16 లక్షలు | 15 శాతం |
| రూ.16-20 లక్షలు | 20 శాతం |
| రూ.20-24 లక్షలు | 25 శాతం |
| రూ.24 లక్షల పైన.. | 30 శాతం |

రూ.12.75 లక్షల ఆదాయం వరకు పన్ను ఉండదు. అంతకు మించి ఒక్క రూపాయి దాటినా పై స్లాబులు వర్తిస్తాయి.

## పాతదా? కొత్తదా?!

రూ.14 లక్షల ఆదాయం, 4 లక్షల పాదుపు రాయితీలు ఉండే పక్షంలో ఐటీ లెక్కింపు ఇలా..

**కొత్త విధానం..**

| | |
|---|---|
| స్థూల ఆదాయం | 14 లక్షలు |
| డిడక్షన్స్ | 0 |
| రూ. 75 వేల స్టాండర్డ్ డిడక్షన్ పోగా.. | 13.25 లక్షలు |
| దీనిపై ఐటీ | 78,750 |
| ఆరోగ్య, విద్యాసెస్సు | 3,150 |
| మొత్తం పన్ను (పైన పేర్కొన్న శ్లాబుల ప్రకారం..) | రూ.81,900 |

**పాత విధానం..**

| | |
|---|---|
| స్థూల ఆదాయం | 14 లక్షలు |
| 80 సీ, డీ తరహా రాయితీలు | 4 లక్షలు |
| రూ. 50 వేల స్టాండర్డ్ డిడక్షన్ పోగా.. | 9.5 లక్షలు |
| దీనిపై ఐటీ | 1,02,500 |
| ఆరోగ్య, విద్యాసెస్సు | 4,100 |
| మొత్తం పన్ను (2.5-5 లక్షలు 5%, 5-10 లక్షలు 20%, ఆపై 30%) | రూ.1,06,600 |

ఐటీ చెల్లింపునకు ఏది మేలు?

బడ్జెట్ రాయితీలతో కొత్త పన్ను విధానం వైపు పలువురి మొగ్గు!

ఇప్పటికే 70 శాతం పైగా కొత్త విధానంలోనే..

భారీ సేవింగ్స్ ఉంటే మాత్రం పాత విధానం మెరుగు

## ఉచితాల ఊబిలో 'రుణ భారతం'!

అధికారంలోకి రావడం కోసం ప్రజల నెత్తిన అప్పుల భారం మోపే హక్కు రాజకీయ పార్టీలకు ఎవరిచ్చారు? రాష్ట్రాలలో అధికారంలోకి వచ్చేందుకు ప్రాంతీయ పార్టీ లతోపాటు జాతీయ పార్టీలు కూడా ఉచితాల విష యంలో బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నాయి.

రాష్ట్రాలు అప్పుల పాలై బలహీనపడితే కేంద్రం కూడా బలహీనమవుతుంది. ఇటు రాష్ట్రాలు, అటు కేంద్రం అప్పులు చేసుకుంటూ పోతే ఆ అప్పు ఎవరు తీర్చాలి? ఏదో ఒకరోజు దేశం దివాలా తీయదన్న గ్యారంటీ ఉందా?

తెలంగాణ రాష్ట్రం ఇప్పటికే అప్పులపాలైంది. తెలంగా ణలో ఆదాయం తెచ్చిపెట్టడానికి హైదరాబాద్ అయినా ఉంది. ఆంధ్రప్రదేశ్‌కు అది కూడా లేదు. బటన్లు నొక్కడం మాత్రమే ముఖ్యమంత్రి చేయవల సిన పని అని భావించిన మాజీ ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి అందిన కాడికి అప్పులు చేసి సంక్షేమం పేరిట డబ్బు పంచిపెట్టారు.

అప్పుల మీద అప్పులు చేసి బటన్లు నొక్కిన జగన్ రెడ్డి దారుణంగా ఓడిపోవడం రాజ కీయ పార్టీలకు గుణపాఠం కాదా?

కొత్త పలుకు -ఆర్కే విశ్లేషణ 4లో

## రాష్ట్రానికి కేంద్రం దన్ను

రాజధానికి ఈ ఏడాదే 15 వేల కోట్లు.. రానున్న కాలంలో మరింతగా సాయం

విశాఖ ఉక్కుకు 3,295 కోట్లు.. 11,921 కోట్ల ప్యాకేజీలో భాగంగా నిధులు

పోలవరానికి 5,936 కోట్లు.. ప్రాజెక్టు తొలి దశ అంచనా 30,436 కోట్లు

పన్నుల్లో రాష్ట్రానికి వచ్చే వాటా రూ.57,566 కోట్లు

విభజన హామీల అమలుపై మాట నిలబెట్టుకున్న కేంద్రం

16

## త్వరలో తల్లికి వందనం

అన్నదాత సుఖీభవకూ నిధులు

చెప్పినదాని కంటే ఎక్కువే చేస్తాం

బనకచర్లతో ప్రతి ఎకరాకూ నీళ్లు

రతనాల రాయలసీమ చేసి చూపిస్తా

వాట్సాప్ పాలన ఆలోచన లోకేశ్‌దే: సీఎం

16

అన్నమయ్య జిల్లా సంబేపల్లెలో వృద్ధురాలు కొప్పుల మంగమ్మకు పెన్షన్ అందజేస్తున్న సీఎం చంద్రబాబు, మంత్రి రాంప్రసాద్‌రెడ్డి




# ఖేలో ఇండియాకు సింహభాగం

బడ్జెట్‌లో క్రీడాశాఖకు రూ. 3,700 కోట్లు

గత ఏడాది కంటే రూ. 350 కోట్లు అధికం

**న్యూఢిల్లీ:** ఈసారి బడ్జెట్‌లో.. కేంద్రం తమ ప్రతిష్ఠాత్మక కార్యక్రమం 'ఖేలో ఇండియా'కు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చింది. తద్వారా అట్టడుగు స్థాయిలో క్రీడాకారులను తీర్చిదిద్దే కార్యక్రమానికి పెద్ద పీట వేసింది. శనివారంప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్‌లో క్రీడలు, యువజన సర్వీసుల శాఖకు మొత్తం రూ. 3,794.30 కోట్లు కేటాయించారు. గత ఏడాది కంటే ఇది రూ. 351.98 కోట్లు ఎక్కువ. ఈసారి ఖేలో ఇండియాకు ఏకంగా రూ. వేయి కోట్లు ఇచ్చారు. 2024-25లో కేటాయించిన రూ. 800 కోట్ల గ్రాంట్ కంటే ఈదఫా ఖేలో ఇండియాకు రూ. 200 కోట్లు అదనంగా ప్రతిపాదించారు. 'ఈసారి బడ్జెట్ కేటాయింపులతో దేశ క్రీడా రంగ మౌలిక సదుపాయాలు మరింత మెరుగవుతాయి. ఖేలో ఇండియాకు ఊతం లభిస్తుంది. యువత కేంద్రీకృత అభివృద్ధి కార్యక్రమాలు విస్తృతమవుతాయి. ఇవన్నీ తదుపరి తరం క్రీడాకారులను తీర్చిదిద్దుతాయి' అని కేంద్ర క్రీడల మంత్రి మన్‌సుఖ్ మాండవ్య అభిప్రాయపడ్డారు. ఈ ఏడాది ఒలింపిక్స్, కామన్వెల్త్, ఆసియా క్రీడల వంటి భారీ టోర్నమెంట్లు లేకున్నా..క్రీడా శాఖకు గణనీయంగా బడ్జెట్ కేటాయించడం విశేషంగానే చెప్పాలి. ఈసారి బడ్జెట్‌లో జాతీయ క్రీడా సమాఖ్యలకు రూ. 400 కోట్లు ఇవ్వనున్నారు. నిరుటి రూ. 340 కోట్లతో పోలిస్తే..కొద్దిగా ఎక్కువగానే కేటాయించారు. జాతీయ క్రీడా ప్రాధికార సంస్థ (శాయ్)కి కూడా కేటాయింపులు ఒకింత పెరిగాయి. నిరుడు రూ. 815 కోట్లు ఇవ్వగా ఈసారి రూ. 830 కోట్లకు పెంచారు. జాతీయ డోపింగ్ పరీక్షల ల్యాబ్‌కు రూ. 23 కోట్లు (2024-25లో రూ.18.70 కోట్లు), జాతీయ డోపింగ్ నిరోధక సంస్థకు రూ. 24.30 కోట్లు (రూ.20.30 కోట్లు), జాతీయ క్రీడాభివృద్ధి నిధికి రూ. 18 కోట్లు (రూ.18 కోట్లు) కేటాయించారు. అయితే క్రీడాకారుల ప్రోత్సాహకాలకు ఇచ్చే గ్రాంటును మాత్రం రూ. 42.65 కోట్లనుంచి రూ. 37 కోట్లకు తగ్గించారు. జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) బడ్జెట్‌ను రూ. 200 కోట్లకు పెంచించి రూ. 450 కోట్లు చేశారు.

# ముంబైలోనూ మురిపించాలని..

ఇంగ్లండ్‌తో భారత్ ఆఖరి టీ20 నేడు

రాత్రి 7 నుంచి స్టార్ స్పోర్ట్స్‌లో

**ముంబై:** ఐదు టీ20ల సిరీస్‌ను టీమిండియా ఇప్పటికే 3-1తో దక్కించుకుంది. ఈ నేపథ్యంలో ఆదివారం ఇంగ్లండ్‌తో నామమాత్రమైన ఆఖరి మ్యాచ్ కోసం బరిలోకి దిగబోతోంది. అయితే భారత బౌలర్లు విశేషంగా రాణిస్తున్నా.. బ్యాటింగ్ విభాగం మాత్రం పూర్తిస్థాయిలో ఆకట్టుకోలేకపోతోంది. ముఖ్యంగా కెప్టెన్ సూర్యకుమార్, ఓపెనర్ సంజూ శాంసన్ పేలవ ఫామ్‌తో నిరాశపరుస్తున్నారు. సొంతగడ్డపై భారత కెప్టెన్‌గా సూర్యకిది తొలి మ్యాచ్. గత ఏడు ఇన్నింగ్స్‌లో ఒక్క అర్ధసెంచరీ కూడా సాధించలేని అతను.. ఈ సిరీస్‌లో చేసింది 26 పరుగులే. కానీ వాంఖడే గ్రౌండ్‌లో ఆడిన టీ20ల్లో సూర్య 1493 పరుగులు సాధించడం విశేషం. అదే జోరును ఈ మ్యాచ్‌లో పునరావృతం చేసి ఫామ్‌ను అందుకోవాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. శాంసన్.. పేసర్లు ఉడ్, ఆర్చర్ బంతులను ఆడలేకపోతున్నాడు. షార్ట్‌పిచ్ బంతులకు అవుటవడం పరిపాటిగా మారింది. అతడికి ఈ మ్యాచ్ చక్కటి అవకాశం. బౌలింగ్‌లో షమిని తుదిజట్టులోకి తీసుకునే చాన్సుంది.

**విజయంతో ముగించేందుకు..:** నాలుగో టీ20లో గెలిచేందుకు పలు అవకాశాలు వచ్చినా ఇంగ్లండ్ సద్వినియోగం చేసుకోలేకపోయింది. భారత్‌ను బౌలర్లు ఆరంభంలో కట్టడి చేసినా డెత్ ఓవర్లలో చేతులెత్తేయడం కొంప ముంచింది. ఛేదనలో ఓపెనర్లు తుఫాన్ ఇన్నింగ్స్‌తో పునాది వేసినా మధ్య ఓవర్లలో తడబడ్డారు. ఏదేమైనా బట్లర్ సేన ముంబైలో నెగ్గి సిరీస్‌ను ముగించాలనే కసితో ఉంది.

అవార్డులతో సచిన్, అశ్విన్, బుమ్రా, మంధాన తదితరులు

# వైభవంగా అవార్డుల వేడుక

'సీకే నాయుడు' పురస్కారం అందుకున్న సచిన్

## తనయ్, రికీలకు బీసీసీఐ అవార్డులు

**ముంబై:** ప్రతిష్ఠాత్మక బీసీసీఐ నమన్ అవార్డుల ప్రదానోత్సవం శనివారం వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా బ్యాటింగ్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కల్నల్ సీకే నాయుడు జీవిత సాఫల్య పురస్కారాన్ని అందుకున్నాడు. ఐసీసీ ఛైర్మన్ జైషా ఈ అవార్డును అందించాడు. అలాగే ఉత్తమ అంతర్జాతీయ క్రికెటర్‌గా పాలీ ఉమ్రిగర్ అవార్డును బుమ్రా తీసుకున్నాడు. బీసీసీఐ స్పెషల్ అవార్డును అశ్విన్‌కు అందించగా, అంతర్జాతీయ ఉత్తమ మహిళా ప్లేయర్‌గా స్మృతి మంధాన నిలిచింది. ఇక దేశవాళీకి సంబంధించి ఇద్దరు తెలుగు క్రికెటర్లు కూడా అవార్డులు అందుకున్న వారిలో ఉన్నారు. రంజీ ఎలీట్ గ్రూప్‌లో ఎక్కువ వికెట్లు తీసిన హైదరాబాద్ బౌలర్ తనయ్ త్యాగరాజన్, ఎక్కువ పరుగులు చేసిన ఆంధ్ర బ్యాటర్ రికీ భుయ్‌లకు మాధవ్‌రావ్ సింధియా అవార్డులు దక్కాయి.

సచిన్‌తో చాముండేశ్వర్‌నాథ్

# యువ భారత్‌ను ఆపతరమా?

దక్షిణాఫ్రికాతో ఫైనల్ నేడు

అండర్-19 మహిళల టీ20 వరల్డ్ కప్

మ. 12 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో

**కౌలాలంపూర్:** ప్రత్యర్థులపై పూర్తిగా ఆధిపత్యం చెలాయించింది. ఒక్క మ్యాచ్‌లోనూ ఓటమి లేకుండా ఫైనల్‌కు దూసుకొచ్చింది. ఇక..ఈ పోరు గెలిస్తే రెండోసారి విశ్వవిజేతగా నిలుస్తుంది. ఇదీ అండర్-19 మహిళల టీ20 ప్రపంచ కప్‌లో డిఫెండింగ్ చాంపియన్ భారత్ ఆటతీరు. అజేయంగా టైటిల్ పోరుకు దూసుకొచ్చిన నిక్కీ ప్రసాద్ సారథ్యంలోని భారత అమ్మాయిలు ఆదివారం సౌతాఫ్రికాతో అమీతుమీ తేల్చుకోనున్నారు. టోర్నమెంట్‌లో ఇప్పటి వరకు భారత్ ప్రదర్శన చూస్తే..టైటిల్ పోరులో మనోళ్లనే తిరుగులేని ఫేవరెట్‌గా అంచనా వేస్తున్నారు. ఫైనల్ వరకు ఆడిన ఆరు మ్యాచ్‌ల్లో అన్ని విభాగాల్లో భారత్ దుమ్ము రేపింది. వెస్టిండీస్‌పై 9 వికెట్లతో, మలేసియాపై 10 వికెట్లతో, శ్రీలంకపై 60 పరుగులతో, బంగ్లాదేశ్‌పై 8 వికెట్లతో, స్కాట్లాండ్‌పై 150 రన్స్‌తో, సెమీస్‌లో ఇంగ్లండ్‌పై 9 వికెట్లతో విజయం సాధించడం మన అమ్మాయిలు ఏస్థాయిలో చెలరేగారో అర్థమవుతుంది. తెలుగమ్మాయి గొంగడి త్రిష బ్యాటింగ్‌లో అదరగొడుతోంది. ఆరు ఇన్నింగ్స్‌లో 66.25 సగటుతో 265 పరుగులు చేసింది. తద్వారా టోర్నీలో టాప్ స్కోరర్‌గా నిలిచింది. త్రిష ఓపెనింగ్ భాగస్వామి, కీపర్ కమిలిని ఆరు ఇన్నింగ్స్‌లో 45 సగటుతో 135 రన్స్ చేసింది. టోర్నీలో ఓవరాల్‌గా అత్యధిక పరుగులు చేసిన మూడో బ్యాటర్‌గా కొనసాగుతోంది. ఫైనల్లోనూ వారిద్దరి జోరు కొనసాగితే మనోళ్లకు తిరుగుండబోదు. బౌలింగ్ విభాగంలో.. ముఖ్యంగా స్పిన్ ద్వయం వైష్ణవి, ఆయుషి ప్రత్యర్థులకు సింహస్వప్నంగా నిలిచారు. వైష్ణవి 15, ఆయుషి 12 వికెట్లతో టోర్నీలో టాప్-2 బౌలర్లుగా నిలిచారు. టైటిల్ ఫైట్‌లోనూ వీరిద్దరూ కీలకం కానున్నారు. మరోవైపు సౌతాఫ్రికా కూడా ఒక్క పరాజయమూ లేకుండా ఫైనల్లో అడుగుపెట్టింది. ఇదే జోరును ఫైనల్లోనూ కొనసాగించాలని తలుస్తోంది.

# పల్లవికి పసిడి

జాతీయ క్రీడల్లో ఆంధ్రకు రెండో పతకం

**హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి):** జాతీయ క్రీడల్లో ఆంధ్రప్రదేశ్‌కు రెండో స్వర్ణ పతకం లభించింది. డెహ్రాడూన్‌లో శనివారం జరిగిన వెయిట్ లిఫ్టింగ్ సీనియర్ మహిళల 71 కిలోల విభాగంలో విజయనగరం లిఫ్టర్ పల్లవి అగ్రస్థానాన్ని దక్కించుకుంది. స్నాచ్‌లో 94 కిలోలు, క్లీన్ అండ్ జెర్క్‌లో 118 కిలోలతో కలిపి మొత్తంగా 212 కిలోల బరువెత్తి పసిడి పతకం సొంతం చేసుకుంది. హర్జిందర్ కౌర్ (పంజాబ్- 205 కి.) రజతం, లేఖ (తమిళనాడు- 195 కి.) కాంస్య పతకాలు సాధించారు.

# కోహ్లీ మళ్లీ బ్యాటింగ్‌కు రాకుండానే..!

రైల్వేస్‌పై ఢిల్లీ ఇన్నింగ్స్ విజయం

**న్యూఢిల్లీ:** అభిమానులు ఎంతో ఆశగా ఎదురుచూసినా.. కోహ్లీ మరోసారి బ్యాటింగ్‌కు రాకుండానే మ్యాచ్ ముగిసింది. ఆఫ్ స్పిన్నర్ శివమ్ శర్మ (5/33) తిప్పేయడంతో.. రంజీ గ్రూప్-డిలో తమ ఆఖరి లీగ్ మ్యాచ్‌లో ఢిల్లీ ఇన్నింగ్స్ 19 పరుగుల తేడాతో రైల్వేస్‌ను చిత్తు చేసింది. బోనస్ పాయింట్‌తో విజయం సాధించినా నాకౌట్‌కు చేరుకోలేక పోయింది. ఆటకు మూడో రోజైన శనివారం ఓవర్‌నైట్ స్కోరు 334/7తో తొలి ఇన్నింగ్స్‌ను కొనసాగించిన ఢిల్లీ 374 రన్స్‌కు ఆలౌటైంది. రైల్వేస్ తొలి ఇన్నింగ్స్ స్కోరు 241 పరుగులకు 133 రన్స్ ఆధిక్యం సాధించింది. అనంతరం రెండో ఇన్నింగ్స్‌లో రైల్వేస్ 114 పరుగులకే కుప్పకూలింది. ఇదే గ్రూప్‌లో అసోంపై నెగ్గి సౌరాష్ట్ర క్వార్టర్స్‌కు చేరుకొంది. గ్రూప్-ఎలో మేఘాలయపై గెలుపుతో ముంబై నాకౌట్ చేరింది.

# ఆంధ్ర గెలుపు

**విజయనగరం:** త్రిపురాన విజయ్, రికీ భుయ్ మెరవడంతో.. రంజీ ట్రోఫీని ఆంధ్ర విజయంతో ముగించింది. గ్రూప్-బిలో తమ ఆఖరి లీగ్ మ్యాచ్‌లో ఆంధ్ర 6 వికెట్ల తేడాతో రాజస్థాన్‌ను ఓడించింది. ఆటకు మూడో రోజైన శనివారం ఓవర్‌నైట్ స్కోరు 95/7తో రెండో ఇన్నింగ్స్‌ను కొనసాగించిన రాజస్థాన్ 114 పరుగులకు ఆలౌటైంది. ప్రత్యర్థి ముందు 153 రన్స్ లక్ష్యాన్ని ఉంచింది. విజయ్ 5, పృథ్వీ రాజ్ 4 వికెట్లు పడగొట్టాడు. ఛేదనలో ఆంధ్ర రెండో ఇన్నింగ్స్‌లో 157/4 స్కోరు చేసి గెలిచింది. రికీ భుయ్ (62), కెఎస్ భరత్ (43) ధాటిగా ఆడారు. ఖలీల్ అహ్మద్ 2 వికెట్లు పడగొట్టాడు. తొలి ఇన్నింగ్స్‌లో ఆంధ్ర 258, రాజస్థాన్ 220 పరుగులు చేశాయి. ముందుగానే నాకౌట్ రేస్ నుంచి అవుటైన ఆంధ్ర ఆడిన 7 మ్యాచ్‌ల్లో ఒక్క మ్యాచ్ మాత్రమే నెగ్గింది. మొత్తం 13 పాయింట్లతో ఆరో స్థానంలో నిలిచింది. ఇదే గ్రూప్‌లో మరో మ్యాచ్‌లో హిమాచల్‌పై 9 వికెట్ల తేడాతో గెలిచిన గుజరాత్, టేబుల్ టాపర్‌గా విదర్భ క్వార్టర్స్ చేరుకొన్నాయి.

రామ్‌కుమార్

# తొలిరోజు మనదే

**టోగోతో డేవిస్ కప్ పోరులో భారత్‌కు 2-0 ఆధిక్యం**

**న్యూఢిల్లీ:** డేవిస్‌కప్ వరల్డ్‌కప్ గ్రూప్-1 ప్లేఆఫ్స్‌ను భారత్ ఘనంగా ఆరంభించింది. టోగో జట్టుతో పోరులో భాగంగా తొలి రోజైన శనివారం జరిగిన రెండు సింగిల్స్ మ్యాచ్‌లు నెగ్గి 2-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. మొదటి సింగిల్స్‌లో ముకుంద్ 6-2, 6-1తో లియోవాను, రెండో సింగిల్స్‌లో రామ్‌కుమార్ 6-0, 6-2తో థామస్‌ను ఓడించారు. ఆదివారం డబుల్స్‌తోపాటు రివర్స్ సింగిల్స్ మ్యాచ్‌లు జరగనున్నాయి.

# లంకకు ఇన్నింగ్స్ పరాజయం

**గాలె:** శ్రీలంకతో తొలి టెస్టులో ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ 242 పరుగుల తేడాతో గెలిచింది. లంక టెస్టు చరిత్రలో ఇదే అతిపెద్ద ఓటమి కావడం గమనార్హం. నాలుగో రోజైన శనివారం 136/5 ఓవర్‌నైట్ స్కోరుతో తొలి ఇన్నింగ్స్ ఆరంభించిన లంక 165 రన్స్‌కే కుప్పకూలింది. చాందిమల్ (72) రాణించాడు. స్పిన్నర్ కునేమన్ 5 వికెట్లతో దెబ్బతీశాడు. 489 పరుగుల లోటుతో ఫాలోఆన్‌కు దిగిన లంక 247 రన్స్‌కే పరిమితమైంది. ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 654/6 స్కోరు వద్ద డిక్లేర్ చేసింది.

# క్రికెట్‌కు సాహా వీడ్కోలు

**కోల్‌కతా:** భారత వికెట్ కీపర్-బ్యాటర్ వృద్ధిమాన్ సాహా (40) కెరీర్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. రంజీల్లో బెంగాల్ తరఫున చివరి మ్యాచ్ ఆడిన సాహా.. అన్ని ఫార్మాట్లకు గుడ్‌బై చెబుతున్నట్టు శనివారం ఎక్స్‌లో ప్రకటించాడు. 2010 ఫిబ్రవరిలో సౌతాఫ్రికాతో టెస్టుతో అంతర్జాతీయ కెరీర్ మొదలుపెట్టిన సాహా.. భారత్ తరఫున 40 టెస్టులు, 9 వన్డేలు ఆడాడు. టెస్టుల్లో 3 శతకాలు సహా 1353 రన్స్ చేశాడు. దేశవాళీ క్రికెట్‌లో బెంగాల్, త్రిపుర తరఫున ఆడాడు. ధోనీ రిటైర్మెంట్ తర్వాత రెగ్యులర్ కీపర్‌గా సాహాకు అవకాశాలు వచ్చాయి. అయితే, పంత్ సీన్‌లోకి రావడంతో అతడి కథ ముగిసింది.

# ఆడబిడ్డలపై అభాండాలేస్తే జైలుకే!

**సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తే కఠిన చర్యలు: అనిత**

అమరావతి, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): 'ఆడబిడ్డలపై అభాండాలేసి వీధినపెడితే కచ్చితంగా జైల్లో పెడతాం. ఆడపిల్లలనే కనికరం లేకుండా వైసీపీ నీచంగా ప్రవర్తిస్తోంది. ప్రభుత్వంపై బురద జల్లాలనే లక్ష్యంతో ఏ ఘటన జరిగినా రాజకీయం చేస్తోంది' అని హోం మంత్రి వంగలపూడి అనిత విమర్శించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఆమె మీడియాతో మాట్లాడారు. శుక్రవారం శ్రీకాకుళంలో డిగ్రీ చదివే యువతిపై ఓ వ్యక్తి భౌతికదాడి చేస్తే, ఆ యువతి స్నేహ తప్పి పడిపోయిందని, దీనిపై వైసీపీ మీడియా, మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాసు, వైసీపీ నాయకులు లైంగిక దాడి అంటూ నీచ ప్రచారానికి తెరలేపారన్నారు. అమ్మాయిపై దాడి మాత్రమే జరిగిందని విచారణలో నిర్ధారణ అయిందని, తప్పుడు సమాచారం ఇచ్చిన ప్రభుత్వ హాస్టల్ వార్డెన్‌ను కూడా సస్పెండ్ చేసినట్లు తెలిపారు. యువతి తల్లితండ్రులు కూడా అత్యాచారం జరగలేదని, భౌతికదాడి మాత్రమే జరిగిందని ఫిర్యాదు ఇచ్చినా, కావాలనే వైసీపీ నేతలు నీచ రాజకీయం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ ఘటనలో నిందితుడిని 24 గంటల్లో అరెస్టు చేశామన్నారు. గతంలో పుంగనూరులో ఓ మైనర్ బాలిక హత్య ఘటనను రేప్‌గా చిత్రీకరించడానికి ప్రయత్నించారని గుర్తు చేశారు. వైసీపీ ఫేక్ ప్రచారం, ట్వీట్‌లతో కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని మండిపడ్డారు. ఎక్కడైనా అత్యాచార ఘటనలు జరిగితే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. గత ఐదేళ్ల వైసీపీ హయాంలో కంత్రీ పనులు చేసి న్యూడ్ వీడియో కాల్స్ చేసినోళ్లు మంత్రులు, ఎంపీలుగా చలామణి అయ్యారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడు నెలల్లో 10 శాతం నేరాలు తగ్గాయన్నారు. దిశ యాప్ పనిచేస్తే.. దిశ చట్టం నిజంగా ఉంటే గత ప్రభుత్వంలో ఆడబిడ్డలపై అన్ని అత్యాచారాలు ఎలా జరిగాయని ప్రశ్నించారు. సామాజిక మాధ్యమాలను బాధ్యతగా వాడకుంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోనే.. ఓ చిన్నారిపై అత్యాచారం జరిగితే పోక్సో కేసు పెట్టి 20 ఏళ్ల జైలుశిక్ష వేయించిన ప్రభుత్వం తమదని హోంమంత్రి అనిత చెప్పారు.

# 'ఏ++' రేటింగ్ కోసం... న్యాక్ బృందానికి లంచాలు

**కేఎల్‌యూ ప్రతినిధులపై సీబీఐ కేసు**

**వర్సిటీ ప్రతినిధులు, న్యాక్ సభ్యులు అరెస్టు**

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): గుంటూరు జిల్లా తాడేపల్లి వడ్డేశ్వరంలో ఉన్న కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషన్ ఫౌండేషన్(కెఎల్ఈఎఫ్) 'ఏ++' రేటింగ్ కోసం న్యాక్ పరిశీలన బృందానికి భారీగా ముడుపులు ఇచ్చినట్లు సీబీఐ కేసు నమోదు చేసింది. న్యాక్ బృందంలోని అధికారులు, కేఎల్ ఆఫీసు బేరర్లు సహా మొత్తం 10 మందిని అరెస్టు చేసింది. తొలుత ఈ వ్యవహారంపై కేసు నమోదు చేసిన సీబీఐ తర్వాత రంగంలోకి దిగి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టింది. 'న్యాక్ బృందానికి బంగారు నాణేలు, నగదు, మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు ముడుపులుగా ఇచ్చినట్లు గుర్తించింది. ఈ కేసుకు సంబంధించి దేశవ్యాప్తంగా చెన్నై, బెంగళూరు, విజయవాడ, సంబల్‌పూర్, భోపాల్, బిలాస్‌పూర్, గౌతం బుద్ధనగర్, ఢిల్లీ సహా దేశవ్యాప్తంగా 20 చోట్ల సోదాలు జరిపినట్లు సీబీఐ వెల్లడించింది. ఈ సోదాల్లో 37 లక్షల నగదు, ఆరు ల్యాప్‌టాప్‌లు, ఒక ఐఫోన్ తదితర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన వారిలో కేఎల్‌యూనివర్శిటీకి చెందిన జీవీ సారథి వర్మ, కోనేరు రాజా హరీన్, ఎ.రామకృష్ణ ఉన్నట్లు సమాచారం. అలాగే... న్యాక్ పరిశీలన కమిటీ చైర్మన్ సమరేంద్ర నాథ్ సాహాతోపాటు వలువురు కమిటీ సభ్యులను కూడా సీబీఐ అరెస్టు చేసింది.

# ద్వారపూడిలో 'ఆదియోగి'

**60 అడుగుల ఎత్తు.. శివరాత్రికి ప్రారంభం**

మండపేట, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): దేశంలో అతిపెద్ద ఆదియోగి (బస్ట్ కల్చర్) విగ్రహాలు కర్ణాటక రాష్ట్రంలోని బెంగుళూరు, తమిళనాట కోయంబత్తూరు(112 అడుగుల ఎత్తు)లో ఉండగా ఇప్పుడు మూడో పెద్ద విగ్రహం ఆంధ్రాలో ముస్తాబవుతోంది. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని మండపేట మండలం ద్వారపూడి ఆంధ్రా శబరిమలగా పేరొందిన ఆలయ ప్రాంగణంలో 60 అడుగుల ఎత్తు, 100 అడుగుల వెడల్పుతో పదినెలల వ్యవధిలో దీన్ని నిర్మించారు. ఈనెల 26న శివరాత్రి రోజున ప్రారంభించేందుకు ఆలయ గురుస్వామి ఎస్ఎల్ కనకరాజు సారథ్యంలో శరవేగంగా పనులు జరుగుతున్నాయి. పూర్తిగా సిమెంట్ నిర్మించిన ఈ విగ్రహానికి రూ.30లక్షల వరకు ఖర్చయినట్లు గురుస్వామి తెలిపారు. విగ్రహం వెనుక భాగంలో యోగా, ధ్యానం చేసుకునేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. బిక్కవోలు మండలం కొమరిపాలేనికి చెందిన శిల్పి పెద్దరాఘవ, తన శిష్య బృందంతో కలిసి నిర్మించినట్లు ఆయన పేర్కొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇదే అతిపెద్ద శివుని విగ్రహమని ఆయన తెలిపారు.

# విద్యుత్ భారం.. డిస్కమ్‌లపై 6,816 కోట్లు

**5లోగా చెల్లించాల్సిందే.. నిధుల కొరతలో డిస్కమ్‌లు**

అమరావతి, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): డిస్కమ్‌లపై విద్యుత్తు కొనుగోళ్ల భారం నానాటికీ పెరిగిపోతోంది. ఈ నెల 5వ తేదీలోగా రూ.6,816 కోట్లు చెల్లించాల్సి ఉంది. 2019 నుంచి 2024 మధ్యకాలంలో బహిరంగ మార్కెట్లో స్వల్పకాలిక విద్యుత్తు కొనుగోళ్లను వైసీపీ ప్రభుత్వం చేస్తూ వచ్చింది. బొగ్గు కొరత, ధరల బూచీ చూపినా ఏపీజెన్కో ధర్మల్ విద్యుత్తు ప్లాంట్లలో ఉత్పత్తిని తగ్గించేస్తూ వచ్చింది. కృష్ణపట్నం ధర్మల్ విద్యుత్కేంద్రంలో విదేశీ బొగ్గును మాత్రమే వాడాల్సి ఉన్నందున ఇక్కడ ఉత్పత్తిని దాదాపు నిలిపేశారు. బహిరంగ మార్కెట్లో అధిక ధరలకు కరెంటును కొంటూ ఆ భారాన్ని ఇంధన సర్దుబాటు పేరిట వినియోగదారులపై వేయడం అలవాటుగా మారింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం వచ్చాక జెన్కో విద్యుదుత్పత్తి కేంద్రాలు గరిష్ఠ స్థాయిలో ఉత్పత్తి చేయడం ప్రారంభించాయి. అయినా రాత్రిపూట పీక్ సమయంలో డిమాండ్ పెరుగుతుండటంతో బహిరంగ మార్కెట్లో విద్యుత్తు కొనుగోలు చేయాల్సి వస్తోంది. ఇలా జనవరి నెలలో రూ.2,201.61 కోట్లు, అంతకుముందు కొనుగోలు చేసిన విద్యుత్ బకాయిలు రూ.4,614.09 కోట్లు... మొత్తం రూ.6,815.7 కోట్లను ఈ నెల ఐదో తేదీలోగా చెల్లించాల్సిన పరిస్థితి తలెత్తింది. డిస్కమ్‌లు నిధుల కొరతలో ఉన్నందున ఈ మొత్తాన్ని ప్రభుత్వం సర్దుబాటు చేయాల్సి ఉందని నిపుణులు సూచిస్తున్నారు.



# The Kia Syros

## Evolved by the future

**Introductory price starts at ₹ 8 99 900***

**Book now** | **Call** 1800 108 5000 | 093195 91407 | **Visit** www.kia.com | Kia Syros




Movement that inspires

## Kia Syros

Evolved by the future

The new Kia Syros is light years ahead of its contemporary SUVs. Right from an evolved design language with upright squared shoulders, to the future-forward autonomous safety tech and future-ready connected car tech with Over-the-Air (OTA) updates, everything about the Kia Syros is a giant leap in automotive thinking. Settle into the first-in-segment 2nd row ventilated, reclining & sliding seats, and you'll agree that the future itself has evolved it. Experience the Syros today!

**Innovative Technology** Future, reimagined

Dual Pane Panoramic Sunroof

2nd Row Seat Reclining & Sliding with Seat Ventilation

76.20 cm (30") Trinity Panoramic Display Panel

Kia Connect 2.0** with Over-the-Air (OTA) Software Updates and Other 80+ Connected Car Features

Harman Kardon Premium 8 Speakers Sound System

ADAS Level 2^ with 16 Smart Autonomous & Robust 20 Standard Safety Features

**Kia Service**
Connected · Adaptive · Responsive · Engage

**Introducing My Convenience Secure#:** Option to cover your car's wear and tear parts for up to 3 years from date of delivery.

**3 Years Unlimited** km Warranty | **Extended Warranty^** Up to 5 Years | **Scratch Care** Program^^ | **IoT Based** Smart Services`` | **24x7 | 3 Years** Nationwide RSA°

**Kia Connect Diagnosis##** Enables vehicle diagnosis remotely

Terms & Conditions Apply. *Ex-showroom price all India. Segment is defined as vehicle with length between 3 990 mm – 3 999 mm and height - 1 680 mm. **Kia Connect 2.0 comes with 3 years free subscription. Kia Connect 2.0 features may vary depending on the variant, device compatibility, software and network availability in vehicle. ^Advanced Driver Assistance System (ADAS) is not a substitute for human eye and driver vigilance. It is an assistance feature that enhances driving experience and safety. Effectiveness of ADAS may vary based on actual situation and all objects around vehicle may not be detected. The driver shall remain responsible for safe, vigilant, and attentive driving. #My Convenience Secure available with My Convenience/ My Convenience Plus at the time of sales at additional cost, covers wear and tear of selected parts only. ^3 Years standard warranty and 2 years extended warranty. ^^Scratch Care Program coverage includes repair of 1 scratch free of cost in an ownership period of 12 months from the date of sale, applicable on the new Syros retailed up to 30th June 2025. ``IoT based workshops for live vehicle tracking for digital experience. °Upto 6 years extendable RSA coverage. Applicable across India except Andaman & Nicobar Islands and Lakshadweep. ##Kia Connect Diagnosis has limited set of functionalities. Customers may be required to visit Kia workshop for issue resolution. The product & feature images shown in this brochure is for representation purpose only. Features and specifications as shown may not be part of standard fitment and may vary. The colors shown are subject to availability and may not be available across all variants and may differ slightly from those shown in this brochure. The specifications and features may vary depending on models/ variants. Kia India Pvt. Ltd. (Formerly known as Kia Motors India Private Limited) reserves the right to make any changes with respect to the trims, colors, specifications, Kia Connect 2.0 features and other details of any model as mentioned or to discontinue any model without prior notice. For more details visit your local Kia dealership. Kia India Pvt. Ltd. urges you to follow traffic rules, these are meant to keep you safe on roads. We do not endorse vandalism or illegal activities related to road safety. Safety is a top priority, and we urge responsible behavior regarding traffic regulations and road safety.

**FOR INFORMATION CONTACT: ANDHRA PRADESH: VIJAYAWADA: CASA KIA**, PH: 8345959595, **SIMHA KIA**, PH: 8688836501, **ANANTAPUR: MGB KIA**, PH: 8333929195, **BHIMAVARAM: SIMHA KIA**, PH: 8688836542, **CUDDAPPAHA: HOSHI KIA**, PH: 9100773485, **GUNTUR: SIMHA KIA**, PH: 8688836566, **KAKINADA: KANTIPUDI KIA**, PH: 7799740208, **KURNOOL: MGB KIA**, PH: 8500963906, **NELLORE: HOSHI KIA**, PH: 8688829718, **RAJAHMUNDRY: KANTIPUDI KIA**, PH: 7799740208, **TIRUPATI: HOSHI KIA**, PH: 8688829739, **VISHAKHAPATNAM: LAKSHMI KIA**, PH: 7997815777, **ONGOLE: SIMHA KIA: KUNCHANAPALLI**, PH: 7799981582, **SANKAR KIA**, PH: 88866624966, **TELANGANA: HYDERABAD: AUTOMOTIVE KIA**, KONDAPUR, PH: 7995699908, NAGOLE, PH: 7995999404, RC PURAM, PH: PH: 6309908117, AS RAO NAGAR, PH: 6309908118, **CAR KIA**, FINANCIAL DISTRICT, PH: 7330888041, JUBILEE HILLS, PH: 7997858880, GACHIBOWLI: PH: 7799906846, **MALIK KIA**, KUKATPALLY, PH: 7399346666, HIMAYATHNAGAR, PH: 7995999340, **PROSPERA KIA**, MALAKPET, PH: 08047361555, **LANDMARK KIA**, MEDIPALLY, PH: 9281428303, BOWENPALLY, PH: 9347997583, **KARIMNAGAR: MALIK KIA**, PH: 7730911111, **KHAMMAM: AUTOMOTIVE KIA**, PH: 6309908189, **MAHBUBNAGAR: AUTOMOTIVE KIA**, PH: 6309908110, **NALGONDA: AUTOMOTIVE KIA**, PH: 6309908183, **NIZAMABAD: SUNRISE KIA**, PH: 7995939995, **SECUNDERABAD: AUTOMOTIVE KIA**, PH: 7995999146, **WARANGAL: MALIK KIA**, PH: 9703433333, **MANCHERIAL: SUNRISE KIA**, PH: 7416662030

INNOCEAN-006/25

ఆంధ్రజ్యోతి

▲ తమసోమా జ్యోతిర్గమయ

■ ఆర్కే RK

కొత్తపలుకు

# ఉచితాల ఊబిలో 'రుణ భారతం'!

'తాకట్టులో భారతదేశం' అనే పుస్తకాన్ని వామపక్ష అతివాది తరిమెల నాగిరెడ్డి నాలుగున్నర దశాబ్దాల క్రితమే రాశారు. సిద్ధాంతాల ప్రాతిపదికన ఆయన అప్పట్లో 'ఇండియా మార్చ్‌గేజ్' పేరిట ఇంగ్లీషులో ఈ పుస్తకం రాశారు. తరిమెల నాగిరెడ్డి మరెవరో కాదు! మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డికి స్వయానా బావమరిది. శాసనసభ సభ్యుడిగా ఎన్నికైన ఆయన ఈ వ్యవస్థ పట్ల విరక్తితో తన రాజీనామాను ప్రకటిస్తూ శాసన సభలో చేసిన ప్రసంగం స్ఫూర్తిదాయకం. ఇప్పుడు ఈ ప్రస్తావన ఎందుకంటే... ఐదు దశాబ్దాల తర్వాత ప్రస్తుతం మన రాజకీయ పార్టీలు ఎన్నికల్లో విజయం కోసం చేస్తున్న హామీలు, ఉచితాల పేరిట ప్రకటిస్తున్న పథకాలను చూస్తుంటే నిజంగానే భారత దేశం తాకట్టులోకి వెళ్లడానికి ఎంతో కాలం పట్టదన్న భావన ఏర్పడుతోంది. ఢిల్లీ ఎన్నికల సందర్భంగా మూడు ప్రధాన రాజకీయ పార్టీలైన ఆమ్ ఆద్మీ పార్టీ, భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్ పార్టీలు పోటీపడి మరీ ఉచితాలను ప్రకటిస్తున్నాయి. అప్పుచేసి పప్పు కూడు పెడతామని ఆర్భాటంగా చెబుతున్నాయి.

**ప్రభుత్వాల ఆదాయంలో ఉచితాలకు సీలింగ్ విధించాల్సిన తరుణం ఆసన్నమైంది. అది మా పని కాదని ఇటు న్యాయ వ్యవస్థ, అటు ఎన్నికల కమిషన్ వంటి వ్యవస్థలు తప్పించుకోవడం దేశం పట్ల తమ బాధ్యత నుంచి తప్పించుకోవడమే అవుతుంది. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయలేక పోయిన పార్టీలు అధికారం నుంచి తప్పుకొని తిరిగి ఎన్నికలకు వెళ్లేలా నిబంధన విధించాల్సిన అవసరం లేదా? హామీలు అమలు చేయకపోయినా ఐదేళ్లు అధికారంలో కొనసాగవచ్చునన్న ధీమా ఉన్నందునే నోటికి వచ్చిన హామీలు ఇస్తున్నారు. ఈ దుస్థితి పోవాలంటే ప్రభుత్వ ఆదాయంలో ఇంత శాతాన్ని మించి సంక్షేమానికి ఖర్చు పెట్టకూడదు– ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలకు కట్టుబడని పక్షంలో అధికారం నుంచి దిగిపోవాలన్న షరతులు అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేని పక్షంలో భారతదేశం నిజంగానే తాకట్టులోకి వెళ్లిపోతుంది.**

ఏదో ఒక పార్టీ అధికారంలోకి రావడం కోసం ప్రజల నెత్తిన అప్పుల భారం మోపే హక్కు రాజకీయ పార్టీలకు ఎవరిచ్చారు? రాష్ట్రాలలో అధికారంలోకి వచ్చేందుకు ప్రాంతీయ పార్టీలతో పాటు జాతీయ పార్టీలు కూడా ఉచితాల విషయంలో బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నాయి. ఉచితాలను అరికట్టే బాధ్యత తీసుకోవడానికి ఒక్క వ్యవస్థ కూడా ముందుకు రావడం లేదు. ఈ అంశం ఎన్నికల కమిషన్ చూసుకోవాలని సుప్రీంకోర్టు తప్పించుకుంటోంది. ఎన్నికల కమిషన్ కూడా తానేమీ చేయలేనని, రాజకీయ పార్టీలే స్వీయ నియంత్రణ పాటించాలని చేతులెత్తేస్తోంది. పులి మీద స్వారీ చేస్తున్న రాజకీయ పార్టీలు ఈ ఉచితాలకు ఎక్కడో ఒకచోట చెక్ పడాలని బలంగా కోరుకుంటున్నప్పటికీ ఆ పని మాత్రం తాము చేయలేమని చెబుతున్నాయి.

### సాధించిందేమిటి?

స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటినప్పటికీ దేశంలో పేదరికం పెరిగిందనుకోవాలా? అభివృద్ధి జరగలేదని భావించాలా? అంటే తమ ఏలుబడిలో అభివృద్ధి బుల్లెట్ ట్రైన్‌లా పరుగులు తీసిందని ఇవే రాజకీయ పార్టీలు గొప్పలు చెప్పుకొంటున్నాయి. నిజంగా అభివృద్ధి జరిగితే ప్రజల జీవన ప్రమాణాలు పెరగాలి కదా? అలాంటప్పుడు ఉచితాల అవసరం ఏమిటి? అంటే సమాధానం దొరకదు. ఢిల్లీలో ఆప్ రెండు పర్యాయాలుగా అధికారంలో ఉంది. అయినా ఈ ఎన్నికల్లో మరిన్ని ఉచితాలు ప్రకటించారంటే తమ ఏలుబడిలో పేదరికం పెరిగిందని అంగీకరిస్తారా? ఉపాధి కోసం సమీప రాష్ట్రాల ప్రజలు దేశ రాజధాని ఢిల్లీకి వలస వస్తున్నారు. ఢిల్లీలో ఉపాధి లభించని పక్షంలో ఈ వలసలు ఉండవు కదా! అయినా నిరుద్యోగ భృతి ఇస్తామనడం ఏమిటి? పన్నుల రూపంలో ప్రజలు చెల్లించే డబ్బును దానకర్ణుల వలె పంచిపెట్టే అర్హత, హక్కు రాజకీయ పార్టీలకు ఉంటుందా? అంటే సమాధానం దొరకదు. ఢిల్లీ వార్షిక బడ్జెట్ 75 వేల కోట్ల రూపాయల వరకు ఉంటుంది. ప్రస్తుత ఎన్నికల్లో ఒక్క రాజకీయ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలంటే 40 వేల కోట్ల రూపాయలకు పైగా అవసరం. ఇదెలా సాధ్యం? అదేమంటే అప్పు చేస్తామంటున్నారు. మన రాజ్యాంగ నిర్మాతలు ఈ విపరీత పోకడలను ఊహించే కాబోలు రాష్ట్రాలు అప్పులు చేయడానికి కూడా పరిమితులు పెట్టారు. శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలు అన్నట్టుగా ఈ పరిమితులకు రాష్ట్రాలు తూట్లు పొడుస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం కూడా రాష్ట్రాలలో అనుకూల ప్రభుత్వాలు ఉన్నప్పుడు ఈ పరిమితులను పట్టించుకోకుండా అప్పులు చేసుకోనిస్తోంది. రాష్ట్రాలు మాత్రమే కాదు– కేంద్ర ప్రభుత్వం కూడా విచ్చలవిడిగా అప్పులు చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం చేసిన అప్పు ప్రస్తుతం కోటీ 81 లక్షల 74 వేల 284 కోట్లకు చేరింది. అంటే దాదాపు రెండు కోట్ల కోట్ల రూపాయలకు అప్పు పెరగబోతోంది. రాష్ట్రాలు చేసిన అప్పులు కూడా కలుపుకొంటే ఈ మొత్తం రెట్టింపు అవుతుంది. రాష్ట్రాలు అప్పుపాలై బలహీనపడితే కేంద్రం కూడా బలహీనమవుతుంది. ఇటు రాష్ట్రాలు, అటు కేంద్రం అప్పులు చేసుకుంటూ పోతే ఆ అప్పు ఎవరు తీర్చాలి? ఏదో ఒకరోజు దేశం దివాలా తీయదన్న గ్యారంటీ ఉందా? మన పొరుగున ఉన్న శ్రీలంకలో ఏం జరిగిందో చూశాం. ఒకప్పుడు సంపన్న దేశంగా ఒక వెలుగు వెలిగిన వెనెజువెలాలో ఉచితాల భారం పెరిగి ఇప్పుడు అక్కడి ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారు. పట్టెడన్నం కోసం పడుపు వృత్తి చేయడానికి కూడా వెనుకాడని దుర్భర పరిస్థితులున్నాయి. ఇప్పుడు మన దేశంలో ఎన్నికల సందర్భంగా ఇస్తున్న హామీలు అమలు చేసుకుంటూ పోతే ఈ అప్పులు రెట్టింపు అవడానికి ఎంతో సమయం పట్టదు.

### గెలిపించేది పథకమేనా?

ప్రతి ఎన్నికల్లో ఒక కొత్త పథకాన్ని రాజకీయ పార్టీలు ప్రకటిస్తున్నాయి. ఎంత గొప్ప పథకమైనా దాని ప్రభావం ఒక ఎన్నికకు మాత్రమే పరిమితమవుతోంది. ఐదేళ్ల తర్వాత జరిగే ఎన్నికలకు మరో కొత్త పథకం ప్రకటించాల్సిన పరిస్థితి. 1983లో తెలుగుదేశం పార్టీని ప్రారంభించిన ఎన్టీఆర్ రెండు రూపాయలకు కిలో బియ్యం ప్రకటించి అధికారంలోకి వచ్చారు. 1989 ఎన్నికల్లో అధికారంలో కొనసాగడానికి ఈ పథకం అక్కరకు రాలేదు. ఆయన అధికారం కోల్పోయారు. అప్పుడు ఉమ్మడి రాష్ట్ర బడ్జెట్ పది వేల కోట్లు మాత్రమే. రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం అప్పట్లో విప్లవాత్మక సంక్షేమ పథకంగా పేరొందింది. ఇప్పుడు విడిపోయిన రెండు తెలుగు రాష్ట్రాల బడ్జెట్‌లను కలిపితే ఐదు లక్షల కోట్ల రూపాయలు ఉంటుంది. నాలుగు దశాబ్దాల తర్వాత ఇప్పుడు రూపాయికే కిలో బియ్యం ఇవ్వడం వాంఛనీయమా? ఇప్పటి దాకా దక్షిణాది రాష్ట్రాలకే పరిమితమైన ఉచితాల వెర్రి ఇప్పుడు ఉత్తరాది రాష్ట్రాలకు కూడా విస్తరించింది. దాని పర్యవసానమే ఢిల్లీ ఎన్నికల్లో ఆప్ ఫ్రీ హామీలు! దక్షిణాది రాష్ట్రాలతో పోలిస్తే ఉత్తరాది రాష్ట్రాల ఆదాయం తక్కువ. ఇప్పుడు అక్కడ కూడా అప్పులు చేసి ఉచితాలు ఇచ్చుకుంటూ పోతే దేశం దివాలా తీయడానికి ఎంతో కాలం పట్టకపోవచ్చు. ఉచితాలకు తాను వ్యతిరేకమని ప్రకటించుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా ఇప్పుడు కళ్లు మూసుకుంటున్నారు. ఆయన నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీ కూడా ఉచితాల విషయంలో పోటీ పడుతోంది. మహారాష్ట్రలో ప్రతి మహిళకూ నెలకు రెండు వేల రూపాయలు ఇస్తామని ప్రకటించి అధికారంలోకి వచ్చారు. ఇప్పుడు ఢిల్లీలో ఒక్క మహిళకు నెలకు రెండున్నర వేలు ఇస్తామని ప్రకటించారు. పేదరికానికి నిర్వచనం మార్చి ఓట్లు కొల్లగొట్టేందుకు ఉచితాలను ప్రకటిస్తున్నారు. అంతిమంగా ఇది భారత దేశాన్ని పేద దేశంగా మార్చివేయదా? రాజకీయ పార్టీలు ఆయా ఎన్నికల్లో ప్రకటిస్తున్న ఉచితాలు ప్రజలకు హక్కుగా మారిపోతున్నాయి. దీంతో కొత్త పథకాల అన్వేషణ కొనసాగుతోంది. సంక్షేమం పేరిట అడ్డగోలుగా ప్రకటిస్తున్న పథకాల వల్ల రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి కుప్పకూలుతోంది.

### అమలులో అష్ట కష్టాలు...

ఎన్నికల్లో ప్రకటించిన పథకాలను అమలు చేయగలుగుతున్నారా అంటే అదీ లేదు. దక్షిణాది రాష్ట్రాలు, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల విషయమే తీసుకుందాం! కర్ణాటకలో అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పేరిట పథకాలు ప్రకటించింది. అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయలేక గుడ్లు తేలేస్తున్నారు. అన్నీ ఉచితం అంటే ఎలా? అని మంత్రులు చిరుబుర్రులాడుతున్నారు. తెలంగాణలో కూడా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ప్రకటించి అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు వాటి అమలుకు నిధుల లేమి కారణంగా ప్రభుత్వం దిక్కులు చూస్తోంది. తెలంగాణ రాష్ట్రం ఇప్పటికే అప్పులపాలైంది. ఇప్పుడు అమలులో ఉన్న పథకాలతో పాటు కొత్త పథకాలను అమలు చేయాలంటే మరిన్ని అప్పులు చేయాల్సిన పరిస్థితి. బడ్జెట్ పరిమితికి మించి 50 వేల కోట్ల రూపాయల వరకు వచ్చే ఆర్థిక సంవత్సరంలో అప్పు చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. అప్పులు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయడం వల్ల అభివృద్ధి కుంటుపడుతోంది. బిల్లులు చెల్లించలేని స్థితి ఉన్నందున రాష్ట్రం చేపడుతున్న నీటి పారుదల, ఇతర రంగాలలోని పనులు చేపట్టడానికి కాంట్రాక్టర్లు ముఖం చాటేస్తున్నారు. ఈ పరిస్థితి తెలంగాణలోనే కాదు ఆంధ్రప్రదేశ్, కర్ణాటకల్లో కూడా ఉంది. కొన్నేళ్ల క్రితం వరకు ఈ రాష్ట్రాలు సంపన్న రాష్ట్రాలుగా ఉండేవి. 2014లో రాష్ట్ర విభజన జరిగినప్పుడు తెలంగాణను ధనిక రాష్ట్రంగా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారు. ఈ పదేళ్లలోనే అప్పులకోసం వెదుక్కోవలసిన పరిస్థితి తెలంగాణ రాష్ట్రానికి ఎందుకు వచ్చిందంటే, అలవిగాని సంక్షేమ పథకాల వల్లే! చేసిన అప్పులు తిరిగి చెల్లించలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉంది. మరోవైపు ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు ఎప్పుడు? అంటూ ప్రతిపక్షాలు నిలదీస్తున్నాయి. దీంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి తెలియని కారణంగా హామీలు ఇచ్చామని తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వంటి వారు చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీకి అధికారం కొత్త కాదు. పదేళ్ల క్రితం వరకు కేంద్రంలో కూడా అధికారంలో ఉంది. హామీలు ఇచ్చేటప్పుడు ముందూ వెనుకా చూసుకోవలసిన అవసరం ఉందో లేదో తెలియదా? తెలియదనడం సమర్థనీయం కాదు. ఎన్నికల ప్రణాళిక ప్రకటించే ముందు అందుకోసం ఒక కమిటీని నియమిస్తారు కదా? రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అధ్యయనం చేయకుండానే ఎన్నికల మ్యానిఫెస్టో కమిటీ హామీలకు రూపకల్పన చేస్తుందా? మరోవైపు ప్రభుత్వం చెల్లించాల్సిన బిల్లులు వేల కోట్లకు చేరుకున్నాయి. పదవీ విరమణ చేసిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన బకాయిలు కూడా పేరుకుపోయాయి. అయినా కొత్త కొత్త సంక్షేమ పథకాలను ప్రకటించడం బాధ్యతా రాహిత్యమే అవుతుంది.

### ఏపీలో మరింత దయనీయం...

ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి ఇంతకంటే అధ్వానంగా ఉంది. తెలంగాణలో ఆదాయం తెచ్చిపెట్టడానికి హైదరాబాద్ అయినా ఉంది. ఆంధ్రప్రదేశ్‌కు అది కూడా లేదు. బటన్లు నొక్కడం మాత్రమే ముఖ్యమంత్రి చేయవలసిన పని అని భావించిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అందిన కాడికి అప్పులు చేసి సంక్షేమం పేరిట డబ్బు పంచిపెట్టారు. ఈ క్రమంలో ప్రభుత్వ ఆస్తులను, భవిష్యత్ ఆదాయాన్ని కూడా కుదువపెట్టారు. రాష్ట్ర అప్పులు పది లక్షల కోట్లకు చేరాయి. అప్పుడు ప్రతిపక్షంలో, ఇప్పుడు అధికార పక్షంగా ఉన్న తెలుగుదేశం, జనసేన పార్టీలకు ఇదంతా తెలుసు. అయినా ఎన్నికల సందర్భంగా 'సూపర్ సిక్స్' పేరిట కొత్త పథకాలను కూటమి ప్రకటించింది. నిజానికి ఆ పథకాలు ప్రకటించకపోయినా కూటమి అధికారంలోకి వచ్చేది. సంక్షేమం పేరిట ప్రజలకు ఐదేళ్లలో రెండు లక్షల కోట్ల రూపాయలు పంచి పెట్టానని ప్రకటించుకున్న జగన్‌రెడ్డికి 11 సీట్లు చాలని ప్రజలు తీర్పు ఇచ్చారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి పాలనా అనుభవం లేదా, అంటే కావాల్సినంత ఉంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి ఆయనకు తెలియదా, అంటే తెలుసు. అయినా సూపర్ సిక్స్ అని కొత్త పథకాలు ఎందుకు ప్రకటించారంటే, ఎన్నికల గండం గట్టెక్కడానికి. తాజా ఎన్నికల్లో అధికారంలోకి రావడం ఆయనకు ముఖ్యం. అందుకే ముందూ వెనుకా చూడకుండా హామీలు ఇచ్చారు. ఇప్పుడు సదరు హామీలను ఎలా అమలు చేయాలా? అని దిక్కులు చూస్తున్నారు. జగన్‌రెడ్డి పాలనలో ఆర్థిక విధ్వంసం జరిగిందని ఇప్పుడు చెబుతున్నారు. ఈ విషయం చంద్రబాబుకంటే ప్రజలకే ఎక్కువ తెలుసు. అందుకే గత ఎన్నికల్లో జగన్‌రెడ్డి పార్టీని చిత్తుగా ఓడించారు. సంక్షేమం పేరిట రెండు లక్షల కోట్లు పంచినా ప్రజలు ఆయనను ఓడించబోతున్నారని చంద్రబాబుకు తెలియదా? అలాంటప్పుడు కొత్త హామీల అవసరం ఏమిటి? రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల సుదీర్ఘ వివరణ ఇచ్చారు. అధికారంలోకి వస్తేగానీ ఆయనకు ఆ విషయం తెలియదా? రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలిసి కూడా హామీలు ఇవ్వడం కచ్చితంగా తప్పే. సూపర్ సిక్స్ అమలు చేయలేక చేతులెత్తేశారని ప్రధాన ప్రతిపక్షం వైసీపీ ఇప్పుడు ఎద్దేవా చేస్తోంది. హామీలను అటకెక్కించడానికే ఆర్థిక విధ్వంసం అన్న పాట పాడుతున్నారని విమర్శిస్తున్నారు. ఇందులో ఆశ్చర్యపించవలసిందేమీ లేదు. హామీల అమలుకోసం పాలక పక్షంపై ఒత్తిడి తేవడం ప్రతిపక్షం హక్కు. ఇటు తెలంగాణ, అటు ఆంధ్రప్రదేశ్ కూడా ఒకే దారిలో ప్రయాణిస్తున్నాయి. అప్పుల భారంతో కుంగిపోతున్నాయి. ఈ రెండు రాష్ట్రాలలో సంక్షేమం పేరిట ఒక్కో కుటుంబానికి సాలీనా రూ.40వేల నుంచి 50 వేలు పంచిపెడుతున్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు పథకాల డబ్బుతో ప్రజలు పండుగ చేసుకున్నారని, ఇప్పుడు పథకాలు అమలుకాక ప్రజల పరిస్థితి దీనంగా ఉందని జగన్ రోత మీడియా శోకాలు పెడుతోంది. డిసెంబరు 25న క్రిస్మస్ పండగను ప్రజలు గొప్పగా జరుపుకొన్నారని కథనం వండి వార్చిన సదరు రోత మీడియా ఆ తర్వాత ఇరవై రోజులకే వచ్చిన సంక్రాంతి పండుగ మాత్రం ప్రజల వద్ద డబ్బులు లేక వెలవెల పోయిందని వాంతి చేసుకున్నారు. ఆ రోత మీడియా పోకడలను ఎండగట్టడానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి?

**మన దేశం అభివృద్ధిలో ప్రపంచ దేశాలతో పోటీ పడుతోందని అన్ని రాజకీయ పార్టీలూ గొప్పలు చెబుతున్నాయి. అదే నిజమైతే ఎగుమతులు పెరిగి మన రూపాయి బలపడాలి కదా? నానాటికీ మన రూపాయి క్షీణించడానికి కారణం ఏమిటి? ప్రజలను ఉచితాలపై మాత్రమే ఆధారపడేలా చేయడం వల్ల కొనుగోలు శక్తి సన్నగిల్లుతోంది. ఈ పరిణామం దేశ ఆర్థిక వ్యవస్థపై పెను ప్రభావం చూపుతోంది. సమాజంలో అంతరాలు పెరిగి అశాంతి చోటుచేసుకుంటోంది. ఒక ఎల్లయ్య లేదా మరో పుల్లయ్య ముఖ్యమంత్రి అవడం కోసం అడ్డగోలుగా ఉచిత పథకాలు ప్రకటించడాన్ని అనుమతించాల్సిందేనా? ఉచితాలకు అలవాటుపడిన వారు ఎవరు ఎక్కువ ఇస్తారని ఎదురుచూడటం సహజం. ఇప్పుడు తెలుగు రాష్ట్రాలలో అదే జరుగుతోంది. తెలుగునాట ఉన్నన్ని సంక్షేమ పథకాలు ఉత్తరాది రాష్ట్రాలలో అమలు కాకపోయినా అక్కడి ప్రభుత్వాలు మళ్లీ మళ్లీ అధికారంలోకి వస్తున్నాయి. పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ, ఉత్తరప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్‌వంటి వారు ఇందుకు ఉదాహరణ. అప్పుల మీద అప్పులు చేసి బటన్లు నొక్కిన జగన్‌రెడ్డి దారుణంగా ఓడిపోవడం రాజకీయ పార్టీలకు గుణపాఠం కాదా?**

**అధికారంలోకి రావడం కోసం ప్రజల నెత్తిన అప్పుల భారం మోపే హక్కు రాజకీయ పార్టీలకు ఎవరిచ్చారు? పన్నుల రూపంలో ప్రజలు చెల్లించే డబ్బును దానకర్ణుల వలె పంచిపెట్టే అర్హత, హక్కు రాజకీయ పార్టీలకు ఉంటుందా?**

యూట్యూబ్‌లో 'కొత్త పలుకు' కోసం QR Code scan చేయండి

పెరిగి అశాంతి చోటుచేసుకుంటోంది. ఒక ఎల్లయ్య లేదా మరో పుల్లయ్య ముఖ్యమంత్రి అవడం కోసం అడ్డగోలుగా ఉచిత పథకాలు ప్రకటించడాన్ని అనుమతించాల్సిందేనా? ఉచితాలకు అలవాటుపడిన వారు ఎవరు ఎక్కువ ఇస్తారని ఎదురుచూడటం సహజం. ఇప్పుడు తెలుగు రాష్ట్రాలలో అదే జరుగుతోంది. తెలుగునాట ఉన్నన్ని సంక్షేమ పథకాలు ఉత్తరాది రాష్ట్రాలలో అమలు కాకపోయినా అక్కడి ప్రభుత్వాలు మళ్లీ మళ్లీ అధికారంలోకి వస్తున్నాయి. పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ, ఉత్తరప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్‌వంటి వారు ఇందుకు ఉదాహరణ. అప్పుల మీద అప్పులు చేసి బటన్లు నొక్కిన జగన్‌రెడ్డి దారుణంగా ఓడిపోవడం రాజకీయ పార్టీలకు గుణపాఠం కాదా? ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీలు ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఉచితాల పేరిట ఈ పరుగు పందెం ఎంతదూరం? ఎంతకాలం? అప్పులు చేసి పప్పు కూడు పెట్టడం బాధ్యత గల రాజకీయ పార్టీలు చేయాల్సిన పనేనా? ఇబ్బడిముబ్బడిగా ఆదాయం వస్తుంటే ప్రజలకు పంచిపెట్టడంలో అర్థం ఉంది. మన తెలుగు రాష్ట్రాలలోనే కాదు. దేశ వ్యాప్తంగా గ్రామాలలో ఇప్పటికీ మౌలిక సదుపాయాలు ఉండటం లేదు. ప్రధాన నగరాలలోనే రోడ్లు అధ్వానంగా ఉంటున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కనీస వసతులు లేవు. నాణ్యమైన ఆహారాన్ని అందివ్వలేకపోతున్నాం. మెరిసేదంతా బంగారమని భ్రమిస్తున్నాం. రాజకీయ పార్టీల ఈ పోకడలకు అడ్డుకట్ట పడని పక్షంలో భవిష్యత్తును ఊహించుకోవడానికే భయంగా ఉంటుంది.

### అదే జరిగితే అదుకునేదెవరు?

ఎంతో ఘనమైన చరిత్ర కలిగి ఉన్న గ్రీసు దేశం కొంతకాలం క్రితం దివాలా తీసినట్టు ప్రకటించుకోగా, తోటి యూరోపియన్ దేశాలు ఆదుకొని నిలబెట్టాయి. మన దేశానికి అటువంటి పరిస్థితి వస్తే ఎవరు ఆదుకుంటారు? మన దేశం నుంచి బ్రిటన్ దోచుకున్న సొమ్ముతో లండన్ నగరాన్ని పౌండ్లతో అనేక పర్యాయాలు కప్పవచ్చునని ఈ మధ్యే తేల్చారు. అలాంటి దేశం పేద దేశంగా, అప్పుల భారతంగా మిగిలిపోవాల్సిందేనా? ఈ విషయంలో రాజకీయ పార్టీలు బాధ్యత తీసుకోవడానికి ముందుకు వచ్చే పరిస్థితి లేదు. దేశ హితవు కోరే ఆలోచనా పరులే అడ్డగోలు ఉచితాల కట్టడికి నడుం బిగించాలి. నిజానికి పిల్లి మెడలో గంట కట్టే వారి కోసం రాజకీయ పార్టీలు కూడా ఎదురుచూస్తున్నాయి. ఎన్నికల్లో ఉచితాల ప్రకటనలకు అడ్డుకట్ట పడని పక్షంలో అధికారంలోకి ఎవరు వచ్చినా వాటి భారం మోయలేని పరిస్థితి వస్తుందని రాజకీయ పార్టీలు కూడా భావిస్తున్నాయి. అయితే పోటీలో తాము వెనుకబడకూడదన్న ఉద్దేశంతో ర్యాట్ రేస్‌లో భాగమవుతున్నాయి. ప్రభుత్వాల ఆదాయంలో ఉచితాలకు సీలింగ్ విధించాల్సిన తరుణం ఆసన్నమైంది. అది మా పని కాదని ఇటు న్యాయ వ్యవస్థ, అటు ఎన్నికల కమిషన్ వంటి వ్యవస్థలు తప్పించుకోవడం దేశం పట్ల తమ బాధ్యత నుంచి తప్పించుకోవడమే అవుతుంది. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయలేక పోయిన పార్టీలు అధికారం నుంచి తప్పుకొని తిరిగి ఎన్నికలకు వెళ్లేలా నిబంధన విధించాల్సిన అవసరం లేదా? హామీలు అమలు చేయకపోయినా ఐదేళ్లు అధికారంలో కొనసాగవచ్చునన్న ధీమా ఉన్నందునే నోటికి వచ్చిన హామీలు ఇస్తున్నారు. ఈ దుస్థితి పోవాలంటే ప్రభుత్వ ఆదాయంలో ఇంత శాతాన్ని మించి సంక్షేమానికి ఖర్చు పెట్టకూడదు– ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలకు కట్టుబడని పక్షంలో అధికారం నుంచి దిగిపోవాలన్న షరతులు అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేని పక్షంలో భారతదేశం నిజంగానే తాకట్టులోకి వెళ్లిపోతుంది. కొవిడ్ తర్వాత ఐరోపాలోని కొన్ని దేశాలతోపాటు మరికొన్ని పశ్చిమ దేశాలు ప్రజలకు డబ్బు పంచి పెట్టాయి. ఈ కారణంగా అప్పటివరకు పటిష్ఠంగా ఉన్న ఆయా దేశాల ఆర్థిక వ్యవస్థలు ఇప్పుడు కుదేలయ్యాయి. ధనిక దేశాలు కూడా అప్పుల ఊబిలో కూరుకుపోతే పైకి లేవడం అంత ఈజీ కాదు. శ్రీలంక చిన్న ద్వీపం కనుక కోలుకుంటోంది. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీలకు ప్రజలే ముకుతాడు వేయాలి!

**కేంద్ర ప్రభుత్వం చేసిన అప్పు ప్రస్తుతం కోటీ 81 లక్షల 74 వేల 284 కోట్లకు చేరింది. అంటే దాదాపు రెండు కోట్ల కోట్ల రూపాయలకు అప్పు పెరగబోతోంది. రాష్ట్రాలు చేసిన అప్పులు కూడా కలుపుకొంటే ఈ మొత్తం రెట్టింపు అవుతుంది. రాష్ట్రాలు అప్పులపాలై బలహీనపడితే కేంద్రం కూడా బలహీనమవుతుంది. ఇటు రాష్ట్రాలు, అటు కేంద్రం అప్పులు చేసుకుంటూ పోతే ఆ అప్పు ఎవరు తీర్చాలి? ఏదో ఒకరోజు దేశం దివాలా తీయదన్న గ్యారంటీ ఉందా? మన పొరుగున ఉన్న శ్రీలంకలో ఏం జరిగిందో చూశాం. ఒకప్పుడు సంపన్న దేశంగా ఒక వెలుగు వెలిగిన వెనెజువెలాలో ఉచితాల భారం పెరిగి ఇప్పుడు అక్కడి ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారు. ఇప్పుడు మన దేశంలో ఎన్నికల సందర్భంగా ఇస్తున్న హామీలు అమలు చేసుకుంటూ పోతే ఈ అప్పులు రెట్టింపు అవడానికి ఎంతో సమయం పట్టదు.**

# మధ్యతరగతికి జై!

**ఇది మధ్య తరగతి కోరుకున్న ఉపశమనం. దీనివల్ల ప్రభుత్వం కోల్పోయే ఆదాయం లక్ష కోట్లుగా ఆర్థికమంత్రి చెప్పారు. అయితే, పరిశ్రమలకు ఇచ్చిన ఏడు లక్షల కోట్ల పన్నురాయితీతో పోలిస్తే ఇది తక్కువే.**

మధ్యతరగతి మీద పన్నుల భారం ఎక్కువగా ఉందని, దాచుకోవడానికి ఏమి మిగలట్లేదని మధ్యతరగతి మేధోగణం ఈ మధ్య మీడియాలో తెగ వాపోవడం చూశాం. పెట్రోలు మీద సుంకాలూ సెస్సులూ సర్‌ఛార్జీలతోనూ, పెరుగుతున్న విద్య–వైద్యం ఖర్చులు భరించలేకా మధ్యతరగతి అల్లాడిపోతున్నమాట కొంత వాస్తవమే. అయినా, పేద వర్గాలకంటే వారి పరిస్థితి ఎన్నో రేట్లు మేలే కదా. ఒకవైపు వ్యాపారవేత్తలు–కార్పొరేట్లకు రాయితీలు, మరోవైపు పేదలకి ఉచితాలు అందుతూండడం చూసి, తాను 'పన్ను ఉగ్రవాదా'నికి బలైపోతున్నానని మధ్యతరగతి అనుకుంటోంది. ఉద్యోగావకాశాలు పెరగనప్పుడు, ప్రాథమిక సేవలు ఖరీదైనప్పుడు పన్ను చెల్లింపుదారులు నిరాశకు గురికావడం సహజం. ఎకానమీలో ఉత్పత్తిరంగానికి ఈ మధ్యతరగతి వినియోగం చాలా ముఖ్యం. వారి ఆదాయాలమీద పన్నులు ఎక్కువై, ఖర్చులు పెరిగి ఎకానమీ ఎదగాల్సినంత ఎదగడం లేదన్న అభిప్రాయం కూడా ఉంది.

అందుకే ప్రధానమంత్రి బడ్జెట్ ముందురోజు ప్రసంగంలోనే ఆదాయపు పన్ను తగ్గింపు గురించి ఓ హింట్ ఇచ్చారు. బీజేపీ ప్రభుత్వం ఆదాయపు పన్ను మినహాయింపు పెంచుతుందని మధ్యతరగతి 10 ఏళ్లుగా ఎదురుచూస్తోంది, ఓట్లేస్తోంది. ఆఖరికి ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్ వీరి ఆకాంక్షను మన్నించి, ఆర్థిక రంగంలో డిమాండ్ పెంచే ప్రక్రియకి తెరలేపారు. ఇక నుండి, 12 లక్షల రూపాయలలోపు సంపాయించేవారు ఇన్‌కం టాక్సు కట్టక్కరలేదు. ఇదివరకు ఈ పరిమితి 7 లక్షల రూపాయలదాకా ఉండేది. అలాగే, ఆదాయపన్ను ఆరు స్లాబులు చేసి ఒక ఐదుశాతం టాక్స్ రిలీఫ్ ఇచ్చారు. దీనివల్ల పన్ను చెల్లింపుదారులు వారివారి ఆదాయం స్థాయి ప్రకారం యాభైవేల నుండి లక్షన్నర రూపాయల రిలీఫ్ పొందగలరు. ఇది మధ్యతరగతి కోరుకున్న ఉపశమనం. దీనివల్ల ప్రభుత్వం కోల్పోయే ఆదాయం లక్ష కోట్లుగా ఆర్థికమంత్రి చెప్పారు. అయితే, పరిశ్రమలకు ఇచ్చిన ఏడు లక్షల


ఆలయం వద్ద విద్యుద్దీపాలతో అలంకరణ

## నేటి నుంచి అరసవల్లిలో రథసప్తమి వేడుకలు

శ్రీకాకుళం, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): శ్రీకాకుళం జిల్లా అరసవల్లి లోని శ్రీసూర్యనారాయణ స్వామి ఆలయంలో రథసప్తమి వేడుకలు ఆదివారం నుంచి మూడు రోజుల పాటు జరగనున్నాయి. కూటమి ప్రభుత్వం కొలువుదీరాక రథసప్తమి వేడుకలను రాష్ట్ర పండగగా జరిపేందుకు ఉత్తర్వులు జారీచేసింది. ఇందులో భాగంగా ఈ నెల 2 నుంచి 4వ తేదీ వరకు ప్రత్యేక ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలకు తెలుగు రాష్ట్రాలతో పాటు ఒడిశా, ఛత్తీస్‌గఢ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తారు. రథసప్తమి వేడుకల నేపథ్యంలో ఉత్తరాంధ్రలో అన్ని దేవాలయాలకు చెందిన డిప్యూటీ కమిషనర్‌లను, అసిస్టెంట్ కమిషనర్‌లను.. ఇతర విభాగాల అధికారులను ఈ నెల 5వరకు అరసవల్లిలోనే విధులు నిర్వహించేలా ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. అలాగే మూడు రోజుల పాటు హెలికాప్టర్ రైడ్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారు.

ఉత్సవ్ ప్రధాన వేదికపై శనివారం సాయంత్రం గిరిజనుల నృత్యం

## ఉత్సాహంగా అరకు చలి ఉత్సవ్

**రెండో రోజు పోటెత్తిన పర్యాటకులు.. అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

అరకులోయ/డుంబ్రిగుడ, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): 'అరకు చలి ఉత్సవ్' రెండో రోజైన శనివారం ఉత్సాహంగా సాగింది. ప్రధాన కేంద్రమైన డిగ్రీ కళాశాల మైదానం సందర్శకులతో కిటకిటలాడింది. ఉదయం జిల్లా కలెక్టర్ దినేశ్‌కుమార్ బొర్రా గుహల వద్ద నుంచి సైక్లింగ్ పోటీలను ప్రారంభించారు. అనంతరం అరకులోయ ఎంపీడీఓ కార్యాలయం సమీపంలో విలుదగల్ పార్కును ప్రారంభించి, తన తల్లి పేరున మొక్కలు నాటారు. పద్మాపురం బొటానికల్ గార్డెన్‌లో అరకు బొకేను ఆవిష్కరించారు. ప్రధాన వేదికపై సాయంత్రం ప్రదర్శించిన విజయనగరం జిల్లా కళాకారుల చెక్క భజన, అరకులోయ మండలం చొంపి గిరిజనుల ధింసా నృత్యం, శ్రీకాకుళం కళాకారుల తప్పెటగుళ్లు, పార్వతీపురం మన్యం గిరిజనుల కందికొట్ల ప్రదర్శన వీక్షకులను అలరించాయి. మణిపూర్, నాగాలాండ్, తమిళనాడు హ్యాండ్‌లూమ్స్, ఎంబ్రాయిడింగ్ స్టాల్స్ పర్యాటకులతో కిటకిటలాడాయి. చలి ఉత్సవ్‌లో తొలిసారిగా ఏర్పాటు చేసిన హెలికాప్టర్ రైడ్‌కు అనూహ్య స్పందన లభించింది. అయితే సాయంత్రం నుంచి హెలికాప్టర్ రైడ్‌ను నిర్వాహకులు నిలిపివేయడంతో పర్యాటకులు, స్థానికులు తీవ్ర నిరాశకు గురయ్యారు.

# జగన్.. ఏమిటిది!!

## ఎన్నికల కోడ్ అమల్లో ఉంటే ఫీజులపై ఆందోళనలా?

**రీయింబర్స్‌మెంట్ బకాయిలు 800 కోట్లు చెల్లించాక ధర్నాలంటే ఎలా?**

**వైసీపీ నేతల్లో అసంతృప్తి**

(అమరావతి-ఆంధ్రజ్యోతి)

తమ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తీరుపై వైసీపీ ముఖ్య నేతలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. సమయం, సందర్భం లేకుండా ఆందోళనలు చేపట్టాలని ఆదేశించడాన్ని తప్పుబడుతున్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలంటూ ఈ నెల ఐదో తేదీన 'ఫీజు పోరు' జరపాలని పిలుపివ్వడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వానికి తగినంత సమయం ఇవ్వకుండానే.. రైతు పోరు, విద్యుత్ చార్జీల పోరు నిర్వహించాలని ఆదేశించారని.. ఈ రెండు కార్యక్రమాలకూ రైతుల నుంచి, ప్రజల నుంచి ఏ మాత్రం మద్దతు రాలేదని గుర్తుచేస్తున్నారు. అవి అట్టర్ ఫ్లాప్ అయ్యాయని.. ఇప్పుడు ఫీజు పోరుకూ అదే పరిస్థితి ఎదురవుతుందని స్పష్టం చేస్తున్నారు. జగన్ జమానాలో చెల్లించకుండా పెండింగ్‌లో పెట్టిన విద్యాదీవెన బకాయిల్లో రూ.800 కోట్లను కూటమి ప్రభుత్వం ఇటీవలే విడుదల చేసింది. మరోవైపు.. ప్రస్తుతం రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉంది. ఈ సమయంలో ధర్నాలు చేయడం సముచితంగా ఉండదని వైసీపీ నేతలు అంటున్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలు వరుసగా విఫలమవుతుంటే.. అందుకు కారణాలు తెలుసుకోకుండా మొండిగా ఇంకొన్ని చేపట్టాలనడం తగదని చెబుతున్నారు. ఇచ్చిన హామీలను మన హయాంలో ఎలా అమలు చేశారో ప్రజలు చర్చించుకుంటున్నారని ప్రస్తావిస్తున్నారు. 2019 మే నెలాఖరులో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన జగన్.. 2020 జనవరిదాకా సంక్షేమ హామీలను అమలు చేయలేదు. విద్యాదీవెన పథకాన్ని ఏకంగా ఒక ఏడాది ఎగవేశారు. ఐదేళ్ల పాలనలో నాలుగేళ్లలో మాత్రమే సంక్షేమ పథకాలకు నిధులు మంజూరు చేశారు. చివరి ఏడాది బటన్ నొక్కుతానంటూ షెడ్యూల్‌ను ప్రకటించినా.. ఎన్నికల కోడ్ వచ్చిందంటూ చేతులెత్తేశారు. ఇప్పుడేమో.. తాను ఓడిపోవడం వల్లే జనాలకు సంక్షేమం అందడం లేదని ప్రచారం చేసుకుంటున్నారు.

**జనంలోకి ఎప్పుడో!**

సార్వత్రిక ఎన్నికల్లో ఘోర పరాభవాన్ని చవిచూశాక.. అందుకు కారణాలేంటో నాయకులతో జగన్ చర్చించలేదు. ప్రజల్లోకి కూడా వెళ్లలేదు. అనుకూల మీడియా ముందు.. తానుంటే ఇలా జరిగేది.. అలా జరిగేదని చెబుతూ వస్తున్నారు. సంక్రాంతి తర్వాత జిల్లాల్లో పర్యటిస్తానని.. లోక్‌సభా నియోజకవర్గాల వారీగా మూడు రోజుల చొప్పున బస చేస్తానని గతంలో ఆయన ప్రకటించారు. కానీ తన కుమార్తె కాలేజీ స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు సతీసమేతంగా లండన్ వెళ్లారు. 4వ తేదీన తాడేపల్లి ప్యాలెస్‌లో జరిగే పార్టీ నేతల సమావేశంలో జనంలోకి ఎప్పుడు వెళ్తారో షెడ్యూల్ ప్రకటిస్తారని చెబుతున్నా.. వైసీపీ నేతలకు నమ్మకం కుదరడం లేదు. ఇంకోవైపు.. జగన్ లండన్‌లో ఉండగానే.. ఆయనకు కుడిభుజంలా మెలిగిన విజయసాయిరెడ్డి రాజ్యసభకు, వైసీపీకి రాజీనామా చేశారు. రాజీనామా విషయాన్ని లండన్ పర్యటనలో ఉన్న జగన్‌కు స్వయంగా ఫోన్ చేసి చెప్పానని ప్రకటించారు కూడా. ఈ పరిణామంపై జగన్ ఇప్పటిదాకా అధికారికంగా స్పందించలేదు. కానీ విజయసాయిరెడ్డి రాజీనామాను ఆమోదిస్తున్నట్లు వైసీపీ నాయకత్వం అధికారికంగా ప్రకటించింది.

### 5న వైసీపీ ఫీజు పోరు

అమరావతి, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): ఈనెల 5న రాష్ట్రవ్యాప్తంగా ఫీజు పోరు చేపట్టాలని వైసీపీ నేతలకు పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పిలుపు ఇచ్చారు. 4న తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ నేతలతో జగన్ సమావేశం కానున్నారు. లండన్ పర్యటన నుంచి శుక్రవారం జగన్ దంపతులు బెంగళూరుకు చేరుకున్నారు. సోమవారం తాడేపల్లి నివాసానికి చేరుకుంటారు. మంగళవారం అందుబాటులో ఉన్న నేతలతో సమావేశమవుతారు.

తిరుపతిలో బైరాగిపట్టెడ పద్మావతి పార్కు వద్ద తొక్కిసలాట వివరాలను తెలుసుకుంటున్న జస్టిస్ సత్యనారాయణమూర్తి

## తొక్కిసలాటపై న్యాయ విచారణ ప్రారంభం

**ఘటనా స్థలాన్ని పరిశీలించిన జస్టిస్ సత్యనారాయణమూర్తి**

తిరుపతి, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): వైకుంఠ ద్వార దర్శన టోకెన్ల జారీ సందర్భంగా గత నెల 8న తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటనపై న్యాయ విచారణ ప్రారంభమైంది. విచారణ కమిషన్‌గా నియమితులైన ఏపీ హైకోర్టు రిటైర్డు జడ్జి జస్టిస్ ఎం.సత్యనారాయణమూర్తి శనివారం మధ్యాహ్నం తిరుపతి కలెక్టరేట్‌కు చేరుకుని అక్కడ ఏర్పాటు చేసిన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం తొక్కిసలాట ఘటనపై ప్రభుత్వానికి అందిన నివేదికలను పరిశీలించారు. ఆపై విచారణకు పిలవాల్సిన అధికారులు, ఉద్యోగులు, ఇతర వ్యక్తులకు నోటీసులు నిద్ధం చేయించారు. సాయంత్రం తొక్కిసలాట జరిగిన బైరాగిపట్టెడ పద్మావతి పార్కు వద్దకు చేరుకున్నారు. అక్కడ ప్రధాన గేటును, పక్కనే ఉన్న చిన్న గేటును పరిశీలించారు. అనంతరం అక్కడి నుంచి అతిథి గృహానికి చేరుకున్నారు. కాగా, తొక్కిసలాట ఘటనపై న్యాయ విచారణ ప్రారంభం కావడంతో కీలక బాధ్యతలు నిర్వర్తించిన అధికారులు, ఘటన జరిగిన రోజు సంబంధిత ప్రదేశంలో విధుల్లో ఉన్న అధికారులు, ఉద్యోగుల్లో గుబులు మొదలైంది.

### శ్రీవారి సేవలో జస్టిస్ సత్యనారాయణమూర్తి

తిరుమల ఆలయం ముందు జస్టిస్ సత్యనారాయణ మూర్తి, జస్టిస్ వెంకట జ్యోతిర్మయి

తిరుపతి తొక్కిసలాట ఘటన ఎంక్వైరీ కమిషన్ హెడ్, ఏపీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఎం.సత్యనారాయణ మూర్తి శనివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో ఆయన శ్రీవారిని దర్శించుకున్నారు. అలాగే ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి కూడా శ్రీవారిని దర్శించుకున్నారు.

## జీబీఎస్‌పై భయం వద్దు

**రాష్ట్ర ప్రజలకు ఆరోగ్య శాఖ భరోసా**

అమరావతి, ఫిబ్రవరి 1 (ఆంధ్ర జ్యోతి): గులియన్-బారే సిండ్రోమ్ (జీబీఎస్).. ప్రస్తుతం భారత్‌లో తీవ్ర కలకలం రేపుతున్న రుగ్మత ఇది. బ్యాక్టీరియా, వైరల్ ఇన్ఫెక్షన్ కారణంగా రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారు ఈ జీబీఎస్ బారినపడే అవకాశం ఉంది. మహారాష్ట్రలో ఇప్పటికే వంద కేసుల వరకూ నమోదయ్యాయి. తాజాగా హైదరాబాద్‌లోనూ ఈ కేసు ఒకటి వెలుగు చూడడం మరింత ఆందోళన రేపింది. ఈ నేపథ్యంలో జీబీఎస్‌పై ఎలాంటి భయాందోళన అవసరం లేదని రాష్ట్ర ఆరోగ్యశాఖ స్పష్టం చేసింది.

## ట్రిపుల్ ఐటీల్లో రెగ్యులర్ పోస్టుల భర్తీకి చర్యలు

వెంపల్లి, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో నాలుగు ట్రిపుల్ ఐటీల్లో 660 రెగ్యులర్ అధ్యాపకుల పోస్టుల భర్తీ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉందని ఆర్జీయూకేటీ ఉప కులపతి ప్రొఫెసర్ విజయ్‌కుమార్ తెలిపారు. ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కోర్టు సమస్యలను క్లియర్ చేయించి వీలైనంత త్వరగా నోటిఫికేషన్ ఇద్దామని ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ చెప్పారన్నారు. ఈ ఏడాది రూ.545 కోట్లు అవసరమని ప్రభుత్వానికి ప్రతిపాదన పంపినట్లు తెలిపారు.

## విజయసాయి రెడ్డి విదేశీ పర్యటనకు అనుమతి

హైదరాబాద్, ఆంధ్రజ్యోతి (ఫిబ్రవరి 1): మాజీ రాజ్యసభ సభ్యుడు వి.విజయసాయి రెడ్డి విదేశీ పర్యటనకు నాంపల్లి కోర్టు షరతులతో కూడిన అనుమతి ఇచ్చింది. వైఎస్ జగన్ ఆదాయానికి మించిన అక్రమాస్తుల కేసుల్లో విజయసాయి రెడ్డి ఏ2గా ఉన్న నేపథ్యంలో ఆయన విదేశాలు వెళ్లాలంటే కోర్టు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంది. దీంతో గత నెల 24న నెల రోజులు నార్వే, ఫ్రాన్స్ పర్యటనకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాల్సిందిగా నాంపల్లి లోని సీబీఐ కోర్టులో సాయిరెడ్డి పిటిషన్ దాఖలుచేశారు. విచారణ జరిపిన సీబీఐ కోర్టు నెల కాకుండా 15 రోజులు విదేశాల్లో ఉండేందుకు అనుమతి ఇచ్చింది. ఈనెల 10వ తేదీ నుంచి వచ్చే మార్చి 10వ తేదీ మధ్య విదేశీ పర్యటనకు వెళ్లేందుకు వెసులుబాటు కల్పించింది.


శనివారం రాజ్‌భవన్‌లో గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తున్న డీజీపీ హరీశ్ కుమార్ గుప్త

## గవర్నర్‌ను కలిసిన నూతన డీజీపీ గుప్తా

అమరావతి, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర నూతన డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం ఉదయం రాజ్‌భవన్‌కు వెళ్లిన ఆయన గవర్నర్‌కు పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా గవర్నర్ కొత్త డీజీపీకి అభినందనలు తెలిపారు. అనంతరం రాష్ట్రంలోని శాంతిభద్రతలపై అడిగి తెలుసుకున్నారు.

## చిత్తడి నేలలను రక్షించుకోవాలి

**ప్రభుత్వానికి సహకరించాలి: డిప్యూటీ సీఎం పవన్**

అమరావతి, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): పర్యావరణ వ్యవస్థలో ప్రధానమైన చిత్తడి నేలల ప్రాధాన్యాన్ని అందరూ గుర్తించి, వాటిని పరిరక్షించుకోవాలని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం సందర్భంగా శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 'దేశంలోని అతిపెద్ద మంచినీటి సరస్సుల్లో ఒకటి కొల్లేరు. రెండో అతిపెద్ద ఉప్పునీటి సరస్సు పులికాట్. సముద్ర జీవజాలానికి కీలకమైంది ఉప్పుటేరు. ఈ చిత్తడి నేలలు సహజ నీటి శుద్ధి కేంద్రాలు, కార్బన్ నిల్వ కేంద్రాలు, వర్షపు నీటిని భూగర్భానికి చేరుస్తూ, పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో అసాధారణమైనవి. ఈ భూములు పక్షుల సంరక్షణకు, మత్స్య సంపదకు మాత్రమే కాకుండా వ్యవసాయానికి ఉపయోగపడుతూ వేలాది మందికి జీవనాధారంగా ఉన్నాయి. ఈ విలువైన వనరులను రక్షించడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటోంది. ఆక్రమణలను నివారించేందుకు, భౌగోళిక హద్దులను నిర్ధారించేందుకు కృషి జరుగుతోంది. అయితే పర్యావరణ పరిరక్షణ కేవలం ప్రభుత్వ బాధ్యతే కాదు. మనందరి బాధ్యత. వాటిని కాపాడుకోవటానికి ప్రతి ఒక్కరూ ముందుకురావాలి' అని పవన్ పేర్కొన్నారు.

## ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఏబీవీ

**హోంశాఖ ఉత్తర్వులు**

అమరావతి, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు నియమితులయ్యారు. ఈ మేరకు హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్ శనివారం ఉత్తర్వులు జారీచేశారు. వైసీపీ ప్రభుత్వంలో తీవ్ర ఇబ్బందులకు గురైన ఆయనకు కూటమి ప్రభుత్వం ఈ మేరకు అవకాశం కల్పించింది. ఏబీవీ ఈ పోస్టులో రెండేళ్ల పాటు కొనసాగనున్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వంలో ఇంటెలిజెన్స్ చీఫ్‌గా పని చేసిన ఏబీవీపై జగన్ సర్కార్ కక్షపూరితంగా వ్యవహరించింది. సీనియర్ ఐపీఎస్ అయిన ఆయన్ను రెండుసార్లు సస్పెండ్ చేసింది. సస్పెన్షన్ ఎత్తివేయడంతో పాటు పోస్టింగ్ కోసం ఆయన కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చింది. అయినా వైసీపీ ప్రభుత్వం ఆయనపై తన వైఖరి కొనసాగించింది. పదవీ విరమణ చివరి రోజు పోస్టింగ్ ఇవ్వడంతో ఒకే రోజు బాధ్యతలు స్వీకరించి.. అదే రోజు రిటైర్ అవ్వాల్సిన పరిస్థితి కల్పించింది. జగన్ ప్రభుత్వ కక్షసాధింపునకు వెంకటేశ్వరరావు దాదాపు నాలుగేళ్ల సర్వీస్‌ను కోల్పోయారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏబీవీపై సస్పెన్షన్‌ను ఎత్తివేయడంతో పాటు సర్వీస్ మొత్తాన్ని క్రమబద్ధీకరించింది.

## ప్రభుత్వ సలహాదారుగా ఆర్పీ ఠాకూర్

అమరావతి, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): మాజీ డీజీపీ ఆర్పీ ఠాకూర్ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారునిగా నియమితులయ్యారు. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా ఉత్తర్వులు జారీచేశారు. రెండేళ్ల పాటు ఆయన ఈ బాధ్యతలు నిర్వహించనున్నారు. ఢిల్లీలోని ఏపీ భవన్ కేంద్రంగా ఠాకూర్ పనిచేస్తారు. సలహాదారుల వేతనాలకు సంబంధించిన జీవోలను ప్రత్యేకంగా ఇస్తామని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## తిరుపతిలో రాజకీయ హైడ్రామా

**డిప్యూటీ మేయర్ ఎన్నిక ముందు అనూహ్య పరిణామాలు**

**రంగంలోకి మంత్రి అనగాని**

**టీడీపీలో చేరేందుకు సిద్ధమైన అభ్యర్థి**

**మార్చేస్తున్నట్టు వైసీపీ ప్రకటన**

తిరుపతి, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఎన్నిక నేపథ్యంలో రాజకీయ హైడ్రామా చోటు చేసుకుంది. శనివారం తిరుపతిలో అనూహ్య పరిణామాలు జరిగాయి. ఏకంగా వైసీపీ డిప్యూటీ మేయర్ అభ్యర్థి మారిపోయారు. రెండు రోజుల క్రితం డిప్యూటీ మేయర్ అభ్యర్థిగా 42వ డివిజన్ కార్పొరేటర్ శేఖర్ రెడ్డిని ప్రకటించిన వైసీపీ 20 మంది కార్పొరేటర్లతో క్యాంపు రాజకీయాలకు తెర లేపింది. ఈ నేపథ్యంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ తిరుపతికి చేరుకుని డిప్యూటీ మేయర్ ఎన్నికపై కూటమి పార్టీల నేతలలో చర్చించారు. ఈ క్రమంలో కార్పొరేషన్ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన పలు నిర్మాణాలను శనివారం పాక్షికంగా తొలగించారు. ఇందులో వైసీపీ కార్పొరేటర్ శేఖర్ రెడ్డితో పాటు పలువురి భవనాలు ఉన్నాయి. శేఖర్ రెడ్డి భవనం కూల్చివేత సందర్భంగా రాజకీయ రగడ మొదలైంది. ఇంతలో శేఖర్ రెడ్డి టీడీపీలో చేరేందుకు సిద్ధపడి వైసీపీకి షాకిచ్చారు. దీంతో వైసీపీ జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర రెడ్డి మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి.. కూటమి నాయకుల చర్యలను తప్పుపట్టారు. శేఖర్ రెడ్డి స్థానంలో అక్కడే ఉన్న వైసీపీ కార్పొరేటర్ లక్ష్మీ భాస్కరరెడ్డిని డిప్యూటీ మేయర్ అభ్యర్థిగా ప్రకటించేశారు. మరోవైపు కూటమి పార్టీల అభ్యర్థిపై కసరత్తు జరుగుతోంది. టీడీపీ తరపున గెలిచిన ఏకైక కార్పొరేటర్ ఆర్సీ మునికృష్ణ, వైసీపీ అసమ్మతి కార్పొరేటర్లను కూటమి వైపు తీసుకొచ్చేందుకు కృషి చేసిన నరసింహాచారి పేర్లు పరిశీలనలో ఉన్నట్లు సమాచారం.

## ఆర్థోటిక్స్, ప్రోస్తెటిక్స్ రంగంలో నూతన ఆవిష్కరణలు

**ఓపీఏఐ జాతీయ అధ్యక్షుడు ఎంసీ దాస్**

**మెడ్‌టెక్ జోన్‌లో ఓపీఏఐ సదస్సు**

ఉక్కుటౌన్ షిప్ (విశాఖపట్నం), ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): ఆర్థోటిక్స్ ప్రోస్తెటిక్స్ (కృత్రిమ అవయవాల తయారీ) రంగంలో నూతన ఆవిష్కరణలు లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఓపీఏఐ (ఆర్థోటిక్స్ ప్రోస్తెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా) జాతీయ అధ్యక్షుడు ఎంసీ దాస్ అన్నారు. విశాఖలోని మెడ్‌టెక్ జోన్‌లో ఓపీఏఐ ఆధ్వర్యంలో మిడ్‌కాన్-2025 సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతన ఆవిష్కరణలకు మెడ్‌టెక్ జోన్ ప్రపంచంలోనే అగ్రగామిగా ఉందన్నారు. మెడ్‌టెక్ జోన్ సీఈవో డాక్టర్ జితేంద్రశర్మ మాట్లాడుతూ.. జోన్‌లో

సదస్సులో బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఓపీఏఐ జాతీయ అధ్యక్షుడు ఎంసీ దాస్, మెడ్‌టెక్ జోన్ సీఈవో డాక్టర్ జితేంద్ర శర్మ

మాస్క్ నుంచి ఎంఆర్ఐ యంత్రాల వరకు తయారు చేస్తున్నామన్నారు. ఓ కృత్రిమ అవయవ ఉత్పత్తి కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేశామన్నారు. సదస్సుకు దేశవ్యాప్తంగా 28 రాష్ట్రాల నుంచి 800 మందిపైగా నిపుణులు, పరిశోధకులు, తయారీదారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన ఆవిష్కరణల బ్రోచర్‌ను ఆవిష్కరించారు.

## జోలాపుట్టు జలాశయంలో పడవ బోల్తా

**ఇద్దరు బాలురు గల్లంతు**

**నాటు పడవలో రీల్స్ చేస్తుండగా ప్రమాదం**

అమిత్, శివ

ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి ): ఆంధ్ర-ఒడిశా సరిహద్దు ప్రాంతంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు సమీపాన గల జోలాపుట్టు జలాశయంలో శనివారం సాయంత్రం పడవ మునిగి ఇద్దరు బాలురు గల్లంతయ్యారు. ప్రమాద సమయంలో పడవలో ముగ్గురు ఉండగా.. ఒకరు సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్నారు. పడవలో రీల్స్ చేస్తుండగా ఈ ప్రమాదం సంభవించినట్టు తెలిసింది. విశ్వసనీయ సమాచారం మేరకు ఒడిశా రాష్ట్రం కోరాపుట్ జిల్లా బిల్లాపుట్టు పంచాయతీ జోలాపుట్టు (ఆర్ఎఫ్ ఒడిశా)కు చెందిన వి.అమిత్ (15), కె.గౌతమ్ (15), వి.శివ (15) స్నేహితులు. వీరు జోలాపుట్టులో పదో తరగతి చదువుతున్నారు. శనివారం సాయంత్రం ముగ్గురూ జలాశయం వద్దకు వెళ్లి ఒడ్డున ఉన్న నాటు పడవపై లోపలకు వెళ్లి రీల్స్ చేయసాగారు. ఆ సమయంలో పడవ అదుపు తప్పి బోల్తాపడింది. గమనించిన జలాశయం గార్డ్ కేకలు వేస్తూ ప్రమాదం జరిగిన ప్రదేశం వైపు వెళ్లారు. అక్కడకు చేరుకునేలోపు గౌతమ్ ఈదుకుంటూ ఒడ్డుకు చేరుకుని, భయంతో పారిపోయాడు. అమిత్, శివ నీట మునిగిపోయారు. అగ్నిమాపక అధికారులు, పోలీసులు గాలింపు చేపట్టినా గల్లంతైన బాలుర ఆచూకీ లభించలేదు.


**దక్షిణ మధ్య రైల్వే**
మమ్మల్ని అనుసరించండి @SCRailwayindia
దమరైల్వేలోని టెండరు ప్రకటన వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in లో చూడవచ్చును
PUB/D/105
**టెండరు ప్రకటన నం.24-Mech-CONV-TPTY-24-25 తేది 29.01.2025**

భారత రాష్ట్రపతి తరపున Dy.CME/CRS/TPTY వారు దిగువ తెలిపిన ముగింపు తేదీన 15:00 గం. వరకు పేర్కొన్న టెండరు నం. కొరకు ఇ-టెండర్లు కోరుచున్నారు. టెండర్లు తమ ఒరిజినల్/ రిజైజ్డ్ బిడ్లను ముగింపు తేది & సమయం వరకు మాత్రమే దాఖలు చేయవలెను. ఈ టెండరుకు మాన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు, మరియు ఏవేని అట్టి మాన్యువల్ ఆఫర్ అందితే వెంటనే విస్మరించబడును.

**క్ర.నం:** 1 **పని వివరణ:** టెండరు నం. 24-Mech-CONV-TPTY-24-25 తేది: 29.01.2025 **కోచ్‌లు క్యాంపింగ్ కోచ్‌లుగా మార్పు. సుమారు వ్యయం:** రూ.9,64,818.21/- (తొమ్మిది లక్షల అరవై నాలుగు వేల ఎనిమిది వందల పద్దెనిమిది రూపాయల ఇరవైఒక్క పైసలు మాత్రమే), **బిడ్ సెక్యూరిటీ:** రూ.19,300/- (పందొమ్మిది వేల మూడు వందల రూపాయలు మాత్రమే) **పూర్తి చేయు కాలం:** 06 నెలలు **ముగింపు తేది:** 19.02.2025న 15.00 గం.

వెబ్‌సైట్ వివరాలు: www.ireps.gov.in
టెండరు పూర్తి వివరాలను చూపే నోటీసు బోర్డు ఉన్న ప్రదేశం: చీఫ్ వర్క్‌షాప్ మేనేజర్, క్యారేజ్ రిపేర్ షాప్, తిరుపతి వారి కార్యాలయం.
డివ్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్, CRS, తిరుపతి

**ఇ-టెండరు ప్రకటన నం.ELS-BZA-eTN-27-2024-25 తేది: 30.01.2025**
PUB/D/105
భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకందారు దిగువ పని కొరకు **21.02.2025న 15:00** గం. వరకు ఇ-టెండరు కోరుచున్నారు.

**క్ర.నం:** 1 **టెండరు నం:** B/E.221/TRS/RC 530 **ఇ-టెండరు నం.** No.ELS-BZA-eTN-27-2024-25 తేది 30.01.2025 **పని వివరాలు: పని పేరు:** రెండు (02) సంవత్సరాల కాలావ్యవధి కొరకు ఎలక్ట్రానిక్ లోకో షెడ్, విజయవాడ వద్ద మేజర్ షెడ్యూల్స్‌లోని BG ఎలక్ట్రానిక్ లోకోమోటివ్స్ (PU పెయింటింగ్ - 57 లోకోస్ & ఎనామెల్ పెయింటింగ్ - 37 లోకోస్) పెయింటింగ్. **వరిమాణం:** 94 నం.లు. **పూర్తిచేయు కాలం:** 24 నెలలు, **టెండరు విలువ:** రూ.60,19,002.75 (GST సహా) **ఐయానా (బిడ్ సెక్యూరిటీ):** రూ.1,20,400/- **టెండరు డాక్యుమెంట్ ధర:** 0 **టెండరు ముగింపు తేదీ & సమయం:** 21.02.2025న 15.00 గం.

1) ఏదేని టెండరు కొరకు ఏవేని మార్పులు/ /సవరణలు గమనించడానికి టెండరు ముగింపు తేదీకి ముందు వెబ్‌సైట్ www.ireps.gov.in దర్శించాలని కాగోరు టెండరుదారులకు సూచించడమైనది.
సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, (TRS) ELS, విజయవాడ
A0129
**తదుపరి టెండరు నిబంధనలు / వివరాల కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు దర్శించండి వెబ్‌సైట్: https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in**



**గౌరవనీయ ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటి రెగ్యులేటరీ కమీషన్ (APERC) వారి సమక్షములో**
విద్యుత్ నియంత్రణ భవన్, 220/132/33/11 కెవి, ఎ.పి. ట్రాన్స్‌కో, ఎన్.పి.డి.సి.ఎల్, సమీపంలో, విన్నకోటపాడు రోడ్, కర్నూల్ - 518002
**ఆంధ్రప్రదేశ్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్**
**బహిరంగ ప్రకటన**
యావన్మందికి తెలియజేయడమైనగా, 29-01-2025 నాటి ఆమోదిత ప్రొసీడింగ్స్ ని గౌరవ విద్యుత్ నియంత్రణ మండలి యొక

## ఆర్‌బీఐ, పీఎస్‌బీల నుంచి రూ.2.56 లక్షల కోట్ల డివిడెండ్

వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26)లో ఆర్‌బీఐతో పాటు ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు (పీఎస్‌బీ), ఆర్థిక సేవల సంస్థల నుంచి డివిడెండ్ రూపంలో రూ.2.56 లక్షల కోట్ల మేర ఆదాయం సమకూర వచ్చని కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో అంచనా వేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2024-25) ఈ అంచనా రూ.2.34 లక్షల కోట్లుగా అంచనా వేసింది. ప్రభుత్వ రంగ సంస్థలు, ఇతర పెట్టుబడులపై డివిడెండ్ల రూపంలో 2025-26లో మొత్తం రూ.3.25 లక్షల కోట్ల ఆదాయం సమకూరవచ్చని కేంద్రం భావిస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరానికి అంచనా రూ.2.89 లక్షల కోట్లుగా ఉంది.




## డిజిన్వెస్ట్‌మెంట్ లక్ష్యం రూ.47,000 కోట్లు

వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26)లో ప్రభుత్వ రంగ సంస్థల్లో పెట్టుబడుల ఉపసంహరణ (డిజిన్వెస్ట్‌మెంట్) ద్వారా రూ.47,000 కోట్ల ఆదాయం సమకూర్చుకోవాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. కాగా, ఈ ఆర్థిక సంవత్సరానికి (2024-25) డిజిన్వెస్ట్‌మెంట్ టార్గెట్‌ను తొలుత నిర్దేశించిన రూ.50,000 కోట్ల నుంచి రూ.33,000 కోట్లకు కుదించింది. ప్రభుత్వ ఆస్తుల నగదీకరణ విషయంలో వచ్చే ఆర్థిక సంవత్సరం త్వరితగతిన ముందుకు సాగనున్నట్లు డిజిన్వెస్ట్‌మెంట్, పబ్లిక్ అసెట్ మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్ (దీపమ్) కార్యదర్శి అరుణిష్ చావ్లా తెలిపారు.



## స్టార్టప్స్ కోసం రూ.10,000 కోట్ల ఫండ్

కీలకమైన 27 రంగాల్లో అంకుర (స్టార్టప్) సంస్థలను ప్రోత్సహించడం పైనా ఆర్థిక మంత్రి నిర్మల దృష్టి పెట్టారు. ఇందుకోసం రూ.10,000 కోట్లతో ఫండ్ ఆఫ్ ఫండ్స్ స్కీమ్ (ఎఫ్ఎఫ్ఎస్) పేరుతో ప్రత్యేక ఫండ్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. సెబీ వద్ద నమోదైన స్టార్టప్ కంపెనీల్లో పెట్టుబడి పెట్టే ఆల్టర్‌నేట్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్ (ఏఐఎఫ్)కు భారత చిన్న పరిశ్రమల అభివృద్ధి బ్యాంక్ (సిడ్బీ) ద్వారా ఈ ఫండ్ నిధులు సమకూరుస్తారు. స్టార్టప్స్‌లో పెట్టుబడి పెట్టే ఏఐఎఫ్‌లు ఇప్పటికే రూ.91,000 కోట్ల పెట్టుబడులకు సంబంధించి హామీలు పొందినట్లు ఆర్థిక మంత్రి చెప్పారు. ఎఫ్ఎఫ్ఎస్ ద్వారా ప్రభుత్వం దీనికి అదనంగా రూ.10,000 కోట్లు అందించబోతోంది. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలంటే, ఎఫ్ఎఫ్ఎస్ ద్వారా అందే పెట్టుబడుల కంటే, ఏఐఎఫ్‌లు రెండింతల మొత్తాన్ని ఆయా స్టార్టప్ కంపెనీల్లో పెట్టుబడులుగా పెట్టాల్సి ఉంటుంది. దేశంలో కృత్రిమ మేధ (ఏఐ), బయోటెక్నాలజీ, నానోటెక్నాలజీ, రోబోటిక్స్, టెక్నాలజీ హార్డ్‌వేర్, అగ్‌మెంటెడ్ రియాలిటీ, వర్చువల్ రియాలిటీ రంగాలకు చెందిన అంకుర సంస్థల అభివృద్ధికి ఈ ఎఫ్ఎఫ్ఎస్ మరింత ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. స్టార్టప్ కంపెనీలకు ఇచ్చే హామీతో కూడిన రుణాల పరిమితిని రూ.10 కోట్ల నుంచి రూ.20 కోట్లకు పెంచుతున్నట్లు ఆర్థిక మంత్రి బడ్జెట్‌లో ప్రకటించారు.

## జీసీసీలకు జాతీయ విధానం

ఇటీవల ఐటీ కంపెనీలకు దీటుగా ఎదుగుతున్న గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్స్ (జీసీసీ)ను దేశంలోని ద్వితీయ శ్రేణి నగరాలకూ విస్తరించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం ఒక జాతీయ విధానాన్ని రూపొందించబోతున్నట్లు ఆర్థిక మంత్రి సీతారామన్ ప్రకటించారు. ద్వితీయ శ్రేణి నగరాల్లో జీసీసీలను ప్రోత్సహించేందుకు ఈ విధానం రాష్ట్ర ప్రభుత్వాలకు మార్గదర్శకంగా ఉండబోతోంది. దీనికి తోడు విద్యా రంగంలో ఏఐని ప్రోత్సహించేందుకు రూ.500 కోట్ల పెట్టుబడితో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ) ఏర్పాటు చేయబోతున్నట్లు ఆర్థిక మంత్రి ప్రకటించారు. ప్రైవేటు భాగస్వామ్యంతో దేశంలో నవ కల్పనలను ప్రోత్సహించేందుకూ మరో రూ.20,000 కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు.

## నౌకా రంగానికి రూ.25,000 కోట్లతో నిధి

దేశంలో నౌకా పరిశ్రమ అభివృద్ధికీ కేంద్ర ఆర్థిక మంత్రి ఈ బడ్జెట్‌లో పెద్ద పీట వేశారు. మారిటైమ్ డెవలప్‌మెంట్ ఫండ్ (ఎండీఎఫ్) పేరుతో ఇందుకోసం ఏకంగా రూ.25,000 కోట్లతో ప్రత్యేక నిధి ఏర్పాటు చేశారు. ఇందులో 49 శాతం ప్రభుత్వం, మిగతా 51 శాతం నిధులను ప్రైవేటు రంగం, రేవులు సమకూరుస్తాయి. ఈ ఫండ్ ద్వారా 2030 నాటికి భారత నౌకా రంగం రూ.1.5 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించే అవకాశం ఉందని ఆర్థిక మంత్రి తెలిపారు. దేశంలో నౌకల తయారీని ప్రోత్సహించేందుకూ ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. ఇందుకోసం దిగుమతి చేసుకునే నౌకల విడి భాగాలను మరో పదేళ్ల పాటు దిగుమతి సుంకాల నుంచి మినహాయించారు. దేశంలో నౌకల తయారీని ఈ చర్య ఎంతగానో ప్రోత్సహిస్తుందని భావిస్తున్నారు. ప్రస్తుతం సముద్ర రవాణాకు మాత్రమే ఉన్న టన్నేజ్ పన్ను పథకాన్ని దేశంలోని జల మార్గాల్లో తిరిగే నౌకలకూ విస్తరిస్తున్నట్లు ప్రకటించారు.

### తోలు పరిశ్రమ కోసం ప్రత్యేక పథకం

దేశంలో తోలు, పాదరక్షల పరిశ్రమ అభివృద్ధికి ఆర్థిక మంత్రి బడ్జెట్‌లో ప్రత్యేక చర్యలు ప్రకటించారు. ఇందుకోసం ఉత్పత్తి ఆధారిత ప్రత్యేక పథకం తీసుకురానున్నట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా ఈ రంగాల్లో 22 లక్షల మందికి ఉపాధి, రూ.4 లక్షల కోట్ల టర్నోవర్, రూ.1.1 లక్షల కోట్ల ఎగుమతులు సాధ్యమవుతాయన్నారు. కీలక మార్కెట్లలో పరిస్థితులు ఆశాజనకంగా ఉన్నందున ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) మన దేశ తోలు, పాదరక్షల ఎగుమతి 600 కోట్ల డాలర్లకు (సుమారు రూ.51,900 కోట్లు) చేరే అవకాశం ఉందన్నారు. ఎగుమతులను ప్రోత్సహించేందుకు వీలుగా వెట్ బ్లూ లెదర్ దిగుమతులపై సుంకాన్ని పూర్తిగా రద్దు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.

## కీలక టెక్నాలజీ ప్రాజెక్టులకు రూ.18,000 కోట్లు

కీలక టెక్నాలజీ ప్రాజెక్టులకు ప్రభుత్వం కేటాయింపులు పెంచింది. వచ్చే ఆర్థిక సంవత్సరానికి గాను మొబైల్ ఫోన్లు, ఐటీ హార్డ్‌వేర్, రంగాలకు ఉత్పత్తి అనుసంధానిత ప్రోత్సాహకాల (పీఎల్ఐ)తో పాటు సెమీకండక్టర్ పథకం, ఇండియాఏఐ మిషన్ కోసం వార్షిక ప్రాతిపదికన 84 శాతం పెంపుతో రూ.18,000 కోట్లు కేటాయించింది. కాగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ ప్రాజెక్టుల కేటాయింపులను రూ.9,766 కోట్లకు సవరించింది. దేశంలో కృత్రిమ మేధ (ఏఐ) ఆవరణ వ్యవస్థ అభివృద్ధితో పాటు ఇందుకు అవసరమైన మౌలిక వసతులకు ఆర్థిక మద్దతు కల్పించేందుకు ప్రారంభించిన ఇండియాఏఐ మిషన్‌కు ఈసారి కేటాయింపులను 11 రెట్లకు పెంచి రూ.2,000 కోట్లకు చేర్చారు. కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖకు మొత్తం రూ.26,026.25 కోట్లు కేటాయించారు.

# ఎంఎస్ఎంఈలకు ఊతం

### వాటి వర్గీకరణలో పెట్టుబడి, టర్నోవర్ పరిమితి భారీగా పెంపు

- సూక్ష్మ పరిశ్రమలకు రూ.5 లక్షల పరిమితితో కూడిన క్రెడిట్ కార్డులు
- సూక్ష్మ, చిన్న సంస్థలకు క్రెడిట్ గ్యారెంటీ పథకం పరిమితి రూ.10 కోట్లకు పెంపు
- వచ్చే ఐదేళ్లలో ఈ సంస్థలకు రూ.1.5 లక్షల కోట్ల అదనపు రుణాలు

న్యూఢిల్లీ: దేశ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన సూక్ష్మ, చిన్న, మధ్య స్థాయి పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) రంగాన్ని బలోపేతం చేసేందుకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈసారి బడ్జెట్‌లో పలు చర్యలు ప్రకటించారు. ఎంఎస్ఎంఈల వర్గీకరణకు సంబంధించిన పెట్టుబడి పరిమితిని 2.5 రెట్లు, టర్నోవర్ లిమిట్‌ను 2 రెట్లు పెంచారు. రూ.2.5 కోట్ల వరకు పెట్టుబడి, రూ.10 కోట్ల వరకు వార్షిక టర్నోవర్ కలిగిన వాటిని సూక్ష్మ పరిశ్రమగా పరిగణిస్తారు. రూ.25 కోట్ల వరకు పెట్టుబడి, రూ.100 కోట్ల వరకు టర్నోవర్ కలిగినవి చిన్న స్థాయి పరిశ్రమల పరిధిలోకి వస్తాయి. రూ.125 కోట్ల వరకు పెట్టుబడి, రూ.500 కోట్ల వరకు టర్నోవర్ కలిగిన వాటిని మధ్య స్థాయి పరిశ్రమగా పరిగణిస్తారు. ఎంఎస్ఎంఈలు సామర్థ్యాన్ని విస్తరించడంతో పాటు సాంకేతిక ఆధునీకరణకు, మరింత మూలధన లభ్యత మెరుగుపడేందుకు ఇది దోహదపడనుందని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. వాటి వ్యాపార వృద్ధిపై నమ్మకం పెంచడంతో పాటు యువతకు భారీగా ఉద్యోగాలు కల్పించేందుకు ఇది దోహదపడనుందన్నారు. ప్రస్తుతం దేశంలో కోటికి పైగా రిజిస్టర్డ్ ఎంఎస్ఎంఈలు ఉన్నాయి. వీటిల్లో 7.5 కోట్ల మంది పనిచేస్తున్నారు. దేశ తయారీలో 36 శాతం, ఎగుమతుల్లో 45 శాతం వాటా వీటిదేనని ఆమె పేర్కొన్నారు.

**కొత్త వర్గీకరణ పరిమితులు**

| పరిశ్రమ | పెట్టుబడి (రూ. కోట్లు) | టర్నోవర్ (రూ. కోట్లు) |
|---|---|---|
| సూక్ష్మ | 2.5 | 10 |
| చిన్న | 25 | 100 |
| మధ్య | 125 | 500 |

### మరిన్ని చర్యలు

- సూక్ష్మ పరిశ్రమల తక్షణ ఆర్థిక అవసరాలను తీర్చుకునేందుకు వీలుగా రూ.5 లక్షల క్రెడిట్ లిమిట్‌తో కూడిన క్రెడిట్ కార్డులను ప్రవేశపెట్టనున్నట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఉద్యమ్ పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకున్న మైక్రో కంపెనీలకు ఈ కార్డులు అందుబాటులో ఉంటాయని, తొలి ఏడాదిలో 10 లక్షల కార్డులను జారీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు.
- సూక్ష్మ, చిన్న స్థాయి పరిశ్రమలకు క్రెడిట్ గ్యారెంటీ పథక పరిమితిని ప్రభుత్వం రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్లకు పెంచింది. తద్వారా వచ్చే ఐదేళ్లలో రూ.1.5 లక్షల కోట్ల అదనపు రుణాలు ఈ పరిశ్రమలకు అందుబాటులో వస్తాయని తెలిపారు. అంతే కాదు, వాటికి ఆర్థిక సమస్యల్లేకుండా కార్యకలాపాలను విస్తరించేందుకు ఇది దోహదపడనుందన్నారు.
- మంచి పనితీరు కనబరుస్తున్న ఎగుమతి ఎంఎస్ఎంఈలకు రూ.20 కోట్ల వరకు టర్మ్ లోన్ సదుపాయం కల్పిస్తున్నట్లు కేంద్రం వెల్లడించింది.
- 5 లక్షల మహిళలు, ఎస్సీ, ఎస్టీ ఔత్సాహిక పారిశ్రామికవేత్తల కోసం కొత్త పథకాన్ని ప్రకటించారు. దీని ద్వారా వచ్చే ఐదేళ్ల పాటు రూ.2 కోట్ల వరకు టర్మ్ లోన్స్ అందించనున్నారు.
- స్టార్టప్‌లకు కూడా క్రెడిట్ గ్యారంటీ పథకం కింద కవరేజీని రూ.10 కోట్ల నుంచి రూ.20 కోట్లకు పెంచుతున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఆత్మనిర్భర్ భారత్‌కు కీలకమైన 27 రంగాలకు రుణాలపై గ్యారెంటీ ఫీజును ఒక శాతానికి తగ్గించారు.

# బీమాలోకి 100% ఎఫ్‌డీఐ

### అంతర్జాతీయ ఇన్సూరెన్స్ కంపెనీల ప్రవేశానికి గేట్లు బార్లా

- పెట్టుబడులతో పాటు సేవల వ్యాప్తి పెరిగేందుకు అవకాశం
- కంపెనీల మధ్య పోటీ పెరిగి పాలసీల ప్రీమియం తగ్గే చాన్స్

న్యూఢిల్లీ: దేశీయ బీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ) పరిమితిని ప్రస్తుతమున్న 74 శాతం నుంచి 100 శాతానికి పెంచనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. అయితే, పాలసీదారుల నుంచి వసూలు చేసే ప్రీమియం మొత్తాన్ని భారత్‌లోనే పెట్టుబడి పెట్టే కంపెనీలకు ఈ పరిమితి పెంపు అందుబాటులో ఉంటుందని మంత్రి తన బడ్జెట్ ప్రసంగంలో స్పష్టం చేశారు. బీమా రంగంలో విదేశీ పెట్టుబడులకు సంబంధించిన రక్షణ కవచాలు, షరతులను సమీక్షించి, సరళీకరించడం జరుగుతుందన్నారు. ఎఫ్‌డీఐ పరిమితి పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం బీమా చట్టం 1938, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ చట్టం 1956, బీమా నియంత్రణ, అభివృద్ధి అధికార సంస్థ చట్టం 1999లో తగిన సవరణలు చేయాల్సి ఉంటుంది. బీమా రంగంలో ఎఫ్‌డీఐ పరిమితిని 2015లో 26 శాతం నుంచి 49 శాతానికి పెంచారు. 2021లో 49 శాతం నుంచి 74 శాతానికి పెంచారు. అంతేకాదు, బీమా ఇంటర్మీడియేటరీ సంస్థల్లో ఎఫ్‌డీఐ పరిమితిని కేంద్రం ఇప్పటికే 100 శాతానికి పెంచింది.

**వచ్చే దశాబ్ద కాలంలో దేశంలో 1,000 బీమా కంపెనీలు!**

ఎఫ్‌డీఐ పెంపుతో ఎఫ్‌డీఐ పరిమితి పెంపుతో వచ్చే దశాబ్దకాలంలో బీమా సంస్థల సంఖ్య 1,000కి చేరుకోవచ్చని బజాజ్ అలియాంజ్ జనరల్ ఇన్సూరెన్స్ ఎండీ, సీఈఓ తపన్ సింఘేల్ అభిప్రాయపడ్డారు. దేశంలో బీమా సేవలు మరింతగా వ్యాప్తి చెందడంతో పాటు కంపెనీల మధ్య పోటీ పెరిగి పాలసీల ప్రీమియం తగ్గేందుకు, సేవలు మరింత మెరుగయ్యేందుకు అవకాశం ఉంటుందన్నారు. అంతేకాదు, బీమా కంపెనీలు ఆయా ఆదాయ వర్గాలు, ప్రాంతాల వారీ అవసరాలకు అనుగుణమైన పాలసీలు ప్రవేశపెట్టేందుకు ఇది బాటలు వేయనుందని, తద్వారా పాలసీదారులకూ అధిక ఆప్షన్లు అందుబాటులోకి వస్తాయని ఇండస్ట్రీ వర్గాలు పేర్కొన్నాయి. ప్రస్తుతం దేశంలో 25 జీవిత బీమా, 34 సాధారణ బీమా సంస్థలు ఉన్నాయి.

### ప్రపంచ బీమా దిగ్గజాలకు రాచబాట

దేశీయ బీమా రంగంలోకి మరిన్ని పెట్టుబడులు రావడంతో పాటు అంతర్జాతీయ బీమా దిగ్గజాలన్నీ భారత మార్కెట్లోకి ప్రవేశించేందుకు, వినూత్న పథకాలు అందుబాటులోకి వచ్చేందుకు ఈ పరిమితి పెంపు వీలు కల్పించనుంది. ప్రపంచంలోని టాప్-25 బీమా కంపెనీల్లో ప్రస్తుతం 5 మాత్రమే దేశీయ భాగస్వాములతో కలిసి భారత్‌లో సేవలందిస్తున్నాయి. కేంద్రం తాజా నిర్ణయంతో మిగతా బడా కంపెనీలూ భారత్ బాట పట్టే అవకాశం ఉంది. భారత భాగస్వాములతో కలిసి వ్యాపారం నిర్వహిస్తున్న అంతర్జాతీయ ఇన్సూరెన్స్ కంపెనీలు ప్రస్తుత జాయింట్ వెంచర్ నుంచి పూర్తిగా బైటికి లిగి సొంత కుంపటి పెట్టుకోవడం లేదా జాయింట్ వెంచర్‌లోని దేశీయ భాగస్వామి వాటానూ కొనుగోలు చేసే అవకాశాలు పెరగనున్నాయి.

## ‘తయారీ’కి పెద్దపీట

### ఎన్ఎంఎం పేరుతో ప్రత్యేక మిషన్

‘భారత్‌లో తయారీ’ కార్యక్రమానికి ఆర్థిక మంత్రి బడ్జెట్‌లో పెద్దపీట వేశారు. ఇందుకోసం జాతీయ తయారీ మిషన్ (ఎన్ఎంఎం) పేరుతో ప్రత్యేక మిషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. వ్యాపార, వాణిజ్య విధానాలను సులభతరం చేయడం, ఖర్చులు తగ్గించడం, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ముందుగానే ఉద్యోగులను సిద్ధం చేయడం, అవసరాలకు తగ్గట్టు క్రియాశీలకంగా స్పందించేలా ఎంఎస్ఎంఈలను ప్రోత్సహించడం, టెక్నాలజీ అందుబాటు, నాణ్యమైన ఉత్పత్తుల తయారీ ఈ మిషన్ ప్రధాన లక్ష్యాలన్నారు. చిన్న, మధ్య తరహా కంపెనీల (ఎస్ఎంఈ)తో పాటు పెద్ద తరహా కంపెనీలూ ఈ మిషన్ పరిధిలోకి వస్తాయి. రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు వివిధ మంత్రిత్వ శాఖల సమన్వయంతో ఈ మిషన్ ద్వారా తయారీ రంగంలో ఉన్న కంపెనీలకు విధానపరమైన మద్దతుతో పాటు నిర్వహణపరమైన సేవలు అందుతాయని ఆర్థిక మంత్రి ప్రకటించారు. అంతర్జాతీయ అవసరాలకు అనుగుణంగా మన దేశ తయారీ రంగాన్ని అనుసంధానం చేయడమే ఈ మిషన్ ప్రధాన లక్ష్యమన్నారు.

### ఎగుమతులకు ప్రోత్సాహం

మన దేశం నుంచి ఎగుమతుల ప్రోత్సాహానికి ఆర్థిక మంత్రి సీతారామన్ ఈ బడ్జెట్‌లో ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఇందుకోసం ఎగుమతుల ప్రోత్సాహక మిషన్ (ఈపీఎం) పేరుతో మరో ప్రత్యేక మిషన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ మిషన్ కోసం రూ.2,250 కోట్లు కేటాయించారు. కేంద్ర ఆర్థిక, వాణిజ్య, ఎంఎస్ఎంఈల మంత్రిత్వ శాఖలు సంయుక్తంగా ఈ మిషన్‌ను నిర్వహిస్తాయి. ఎగుమతిదారులకు తేలిగ్గా రుణాలు అందేందుకు, విదేశాల వాణిజ్యేతర సుంకాల భారం మన ఎగుమతులపై పడకుండా ఉండేందుకు కూడా ఈ మిషన్ దేశీయ కంపెనీలకు సహకరిస్తుంది. అంతర్జాతీయ వాణిజ్య లావాదేవీల డాక్యుమెంటేషన్, ఆర్థిక అవసరాల కోసం ‘భారత్ ట్రేడ్‌నెట్ (బీటీఎన్)’ పేరుతో ప్రభుత్వ రంగంలో ప్రత్యేక మౌలిక సదుపాయాల ప్రాజెక్టును ఏర్పాటు చేయబోతున్నట్లు ఆర్థిక మంత్రి ప్రకటించారు. అంతర్జాతీయ నిబంధనలకు అనుగుణంగా ఈ భారత్ ట్రేడ్ నెట్ ప్రాజెక్టు ఉంటుందన్నారు.

## 6 సంస్కరణలకు దన్ను..

ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించేందుకు మోదీ 3.0 బడ్జెట్ సమగ్ర బ్లూప్రింట్‌గా ఉంది. పెట్టుబడులకు ఊతమివ్వటంతో పాటు వినియోగాన్ని పెంచే విధంగా భారీ సంస్కరణలతో బడ్జెట్ ఉందని భారత పారిశ్రామిక రంగం కొనియాడింది.

- ప్రైవేట్ రంగం నాయకత్వంలో జరిగే పరిశోధనల కోసం డీప్‌టెక్ ఫండ్ పేరుతో రూ.20,000 కోట్లు కేటాయించడం మన దేశ అంతరిక్ష రంగానికి ఎంతో మేలు చేస్తుంది. దీనికి తోడు పీఎం రీసెర్చ్ ఫెలోషిప్ పథకం కింద వచ్చే ఐదేళ్లలో 10,000 ఫెలోషిప్‌లు ఇవ్వబోతున్నారు. ఈ చర్యలు మన అంతరిక్ష పరిశోధనలతో పాటు ఇతర పరిశోధనలకు దోహదం చేస్తాయి.
  **- పావులూరి సుబ్బారావు, చైర్మన్, అనంత్ టెక్నాలజీస్**
- ఉద్యోగాల కల్పన, వృద్ధి రేటు పెంపు ప్రస్తుతం మన ఆర్థిక వ్యవస్థకు అత్యంత అవసరం. కేంద్ర బడ్జెట్ ఈ రెండు అవసరాలను తీర్చేలా ఉంది. ఇది సమ్మిళిత అభివృద్ధికీ దోహదం చేయనుంది. **- సంజీవ్ పురి, జాతీయ అధ్యక్షుడు, సీఐఐ.**
- భారత హెల్త్‌కేర్ రంగం ప్రపంచంలో అగ్రగామిగా ఎదిగేందుకు కేంద్ర బడ్జెట్ ఒక వేదికలా మారనుంది. **సి.ప్రతాప్ రెడ్డి, చైర్మన్, అపోలో హాస్పిటల్స్**
- మౌలిక సదుపాయాలు, టెక్నాలజీపై పెట్టుబడులు, ట్యాక్స్ శ్లాబులు, దిగుమతి సుంకాలు సరళీకృతం చేయడం సంస్థాగత సంస్కరణల్లో భాగం. ఇవన్నీ దేశ అభివృద్ధికి దోహదం చేసే గట్టి చర్యలు. **- సతీష్ రెడ్డి, చైర్మన్, డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్**

### విత్తలోటు లక్ష్యం 4.4 శాతం

2025-26 ఆర్థిక సంవత్సరానికి విత్తలోటు లక్ష్యాన్ని జీడీపీలో 4.4 శాతంగా ప్రకటించారు. వర్తమాన ఆర్థిక సంవత్సరానికి గతంలో ప్రకటించిన లక్ష్యం 4.9 శాతంగా పన్ను వసూళ్ల మెరుగుపడిన నేపథ్యంలో దాన్ని 4.8 శాతానికి కుదించారు. సవరించిన అంచనాల ప్రకారం రుణాలు మినహా మొత్తం ప్రభుత్వాదాయం రూ.31.47 లక్షల కోట్లు కాగా అందులో పన్నుల ద్వారా రూ.25.57 లక్షల కోట్లు సమకూరుతుందని భావిస్తున్నట్లు నిర్మల ప్రకటించారు. అలాగే ప్రభుత్వ మొత్తం వ్యయం రూ.47.16 లక్షల కోట్లుగా అంచనా వేశారు. ఆ లెక్కన విత్తలోటు జీడీపీలో 4.8 శాతం అవుతుందన్నారు. నగదు విలువపరంగా చూసినట్టయితే విత్తలోటు గతంలో ప్రకటించిన అంచనా రూ.15.70 లక్షల కోట్లతో పోల్చితే రూ.15.69 లక్షల కోట్లకు తగ్గింది.

## 9

కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించిన చర్యలు రైతులు, వ్యవసాయ అభివృద్ధికి దోహదం చేసేలా ఉన్నాయి. ఈ చర్యలు మరింత త్వరగా మన దేశాన్ని ప్రపంచ ఆహార కేంద్రంగా మార్చబోతున్నాయి. **- నారా బ్రాహ్మణి, ఈడీ, హెరిటేజ్ ఫుడ్స్**

**బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)**

| | 24 క్యారెట్లు | 22 క్యారెట్లు | కేజీ వెండి |
|---|---|---|---|
| హైదరాబాద్ | 84,490 ▲ | 77,450 ▲ | 1,07,000 ▲ |
| విజయవాడ | 85,500 ▲ | 80,500 ▲ | 95,000 ▼ |
| విశాఖపట్నం | 82,390 ▲ | 75,520 ▲ | 93,520 ▼ |
| రాజమండ్రి | 84,490 ▲ | 77,450 ▲ | 96,400 ▲ |
| ప్రొద్దుటూరు | 84,100 ▲ | 77,880 ▲ | 95,000 ▲ |
| ముంబై | 82,086 ▲ | 75,191 ▲ | 93,533 ▲ |

**ఫారం గేటు అమ్మకం ధరలు (1 సెక్ 100 గుడ్లు)**

| 2వ తేదీ | | | |
|---|---|---|---|
| హైదరాబాద్ | 460 | విజయవాడ | 500 |
| వరంగల్ | 462 | గోదావరి | 465 |
| చిత్తూరు | 553 | విశాఖపట్నం | 505 |
| | | డజను గుడ్లు రూ. 72 | |

**ఫామ్‌గేట్ ధర — వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్**

| | | | |
|---|---|---|---|
| హైదరాబాద్ | 103 | విజయవాడ | 119 |
| వరంగల్ | 103 | గుంటూరు | 112 |
| కరీంనగర్ | 103 | ఒంగోలు | 112 |
| మహబూబ్‌నగర్ | 103 | చిత్తూరు | 94 |
| కర్నూలు | 103 | నెల్లూరు | 99 |
| విశాఖపట్నం | 111 | అనంతపురం | 99 |
| గోదావరి | 119 | | |

## పన్ను మినహాయింపులతో నష్టాలకు బ్రేక్

ముంబై: ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించిన బడ్జెట్‌పై మార్కెట్ పెదవి విరిచింది. బడ్జెట్ ప్రతిపాదనల్లో రిటైల్ ఇన్వెస్టర్లు, ఈక్విటీ మార్కెట్లకు చెప్పుకోదగిన ప్రోత్సాహకాలేవీ లేకపోవడం మార్కెట్ వర్గాలను నిరాశపరిచింది. అయితే రూ.12 లక్షల వార్షికాదాయంపై ఆదాయపు పన్ను పూర్తి మినహాయింపు ఇవ్వడం, ఐటీ శ్లాబ్‌లను సవరించడం వంటి ప్రతిపాదనలు మార్కెట్‌ను భారీ నష్టాల నుంచి కాపాడాయి. మొత్తం మీద తీవ్రమైన ఆటుపోట్లతో సాగిన ట్రేడింగ్‌లో చివరికి సెన్సెక్స్ కేవలం 5.39 పాయింట్ల లాభంతో 77,505.96 వద్ద ఫ్లాట్‌గా ముగిసింది. ఇంట్రాడేలో 892 పాయింట్ల మేరకు ఊగిసలాడింది. నిఫ్టీ మాత్రం 26.25 పాయింట్ల నష్టంతో 23,482.15 వద్ద ముగిసింది. బీఎస్ఈ మిడ్‌క్యాప్ సూచీ 0.49 శాతం నష్టపోగా స్మాల్‌క్యాప్ సూచీ 0.28 శాతం లాభపడింది.

**14 బడ్జెట్లలో 7 సార్లు లాభాలు**

నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం 2014 నుంచి ఇప్పటికి 14 బడ్జెట్లు ప్రవేశపెట్టగా ఏడు బడ్జెట్ల సమయంలో సెన్సెక్స్ పాజిటివ్ రాబడులు అందించింది. ఆ 14లో రెండు తాత్కాలిక బడ్జెట్లున్నాయి. ఈ ఏడాది బడ్జెట్ శనివారం రావడంతో మార్కెట్ ఈ రోజు పని చేసింది. గతంలో కూడా 2020 ఫిబ్రవరి 1న, 2015 ఫిబ్రవరి 28న శనివారం అయినా బడ్జెట్ కారణంగా మార్కెట్లు పని చేశాయి.

## జీఎస్‌టీ వసూళ్లు రూ.1.96 లక్షల కోట్లు

**జనవరిలో 12% వృద్ధి**

న్యూఢిల్లీ: ఈ ఏడాది జనవరిలో వస్తు, సేవల పన్ను (జీఎస్‌టీ) స్థూల వసూళ్లు వార్షిక ప్రాతిపదికన 12.3 శాతం పెరిగి రూ.1.96 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఈ కాలానికి రిఫండ్లు 24 శాతం పెరిగి రూ.23,853 కోట్లుగా నమోదయ్యాయి. రిఫండ్లను మినహాయించగా, నికర జీఎస్‌టీ వసూళ్లు రూ.1.72 లక్షల కోట్లుగా ఉన్నాయి. గత ఏడాది జనవరితో పోలిస్తే 10.9 శాతం అధికమిది. జీఎస్‌టీ ఆదాయం క్రమంగా పెరుగుతుండటం ఆర్థిక వృద్ధి, వ్యాపారుల సక్రమ పన్ను చెల్లింపులకు సంకేతమని కేపీఎంజీ పరోక్ష పన్నుల విభాగ అధిపతి, భాగస్వామి అభిషేక్ జైన్ అన్నారు. కాగా, జనవరి నెలకు తెలంగాణలో జీఎస్‌టీ ఆదాయం వార్షిక ప్రాతిపదికన 10 శాతం వృద్ధితో రూ.6,017 కోట్లకు పెరగగా.. ఆంధ్రప్రదేశ్‌లో వసూళ్లు ఏ వృద్ధి లేకుండా రూ.3,604 కోట్లుగా నమోదయ్యాయి.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
7
ఎన్.టి.ఆర్ జిల్లా వార్తలు
ఆదివారం 2 ఫిబ్రవరి 2025

## ఆదాయ పన్ను చెల్లింపులో ఊరట

### ఉమ్మడి జిల్లాలో 25 లక్షల మందికి మేలు

**విజయవాడ, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి) :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆదాయ పన్ను చెల్లింపు అంశం ఉమ్మడి జిల్లా వాసులకు భారీగా ఉపశమనం కలిగించింది. ఇప్పటి వరకు వచ్చిన ఆదాయాన్ని బట్టి పన్ను చెల్లించిన వేతన జీవులు, మధ్యతరగతి ప్రజలు, వ్యాపారులు కొత్త విధానంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో మొత్తం 30లక్షల మంది ఆదాయ పన్ను పరిధిలో ఉన్నారు. వాళ్లంతా ప్రతి ఏడాది ఐటీ రిటర్న్ దాఖలు చేస్తున్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేసిన ప్రకటనతో ఉమ్మడి జిల్లాలో మొత్తం 25లక్షల మందికి మేలు కలుగుతోందని చార్టెడ్ అకౌంటెంట్లు అభిప్రాయపడున్నారు.

### రిటర్న్ దాఖలు చేసి రిబేటు క్లెయిమ్ చేసుకోవాలి

కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రకారం రూ.12లక్షల లోపు ఆదాయం ఉంటే నిల్ ట్యాక్స్. రూ.4 లక్షల ఆదాయం ఉంటే ఐటీ రిటర్న్ దాఖలు చేయాల్సిన అవసరం లేదు. రూ.12లక్షలు ఆదాయం వస్తే రిటర్న్ దాఖలు చేసి రిబేటు క్లెయిమ్ చేసుకోవాలి. ఒకవేళ రిటర్న్ దాఖలు చేయకపోతే జరిమానా విధిస్తారు. ఇప్పటి వరకు ఆదాయపు పన్నులో రూ.25వేలు బెనిఫిట్ ఉంది. దాన్ని రూ.65వేలకు పెంచారు. రూ.0-4లక్షల ఆదాయం ఉంటే పన్ను నిల్. రూ.4-8లక్షల ఆదాయం ఉంటే ఐదు శాతం చెల్లించాలి. రూ.8-12లక్షలు ఆదాయం ఉంటే పది శాతం చెల్లించాలి. రిటర్న్ దాఖలు చేసి క్లెయిమ్ చేసుకోకపోతే రూ.5వేలు జరిమానా విధిస్తారు.

- సుబ్బారావు, చార్టెర్డ్ అకౌంట్

### అన్ని వర్గాలకు మేలు చేసేలా బడ్జెట్

కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలకు అనుకూలంగా ఉంది. రైతులకు మేలు చేసే ప్రధాన మంత్రి ధాన్య కల్యాణ యోజన రాష్ట్రాల భాగస్వామ్యంలో ఏర్పాటు చేసే ఆలోచన బాగుంది. కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రైతులకు పంట రుణాలు రూ.3లక్షల నుంచి 5లక్షల వరకు పెంచడంతో రైతులకు ప్రయోజనం కలుగుతుంది. జల్ జీవన్ మిషన్ పథకం పనులను పూర్తి చేయడానికి 2028 వరకు గడువు పెంచడం రాష్ట్రానికి మేలు చేస్తుంది.

-ఎంపీ వల్లభనేని బాలశౌరి

### ఇది ప్రజలకు మేలుచేకూర్చే బడ్జెట్

వికసిత్ భారత్‌కు బాసటగా కేంద్రప్రభుత్వ బడ్జెట్ ఉంది. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు అవకాశం ఏర్పడుతుంది. రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు ఇవ్వడం ఉద్యోగులకు వరం లాంటిది. వ్యవసాయ రంగం, గ్రీన్ ఎనర్జీ విషయంలో బడ్జెట్ కేటాయింపులు భవిష్యత్‌లో తోడ్పాటుగా ఉంటాయి. బడ్జెట్ కేటాయింపులలో రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇచ్చింది. ఇది ప్రజలకు మేలు చేకూర్చే బడ్జెట్.

- కొల్లు రవీంద్ర, మంత్రి

# జల్ జీవం

## ఉమ్మడి కృష్ణాజిల్లాకు ఊతమిచ్చిన కేంద్ర ఆర్థిక బడ్జెట్

## ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో శాశ్వత తాగునీటి పథకాల ఏర్పాటుకు దోహదం

- సాగర్, పులిచింతల నుంచి ఎన్టీఆర్ జిల్లాకు, ప్రకాశం బ్యారేజీ నుంచి మచిలీపట్నానికి తాగునీరు
- శాశ్వత ప్రాతిపదికన మంచినీటి ప్రాజెక్టులకు మోక్షం
- చిరువ్యాపారులకు ఊతం.. ఎంఎస్ఎంఈ రంగాలకు ప్రోత్సాహం
- విజయవాడ, మచిలీపట్నం జీజీహెచ్‌లకు డే కేర్ క్యాన్సర్ సెంటర్లు

**6**

జల్ జీవన్ మిషన్(జేజేఎం) పథకాన్ని మరో మూడేళ్లు పొడిగిస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేసిన ప్రకటన ఎన్టీఆర్, కృష్ణాజిల్లాల్లోని మంచినీటి ప్రాజెక్టులకు జీవం పోసింది. దాహార్తితో అల్లాడుతున్న ప్రజల గొంతు తడవనుంది. గత వైసీపీ ప్రభుత్వంలో అసంపూర్తిగా ఉన్న జేజేఎం పనులను ముందుకు తీసుకువెళ్లడంతో పాటు సాగర్, పులిచింతల నుంచి ఎన్టీఆర్ జిల్లాకు, ప్రకాశం బ్యారేజ్ నుంచి కృష్ణాజిల్లాకు రక్షిత మంచినీటిని అందించేం దుకు అవకాశం ఏర్పడింది. ఈ క్రమంలో తలసరి నీటి వినియోగం పెంపు దిశగా అడుగులు పడనున్నాయి. కేంద్ర బడ్జెట్ చిరువ్యాపారులకు ఊతం, ఎంఎస్ఎంఈ రంగాలకు ప్రోత్సాహం, వేతన జీవులకు ఊరటనిచ్చింది. జీజీహెచ్, మచిలీపట్నం జనరల్ ఆస్పత్రికి డే కేర్ క్యాన్సర్ సెంటర్లు రాబోతుండటం శుభపరిణామం. కేంద్ర బడ్జెట్‌పై సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

**(ఆంధ్రజ్యోతి, విజయవాడ):** జల్ జీవన్ మిషన్ (జేజేఎం) పథకాన్ని మరో మూడు సంవత్సరాలు కొనసాగించ నుండటంతో ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో రక్షిత మంచినీటి పథకాల పరంపర కొనసాగనుంది. ఉమ్మడి జిల్లాలో జల్ జీవన్ మిషన్ కింద రూ.300 కోట్ల మేర పనులకు శ్రీకారం చుట్టగా, కేంద్రం 50 శాతం మేర మ్యాచింగ్ గ్రాంట్‌ను అందిస్తోంది. కిందటి వైసీపీ ప్రభుత్వంలో ఈ పథకాన్ని సర్వనాశనం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తన వంతుగా మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకపోవడంతో వైసీపీ ప్రభుత్వంలో పనుల్లో పురోగతి కొరవడింది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత జల్ జీవన్ మిషన్ పనులకు సంబంధించి బ్యాలెన్స్ పనుల పురోగతిపై దృష్టి సారించడంతో పాటు కొత్త డీపీఆర్‌ల తయారీకి శ్రీకారం చుడుతున్న దశలో జేజేఎం పథకాన్ని పొడిగించడం ఉమ్మడి కృష్ణాజిల్లాకు వరంగా మారింది. కేంద్ర మ్యాచింగ్ గ్రాంట్ పనులకు సంబంధించిన జేజేఎంలో భాగంగా ఎన్టీఆర్ జిల్లాలో 1,540 పనులకు, కృష్ణాజిల్లాలో 1,620 పనులకు రూ.1200 కోట్ల వ్యయంతో డీపీఆర్‌లను తయారు చేశారు. తొలి దశలో ఎన్టీఆర్ జిల్లాలో 465 పనులకు రూ.150 కోట్ల వ్యయంతో, కృష్ణాజిల్లాలో 515 పనులకు రూ.170 కోట్లు కలిపి రూ.320 కోట్ల వ్యయంతో పనులకు శ్రీకారం చుట్టారు. ఎన్టీఆర్ జిల్లాలో ఇప్పటి వరకు కేవలం రూ.68 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. కృష్ణాజిల్లాలో రూ.70 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకపోవడంతో పనులు ముందుకు సాగలేదు. ఎన్టీఆర్‌జిల్లా, కృష్ణాజిల్లాల చెంతనే కృష్ణానది ఉన్నా నూరు శాతం రక్షిత మంచినీటిని అందించలేని దుస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ పనులను పట్టాలెక్కించేందుకు డీపీఆర్ రూపకల్పన దిశగా అడుగులు పడ్డాయి. ఎన్టీఆర్ జిల్లాకు సాగర్, పులిచింతల ప్రాజెక్టుల నుంచి నీటిని సంగ్రహించటం ద్వారా తలసరి నీటి వినియోగాన్ని పెంచాలని భావించి డీపీఆర్ తయారు చేస్తున్నారు. కృష్ణాజిల్లాకు ప్రకాశం బ్యారేజీ నుంచి మంచి నీటిని తీసుకువెళ్లేందుకు వీలుగా డీపీఆర్ రూపకల్పన దిశగా అడుగులు వేస్తున్నారు. కేంద్ర బడ్జెట్‌లో జల్‌జీవన్ మిషన్‌ను 2028 వరకు కొనసాగిస్తూ నిర్ణయం తీసుకోవడం వల్ల ఉమ్మడి కృష్ణాజిల్లా వాసుల తాగునీటి అవసరాలు తీరడంతో పాటు, విస్తృతమైన వాటర్ నెట్‌వర్క్ ఏర్పడటానికి అవకాశాలు కలగనున్నాయి. ఎన్టీఆర్ జిల్లాలో పశ్చిమ ప్రాంతంలోని ఏ.కొండూరు, గంపలగూడెం మండలాల పరిధిలో కిడ్నీ బాధిత ప్రాంతాలకు రక్షిత మంచినీటిని సరఫరా చేసే ప్రాజెక్టులకు అవకాశం ఏర్పడింది.

### ఎంఎస్ఎంఈ రంగం ఖుషి

ఉమ్మడి జిల్లాలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు పెద్ద సంఖ్యలో ఉన్నాయి. కరోనా తదనంతర పరిస్థితుల్లో ఎంఎస్ఎంఈలు మనుగడ సాధించాలంటే పెట్టుబడి అవసరమవుతోంది. పెట్టుబడి ప్రోత్సాహకాలను ఈ రంగం గత మూడేళ్లగా కోరుతోంది. ఎంఎస్ఎంఈలకు ఇచ్చే రుణాలను రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్ల మేరకు పెంపుదల చేయటంపై ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఎంఎస్ఎంఈ రంగానికి చెందిన వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లాలో ప్రధానంగా ఐటీ స్టార్టప్స్ వంటివి గత కొన్నేళ్లుగా ఏర్పాటు చేస్తున్నారు. కృష్ణాజిల్లాలో కమ్యూనికేషన్స్, తయారీ రంగాలకు చెందిన స్టార్టప్స్ ఎక్కువగా ఏర్పాటవుతున్నాయి. స్టార్టప్స్ కూడా రూ.10 కోట్ల నుంచి రూ. 20 కోట్ల వరకు రుణాల పెంపు పట్ల హర్షం వ్యక్తమవుతోంది.

### క్యాన్సర్ బాధితులకు ఊరట

జీవన విధానం మారడంతో రోజురోజుకు క్యాన్సర్ బాధితుల సంఖ్య పెరుగుతోంది. క్యాన్సర్‌పై సరైన అవగాహన లేకపోవడం, ఖరీదైన పరీక్షలు చేయించుకోవాల్సి రావడం వల్ల ముందస్తుగా తెలుసుకునేప్రయత్నం ఎవరూ చేయడంలేదు. దీంతో ఎంతో మంది మూడు, నాలుగో స్టేజికి చేరుకునే వరకు తెలుసుకోలేక చనిపోతున్నారు. క్యాన్సర్ మహమ్మారిని జయించేందుకు అన్ని జిల్లా ఆస్పత్రుల్లో డే కేర్ క్యాన్సర్ సెంటర్లు ఏర్పాటు చేయడానికి బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇవ్వటం వల్ల పేదలకు అందుబాటులోకి క్యాన్సర్ వైద్యం రాబోతోంది. విజయవాడలోని కొత్త ప్రభుత్వాస్పత్రిలో కానీ, కృష్ణాజిల్లా కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రిలో కానీ క్యాన్సర్‌కు సంబంధించిన వైద్య సేవల విభాగాలు లేవు. కేంద్రం నిర్ణయం వల్ల రెండు జిల్లాల ఆస్పత్రుల్లో క్యాన్సర్ డే కేర్ సెంటర్లు ఏర్పాటు కానున్నాయి.

### మౌలిక సదుపాయాల కల్పనపై కేంద్రం కొత్త ఆలోచన

మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి బడ్జెట్‌లో కేటాయింపులు చేయనట్టుగా కనిపిస్తున్నప్పటికీ.. ఈ సారి కేంద్ర ప్రభుత్వం కొత్త విధానాన్ని అమల్లోకి తీసుకువచ్చింది. గతంలో కేటాయింపులు జరిపిన వాటికి సంబంధించి బడ్జెట్ వినియోగం జరగకపోవటం వల్ల అవి మురిగిపోతున్నాయి. ఖర్చు చేయలేని పరిస్థితి నెలకొంది. ఈ సారి అలా కాకుండా కేంద్ర ప్రభుత్వ ఆమోదిత ప్రాజెక్టులకు ఆటోమేటిక్‌గా బడ్జెట్‌తో సంబంధం లేకుండా నిధులు కేటాయింపు ఆలోచనను కేంద్రం చేసినట్టుగా తెలుస్తోంది. విజయవాడ మెట్రో రైల్ ప్రాజెక్టు విషయానికి వస్తే.. ఈ ప్రాజెక్టును కేంద్ర క్యాబినెట్ ఆమోదించాల్సి ఉంది. అందువల్ల ప్రత్యేకంగా కేటాయింపులు జరపలేదు. గతంలో మెట్రో ప్రాజెక్టు కోసం కేటాయించిన కేటాయింపులు ఖర్చు కాకపోవటంతో అవి మురిగిపోయాయి.

# టార్గెట్ ఇంజనీరింగ్

**బెజవాడలో బత్తుల దోపిడీ**

- హైదరాబాద్ పబ్‌లో పోలీసులపై కాల్పులు
- సైబరాబాద్ పోలీసులకు చిక్కిన వాంటెడ్ క్రిమినల్
- ఎనిమిది నెలలుగా బెజవాడ కాప్స్ గాలింపు

**(ఆంధ్రజ్యోతి, విజయవాడ) :** కొంతమంది మహిళలను లక్ష్యంగా చేసుకుంటారు. మరికొంతమంది బైక్‌లను మాయం చేస్తారు. ఇంకొందరు ఇళ్లను టార్గెట్ చేస్తారు. నేరగాళ్లలో ఉన్న కేటగిరీలు ఇవి. అతడి టార్గెట్ మాత్రం ఇంజనీరింగ్ కళాశాలలే. ఆ కళాశాలలోకి అడుగు పెట్టడానికి అన్ని విధాలుగా రెక్కీ చేస్తాడు. అందులో జరిగే ప్రతి వ్యవహారాన్ని గమనిస్తాడు. ఆ తర్వాతే చోరీ ఆపరేషన్‌కు దిగుతాడు. అతడే చిత్తూరు జిల్లాకు చెందిన బత్తుల ప్రభాకర్. విజయవాడ పోలీసులకు కొన్ని నెలలుగా మోస్ట్ వాంటెడ్ క్రిమినల్‌గా ఉన్న ప్రభాకర్ ఎట్టకేలకు సైబరాబాద్‌లో కమిషనరేట్ పరిధిలోని గచ్చిబౌలి పోలీసులకు చిక్కాడు. గచ్చిబౌలిలో ప్రిజమ్ పబ్‌లో స్నేహితులతో కలిసి మందు తాగుతుండగా పోలీసులు గుర్తించి పట్టుకోవడానికి ప్రయత్నించగా నాటు తుపాకీతో కాల్పులు జరిపాడు. చివరికి అతడిని వెంటాడిన పోలీసులు చేతులకు సంకెళ్ల వేశారు.

బత్తుల ప్రభాకర్ (ఫైల్)

### విజయవాడలో రూ.74లక్షల చోరీ

2024 మే 13 రాష్ట్రంలో పోలింగ్ తేదీ. జూన్ నాలుగు ఫలితాలు వెల్లడైన తేదీ. పోలీసు యంత్రాంగం, సిబ్బంది మొత్తం ఎన్నికలకు రెండు నెలల ముందు నుంచే ఆ విధుల్లో తలమునకలయ్యారు. ఫలితాలు మిగతా 8లో..

సుందరయ్యనగర్‌లోని ఖాళీ స్థలాలకు గ్రీన్‌మ్యాట్ కట్టి ఆక్రమణకు దిగుతున్న కబ్జాదారులు

# కబ్జా!

## నగరంలో ఖాళీ స్థలాలపై అక్రమార్కుల కన్ను

- సుందరయ్యనగర్, రాజీవ్‌నగర్, కండ్రిక కాలనీ ఖాళీ ప్లాట్లల్లో పాగా
- 'జీవో 105'ను వినియోగించుకుని ఆక్రమణ స్థలాల రిజిస్ట్రేషన్‌కు ప్రయత్నాలు
- నిద్రమత్తులో రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారులు
- ప్రభుత్వ స్థలాలు కాపాడాలని సెంట్రల్ నియోజకవర్గ వాసుల వేడుకోలు

నగరంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఖాళీ స్థలాలపై అక్రమార్కులు కన్నేశారు. ప్రధానంగా సుందరయ్యనగర్, రాజీవ్‌నగర్, కండ్రిక కాలనీల్లో పదుల సంఖ్యలో ఖాళీ ప్లాట్లను ఆక్రమించేశారు. తప్పుడు డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్లు చేయించుకునేందుకు పావులు కదుపుతున్నారు. దశాబ్దాల కాలంగా ప్రభుత్వ భూముల్లో స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవిస్తున్న పేద, మధ్య తరగతి కుటుంబాలతో పాటు ప్రభుత్వం కేటాయించిన పట్టాలు తీసుకుని ఆ భూముల్లో ఉంటున్న వారి సౌలభ్యం కోసం ప్రభుత్వం విడుదల చేసిన జీవో నంబర్ 105ను వాడుకునేందుకు విశ్వప్రయత్నం చేస్తున్నారు. ఈ ఆక్రమణలను అడ్డుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఆక్రమణకు గురైన రాజీవ్‌నగర్ కరకట్టను ఆనుకుని ఉన్న స్థలం

**(ఆంధ్రజ్యోతి-పాయకాపురం):** విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోని పాయకాపురం ప్రాంతం సుందరయ్యనగర్, రాజీవ్‌నగర్, కండ్రిక కాలనీ, బర్మా కాలనీ, పటేల్‌నగర్, ఎల్‌బీఎస్‌నగర్, భగీరథ కాలనీ(పాకిస్తాన్ కాలనీ) తదితర కాలనీల్లో ఇళ్ల పట్టాలు ఉండి రిజిస్ట్రేషన్లు లేని కుటుంబాలు వేల సంఖ్యలో ఉన్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే జీవో నెం 105ని పునరుద్ధరించి ఆయా కుటుంబాలకు ఇళ్ల రిజిస్ట్రేషన్లు చేయించుకునే మిగతా 8లో..

**ప్రభుత్వ స్థలాలను కాపాడాలని వినతి..**

గత వారం పది రోజులుగా పాయకాపురం ప్రాంతంలో కబ్జాదారుల చేతిల్లోకి వెళ్లిన ప్రభుత్వ, ఖాళీగా ఉన్న ప్రైవేట్ స్థలాలను కాపాడాలని పలువురు స్థానికులు అధికారులను వేడుకుంటున్నారు. స్థానికంగా ఇంతలా కబ్జాలు జరుగుతున్నా అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అన్ని తెలిసి కబ్జాదారులపై చర్యలు తీసుకోకుండా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
గన్నవరం బ్రాంచి (01541): ఏలూరు రోడ్డు, రాయ్ నగర్, గన్నవరం - 521101, కృష్ణా జిల్లా.

**ఈ-వేలం అమ్మకం ప్రకటన**

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం సందలి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు నోటీసు ఇచ్చి తెలియజేయునదిఏమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న ఐకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద నూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతల నుండి రావలసిన ఐకాయి మొత్తము **ది. 30-09-2022 నాటికి చెల్లించవలసిన ఐకాయి మొత్తం రూ. 20,12,431.75/-** (అక్షరాలా ఇరవై లక్షల పన్నెండు వేల నాలుగు వందల ముప్పై ఒక్కరూపాయి డెబ్భై ఐదు పైసలు మాత్రమే)మరియు ఒప్పందం చేసుకున్న రేటు ప్రకారం ది. 30-09-2022 నుండి తరుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గన్నవరం (01541)** బ్రాంచి వారిచే ఇ-వేలం అమ్మకం ద్వారా **ది. 11-03-2025**న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. బీడ్లు సమర్పించుటకు ఆఖరుతేది, రిజర్వు ధర మరియు ధరావత్తు మొత్తము ఈ క్రింది విధముగా ఉన్నవి.

**ఇ-వేలం తేది & సమయం : 11-03-2025, మ॥ 11.00గం. నుండి సా॥ 05.00 గం. వరకు (10 ని॥ల అపరిమిత స్వీయ పొడిగింపులతో)**

ఋణగ్రహీత / సహ ఋణగ్రహీత / తనఖాదారు వివరములు : **1. శ్రీమతి బోడెపు శ్రావణి,** 4-71ఏ, కేరాఫ్ అనిల్ ఫెర్టిలైజర్స్, లక్ష్మీ నిలయం, మెయిన్ రోడ్డు, మక్కువ, విజయనగరం - 535547. **2. శ్రీమతి బోడెపు శ్రావణి,** భర్త : శ్రీ బోడెపు తులసీరామ్ ప్రసాద్, ఫ్లాట్ నెం. బి2, సిరి కన్‌స్ట్రక్షన్స్, అంజలి గార్డెన్స్ కాలనీ, పుప్పాలగూడ, రంగారెడ్డి, హైదరాబాద్ - 500089. **3) శ్రీ బోడెపు తులసి రామ్ ప్రసాద్,** తండ్రి : బోడెపు వెంగల్రరావు, ఫ్లాట్ నెం. బి2, సిరి కన్‌స్ట్రక్షన్స్, అంజలి గార్డెన్స్ కాలనీ, పుప్పాలగూడ, రంగారెడ్డి, హైదరాబాద్ - 500089.

**స్థిరాస్తి వివరములు**

**ఆస్తి వివరములు :** కృష్ణా జిల్లా, గన్నవరం గ్రామం & మండలం, చిన్నవుటపల్లి, సర్వే నెం. ఆర్.ఎస్.నెం. 151/2 వద్ద అవిభక్త వాటా భూమి 40.00 చ॥గ॥ తో కలిపి 1360 చ॥అ॥ల విస్తీర్ణంలోని శ్రీ రామ్స్ గోల్డెన్ నెస్ట్, శ్రావ్య బ్లాక్ నందు 3వ ఫ్లోర్ నందు ఫ్లాట్ నెం. ఎస్‌డి 2 కి చెందిన నివాస ఫ్లాట్. **అపార్ట్‌మెంట్‌కి హద్దులు : తూర్పు :** మద్దినేని వెంకయ్యగారి భూమి, **దక్షిణం :** దా॥ లంకా వెంకటేశ్వరరావు గారి భూమి, **పడమర :** గ్రామ పంచాయితీ రోడ్డు, **ఉత్తరం :** మద్దినేని వెంకయ్య గారి భూమి. **ఫ్లాట్‌కి హద్దులు : తూర్పు :** శూన్యాకాశము, **దక్షిణం :** శూన్యాకాశము, **పడమర :** కామన్ కారిడార్, **ఉత్తరం :** శూన్యాకాశము. సెక్యూరిటీ డాక్యుమెంట్ నెం. 2374/2014, తేది : 24-03-2014, ఎస్.ఆర్.ఓ. గన్నవరం.

**రిజర్వుధర (రూ.) : 16,41,000/- ధరావత్తు ధర (రూ.) : 1,64,100/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-**

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం **https://baanknet.com** మరియు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వెబ్ సైట్ : **https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx** నందు చూడగలరు. అధీకృత అధికారి / చీఫ్ మేనేజర్, **టి. సి. హెచ్. వెంకటేశ్వరరావు** గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం **కాంటాక్ట్ నెం. 7710068946 (M), బ్రాంచి Mail ID: ubin0801542@unionbankofindia.bank** లలో సంప్రదించవచ్చు.

**తేది : 29-01-2025** — **అధీకృత అధికారి,**
**ప్రదేశం : గన్నవరం** — **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గన్నవరం బ్రాంచి**

# సివిల్ సప్లయీస్‌లో.. షాడో బాస్

**వివాదాస్పద నిర్ణయాలతో అందరిపై పెత్తనం**

**రేషన్ డీలర్ల నియామకాల్లో గోల్‌మాల్**

- ఆర్డీవో పేరు చెబుతూ పరిధిలేని చోట తనిఖీలు
- ఉన్నతాధికారిని ఖాతరు చేయకుండా నిర్ణయాలు
- వైసీపీకి వీరవిధేయుడు.. ప్లీనరీలో వలంటీర్ సేవలు
- ఎన్నికల ముందు నగరానికి వచ్చి.. ఇక్కడే మకాం

**(ఆంధ్రజ్యోతి, విజయవాడ) :** గతంలో ఎప్పుడూ లేని విధంగా జిల్లా సివిల్ సప్లయీస్ శాఖలో వన్‌మ్యాన్ షో నడుస్తోంది. దీనికి ఆ శాఖలోని ఓ సహాయ అధికారి అత్యుత్సాహమే కారణం. జిల్లా సివిల్ సప్లయిస్ అధికారి (డీఎస్‌వో)నే కాదని ఈయన తీసుకుంటున్న నిర్ణయాలు అందరికీ ఇబ్బందిగా మారాయి. జిల్లా రెవెన్యూ అధికారులతో ఉన్న పరిచయాలతో ఆ శాఖను శాసించే స్థాయికి వచ్చారు. చివరికి అందరిపై పెత్తనం చేసేవరకు వెళ్లారు.

### డీలర్ల నియామకాల్లో అవినీతి

విజయవాడ రెవెన్యూ డివిజన్ పరిధిలో ఇటీవల జరిగిన రేషన్ డీలర్ల నియామకాల్లోనూ భారీగా అవకతవకలకు పాల్పడ్డారన్న ఫిర్యాదులు వచ్చాయి. డీలర్ల పోస్టుల కోసం నిర్వహించిన పరీక్షల మిగతా 8లో..

నాడు.. వైసీపీ నిర్వహించిన ప్లీనరీలో ఆయనో వలంటీర్. నేడు.. సివిల్ సప్లయీస్‌లో షాడోబాస్. వైసీపీ పోయి.. టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చినా ఈ అధికారిదే హవా. ఎన్నికలప్పుడు సహాయ ఎన్నికల అధికారిగా నగరంలోకి అడుగుపెట్టి.. ఇక్కడే మకాం వేసి.. సివిల్ సప్లయీస్‌లో అన్నీతానై వ్యవహరిస్తున్నారు. ఇష్టానుసారంగా తనిఖీలు, డీలర్ల ఎంపికలో అవకతవకలకు పాల్పడటమే కాదు.. జిల్లా సివిల్ సప్లయీస్ అధికారి (డీఎస్‌వో)ను కూడా శాసిస్తున్న స్థాయికి ఈయన వెళ్లినా చర్యలు తీసుకునే పరిస్థితి లేదు.

బ్యాంక్ ఆఫ్ బరోడా
Bank of Baroda
**బ్యాంక్ ఆఫ్ బరోడా**
ఏలూరు రోడ్డు బ్రాంచి : 29-5-21, చెరుకుపల్లివారి వీధి, గవర్నర్‌పేట, విజయవాడ - 520003

**స్థిరాస్తుల విక్రయం కొరకు అమ్మకం నోటీసు** అనుబంధం -IV-ఎ (రూల్ 6 (2) & 8 (6) చూడవలెను)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 6 (2) & 8(6)లోని నిబంధనలతో చదువుతూ సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత (లు), తనఖాదారు (లు) మరియు హామీదారు (లు) కు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా / ఛార్జ్ చేయబడి బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) స్వాధీనము చేసుకొనబడి ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యొక్క మొత్తములు తగిన వసూలు చేసికొనుటకు సదరు స్థిరాస్తులను **"ఎక్కడ ఏమి వున్నదో అదే" "అక్కడ ఏమీ ఉన్నదో అదే" మరియు "ఏదైతే ఉన్నదో అదే"** మరియు "ఆశ్రయం లేకుండా" ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. ఋణగ్రహీత (లు) / తనఖాదారు (లు) / హామీదారు (లు)/ సెక్యూర్డ్ అసెట్స్/లు/ బకాయిలు/రిజర్వ్ ధర /ఇ-వేలం తేది & సమయం, ధరావత్తు మరియు బిడ్ పెంపుదల మొత్తం వివరాలు ఈ దిగువ పేర్కొనబడినవి.

| ఋణగ్రహీతలు / హామీదారులు / తనఖాదారుల పేర్లు & చిరునామా | (తనఖాదారు : శ్రీ బాపట్ల సునీల్ కుమార్) తనఖా పెట్టబడిన స్థిరాస్తుల వివరములు | బకాయి మొత్తము | రిజర్వుధర, ధరావత్తు & బిడ్ పెంపుదల | స్వాధీనం యొక్క స్వభావము నిర్మాణాత్మకం / భౌతికం |
|---|---|---|---|---|
| ఋణగ్రహీత : **శ్రీ బాపట్ల సునీల్ కుమార్,** తండ్రి : బాపట్ల దాస్, డి.నెం. 19-7-6/2, ఆర్.కె. నిలయం, కంపాలిపేట, మెయిన్ రోడ్డు, విజయవాడ - 520001 | కృష్ణా జిల్లా, కంకిపాడు సబ్ రిజిస్ట్రార్ మరియు మండలం, గోడవర్రు గ్రామం మరియు గ్రామ పంచాయితీ, సర్వే నెం. 334/7, ప్లాట్ నెం. 50, సమీప డోర్ నెం. 7-91 వద్ద 150 చ॥గ॥లు లేదా 125.41 చ॥మీ॥ల విస్తీర్ణంలోని స్థలము అందలి ప్రతిపాదించిన గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి బిల్డింగ

పార్లమెంట్‌లో శనివారం కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై వ్యాపార, రాజకీయ వర్గాల నుంచి మిశ్రమ స్పందన వస్తోంది. ఎన్టీఆర్ జిల్లాలోని కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు బడ్జెట్ బ్రహ్మాండంగా ఉందని రాష్ట్రానికి అధిక ప్రాధాన్యం ఇచ్చారని చెబుతుంటే, కాంగ్రెస్ తదితర పార్టీల నాయకులు బడ్జెట్‌తో కేంద్రం సామాన్యుల నడ్డి విరిచిందని వ్యాఖ్యానిస్తున్నారు. బడ్జెట్‌పై వ్యాపార వర్గాల నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# కేంద్ర బడ్జెట్‌పై మిశ్రమ స్పందన

## భిన్నాభిప్రాయాలు వ్యక్తంచేసిన వ్యాపార, రాజకీయ ప్రముఖులు

### వాణిజ్య రంగ ప్రముఖుల అభిప్రాయాలు

#### ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పెంచే బడ్జెట్

**మొగల్రాజపురం:** అన్ని వర్గాలకు అనుకూలమైన బడ్జెట్. రానున్న రోజుల్లో ఏఐ ఆవశ్యకతను దృష్టిలో పెట్టుకుని భారీగా నిధులు కేటాయించడం శుభపరిణామం. పరిశ్రమలు, వాణిజ్యరంగానికి నిధులు కేటాయించడం వల్ల దేశంలోకి భారీగా పెట్టుబడులు వస్తాయి. తద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగడానికి దోహదం చేస్తాయి. చిన్న స్టార్టప్ కంపెనీలు స్థాపన పెరుగుతుంది. **- మలినేని రాజయ్య, ఆంధ్రా చాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్**

#### 100శాతం ఎఫ్‌డీఐ ప్రయోజనకరం కాదు

బీమారంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు 100శాతానికి పెంచడం స్వదేశీ పొదుపు మొత్తాలపై అధిక నియంత్రణకు దారితీస్తుంది. దీనివల్ల దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రయోజనం చేకూరదు. బీమా పొందుతున్న ప్రజలకు ఈ నిర్ణయం మేలు చేకూర్చదు. విదేశీ మూలధనం మన స్వదేశీ పొదుపు మొత్తాలపై ఎక్కువ నియంత్రణకు అవకాశం ఉంటుంది. ప్రస్తుతం ఉన్న ఎఫ్‌డీఐ 74శాతం ప్రైవేటు రంగం వృద్ధికి, విస్తరణకు ఏమాత్రం అడ్డంకి కాదు. **- కళాధర్, దక్షిణ మధ్య ప్రాంతీయ బీమా ఉద్యోగుల ఫెడరేషన్ సభ్యుడు**

#### ఎంఎస్ఎంఈ రంగానికి చాలా ఉపయోగకరం

**విజయవాడ:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఎంఎస్ఎంఈ రంగానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. 2024లో సుమారుగా 45శాతం ఎగుమతులు ఎంఎస్ఎంఈ నుంచి జరిగాయి. ఈ రంగానికి ఊతం ఇచ్చేలా రుణ పరిమితిని రూ.5 కోట్ల నుంచి రూ.10కోట్లకు పెంచడం శుభపరిణామం. నూతన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రుణ పరిమితిని రూ.10 కోట్ల నుంచి రూ.20కోట్ల పెంచడం చాలా ఉపయోగకరం. పర్యాటక రంగానికి ఊతం ఇచ్చేలా బడ్జెట్ ఉంది.' **- ఆర్వీ స్వామి, ఏపీ హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు**

#### సామాన్యులకు మేలు

**వన్‌టౌన్:** కేంద్ర తాజా బడ్జెట్ వల్ల సామాన్యులకు మేలు కలుగుతుంది. ఆదాయపన్ను పరిమితిని రూ.12 లక్షలకు పెంచడం వల్ల లావాదేవీలు బాగా ఉంటాయి. వ్యాపారులు నిజాయితీగా వ్యాపారం చేసే అవకాశం ఉంటుంది. ఆదాయపు పన్ను రహిత భారత్‌ను చూడాలన్నది ఆకాంక్ష.' **- వక్కలగడ్డ శ్రీకాంత్, విజయవాడ చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి**

#### వ్యాపారులకు లబ్ధి చేకూరదు

ఈ బడ్జెట్‌లో ప్రత్యేకత ఏదీ లేదు. ఉద్యోగులు, మధ్యతరగతి ప్రజలకు లబ్ధి చేకూరుతుంది. వ్యాపారులకు ఎటువంటి లబ్ధి చేకూరదు. **- బచ్చు ప్రసాద్, కృష్ణవేణి హోల్‌సేల్ క్లాత్‌మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షుడు**

#### మధ్యతరగతి ప్రజలు, ఉద్యోగులకు మేలు

కేంద్రబడ్జెట్‌తో పరిశ్రమలకు, వర్తకులకు చేయూత లభిస్తుంది. ఆదాయపు పన్ను పరిమితిని పెంచడం వల్ల మధ్యతరగతి ప్రజలకు, ఉద్యోగులకు మేలు కలుగుతుంది. దేశ అభివృద్ధికి దోహదపడే విధంగా కేంద్ర బడ్జెట్‌లో కేటాయింపులు ఉన్నాయి. **- జీబీవీ రవికుమార్, విజయవాడ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు**

#### నిరాశాజనక బడ్జెట్..బంగారం ధరల ప్రస్తావన లేదు

కేంద్ర బడ్జెట్ ఆశాజనకంగా లేదు. బంగారం ధరలను ప్రస్తావించలేదు. బంగారం ధరలు పెరగడం వల్ల అటు ప్రభుత్వానికి, ఇటు పేద, మధ్యతరగతి ప్రజలకు ఏమాత్రం లబ్ధి చేకూరదు. ప్రభుత్వానికి పన్ను రూపేణా ఆదాయం రాదు. కరోనా సమయం నుంచి బంగారం ధరలు పెరగడం వల్ల చిరువ్యాపారులు కనుమరుగయ్యారు. మాల్స్ వల్ల వ్యాపారులు నష్టపోతున్నారు. బంగారం ధరలు తగ్గుతాయనుకుంటున్నాం. **- కేఎస్ఆర్ నాయుడు, ఎన్టీఆర్ జిల్లా గోల్డ్ మార్కెట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి**

### రాజకీయ ప్రముఖుల అభిప్రాయాలు

#### చంద్రబాబు వల్లే ఏపీకి ప్రాధాన్యం

**జి.కొండూరు:** 'దార్శనికుడు సీఎం నారా చంద్రబాబునాయుడు వల్లే 2025-26 ఆర్థిక బడ్జెట్‌లో ఏపీకి ప్రాధాన్యం లభించింది. పోలవరానికి రూ.5,936 కోట్లు, విశాఖ స్టీల్‌కు రూ.3,295 కోట్లు, విశాఖ పోర్టుకు రూ.730 కోట్లతో సహా అనేక కేటాయింపులు చేశారు. ఇప్పటికే గత బడ్జెట్‌లో కేటాయించిన నిధులతో పాటు ఇప్పుడు కేటాయించిన నిధులతో రాష్ట్రం సమగ్రంగా అభివృద్ధి సాధిస్తుంది. నిధులు సాధించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు, కేంద్ర పెద్దలకు ప్రత్యేక అభినందనలు.' **- ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్**

#### అన్ని రంగాలకూ సమ ప్రాధాన్యం

**పటమట:** దేశ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో డే కేన్సర్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నారు. వచ్చే ఐదేళ్లలో దేశ వ్యాప్తంగా 75 వేల కొత్త మెడికల్ సీట్లు రానున్నాయి. అటల్ టింకరింగ్ ఏర్పాటు, పప్పుధాన్యాల ఉత్పత్తికి స్వయంసహాయ పథకం అమలు, దేశంలో వ్యవసాయాన్ని పోత్సహించే విధంగా కేంద్ర బడ్జెట్ ఉంది. బడ్జెట్‌లో అన్ని రంగాలకు సమ ప్రాధాన్యం ఇచ్చారు. **- ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్**

#### రాష్ట్రానికి మేలు చేసే బడ్జెట్

**జగ్గయ్యపేట:** కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టుకు రూ.5,936 కోట్లు కేటాయించటం మంచి పరిణామం. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి వల్ల రాష్ట్రానికి మధ్యతరగతి వర్గాలకు ఆదాయపన్ను పరిమితిని పెంచటం వల్ల మేలు కలుగుతుంది.' **- ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య**

#### రాష్ట్రానికి ఉపశమనం

రాష్ట్రానికి, సామాన్య, మధ్య తరగతి ప్రజలకు ఉపశమనం కలిగించేలా బడ్జెట్ ఉంది. విశాఖ స్టీల్‌ప్లాంట్, పోర్టుకు, పోలవరం ప్రాజెక్టులకు నిధులు కేటాయించడం శుభపరిణామం. రాష్ట్రంలో, కేంద్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఉండటం వల్ల బడ్జెట్ ఆశాజనకంగా ఉంది. ఎంఎస్ఎంఈలు, స్టార్టప్ రుణాల పరిమితి పెంపు వల్ల ప్రయోజనం కలుగుతుంది. **-నెట్టెం రఘురాం, టీడీపీ విజయవాడ పార్లమెంట్ అధ్యక్షుడు**

#### గతం కంటే అధికంగా కేటాయింపులు

గత జగన్ ప్రభుత్వంలో కంటే కూటమి ప్రభుత్వంలో కేంద్ర బడ్జెట్ కేటాయింపులు పెరిగాయి. పోలవరానికి గతంలో కంటే రూ.400 కోట్లు, విశాఖ పోర్టుకు రూ.445కోట్లు అదనంగా కేటాయించారు. ఆదాయపు పన్ను పరిమితిని పెంచడం చరిత్రాత్మకం. మధ్య తరగతి వర్గాలు, ఉద్యోగులకు మరింత ఊరటనిస్తుంది. వికసిత్ భారత్ లక్ష్యంగా బడ్జెట్ ఉంది. **-సామినేని ఉదయభాను, జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు**

#### సామాన్యుడి నడ్డి విరిచిన కేంద్రం

**గవర్నర్‌పేట:** కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్యుడి నడ్డివిరిచేలా ఉంది. ఏపీకి ప్రత్యేక హోదా విషయంలో కేంద్రం మొండిచేయి చూపింది. అరకొర నిధులు ఏపీకి కేటాయించి చేతులు దులుపుకొంది. వ్యవసాయం, అనుబంధ రంగాలకు నామమాత్రపు కేటాయింపులు బడ్జెట్‌లో చేసింది. పేదలను వంచించే దగాకోరు బడ్జెట్ ఇది.' **- నరహరిశెట్టి నరసింహారావు, కాంగ్రెస్ నగర అధ్యక్షుడు**

#### పరిశ్రమలకు ప్రోత్సాహం

ఉద్యోగులకు లబ్ధి చేకూరుతుంది. పరిశ్రమలకు ప్రోత్సాహం కల్పించేందుకు బడ్జెట్‌లో కేటాయింపులున్నాయి. ప్రజలకు సౌకర్యాలు మెరుగు పరిచేందుకు ప్రణాళికను రూపొందించారు. బడ్జెట్ ద్వారా కేంద్రం అన్ని రంగాలకు సమ ప్రాధాన్యం, ప్రోత్సాహం ఇస్తోంది. **- ఎంఎస్ బేగ్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి**

# నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు సహకరించండి

టీడీపీ ఎన్నారై విభాగ నేతలతో మాట్లాడుతున్న నెట్టెం రఘురాం

- ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పక పాటించాలి
- రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

**కృష్ణలంక, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి):** ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికలను నిష్పక్షపాతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు సహకరించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ కోరారు. శనివారం కలెక్టరేట్‌లో ఎమ్మెల్సీ ఎన్నికలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు చేస్తున్న ఏర్పాట్లను వివరించారు. ఈనెల 9న నోటిఫికేషన్ జారీ అవుతుందని, 10 వతేదీ వరకు అభ్యర్థులు నామినేషన్ల పరిశీలన, 13 ఉపసంహరణకు చివరి తేదీ, 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తామనని వివరించారు. మార్చి 3న ఓట్ల లెక్కింపు, 8వతేదీ వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి(ఎంసీసీ) అమల్లో ఉంటుందని, రాజకీయ పార్టీలు తప్పకుండా పాటించాలని కోరారు. ఈసీఐ-ఎంసీసీ నియమ నిబంధనలను చదివి వివరించారు. 20 ఎంసీసీ బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అత్యంత పారదర్శకంగా ఓటర్ల జాబితా రూపకల్పన జరుగుతోందన్నారు. ఎక్కడా లోటుపాట్లు జరగకుండా పటిష్ట పర్యవేక్షణ ఉంటుందన్నారు.

ఎన్టీఆర్ జిల్లాలో 78,238 మంది ఓటర్లు

పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి ఎన్టీఆర్ జిల్లాలో 45,540 మంది పురుషులు, 32,685 మంది మహిళలు, 13 మంది థర్డ్ జండర్లు మొత్తం 78,238 మంది ఓటర్లు ఉన్నారని కలెక్టర్ వివరించారు. ఆన్‌లైన్‌లో వచ్చే ఫాం-18ను క్షుణంగా పరిశీలించి, పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు జిల్లాలో 101 పోలింగ్ స్టేషన్లకు ఆమోదం లభించిందని, ఒక పోలింగ్ స్టేషన్ పరిధిలో వెయ్యి ఓట్లు కంటే ఎక్కువగా ఉంటే 11 ఆగ్జలరీ పోలింగ్ స్టేషన్లకు ప్రతిపాదనలు రూపొందించినట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. డీఆర్వో ఎం.లక్ష్మీ నరసింహం, నోడల్ అధికారి కె.శ్రీనివాసరావు, బి.అనిల్(టీడీపీ), వై.ఆంజనేయరెడ్డి(వైసీపీ), బి.కిరణ్(ఐఎన్‌సీ), పి.ఏసుదాసు(ఐఎన్‌సీ), ఎం.వినోద్‌కుమార్(బీఎస్పీ), ఇ.సురేష్‌కుమార్(సీపీఎం), బి.శంకర్(సీపీఐ), బి.రాజా(సీపీఐ), కె.పరమేశ్వరరావు(ఆప్)లతో పాటు కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ చంద్రమౌళి, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ గోపాలరెడ్డి పాల్గొన్నారు.

#### కలెక్టరేట్‌లో కమాండ్ కంట్రోల్ రూం

ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికలను అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో నిర్వహించేందుకు కలెక్టరేట్‌లో 0866-2575822 నెంబరుతో కమాండ్ కంట్రోల్ రూం పనిచేస్తుందని కలెక్టర్ వివరించారు.

#### ఎన్టీఆర్ జిల్లాలో 2,29,913 మందికి పింఛన్ల పంపిణీ

- రూ.98.20 కోట్లు అందజేత

**కంచికచర్ల:** ఎన్టీఆర్ జిల్లాలో అధికారుల పర్యవేక్షణలో ఎలాంటి ఇబ్బంది లేకుండా శనివారం 2,29,913 మంది పింఛన్ లబ్ధిదారులకు రూ.98.20 కోట్ల నగదు అందజేశామని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. శనివారం పరిటాల, ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు గ్రామాల్లో ఆయన పింఛన్ల పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. పరిటాలలో ముగ్గురికి స్వయంగా పింఛన్ సొమ్ము అందజేశారు.

పరిటాలలో వృద్ధురాలు లక్ష్మీదేవికి వృద్ధాప్య పింఛన్ సొమ్ము అందజేస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

#### గ్రామాల్లో పారిశుధ్య సమస్య రానీయొద్దు

గ్రామాల్లో పారిశుధ్య సమస్య తలెత్తకుండ చూడాలని, పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను కలెక్టర్ జి.లక్ష్మీశ ఆదేశించారు. పరిటాలలో శనివారం ఆయన విస్తృతంగా పర్యటించారు. తొలుత చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాన్ని సందర్శించారు. వర్మీకంపోస్టు తయారయ్యే విధానాన్ని పరిశీలించారు. ఈ కేంద్రంలో సామర్థ్యం మేరకు పూర్తిస్థాయిలో, వర్మీకంపోస్టును తయారుచేయాలంటూ సిబ్బందిని ఆదేశించారు. డ్రెయిన్లను పరిశీలించారు. డ్రెయిన్లలో ఆటంకం లేకుండ మురుగు పారుదల అయ్యేందుకు ప్లాస్టిక్ కవర్లు, ఇతర వస్తువులు పడేయకుండా చూడాలన్నారు. ఇళ్ల నుంచి చెత్త సేకరణ విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల వద్దనే చెత్తను గ్రేడింగ్ చేసి, తడిచెత్త, పొడిచెత్తను విడివిడిగా సేకరించాలన్నారు. దుకాణాదారులకు, ప్రజలకు దీనిపై అవగాహన కల్పించాలన్నారు. కలెక్టర్ వెంట డీఆర్డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ, ఎంపీడీవో లక్ష్మీకుమారి, డిప్యూటీ తహసీల్దార్ మానస, పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం ఉన్నారు.

# భార్గవ్ భౌతికకాయాన్ని స్వదేశానికి తెప్పించేందుకు ఏర్పాట్లు

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి):** ఐర్లాండ్‌లో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చిట్టూరి భార్గవ్ భౌతికకాయాన్ని జగ్గయ్యపేట తెప్పించేందుకు ప్రభుత్వం ద్వారా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు టీడీపీ విజయవాడ పార్లమెంట్ అధ్యక్షుడు నెట్టెం రఘురాం తెలిపారు. శనివారం అయ్యప్పనగర్‌లో ఉంటున్న భార్గవ్ కుటుంబాన్ని, తండ్రి సుభాష్‌ను ఆయన పరామర్శించారు. మంత్రి నారా లోకేశ్‌తోను, టీడీపీ ఎన్నారై విభాగం నేతలతోను ఆయన మాట్లాడారు. గైతు కుటుంబం కావడంతో అక్కడ నుంచి భౌతికకాయాన్ని తీసుకువచ్చేందుకు అయ్యే ఖర్చును భరించే స్థితిలో లేరని, ప్రభుత్వం, ఎన్నారై టీడీపీ విభాగం, రాయబార కార్యాలయం ద్వారా తెప్పించేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. భార్గవ్ కుటుంబసభ్యులను ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, మునిసిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పరామర్శించారు.

# టార్గెట్ ఇంజనీరింగ్

(7వ పేజీ తరువాయి)

వెలువడిన తర్వాత ఎన్నికల బందోబస్తులోనే కొనసాగారు. జూన్‌లో ఇంజనీరింగ్ కళాశాలలు ప్రవేశాల ప్రక్రియను ప్రారంభించాయి. గడచిన ఏడాది మే నెలాఖరు నుంచి విజయవాడ రూరల్ మండలం ఎనికేపాడులో ఉన్న ఎస్ఆర్‌కే ఇంజనీరింగ్ కళాశాల ప్రవేశాలకు దరఖాస్తులను స్వీక రించింది. బత్తుల ప్రభాకర్ ఈ కళాశాల వద్ద రెక్కీ నిర్వహించాడు. పోలీసులంతా ఎన్నికల విధుల్లో ఉన్నారని గుర్తించాడు. కళాశాలలో అధికారులు విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించడంతోపాటు కొంతమొత్తంలో ఫీజును వసూలు చేశాయి. ఇలా వసూలు చేసిన డబ్బులను అధికారులు ఒక లాకర్‌లో పెట్టి తాళం వేశారు. డబ్బులను కళాశాల నుంచి తీసుకెళ్లడం లేదని భావించిన ప్రభాకర్ లాకర్‌ను పగులగొట్టడానికి ప్రణాళిక వేసుకున్నాడు. ఎన్నికల ఫలితాలు వెల్లడి కావడానికి ముందు కళాశాలలోకి ప్రవేశించి లాకర్‌లో ఉన్న రూ.74 లక్షలను రెండు బ్యాగ్‌ల్లో సర్దుకుని దర్జాగా రోడ్డు మీద నుంచి నడుచుకుంటూ వెళ్లిపోయాడు. దీనిపై పటమట పోలీసులు కేసు నమోదు చేశారు. సీసీఎస్ పోలీసులు సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించారు. ముఖానికి మాస్క్ ధరించి, నిందితుడు బ్యాగ్‌లతో వెళ్లిపోతున్నట్లు కనిపించింది. ఇతర రాష్ట్రాల పోలీసులతో సంప్రదించినప్పుడు బత్తుల ప్రభాకర్ పేరు వెలుగులోకి వచ్చింది. అప్పటికే రంగారెడ్డి జిల్లా, సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో పలు ఇంజనీరింగ్ కళాశాలల్లో అడ్మిషన్, పరీక్షలు, హాస్టల్ ఫీజులను చోరీలు చేశాడు. సైబరాబాద్, విజయవాడ పోలీసులకు మోస్ట్ వాంటెడ్‌గా ఉన్న ప్రభాకర్ గచ్చిబౌలి పోలీసులకు చిక్కాడు. సమాచారం తెలుసుకున్న విజయవాడ పోలీసు బృందం సైబరాబాద్‌కు బయలుదేరింది.

# రోగుల కంటే సామాన్లే ముఖ్యం!

వైద్యం కోసం విజయవాడ కొత్త ప్రభుత్వాస్పత్రికి వచ్చిన రోగులను తరలించడానికి విరిగిన చక్రాల కుర్చీలు.. సిబ్బంది సామాన్లు తరలించడానికి మంచి చక్రాల కుర్చీలను వినియోగిస్తున్నారు. పేషంట్లను చక్రాల కుర్చీలపై తీసుకెళ్లడానికి కనీసం బాయ్స్ కూడా అందుబాటులో లేరు. రోగుల వెంట వచ్చిన సహాయకులే చక్రాలు విరిగిన కుర్చీలను అతి కష్టం మీద తోసుకుంటూ వైద్యం కోసం వైద్యుల వద్దకు, పరీక్షలకు తీసుకెళ్లాల్సిన దుస్థితి ఆస్పత్రిలో ఉంది. **-ఆంధ్రజ్యోతి, విజయవాడ**

విరిగిన చక్రాల కుర్చీపై మహిళను చికిత్సకు తరలిస్తున్న కుటుంబసభ్యులు, ఇన్‌సెట్‌లో విరిగిన చక్రం

మంచి చక్రాల కుర్చీపై సామాన్లు తరలిస్తున్న సిబ్బంది

# చంద్రబాబు బీసీల పక్షపాతి

- గౌడలకు 10 శాతం మద్యం దుకాణాలు కేటాయించి మేలు చేశారు
- గౌడ కార్పొరేషన్ డైరెక్టర్లు శొంఠి శివరామ్‌ప్రసాద్‌గౌడ్, భాస్కర్ గౌడ్

**వన్‌టౌన్, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బీసీల పక్షపాతి అని, గౌడ కులస్థులకు పదిశాతం మద్యం దుకాణాలు కేటాయించి మేలు చేశారని గౌడ కార్పొరేషన్ డైరెక్టర్లు శొంఠి శివరామ్‌ప్రసాద్‌గౌడ్, భాస్కర్‌గౌడ్ అన్నారు. చంద్రబాబు హామీ మేరకు కులవృత్తులు చేసుకునేవారికి సబ్సీడీపై రుణాలు ఇప్పించేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. కల్లు గీత వృత్తిని నామరూపాల్లేకుండా చేయాలని జగన్‌రెడ్డి చూశాడన్నారు. గౌడలకు ప్రాధాన్యమిస్తూ వారి అభ్యున్నతి కోసం ఎన్టీఆర్ నీరా పథకం, చంద్రబాబు ఆదరణ పథకాన్ని తెచ్చారన్నారు.


యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా Union Bank of India
భారత ప్రభుత్వరంగ సంస్థ

**అసెట్ రికవరీ శాఖ**
#249/3RT, 1వ అంతస్తు, S.R.నగర్ మెయిన్ రోడ్, హైదరాబాద్, తెలంగాణ-500038

**అమ్మకం గురించి తెలియజేసేందుకు రుణగ్రహీతకు ప్రకటన (30 రోజుల ప్రకటన) (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 6(2)/8(6))**

**To: రుణగ్రహీత(ల) పేరు మరియు చిరునామా:** మెసర్స్ ప్రియాంకారి గార్మెంట్స్, ప్రొప్రైటర్: శ్రీమతి గుడలోత్ సంధ్యారాణి, షాపు నం.2, ప్లాట్ నం.1486 (బి), అపురూప టౌన్‌షిప్, ప్రగతినగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్ - 500072; **రుణగ్రహీత-సహిత-ప్రొప్రైటర్:** శ్రీమతి గుగులోత్ సంధ్యారాణి, ఫ్లాట్ నం.101, ఇ.నం.15-29-1000/హెచ్‌బిజి-248, 2వ ఫేజ్, ధనలక్ష్మి సెంటర్, కేపీహెచ్‌బి కాలనీ, హైదరాబాద్ - 500072; **హామీదారు-సహిత-తనఖాదారు:** పేరు మరియు చిరునామా శ్రీ యలమంచి పూర్ణానంద ప్రసాద్, ఇ.నం.2-22-1-130-131/303, భాగ్యనగర్, కింగ్స్ జెకర్ దగ్గర, కూకట్‌పల్లి - 500072

**సర్/మేడమ్,**

**విషయం:** సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద బ్యాంకుకు రావలసిన బకాయిలను రాబట్టుకొనేందుకు శ్రీ సందీప్ పొలినేని తండ్రి శ్రీ పొలినేని వరసుంహారావుకు చెందిన ఆస్తి అమ్మకం.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచ్ (సదరు ఖాతా మధురానగర్ బ్రాంచ్, హైదరాబాద్ నుండి బదిలీ చేయబడినది) సెక్యూర్డ్ క్రెడిటార్, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద 01.07.2019 తేదీగల డిమాండ్ నోటీసు జారీ చేశారు మరియు అందులో నిర్దేశించబడిన సమయంలోగా సదరు బకాయిలు చెల్లించవలసిందిగా మిమ్మల్ని కోరడమైనది. నిర్దేశించబడిన సమయంలోగా సదరు నోటీసులో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సదరు సెక్యూర్డ్ స్థిరాస్తులను అధీకృత అధికారి 30.09.2019న స్వాధీనం చేసుకున్నారు.

సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకున్న తరువాత కూడా, మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తాలను చెల్లించడంలో విఫలమయ్యారు. అందువలన, ఈ ప్రకటన స్వీకరణ తేదీ నుండి 30 రోజుల తర్వాత ఆన్‌లైన్ విధానం ద్వారా బహిరంగ ఇ-వేలం నిర్వహించడం ద్వారా దీనిని తెలిపిన ఆస్తిని విక్రయం మరి తమునిసరి అయ్యింది. ఇ-వేలం తేదీ మరియు సమయంతోపాటు ఆస్తుల రిజర్వు ధర మరియు నిర్దిష్టించబడే ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడును.

అందువలన, బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం అనగా 31.12.2024 నాటికి **రూ.1,74,00,186.51 (ఒక కోటి డెబ్భై నాలుగు లక్షల నూట ఎనభై ఆరు రూపాయల యాభైఒక్క పైసలు మాత్రమే)** (బ్యాంకునే భరించబడినట్టి ఖర్చులు/వ్యయాలు మరియు చార్జీలు, వడ్డీ, ప్రస్తుత రెస్ట్ మొత్తంతో కలుపుకొని) మరియు బ్యాంక్‌చే భరించబడినట్టి వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులను అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీలోగా మీరు చెల్లించినచో, ఆస్తి అమ్మకమునకు సంబంధించి ఎటువంటి తదుపరి చర్య తీసుకోబడదని మరియు మీరు చట్టంలోని సెక్షన్ 13(8)లో నిర్దేశించబడిన విధంగా మీ ఆస్తిని మీరు విడిపించుకోవచ్చును.

**ఆస్తి షెడ్యూలు: శ్రీ యలమంచి పూర్ణానంద ప్రసాద్‌కు** చెందిన గిఫ్ట్ డీడ్ నం.1024/2011, తేదీ 17.02.2011 ప్రకారం గన్నవరం సబ్-రిజిస్ట్రీ, కృష్ణా అధికార పరిధిలోని గన్నవరం మండలం, వురుమెత్త పట్నం గ్రామం మరియు గ్రామపంచాయతీ వద్దగల సర్వే నం.429/1 సబ్-డివిజన్ తరువాత సర్వే నం.429/1బి లోని ఎ.0-50 సెంట్లు లేదా 2420 చ.గజాలు లేదా 2023.41 చ.మీటర్ల విస్తీర్ణం గల భూమి యావత్తు మరియు **సరిహద్దులు:**- ఉత్తరం: కొనుగోలుదారు భూమి, దక్షిణం: విక్రయదారు మిగతా భూమి, తూర్పు: పిన్నిక్ డ్రెయిన్స్‌రాజీ భూమి, పశ్చిమం: పాలిమేర రొడ్డు.

గూగుల్ కో-ఆర్డినేట్స్ 16.532938, 80.761968 MODT 8617/2015, తేది 26.11.2015

**తేది: 30.01.2025, ప్రదేశం: హైదరాబాద్ అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**


# కబ్జా!

(7వ పేజీ తరువాయి)

సౌకర్యం కల్పించింది. ఆ జీవో ప్రకారం ప్రభుత్వం కేటాయించి పట్టాలు ఇచ్చిన భూముల్లో పదేళ్ల పైబడి నివాసముంటున్న వారితో పాటుగా ప్రభుత్వ భూముల్లో పదిహేనేళ్లుగా స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకుని ఉంటున్న కుటుంబాలకు ఇళ్ల రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు.

### జీవోను అడ్డంపెట్టుకుని కుట్రలు

# విజయవాడ తూర్పు

**బ్రాయిలర్ ధరలు**

| అమరావతి | (రూ.లలో) |
|---|---|
| బ్రాయిలర్ బర్డ్ | 125,134, 145 |
| చికెన్ విత్ స్కిన్ | 240 |
| చికెన్ స్కిన్‌లెస్ | 250 |

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 480

## పోస్టర్ ప్రజెంటేషన్‌లో సిద్ధార్థ ఫార్మశీ విద్యార్థులకు బహుమతులు

మొగల్రాజపురం, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): ఏఐ వినియోగంపై నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో పాల్గొన్న తమ కళాశాల విద్యార్థులు బహుమతులు సాధించారని కేవీఎస్ఆర్ సిద్ధార్థ ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.సునీత ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 30,31 తేదీల్లో గుంటూరు చేబ్రోలు హనుమయ్య ఫార్మశీ కళాశాల ఔషధ పరిశోధనల్లో వేగం, ఖచ్చితత్వం ఏఐ వినియోగంపై నిర్వహించిన సదస్సులో ఫార్మా డి నాల్గో సంవత్సరం విద్యార్థులు ఇఫత్ నాజ్ ప్రదర్శించిన ఈ పోస్టర్‌కు మొదటి బహుమతి, కె.మానస్వని రెండో బహుమతి, బీ ఫార్మ్ నాల్గో సంవత్సరం విద్యార్థిని బి.శ్రియాసూజన్ కన్సొలేషన్ బహుమతి సాధించారని తెలిపారు.

**మీ కోసం**

మీ సమీపంలోని స్థానిక సమస్యలను పరిష్కరించకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారా? అయితే ఆ సమస్యను ఒక ఫొటో తీసి చిన్న క్యాప్షన్‌తో మాకు పంపండి. దానిని పరిష్కరించేలా ఆంధ్రజ్యోతి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తుంది. మీరు పంపే సమస్య వ్యక్తిగతమైనది కాకూడదు. పది మందికి, మీ ప్రాంత వాసులందరీ సమస్య అయి ఉండాలి.

మీరు పంపాల్సిన వాట్సప్ నెంబరు

9985411602

సమయం : ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటలోపు పంపాలి

# విద్యా వ్యవస్థను గాడిలో పెడుతున్న కూటమి

ప్రభుత్వాసుపత్రి, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): గత వైసీపీ పాలనలో గాడి తప్పిన విద్యా వ్యవస్థను కూటమి ప్రభుత్వం తిరిగి గాడిలో పెడుతుందని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తెలిపారు. 6వ డివిజన్ బ్రహ్మానందరెడ్డి నగర్‌లో ఆయన శనివారం పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ అధికారంలో ఉన్న సమయంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేశాడన్నారు.

కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ బకాయిలను విడుదల చేశామన్నారు.

టీడీపీ కార్యకర్త పరామర్శకు వెళ్లి టీ తాగుతున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

అధికారంలో ఉండగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకుండా ఇప్పుడు వైసీపీ నాయకులు బకాయిలు విడుదల చేయాలంటూ ఆందోళనలు చేయడం సిగ్గు చేటన్నారు.

బ్రహ్మానందరెడ్డి నగర్‌లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకొని వాటిని తక్షణం పరిష్కరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పడాల గంగాధర్, జనసేన డివిజన్ అధ్యక్షుడు పల్లి దుర్గాప్రసాద్, మొకర గురునాథం, వడ్డి సుబ్బారావు, మజ్జి రామినాయుడు, పి.వాసు, కండుబోతు దుర్గారావు, మొకర రామారావు, ఉప్పు శివకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో రెండో రోజు నవదిన ప్రార్థనలు

గుణదల, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): గుణ దల కొండపై శనివారం సాయంత్రం రెండో రోజు జరిగిన నవదిన ప్రార్థనలకు ఆంధ్రా లయోల కళాశాల రెక్టర్ ఫాదర్ పూదోట రాయప్పజాన్ ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఆయన మాట్లాడుతూ కన్య మరియకు పరిశుద్ధాత్మ ద్వారా ఉద్భవించిన తన కుమారుని కని పెంచి మనకందించిన మాతృమూర్తి మరియతల్లి అని చెప్పారు. విజయవాడ కతోలిక పీఠం మోన్సిగ్నోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్ మాట్లాడుతూ ఈనెల 9, 10, 11 తేదీల్లో జరగనున్న గుణదల మేరీమాత 101వ మహోత్సవాల ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి నవదిన ప్రార్థనలకు తరలివస్తున్న భక్తులు భక్తి విశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. అనంతరం దివ్యసత్ప్రసాద మదనంతో గురువులు కొండ మధ్యలోకి మరియమాత గుహవద్దకు చేరుకున్నారు. పుణ్యక్షేత్రం రెక్టర్ యేలేటి విలియం జయరాజు, ఎస్ఎస్సీ డైరెక్టర్ తోట సునీల్‌రాజు, గాబ్రియేలు, మువ్వల ప్రసాద్,పూదోట రాయప్పజాన్‌లు సమిస్టి దివ్య పూజాబలి సమర్పించారు.

జపమాల చేతపుచ్చుకుని కొండ మధ్యలో ఉన్న మరియామాత గుహ వద్దకు వెళుతున్న భక్తులు

## ఆంధ్ర క్రికెట్ జట్టుకు ఎంపీ అభినందనలు

లబ్బీపేట, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): విజయ నగరంలో జరిగిన రంజీ ట్రోఫీలో రాజస్థాన్‌పై అద్భుతమైన విజయం సాధించిన ఆంధ్ర క్రికెట్ జట్టును ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంపీ కేశినేని శివనాథ్ అభినందనలు తెలిపారు. ఈ ఏడాది ఆరంభాన్ని గెలుపుతో ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. జట్టులోని ప్రతి ఒక్కరూ అద్భుతమైన ప్రతిభ చూపించడంతో పాటు కృషి, నిబద్ధత ఈ విజయానికి కీలకమని పేర్కొన్నారు. ఈ మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన త్రిపురాణ విజయ్‌కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఆంధ్ర క్రికెట్ జట్టు తమ సత్తా చాటుతూ విజయాలు సాధించి రాష్ట్రానికి గర్వకారణంగా నిలవాలని అన్నారు.

## సూర్య నమస్కార కార్యక్రమం 4న

పోస్టర్ ఆవిష్కరిస్తున్న జిల్లా ధార్మిక కమిటీ సభ్యులు

లబ్బీపేట, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 4న శుద్ధ సప్తమి, రథసప్తమి పర్వదినం పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మప్రచార పరిషత్, జిల్లా ఆధ్వర్యంలో వన్‌టౌన్‌లోని ఎంఎస్ఆర్ ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో విద్యార్థినీ విద్యార్థులతో సూర్య నమస్కార కార్యక్రమం నిర్వహిస్తున్నామని ధర్మప్రచార పరిషత్ ప్రోగ్రాం అసిస్టెంట్ సివికె ప్రసాద్ తెలిపారు. టీటీడీ కల్యాణ మండపంలో శనివారం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 4న ఉదయం 9గంటలకు యోగా మాస్టార్ ఉపద్రస్ట లక్ష్మణ సూరి విద్యార్థులకు సూర్య నమస్కారాలు నిర్వహింజేసి, దాని ప్రాముఖ్యతను వివరిస్తారని తెలిపారు. జిల్లా ధార్మిక కమిటీ సభ్యులు బొగ్గవరపు వెంకట బాలకోటేశ్వరరావు, బొమ్మరెడ్డి సుధాకర్ రెడ్డి, నండూరి వెంకట తాండవ కృష్ణ, కళ్యాణ మండపం మేనేజర్ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

## వ్యభిచార గృహంపై పోలీసుల దాడి

అజిత్‌సింగ్‌నగర్, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఆంధ్రపత్రిక కాలనీలో వ్యభిచార గృహం నిర్వహిస్తున్న మహిళపై శనివారం అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల ప్రకారం చుట్టుగుంట ప్రాంతానికి చెందిన ఓ మహిళ(45) ఆంధ్రపత్రిక కాలనీలో ఇల్లు అద్దెకు తీసుకుని గత కొంత కాలంగా వ్యభిచారం నిర్వహిస్తోంది. సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు శుక్రవారం వ్యభిచార గృహంపై దాడి చేసి నిర్వాహకురాలు,ఉడా కాలనీకి చెందిన మరో వ్యక్తిపై కేసు నమోదు చేశారు.

## పేద విద్యార్థులకు నగదు సాయం

విద్యార్థులకు చెక్కులు అందిస్తున్న నిర్భయ క్రాంతి మహిళా మండలి సభ్యులు

పటమట, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): ఆర్థికంగా వెనుకబడిన ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఎల్లప్పుడు ముందుంటామని నిర్భయ క్రాంతి మహిళా మండలి విజయవాడ అధ్యక్షురాలు అబ్బూరి రత్నలక్ష్మి అన్నారు. శనివారం వారి కార్యాలయంలో ప్రతిభ కలిగిన పేద విద్యార్థులు ఐదుగురికి రూ.62 వేల విలువగల చెక్కులను అందించారు. కేన్సర్ వ్యాధితో బాధపడుతున్న లక్ష్మికి రూ.10 వేలు ఆర్థిక సాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ ఎన్.మోహినికుమారి, సభ్యులు ఎ.వి గీతామహాలక్ష్మి, జి.అరుణ, ఎస్.పరిమళారాణి, పి.సత్యవతిలు పాల్గొన్నారు.

## హిందీ ప్రచార సభ డైరీ ఆవిష్కరణ

ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా డైరీని ఆవిష్కరిస్తున్న హిందీ ప్రచార సభ సభ్యులు

కృష్ణలంక, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): హిందీ ప్రచార సభ హైదరాబాద్ కమిటీ ద్వారా రూపొందించిన డైరీలను ముఖ్యమంత్రి చంద్ర బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి ఎస్.గైబువల్లి ముఖ్యమంత్రికి వినతిపత్రం అందచేశారు. హిందీ ప్రచార సభ హైదరాబాద్ నిర్వహించే కోర్సులు, హిందీ భాషాభివృద్ధి కార్యక్రమాలను సోదాహరణంగా వివరించారు. ప్రాథమిక స్థాయి నుంచి హిందీని ఒక పాఠ్యాంశంగా తప్పనిసరి చేస్తే బాల్యం నుంచే హిందీ భాష మీద పట్టు వస్తుందని తెలిపారు. డీఎస్సీలో హిందీ టీచర్, అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. గిరిధరరావు, తెలంగాణ హిందీ ప్రచారసభ హైదరాబాద్ సెక్రటరీ ఏకే రాజు, ఇంతియాజ్ పాల్గొన్నారు.

## పెన్షన్ల పంపిణీని సత్వరమే పూర్తి చేయండి

లబ్ధిదారులకు పెన్షన్ అందజేస్తున్న కమిషనర్ ధానచంద్ర

రాణిగారితోట, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): నగరపాలక సంస్థ పరిధిలో పెన్షన్ల పంపిణీని సత్వరమే పూర్తి చేయాలని కమిషనర్ ధ్యానచంద్ర అధికారులకు సూచించారు. శనివారం 18వ డివిజన్‌లో పర్యటించిన అయన లబ్ధిదారులకు పెన్షన్‌లు అందజేశారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ ప్రతి నెలా సరైన సమయంలో పెన్షన్ అందుతుందా లేదా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇంజనీరింగ్ సిబ్బంది చేస్తున్న తాగునీటి పరీక్షను, అందులో ఉన్న క్లోరిన్ శాతాన్ని పరిశీలించారు. అన్న క్యాంటీన్ పరిశీలించిన ఆయన కిచెన్ శుభ్రత, ఆహార నాణ్యత, మరుగుదొడ్ల నిర్వహణను పరిశీలించి, ఎప్పటికప్పుడు చూసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

**NOTICE OF LOSS OF SHARE CERTIFICATE AND APPLICATION FOR ISSUANCE OF DUPLICATE CERTIFICATE**

Notice is hereby given that the following share certificate of Coastal Local Area bank Limited registered in the name of Smt Vadde Neelima residing at Yellareddyguda, Hyderabad – 500 073 has been reported lost/misplaced and the holder of the said share certificate have requested the Bank for issue of Duplicate Share Certificate.
The Bank will proceed to issue Duplicate Share Certificate to the below mentioned person unless a valid objection is received by the Bank within 21 days from the date of publication of this notice. No claims will be entertained by the Bank with respect to the Original Share Certificate subsequent to the issue of Duplicate thereof

| Folio No | Shareholder Name | Certificate Number | Distinctive Numbers | No. of Shares |
|---|---|---|---|---|
| 0000167 | Vadde Neelima | 19 | 6463573 - 7503092 | 1039520 |

Any person who has/have a claim in respect of the said certificate should lodge his/her /their claim with all the supporting documents with the Bank to the Company Secretary at its Registered Office / through Email within 21 days from the date of this notice.
If no valid and legitimate claim is received within 21 days of this notice, the Bank will proceed to issue duplicate share certificate to the person listed above as per applicable rules and regulations.

**Registered Office:**
D.No. 59-12-6, Graceline
Gantasalavari Street
Gayatri Nagar, Vijayawada - 520008
Ph: 0866 - 2494425
Email Id: cs@coastalbank.in

**For Coastal Local Area Bank Limited**
Sd/-
R Nagalakshmi
Company Secretary

## ఇది సంపన్న వర్గాలకు ఫ్రెండ్లీ బడ్జెట్

వి.గురునాథం(మాజీ బార్ అధ్యక్షుడు)

విజయవాడ లీగల్, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): కేంద్ర బడ్జెట్ సంపన్న వర్గాలకు, పారిశ్రామికవేత్తలకు ఫ్రెండ్లీ బడ్జెట్. 145 కోట్ల దేశ జనాభాలో 90 కోట్ల మంది పేదరికానికి దిగువన వున్నారని, వారి సంక్షేమం, అభివృద్ధి గురించి బడ్జెట్‌లో ఎలాంటి ప్రస్తావన చేయలేదన్నారు. దేశంలో 60 కోట్ల మంది వ్యవసాయ ఆధారిత జీవనం గడుపుతున్నారని, వారికి ఎలాంటి రాయితీలు కల్పించకపోవడం దుర్మార్గమన్నారు.

## ఇది మాటల గారడీ బడ్జెట్

సుంకర రాజేంద్రప్రసాద్, రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్

బడ్జెట్‌లో పేద, సాధారణ, మధ్యతరగతి ప్రజలకు, గ్రామీణ ప్రాంత ప్రజలకు, రైతు కూలీలకు ఒరగబెట్టేదేమీ లేదు. ఉపాధి హామీ చట్టం కింద ఏ విధమైన కేటాయింపులు, వాగ్దానాలు లేవు. గ్రామీణ పేద ప్రజల ఆర్థిక స్థితిగతులను ఏ విధంగా ఈ బడ్జెట్ ద్వారా బాగుచేస్తారు. గత బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి చేసిన వాగ్దానాలు కేటాయింపులు ఎంతవరకు నెరవేరాయో చెపితే బాగుండేది. మన ఆంధ్రప్రదేశ్‌కు పునర్విభజన చట్టంలో ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి ఏ విధమైన కేటాయింపులు లేవు. ఈ బడ్జెట్ వల్ల ఏ విధమైన సత్ఫలితాలను మనం ఆశించలేం.

## పోస్టర్ ప్రజెంటేషన్‌లో విద్యార్థులకు అవార్డులు

డాక్టర్ జన్ను చందన కుమార్

సీహెచ్ గాయత్రి

ప్రభుత్వాసుపత్రి, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): కోల్‌కతాలో జనవరి 23, 26 తేదీల్లో జరిగిన వైద్యుల 80వ వార్షిక సమావేశంలో పోస్టర్ ప్రజెంటేషన్‌లో ఆంధ్రప్రదేశ్‌లోని పోస్టు గ్రాడ్యుయేట్లు జనరల్ మెడిసిన్ రంగంలో ఉత్తమ పోస్టర్ ప్రదర్శనకు జాతీయ అవార్డులు అందుకున్నారు. విజయవాడ లోని సిద్ధార్థ మెడికల్ కళాశాలకు చెందిన డాక్టర్ జన్ను చందన కుమార్ సాయి ప్రథమ స్థానంలో నిలవగా, ఎన్ఆర్ఐ మెడికల్ కళాశాలకు చెందిన మరో డాక్టర్ సీహెచ్ గాయత్రి 7వ స్థానంలో నిలిచారు. నగదు బహుమతితో పాటు లూథియానా బహుమతిని వారు అందుకున్నారు. వారిని పలువురు అభినందించారు.

## దివ్యాంగులకు కృత్రిమ కాళ్లు పంపిణీ

పటమట:స్నేహాస్థి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పటమట నల్లూరి వారి కల్యాణ మండపంలో స్నేహాస్థి విజయ పథం పేరుతో 45 మంది దివ్యాంగులకు కృత్రిమ కాళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జడ్పీ మాజీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ మాట్లాడుతూ భవిష్యత్‌లో ట్రస్టు కార్యక్రమాలకు తన వంతు సాయం అందిస్తానన్నారు. ట్రస్టు అధ్యక్షురాలు వీరంకి భారతీదేవి, సాంబశివరావు, ట్రస్టుసభ్యులు పాల్గొన్నారు.

## సమన్వయంతో మేరీమాత ఉత్సవాలను విజయవంతం చేద్దాం

విజయవాడ ఆర్డీఓ చైతన్య, డీసీపీ సరిత

కృష్ణలంక, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): వివిధ శాఖల అధికారులు పటిష్ట సమన్వయంతో పనిచేసి గుణదల మేరీమాత ఉత్సవాలను విజయవంతం చేద్దామని విజయవాడ ఆర్డీఓ కావూరి చైతన్య, డీసీపీ కేజీవీ సరిత పిలుపునిచ్చారు. ఈనెల 9, 10, 11 తేదీల్లో పెద్దఎత్తున భక్తులు రానున్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా పగడ్బందీ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో గుణదల మేరీమాత ఉత్సవాలపై రెవెన్యూ, పోలీస్, విజయవాడ నగరపాలక సంస్థ, వైద్యఆరోగ్యం, ప్రజారవాణా, విద్యుత్, ఆర్అండ్‌బీ తదితర శాఖల అధికారులతో సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీఓ చైతన్య మాట్లాడుతూ మూడు షిఫ్టుల్లో సమన్వయ శాఖల సిబ్బందితో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు. బస్టాండ్, రైల్వేస్టేషన్ల నుంచి ప్రత్యేకంగా బస్సులు ఏర్పాటు చేయాలని ప్రజా రవాణా శాఖకు సూచించారు. ఎక్కడికక్కడ తాగునీటి పాయింట్లు ఏర్పాటు చేయాలని ఇందుకు వీఎంసీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతాపరంగా పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్లు డీసీపీ కేజీవీ సరిత తెలిపారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సమావేశంలో విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, సెంట్రల్ డివిజన్ ఏసీపీ కె.దామోదరరావు, డీఎంహెచ్‌వో డాక్టర్ ఎం.సుహాసిని, రెక్టార్ వై.జయరాజు, ఫాదర్ ప్రసాద్, ఫాదర్ బాలయేసు, ఫాదర్ గాబ్రియేలు, ఫాదర్ జాన్ పీటర్, మాచవరం సీఐ ప్రకాష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థినులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, డైరెక్టర్

## పీబీ సిద్ధార్థ ఎన్‌సీసీ బాలికల గిన్నీస్ రికార్డు అభినందనీయం

మొగల్రాజపుర: పీబీ సిద్ధార్థ ఎన్‌సీసీ విద్యార్థులు గిన్నీస్ రికార్డులో స్థానం సంపాదించడం అభినందనీయం, స్ఫూర్తిదాయకం అని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మేకా రమేష్ ఆనందం వ్యక్తం చేశారు. శనివారం కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జనవరి 27న ఢిల్లీలో జరిగిన పీఎం ర్యాలీలో ఇతర రాష్ట్రాల బాలికల 8 ఎన్‌సీసీ కేడెట్‌లతో కలిసి 12 నృత్య రూపకాలను రెండు నిమిషాలలో ప్రదర్శించిన ఎన్‌సీసీ 4వ ఆంధ్రా బాలికల బెటాలియన్ విద్యార్థినులు బి.గ్రీష్మ, కె. గాయత్రీలు ఈ ఘనత సాధించడం అభినందనీయం అన్నారు. అనంతరం విద్యార్థులను డైరెక్టర్ బాబురావు, ఎన్‌సీసీ ఏఎన్‌వో లెఫ్టినెంట్ డాక్టర్ రోహిణి కుసుమ, బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ సింగ్ అభినందించారు.

**PLOT FOR SALE**

మచిలీపట్నంకి అతి చేరువులో ఫామ్ లాండ్ ప్లాట్లు సెంట్ రూ. 2.50 లక్షలు మాత్రమే. పోర్టికి 3 కి.మీ., మెడికల్ కాలేజికి 3 కి.మీ. ఇంత తక్కువ ధర ఎక్కడా లేదు. సంప్ర: 77949 91455

AJB- 827

**FLAT FOR SALE**

SAI NAGAR, PORANKI, VIJAYAWADA 1500 Sq.Ft + Parking 3 BHK Flat for Sale Contact No: 94900 83056

AJB- 225586

New 3 BHK, 1800 sq.ft, ready to occupy, deluxe flats with full wood work and aminities near to mahanadu road HT line road. ✆ 94405 28023

AJB- 462

**REAL ESTATE**

I Wanted 300 sq. yards East Facing Open Land / House in Good residential area in Vijayawada City, Contact : 86861 28941

AJB- 225723

గుంటూరు సిటీ గోరంట్ల, అంజలి, కల్వతరువు, GPR, చలపతి, జనచైతన్య మా ప్రత్యేకత, లాం, వెనిగండ్ల, అగతవరపాడు, రెడ్డిపాలెం, పెదకాకాని, ప్లాట్స్ అ॥, కొ॥, సంప్ర॥ 9951067888.

AJG-210267

**HOUSE FOR SALE**

ప్రసాదంపాడులో 56 చ.గ. స్థలములో G+2 బిల్డింగ్, గ్రౌండ్ ఫ్లోర్‌లో 3 షాపులు, 28000/- అద్దె వచ్చు బిల్డింగ్ అమ్మకమునకు కలదు. రేటు : 55 లక్షలు. సెల్ : 76720 94576

AJB - 119

**కృత్రిమ అవయవములు**

నవయుగ ట్రస్ట్ కృత్రిమ అవయవములు అమర్చబడును. మోకాలి క్రింద – 6000/-, మోకాలి పైన – 20,000/- ది. 01-02-2025 నుండి రిజిస్ట్రేషన్ చేయబడును. సంప్రదించండి. డాక్టర్ జి. వెంకట్రావు, 2వ లైన్, సుబ్బారావు కాలనీ, భారతీనగర్, విజయవాడ-520008. సెల్ : 76800 24648

AJB - 225776

**REPAIRS**

LED, LCD TV లు LG, Samasung, Sony, MI మొదలగు అన్ని కంపెనీలు ఓరిజినల్ స్పేర్ పార్ట్స్‌తో మీఇంటి వద్దనే రిపేరు చేయబడును. ✆ 95055 57781

AJB- 225781

**WANTED**

విజయవాడ మొగల్‌రాజపురం నందు అటెండర్‌గా ఇంటిలో పనులకు 12 గం.లు చేయగల హిందూ M/F వర్కర్స్ కావలెను. మరియు నైట్ వాచ్‌మెన్ మెల్ (M) మరియు నైట్ డ్యూటీ లేడీ (F) కావలెను. సంప్రదించండి: సెల్: 83417 15255, 93902 59994

AJB-225700

శ్రీ సాయి వీల్ టైర్స్ MRF షోరూమ్, విజయవాడ నందు పనిచేయుటకు Tally లో అనుభవం గల అకౌంటెంట్ మరియు సేల్స్ మేనేజర్లు కావలెను. సంప్రదించండి: 93920 22222

AJN - 193145

**TO-LET**

2 BHK with Car Parking East Facing in Ramdas Enclave, Kunchanapalli, Guntur Dist., Cont : 949494 9559, 94909 64625

AJB - 225779

**అమ్మకము**

శ్రీచైతన్య, నారాయణ, భాష్యం స్కూల్స్‌కి సమీపంలో, మహాదేవపురం కాలనీ ప్రక్కన, విజయవాడ కానూరు మాణిక్య నగర్, 2వ లైన్‌లోని పంచవటి గృహసముదాయంలో SF-2, డోర్ నంబరు 14-701 అమ్మకానికి కలదు. సంప్రదించాల్సిన ఫోను నంబరు : 94926 14540.

AJG-204039

**ఫర్నిచర్స్ అమ్మకం**

సిటీ ఫర్నిచర్స్, 6 1/2 బీరువా రూ. 7,000/-కే 6 x 4 మంచం + పరుపుతో రూ. 6,800/- కే, డైనింగ్ టేబుల్ + 4 కుర్చీలు రూ. 7,500/-కే, 4 x 2 ఆఫీస్ టేబుల్ రూ. 3,500/- కే, ఐరన్ రాక్ 6 x 3 రూ. 1600/- కే డ్రస్సింగ్ టేబుల్ స్టూల్ తో రూ. 3,000/-కే. న్యూ హోటల్ ఐలాపురం స్క్వేర్ ఎదురు, తాళ్ మ్యూజికల్స్ ప్రక్కన, రామారావువీధి, గాంధీనగర్, VJA-3. ✆ 99661 09136

AJB - 225698

**TO-LET COMMERCIAL**

విజయవాడ, అరండల్‌పేటలో మసీదు లైన్, ఏలూరు రోడ్డు, మసీదు ఎదురు ఇల్లు. 2 రూమ్స్ + 200 Sft. కమర్షియల్ రెంట్ 7000/- (ఏడు వేల రూపాయలు) అద్దెకు ఇవ్వబడును. వివరములకు సంప్రదించండి. సెల్ నెం. : 91212 61589

AJB - 225953

**PROPERTY TO RENT**

★ G+3 Commercial hospital (11000 sft) building for rent near old bus stand ELURU 9848112379, 81067 99778

AJH-1510

**PROPERTY FOR SALE**

★ 100 Sqyd sale opp. Pushpa Hotel Center near Court Hospitals, VJD 80 Lakhs. Contact: 8121121344 AJH-1525

**TOURS AND TRAVELS**

★ మహాకుంభమేళా 18/02 (ఫ్లైట్) 6 రో. 15,500 & ప్రయాగ్‌రాజ్, అయోధ్య కాశి నేపాల్ 24/02 స్లీపర్ బస్సు 14 రో, 39000/- టిఫిన్ + భోజనం + వసతితో మా టూర్స్: 6304230161 / 9493652100

AJH-003018

**పాఠకులకు ముఖ్య గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - పడివిటి

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు
✆ 99854 11868, 99854 85777

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ కింది నెంబర్లను సంప్రదించగలరు
✆ సర్కులేషన్ మేనేజర్ 9985411604,
డీజీఎం : 9885821929, బీఎం : 99854 11234

Capital CINEMAS 4K
TRENDSET MALL, BENZ CIRCLE
Book Online Tickets : Paytm TICKETNEW
NOW SHOWING
SANKRANTHIKI VASTHUNAM (U/A) (TEL)
10:40 AM,12:00 PM,1:35 PM,3:00 PM,4:30 PM
6:00 PM,7:30 PM,9:00 PM,10:30 PM
MADHA GAJA RAJA (U) (TEL) 11:00 AM
7:50 PM,10:40 PM
DEVA (U/A) (HIN) 11:20 AM,2:35 PM,4:50 PM
7:00 PM,10:10 PM
SKY FORCE (U/A) (HIN) 3:15 PM, 5:50 PM
GAME CHANGER (U/A) (TEL) 10:40 PM
DAAKU MAHARAAJ (U/A) (TEL)
1:50 PM,8:00 PM,

# ఆకలి సూచీలో 106వ స్థానంలో భారత్

- రైతుల ఆత్మహత్యలు.. ఆకలిచావులను పట్టించుకోని బీజేపీ ప్రభుత్వం: ఎంపీ బేబి
- కేంద్రం హోదా ఇస్తే.. పరిశ్రమలు అవే వస్తాయి: వీఎస్ఆర్
- నెల్లూరులో ప్రారంభమైన సీపీఎం రాష్ట్ర మహాసభలు

నెల్లూరు (వైద్యం), ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): 'ప్రపంచంలోని 127 దేశాల్లో ఆకలి సూచికలో భారతదేశం 106వ స్థానంలో ఉంది. కడుపు నిండా తిండి పెట్టలేని పరిస్థితి దేశంలో ఉంది' అని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు ఎంఏ బేబి వెల్లడించారు. ఆపార్టీ 27వ రాష్ట్ర మహాసభలు శనివారం నెల్లూరులో ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు ఈ సభలు జరిగే అనిల్ గార్డెన్స్‌కు సీతారాం ఏచూరి ప్రాంగణంగా నామకరణం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు ఎంఏ బేబి మాట్లాడుతూ... 'దేశంలో ఆకలి కేకలు వినిపిస్తున్నా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చూసీచూడనట్లు వ్యవహరిస్తోంది. ఆర్థికవేత్తలు ఎన్ని సూచనలు చేసినా కేంద్రం తగిన విధంగా స్పందించకపోవటంతో గిరిజనులు, వెనుకబడిన వర్గాలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. గడిచిన ఎనిమిదేళ్లలో 1,00,474 మంది రైతులు, రైతు కూలీలు ఆత్మహత్య చేసుకున్నారు. ప్రతి 24 గంటలకు 34 మంది రైతులు, కూలీలు ఆత్మహత్య చేసుకుంటుంటే బీజేపీ ప్రభుత్వం ఏం చేస్తోందిా ఉత్తరప్రదేశ్‌లో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఉప ఎన్నికల్లో పూర్తిగా ముస్లింలు ఉన్న నియోజకవర్గాల్లో బీజేపీ గెలవడానికి కారణం... కొన్ని ప్రాంతాల్లో ముస్లిం ఓటర్లను ఓట్లు వేయకుండా భయపెట్టింది. మరికొన్ని చోట్ల భయపెట్టి ఓట్లు వేయించుకుంది. వామపక్ష నేతలు అధికారంలో ఉన్న దేశాల్లో ఎన్నో సంస్కరణలు జరుగుతున్నాయి. ఆయా దేశాలను చూసి నేర్చుకోవాల్సింది ఎంతో ఉంది' అని అన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ.... 'బీజేపీ, మతతత్వాన్ని రెచ్చగొట్టి మతాల మధ్య చిచ్చు పెడుతోంది. ఇటీవల కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఏపీకి ఇప్పటివరకు రూ.3 లక్షల కోట్ల నిధులు ఇచ్చినట్లు ప్రకటించారు. ఆ నిధులు ఏమయ్యాయో సీఎం చంద్రబాబు స్పష్టం చేయాలి. ఈ నిధులే వచ్చి ఉంటే రాష్ట్రంలో టీడీపీ ఇచ్చిన హామీల ప్రకారం రైతులకు రూ.20 వేలు ఇవ్వవచ్చు కదాా అలాగే విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ హామీ కూడా అమలు చేయాలి' అని విజ్ఞప్తి చేశారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ... 'దావోస్ వెళ్లి పారిశ్రామికవేత్తలను కలిసి పరిశ్రమలు తెవడానికి కృషి చేస్తున్నట్లు చంద్రబాబు చెబుతున్నారు. అదే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇచ్చి ఉంటే పరిశ్రమలు వాటంతట అవే వస్తాయన్న విషయాన్ని ఆయన గుర్తించాలి. ప్రత్యేక హోదాపై ఒత్తిడి చేయాలి' అని డిమాండ్ చేశారు. సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు ఎంఏ గఫూర్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు, కేంద్ర కమిటీ సభ్యులు అరుణ్‌కుమార్, పుణ్యవతి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం రాష్ట్ర మహాసభల ప్రారంభం సందర్భంగా పతాకావిష్కరణ చేస్తున్న సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ఎంఏ బేబి, బీవీ రాఘవులు, ఆ పార్టీ నేతలు వి.శ్రీనివాసరావు, గఫూర్, మధు, బాబూరావు


ఆంధ్రజ్యోతి తలంబ్రాలు

## వరుడు కావలెను

★ ఆర్యవైశ్య /22y & 24y & 25y & 27y & 29y & 31y & 32y & 34y & 35y & 37y & 38y & 39y & 40y & 42y & 44y & 45y & 47y & 49y & 51y & 52y & 54y & 58y & 58y & 59y / జి.సుప్రజాగస్తా "చూసేవో" (Since 1998):PH/WA:9291503949 AJH-003017

★ 56y / రెండవ పెళ్ళి / విడో / Fair / Govt. Job/ పిల్లలు లేరు / సొంత ఇల్లు రెంట్స్/ ఎలాంటి బాధరబందీలేని ఏకైక వధువుకు వరుడు కావలెను. (ప్రలయకి షష్టిపు లేదు) ఫోన్ : 7995376608 AJH-003017

★ 62y / రెండవ పెళ్ళి / విడో / ఫెయిర్ / Govt.Rtd / పిల్లలు లేరు / సొంత ఇల్లు రెంట్స్ / సొంత వ్యవసాయ భూమి / ఎలాంటి బాధరబందీలేని అందమైన ఏకైక వధువుకు వరుడు కావలెను. (ప్రలయకి షష్టిపు లేదు) ఫోన్ : 9030858258 AJH-003016

★ రజక / 44y / 5'2" / 2వ పెళ్ళి / విడో / డిగ్రీ / ప్రైవేట్ జాబ్ / 1 డాటర్ / అందమైన వధువుకి (40-50) సం.ల లోపు వరుడు కావలెను. (నో బ్రోకర్స్) ఫోన్ : 6304532708 AJH-002785

★ కుల ఆస్తి పట్టింపు లేదు / వైదిక / లేట్ మ్యారేజ్ / డాక్టర్ / ఫెయిర్ / రేడియాలజిస్ట్ / 41y / 5'6" / వెల్ సెటిల్డ్‌ఫ్యామిలీ / మంచి ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. వాట్సాప్: 9703046485 AJH-002785

★ కుల ఆస్తి పట్టింపు లేదు / వైదిక /43y / 5'6" / విడో / ఫెయిర్ / కార్డియాలజిస్ట్ / వెల్ సెటిల్డ్‌ఫ్యామిలీ / మంచి ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. వాట్సాప్: 7285934589 AJH-002785

★ కమ్మ /29y / 5'4" / MS (IT) S.W.E,H1B, 100K P/A ★ 31y / 5'5" / Fair / MS (CS) S.W.E./ H1B (1-40) 128K P/A U.S.A./కమ్మ వరుడు కావలెను. ఫోన్ : 8019658575 AJH-002905

★ రజక / CA / C. Govt. Asst. మేనేజర్ / మిధాని / మంచి జీతము / 5'4" ఎత్తు / 25 సం.ల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. ఫోన్: 6305007091 AJH-15423

★ SC మాల / M.Tech, NIT / Govt. Asst. ఇంజనీర్ / TSPDCL /మంచి జీతము / 5'4" ఎత్తు / 27 సం.ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 8897389698 AJH-15423

★ యాదవ / B.Tech, / C.Govt. Jr. ఇంజినీర్ / రైల్వే / మంచి జీతము / 5'5" ఎత్తు / 26 సం.ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9618579861 AJH-15423

★ 2వ పెళ్ళి / కుల ప్రస్తక్తి లేదు / B.A, M.Com.,Govt. బ్యాంక్ ఆఫీసర్ / కెనరా బ్యాంక్ / 5'3" ఎత్తు / 31 సం.ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9963757612 AJH-15423

★ రెడ్డి 2nd మ్యారేజ్ / కుల ఆస్తి పట్టింపు లేదు / వయస్సు:30, H:5.4 / సొంత బిజినెస్స్, అందమైన వధువుకి వరుడు కావలెను. 1st / 2nd అన్ని కులాలు & వయస్సుల వారికి సంబంధాలు కలవు. ఫోన్ : 8143011223 AJH-15424

★ 2వ పెళ్ళి: 44 Yrs. ఎంప్లాయి, పిల్లలు లేని, సొంత ఆస్తి గల వధువుకి వరుడు కావలెను. పిల్లలున్నా 60y వరకు OK. ఫోన్: 9848023736 AJH-15424

★ రెడ్డి విడో / కుల, ఆస్తి ప్రస్తక్తి లేదు. /AGE:35 / Qly:B.Com / Pvt. Job గల అందమైన వధువుకు వరుడు కావలెను. All Caste Marraiges Available. ఫోన్: 8121347478 AJH-15424

★ కుల పట్టింపు లేదు / విడో / 50 Yrs / Hyd / Govt. Job / మంచి జీతము, సొంత ఇల్లు / ఎకరాల ల్యాండ్స్, ఆస్తులు గల అందమైన వధువుకి వరుడు కావలెను. ఫోన్: 7093142660 AJH-15424

★ రెడ్డి / విడో / 35 Y / 5.3h / డిగ్రీ సొంత ఇల్లు. పొలం కలిగి పిల్లలు లేని వధువుకు వరుడు కావలెను (ఆస్తి కుల పట్టింపు లేదు) మీ ఫోటోలు వాట్సాప్‌లో పంపించండి. ఫోన్: 9885463158 AJH-15424

★ రెడ్డి 2nd మ్యారేజ్ / (కుల/ఆస్తి) పట్టింపు లేదు. 32 Y / B.Com, Own Business & Lands వధువుకి వరుడు కావలెను. అన్ని వయస్సుల వారికి 1వ, 2వ సంబంధాలు కలవు. ఫోన్: 9030062353 AJH-15424

★ రెండో పెళ్ళి, విడో, 50Yrs, Hyd ఫ్యామిలీ పెన్షనర్ / Own House (Rents) Well Settled ఏ బాధరబందీలేని అందమైన వధువుకి FC/BC వరుడు కావలెను. ఫోన్: 8519803423 AJH-15424

★ కాపు / విడో/ Govt. 2nd మ్యారేజ్ / కుల, ఆస్తి పట్టింపు లేదు / వయస్సు: 45, కలర్: తెలుపు / సొంత వ్యాపారము కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. ఫోన్: 9676896226 AJH-003014

★ కం / ఆస్తి / చదువు పట్టింపు లేదు / Govt. Job. Age: 43 yrs / Good Salary / ఏ బాధబందీలేని ప్రభుత్వ ఉద్యోగికి ప్రాధాన్యం. తిరుపతి / తిరుపతి / చిత్తూరు / అన్నమయ్య జిల్లా ల ప్రాధాన్యత. ఫోన్ నం.8500291151 / DIRECT - NO BROKERS/ 8500291151 AJH-003014

★ బ్రాహ్మణ / 40yrs / లేట్ మ్యారేజ్ / QUA: DEGREE / PVT. EMPLOYEE, GOOD SALARY / ఫాదర్ మదర్ లేట్. 2ND మ్యారేజ్ ALSO OK. పౌరోహితం ALSO OK. వరుడు కావలెను. ఫోన్:9347422789 AJH-003015

★ బ్రాహ్మణ / 27/5'4"/ QUA: 10TH CLASS / OWN TAILORING / BUSINESS / 2ND మ్యారేజ్ ALSO OK. పౌరోహితం ALSO OK. శాఖ పట్టింపు లేని వరుడు కావలెను. ఫోన్: 9550685714 AJH-003015

★ కుల పట్టింపు లేదు / 42y/Widow / Telangana/ Warangal, Hyderabad / Govt. Employee / Own House & Lands / పిల్లలు లేని అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 8374476725 AJH-003015

★ కుల ఆస్తి ప్రస్తక్తి లేదు / Widow / Andhra / 48y / Family Pansioner / Own Business / One Girl settled / Own House / Agriculture Lands అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9581155315 AJH-003015

★ కుల పట్టింపు లేదు / 55y / Widow / Andhra / Railway Employee / సొంత ఇల్లు / పొలాలు / మంచి జీతం / తిరుపతి, కడప, నెల్లూరు, అనంతపూర్ వారికి ప్రాధాన్యత. వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9989350417 AJH-003013

★ కుల పట్టింపు లేదు / 45y / Widow / Andhra / Govt. Job / Good Salary / Own House / పిల్లలు లేరు / చదువు ప్రస్తక్తి లేదు / వధువుకు వరుడు కావలెను. (Hyd Ok) / డైరెక్ట్ మీటింగ్ ఫిక్సబడును. ఫోన్: 7075948409 AJH-003013

★ మున్నూరు కాపు / 26 / డిగ్రీ / 5'3" / సొంత ఇల్లు / ఫాదర్ వ్యవసాయం / బ్రదర్ మ్యారీడ్ / అమ్మాయికి వరుడు కావలెను. ఫోన్: 9100579008 AJH-003013

★ FC / కుల పట్టింపు లేదు / విడో / పొలం / ఇల్లు / ఎలాంటి బాధరబందీలేని వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9985020249 AJH-003013

★ కుల పట్టింపు లేదు / విడో / 57 Y / Govt. HM / రెంట్స్ / లాండ్స్ / మంచి ప్రాపర్టీ గల వధువుకి వరుడు కావలెను. సంప్ర. 8309914671 AJB-626

## వధువు కావలెను

★ కుల పట్టింపు లేదు / 32y / రెండవ పెళ్ళి / మగ్గం వర్క్ (ధర్మవరం) వరునికి మొదటి / రెండవ వధువు కావలెను. నో బ్రోకర్స్. డైరెక్ట్-9885813668 AJH-003016

★ బ్రాహ్మణ, వైదిక, Dowry ప్రసక్తి లేని, Senior Citizen, Divorcee, Educated, 5 1/2Ft. పొడుగు గల Fair వరునికి ఇంటరెస్ట్ ఉన్న బ్రాహ్మణ వధువు, పిల్లలు ఉన్న Widow అయినా పరవాలేదు. SMS ద్వారా Direct గా సంప్రదించవలెను. No Brokers. Ph: 9398156204 AJH-15425

★ వెన్న, గంగపుత్ర / B.Tech / C. Govt. Asst. మేనేజర్ / SBI బ్యాంక్ / మంచి జీతము / 5'10" ఎత్తు / 28 సం.ల అందమైన వరునికి తగిన వధువు కావలెను. ఫోన్: 9618007652 AJH-15423

★ విశ్వబ్రాహ్మణ / B.Tech / Govt. Asst. ఇంజనీర్ / RWS / మంచి జీతము / 6' ఎత్తు / 29 సం.ల అందమైన వరుడికి వధువు కావలెను. ఫోన్: 6305007091 AJH-15423

★ కుమ్మరి / B.Tech / C.Govt. ఇన్స్‌పెక్టర్ / హాస్టల్ Dept / మంచి జీతము / 5'10" ఎత్తు / 28 సం.ల అందమైన వరుడికి వధువు కావలెను. ఫోన్: 9618008271 AJH-15423

★ కుల పట్టింపు లేదు / 35y / ప్రైవేట్ జాబ్ చేయుచున్న వరుడికి 1వ, 2వ / పిల్లలున్నా పర్వాలేదు / వీరికుటుంబానికి చెందిన వధువు కావలెను. వో బ్రోకర్స్. వైజాక్ : 9052882957 AJH-002905

★ వడ్డకాలి / B.Tech, NIT / Govt. జాబ్ / కస్టమ్స్ ఆఫీసర్ / మంచి జీతము / 6' ఎత్తు / 30 సం.ల వరుడికి తగిన అందమైన వధువు కావలెను. ఫోన్: 8790689274 AJH-15423

★ కమ్మ / 2వ పెళ్ళి /కుల ప్రస్తక్తి లేదు/ B.Tech / SWE / కాగ్నిజెంట్ / ఏకైక కుమారుడు / మంచి జీతము / 5'8" ఎత్తు / 40 సం.ల పిల్లలు లేని వరుడికి వధువు కావలెను. ఫోన్: 9963757612 AJH-15423

★ షెడ్డర / కళ్ళు ప్రస్తక్తి లేదు/ B.Tech / C. Govt. / స్కేల్-2 ఆఫీసర్ / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా / మంచి జీతము / 5'11" ఎత్తు / 29 సం.ల అందమైన వరుడికి వధువు కావలెను. ఫోన్: 9618579861 AJH-15423

★ SC మాదిగ / ఏకైక కుమారుడు/ M.Tech, ITI / C. Govt. డిజైనింగ్ ఇంజనీర్ / కిందా పిరోనాటికల్ / మంచి జీతము / 5'8" ఎత్తు / 28 సం.ల వరుడికి అందమైన వధువు కావలెను. ఫోన్: 8897389698 AJH-15423

★ గౌడ / B.Tech, / Govt. జాబ్ / Asst. ఇంజినీర్ / డ్రెస్‌కో / మంచి జీతము / 5'10" ఎత్తు / 30 సం.ల వరుడికి అందమైన వధువు కావలెను. ఫోన్: 7032058965 AJH-15423

★ 2వ పెళ్ళి / బ్రాహ్మణ / 52y, Crop. కాలేజి లెక్చరర్ / మంచి జీతం / వెల్ సెటిల్డ్ వరునికి వధువు కావలెను. ఫోన్: 9848023736 AJH-15424

★ యాదవ / కురుమ / 30/ MBBS. PG / 5.10 / M.Tech I.I.T / 5.7 / 40L, PA / 30 / 5.10 / MS USA /100K, Guntur, 30 / 5.8 / MDS, Guntur. సంప్ర: 9849306274 AJG-204447

★ బలిజ / 35yrs, డిగ్రీ, జాబ్ - కంప్యూటర్ ఆపరేటర్ @ మెడికల్ ఏజెన్సీస్, కరీంనగర్‌లో స్వంత గృహం ఉన్న అబ్బాయికి తగిన వధువు కావలెను. డైరెక్ట్ కాంటాక్ట్ : 9440378427 AJH-003014

★ కుల పట్టింపు లేదు / SC MALA / 50y / 57"/ MA / DME / CENTRAL GOVT EMPLOYEE లీగల్ మైక్రో, వరుడికి 40 నుంచి 48 లోపు EMPLOYEE OR UNEMPLOYEE వధువు కావలెను. సంప్ర. : 7382130246 AJH-003014

★ వైశ్య డైవర్సీ :పయస్సు 56, పిల్లలు లేరు, ఒంటరి మంచి సంపాదన కలిగిన వరునికి వధువు కావలెను. కుల ప్రస్తక్తి లేదు, నో బ్రోకర్స్ డైరెక్ట్ సంప్ర॥ 73862 13167 AJG-2012

★ కోమట్ల అమ్మాయి కావలెను. 1వ, కోమట్ల అబ్బాయి, 36, M.Sc., M.Ed., పార్ట్‌టైమ్ జూ.డి. కాలేజ్, లెక్చరర్, వ్యవసాయం, నల్లగొండ సెల్: 9121325068 AJY_223977

## కళ్యాణ వేదిక

★ లక్ష్మీ మ్యారేజ్ బ్యూరో / కేవలం చౌదరి కులస్తులకు మాత్రమే. పెళ్ళి సంబంధాలు చూడబడును. ప్రొ. జ్యోస్తి సైదారావు. ఫోన్ : 9182731506 / 9705588313 AJH-002905

★ Free Registration బ్రాహ్మణ మరియు అన్ని కులాల SWE / Govt / Doctors / MNC / Matches / Late & 2nd Matches కై సంప్ర: Ph: 9704656103 / 9533608887 (Whatsapp) AJH-003016

★ బ్రాహ్మణ వధూవరుల స్వయంవరం Free Register 13/April 2025వ / Kamalanagar Welfare Office, ECIL, Hyd. Ph: 9704656103 / 9533608887 Whatsapp No. AJH-003016

★ కమ్మ చౌదరి మ్యారేజెస్ /హైరేంజ్/ హైస్టాటస్ / Engineers & Doctors / ఇండియా మరియు అబ్రాడ్, లేట్, 1st & 2nd సంప్ర:9394002999, Mail:amaravatimatri25@gmail.com AJH-003017

★ సెకండ్ మ్యారేజ్ లకు మాత్రమే. అన్ని కులాల వారికి వయస్సుతో నిమిత్తం లేకుండా ఫాస్ట్ సెటిల్‌మెంట్ చేయబడును. సంప్ర: 9885144375 AJH-003017

★ "MSR మ్యారేజ్ బ్యూరో" / USA సంబంధాలు / IT, డాక్టర్స్ మరియు సీనియర్ సిటిజెన్స్ కోసం సంబంధాలు కలవు. స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్. 9247976631 AJH-002905

★ మాదిగ వివాహ పరిచయ వేదిక, ఆదివారం తేది:9/2/2025, స్థలం: సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 2pm to 6pm హైదరాబాద్. ఫోన్: 9347046175 AJH-002785

★ కుందూరు రమేష్ రెడ్డి ఉచిత వివాహ పరిచయ వేదిక. రెడ్డి కులస్తులకు ఉచితంగా దేశీ/విదేశీ, మొదటి/రెండవ వివాహ సంబంధాలు కుదుర్చబడును. సంగా్రం: 8247814207, హన్మకొండ. AJW-27771

★ గత 28 సంగాల నుండి కన్న మలుమల వారి సాక్షితో డాక్టర్స్, ప్రొఫెసర్స్, ఆఫీసర్స్, VIP వారికి 1వ, 2వ పెళ్ళి సంబంధాలు శ్రద్ధగా కుదర్చబడును. సంప్ర: లేట యిలయుడు, వధువర్జిడి మ్యారేజెస్, ఒంగోలు. సెల్ 93921 92193 AJO-211224

★ అన్ని కులాల వారికి, గవర్నమెంట్, ప్రవేటు, రిటైర్‌మెంట్ అయినవారికి సెకండ్ మ్యారేజ్ సంబంధాలు చూడబడును. సెల్: 7794911019 AJD:207866

## గమనిక

ఆంధ్రజ్యోతి తలంబ్రాలు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయంగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి.

బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. మీరు జరిపే లావాదేవీలకు ఆంధ్రజ్యోతి పత్రిక బాధ్యత వహించదు.

కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగినసంబంధాన్ని నిర్ణయించుకోండి.

తలంబ్రాలు ప్రకటనల కొరకు ఈ క్రింది నంబర్లను సంప్రదించగలరు.
9985921380, 9985921386, 9703618806.

## V.I.P MATRIMONY
ONLY FOR KAMMA'S
కమ్మ వారి వివాహ సంబంధాలకై ప్రత్యేకముగా నడుపబడుచున్న సంస్థ
8143538383

### వధువు కావలెను

★ కమ్మ (DOCTOR): 27 6'1" V.FAIR MD(GM) HYD. 200Cr. ★ 26 5'10" MS (ORTHO) 500Cr. ★ 8143538383

★ కమ్మ (DOCTOR): 28 5'11" MD(DERMA) 600Cr. Seeks Doctor / Engg. Well Settled Business Family Bride ★ 8143538383

★ కమ్మ (USA): 28 5'8" MS $220K 50 Cr. ★ 26 5'11" MS $250K 70 Cr. ★ 8143538383

★ కమ్మ (USA): 26 6'2" V.FAIR MS. Ph.D, $150K 100Cr. Seeks INDIA / USA Bride from Good Family ★ 8143538383

★ కమ్మ (AUS): 27 6'2" MS $150K P.R. 40Cr. ★ 28 5'11" MS $200K CITIZEN 30Cr. ★ 8143538383

★ కమ్మ (INDIA) : 27 6" IIT IIM 50LPA 75 Cr. Seeks Merit Girl From Good Family ★ 8143538383

★ కమ్మ (INDIA): 28 6'2" BE (Bits) IIM 66LPA 20 Cr. Seeks well settled Bride with Good Looking ★ 8143538383

★ కమ్మ (BUSINESS): 25 5'10" MS BUSINESS 500Cr. Hyd Seeks V-Fair Bride From Well Settled Family ★ 8143538383

★ కమ్మ (BUSINESS): 26 5'11" BS (USA) BUSINESS HYD 300Cr. Seeks V.Fair Girl with Settled Family ★ 8143538383

★ కమ్మ (DIVORCE): 26 6'1" MBA BUSINESS 200Cr. Own Pharma Industry Hyd. Seeks 1st/2nd Bride From Good Family. ★ 8143538383

### వరుడు కావలెను

★ కమ్మ (INDIA): 24 5'5" V.FAIR MBA (IIM) 52LPA 50Cr. ★ 26 5'6" V.FAIR CA 30 LPA 20Cr. ★ 8143538383

★ కమ్మ (INDIA): 23 5'4" V.FAIR BE (IIT) 45LPA 30Cr. ★ 25 5'7" V.FAIR M.Tech 26LPA 50Cr. ★ 8143538383

★ కమ్మ (BUSINESS): 23 5'5" V.FAIR 5'6" MBA BUSINESS Family Hyd 700Cr. Seeks Well Settled Business Boy ★ 8143538383

★ కమ్మ (BUSINESS): 25 5'4" V.FAIR M.Sc BUSINESS 500 Cr. Seeks Well Settled Boy Job Business ★ 8143538383

★ కమ్మ (BUSINESS): 26 5'3" V.FAIR MS BUSINESS 500 Cr. Seeks Only Business Family Boy. ★ 8143538383

★ కమ్మ (USA): 24 5'6" V.FAIR BE(IIT), MS $220K 70Cr. ★ 25 5'4" V.FAIR BE(Bits), MS $195K 50Cr. ★ 8143538383

★ కమ్మ (USA): 23 5'7" V.FAIR Green Card BS $140K 200Cr. ★ 26 5'8" CITIZEN (US) $100K 100Cr. ★ 8143538383

★ కమ్మ (USA): 24 5'7" MS $100K 100Cr. ★ 23 5'5" MS $120K 8Cr. ★ 8143538383

★ కమ్మ (USA): 23 5'4" MS, BE (NIT) $180K 150Cr. ★ 25 5'8" V.FAIR MS $100K 100Cr. ★ 8143538383

★ కమ్మ (DIVORCE): 24 5'6" V.FIAR IIT MS $220K 40Cr. ★ 26 5'8" V.FAIR BE, MBA 100 Cr. ★ 8143538383

Regd. No. AP-06-17-001-02477065

## పర్వతనేని (కమ్మ) వివాహ వేదిక
పర్వతనేని రామబ్రహ్మం, VJA 9849350056 పర్వతనేని శ్రీకాంత్, HYD 8886664567
గత 30 సం॥లుగా దేశ విదేశీ వధూవరులకు మొదటి & రెండవ డ్రైవోర్స్ పెళ్ళి సంబంధాలు కుదుర్చుతున్న అగ్రగామి సంస్థ

### వధువు కావలెను

కమ్మ: 29 5'10 BE 80L 2cr; 29 5'9 BE 43L 2.5cr; 28 5'10 BE 40L 8cr; 27 5'8 ME 32L 4cr; 28 5'11 BE 20L 2cr; 29 5'7 MS 14L 4cr;

కమ్మ: 32 5'11 MS 18L 5cr; 30 5'9 MBA swe 16.5L 2cr; 29 6' BE 10L 5cr; 34 5'8 MS 24L 5cr; 31 6' BE 16L 6cr; 27 6'1 MS 40L 1.5cr.

కమ్మ: 29 6'2 BE 14L 5cr; 30 5'11 BE 12L(Central..Govt) 2cr; 34 5'8 BE 7L 8cr; 28 5'9 BE 30L 5cr; 29 5'10 cinemato 12L 15cr.

కమ్మ: 34 5'8 BE 30L 4cr; 26 5'6 BE 25L 3cr; 34 5'9 BE 75L 6 cr; 27 5'11 Architecture 12L 5cr; 33 BE 33L 8cr; 27 5'10 BE 15cr.

కమ్మ: 29 5'9 BE 15L 9cr;28 5'9 BE 13L 35cr; 28 5'10 BE 50L 30cr; 27 5'8 ME 3L 50cr; 28 5'9 CA 6L 40cr; 35 5'9 BBA 30L 18cr.

కమ్మ: 32 5'6 CA 16L 50cr;27 5'9 BE 7cr 100cr; 32 6'MS 25L 30cr; 31 6'2 ME 12L 30cr; 35 5'8 MS 8L 13cr; 31 5'10 LLB 60L 60cr;

కమ్మ: 35 5'11 BE 35L 15cr; 35 5'10 BE 24L 5cr; 36 6'1 MS 20L 10 Cr; 31 6' BE 12 20cr; 35 5'9 MS 4cr; 35 5'6ME 20L 2cr;31 5'9 BE 28L 1cr.

కమ్మ: 30 5'9 CA 50L 10cr; 32 6' CA 25L 2cr; 32 5'10 MS 25L 70 Cr; 37 5'8 MBA 50L 40cr; 39 5'11 MCA 32L 5cr; 35 5'8 MCA 10cr;

కమ్మ: 31 5'10 MS $120K 6cr; 28 5'10 MS $80K 40cr; 31 5'9MS $110K 20cr; 30 5'6 MS 1L(Dollar) Austr 12cr;31 5'6 MS $110K 3cr;

కమ్మ: 35 5'10 MS $110K 4cr; 33 6' MS $135K 5cr;36 6'0 MS $ 120K 5cr; 32 5'10 MS 40L 25cr Austra; 28 6'1 MS $150K 60cr;

కమ్మ: 28 5'10 MS $100K 10cr; 31 5'7 MS $115K 5cr; 29 6'1 MS $125K 20cr; 33 5'10 MS $140K 4cr; 30 5'10 MBA pilot (Canada) 10cr;

కమ్మ: 35 5'7 MS $100K 20cr; 29 5'11 MS $130K 8cr; 29 5'9 MS $110K 6cr; 29 6' MS $300K 30cr (Citizen); 29 6'3 MS $120K 3cr;

కమ్మ: 30 6'2 MS $135K 10cr; 32 5'7 MS $130K 30cr; 28 6'0 MS $317K 10cr; 28 5'11 MS $100K 20cr; 30 5'9 MS $130K 15cr;

కమ్మ: 29 5'11 MS (Canada) $ 200K 5cr; 32 6'1 MS $150K 4cr; 27 5'11 MS $100K 10cr; 31 6'2 Doctor psychiatry (Citizen) 25cr; Grooms:35 5'8 MS $110K 10 Cr;

కమ్మ: 35 5'9 MS $115K 10cr; 29 6' MS $200K 8cr; 33 5'11 MS $120 K 4cr; 29 5'8 MS $152K 4cr;

కమ్మ: 31 5'10 MS $150K 10cr; 32 6'2 BE (Qatar) 14L 4cr; 32 5'11 MS $180K 30cr; 29 5'9 MS Australia 30L 10cr;

కమ్మ: 29 5'11 MS 7cr $65 AUD; 29 6'1 Cardiology $68K 25cr; 29 6'MS $135K 6cr;29 6'2 IT (Canada) $ 95K, 8cr;

కమ్మ: 31 6' MS $105K 10cr; 29 5'11 MS $150K 10cr; 32 5'10 MS$160K 60cr; 32 5'10 MS $130 K 4cr; 33 6'MS $100K(citi) 10cr;

Divorce: 28 6'2 MA 70L 50cr; 33 5'10 MS $300K 10cr; 39 5'11 MS 36L 8cr; 43 5'10 doctor 24L 8cr; 41 5'11 B.com 30L 25cr;

Divorce: 36 6'1 MS $115K 2½ Cr; 32 6' MS 10L 4cr; 35 6'BE $120K 5cr; 36 6' Arch $150K 30cr; 32 6'2 MS 24L 50cr;

### వరుడు కావలెను

కమ్మ: 27 BE 5'6 40L 1cr; 27 5'7 BE 18L 2cr; 31 5'1 BE 25L 4 cr; 29 5'6 BE 7L 10cr; 28 5'4 28 5'5 BE 8L 5cr; 25 5'2 BE 5L 2cr;

కమ్మ: 25 5'10 BE 7L 2cr; 30 5'5 BE 5L 3cr; 30 5'6 BE 3cr; 35 5'9 BE 18L 3cr; 25 5'7 BE 5L 2 cr; 30 5'4 BE 7.5L 1.5cr;

కమ్మ: 25 5'4 BE 70L 9cr; 30 5'4 BE 12L 5cr; 24 5'2 BE 7L 3cr; 20 5'7 BE 5cr; 27 5'4 BE 35L 7cr; 29 5'6 MS 10cr; 24 5'4 BA 5cr;

కమ్మ: 25 5'5 Msc 8L 5cr;27 BE 24L 20cr; 25 5'9 BE 30L 6cr; 24 5'5 BBA 6L 5cr; 30 5'4 ME 18.5L 7cr; 31 5'3 BE 20L 1cr;

కమ్మ: 29 5'7 BE 7cr; 27 5'5 MS 30cr; 27 5'3 BE 40cr; 30 5'9 10cr; 25 5'8 BE 40cr; 27 5'5 ME 25cr; 27 5'3 BE 18L 10cr;

కమ్మ: 26 5'10 BE 7L 15cr;32 5'4 ME 12L 5cr; 34 5'6 BE 30L 2.5cr; 30 5'4 BE 20cr; 28 5'3 MBA 10cr; 30 5'8 BE 12L 7cr;

కమ్మ: 32 5'3 BE 15L 10cr; 30 30 5'2 MS 60cr; 31 5'7 Msc 10L 10cr; 27 5'5 BE 12L 12cr; 32 5'6 BE 8L 10cr; 28 5'4 MS 18L 10cr;

కమ్మ: 32 5'7 BE 10L 2cr; 285' BE 8cr; 30 5'4 MS 30cr; 26 5'5BE 5L 3cr; 28 5'7 BE 13.5L 3cr; 27 5'7 ½ 7L 3cr; 28 5'2 BE 28L 3cr.

కమ్మ: 28 5'5 MS $100K 5cr; 26 5'2 Msc (UK) 4cr; 30 5'8 MS $110 K 5cr; 26 5'6 MS $110K 10cr; 29 5'9 MBA London 5cr;

కమ్మ: 29 5'10 MS $126K 5cr; 32 5'4 MS $180K 6cr; 30 5'MS Pune 3.5cr; 32 5'7 MS $110K 6cr; 32 5'4 Dental Doctor $285K 5cr;

కమ్మ: 26 5'7 BBM(US) 11cr; 30 5'4 MS $139K 4cr; 32 5'4½MS 10cr; 27 5'9 BE 7L 4cr; 27 5'8 MS $130K 10cr; 31 5'4 MS $100K 2cr;

కమ్మ: 27 5'4 MS 50cr; 26 5'4 MS $10K 2cr; 30 5'6 MS $150K 40 cr; 30 5'5 MS 10cr; 28 5'3 $124K MS 20cr; 30 5'6 MS $160K 30cr;

కమ్మ: 32 5'5 ms$140k 50CR; 30 5'5 MS(Health Infor) 25cr; 29 5'4 Ms $150K 10cr; 28 5'4 MS 70K austr 2cr; 34 5'8 MS $120K 1cr;

కమ్మ: 32 5'3 MS $155K 5cr; 30 5'4 MS $145K 2cr; 28 5'4 MS 10cr; 32 5'3 MS $100K 2cr; 26 5'7 MS $100K 2cr; 27 5'2 MS(Austr) 5cr;

Doctors: 026 5'3 BHMS

### బిహార్ ప్రగతికి బడ్జెట్ ఊతం

బడ్జెట్‌లో బిహార్‌కు నిధులు కేటాయించడాన్ని ఆహ్వానిస్తున్నాం. బిహార్ ప్రగతికి కేంద్రం అందిస్తున్న చేయూత మరింత వేగవంతం చేస్తుందని ఆశిస్తున్నాం. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రకటించిన ప్రగతిశీల బడ్జెట్ ఇది.

**- బిహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్**

### బిహార్‌కు ఇచ్చి ఏపీని విస్మరించారేం?

బిహార్‌కు బడ్జెట్‌లో పెద్దపీట వేసిన కేంద్ర ప్రభుత్వం, ఎన్డీయేలోని మరో ముఖ్యమైన భాగస్వామి ఏపీని ఎందుకు ఘోరంగా విస్మరించింది. ఈ ఏడాది చివర్లో ఎన్నికలు జరగనున్న బిహార్‌కు భారీగా వరాలు ప్రకటించడంలో ఆశ్చర్యం లేదు.

**- కాంగ్రెస్ నేత జైరాం రమేశ్**

# మేడం సర్‌ప్రైజ్

(మొదటిపేజీ తరువాయి)

పాట పాడారు! 'దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్' అన్న గురజాడ అప్పారావు కవితతో ప్రారంభించి వచ్చే (2025-26) ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి నిర్మల శనివారం నాడు పార్లమెంటులో ప్రవేశపెట్టారు! సంస్కరణలనే ఇంధనంతో అందరికీ సమాన అవకాశాలు కల్పిస్తూ వికసిత భారత్ లక్ష్య సాధనకు సంకల్పం చెప్పుకొన్నారు. ఇప్పటికే 71 శాతం మంది ఉద్యోగులు కొత్త పన్ను విధానంలోకి మారిపోయారు. ఇప్పుడు భారీ బొనాంజా ప్రకటించడంతో మరింత మంది ఈ విధానంలోకి మళ్లడం ఖాయం. తద్వారా, ఇక, రాయితీలతో కూడిన పాత పన్ను విధానానికి చెల్లుచీటీ ఇచ్చేసినట్లే!! అంతేనా.. వారం రోజుల్లోనే పార్లమెంటులో కొత్త ఐటీ చట్టాన్ని ప్రవేశపెడతామని కూడా బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు.

### ఎందుకీ భారీ పెంపు!?

ఎన్నికలు అంతస్సూత్రంగా లేకుండా ఎటువంటి నిర్ణయాలూ ఉండవు కదా! గత సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయేకు అరకొర మెజారిటీయే వచ్చింది! ఇందుకు వేతన జీవుల్లో అసంతృప్తి ఓ కారణమనే వాదన ఉండనే ఉంది. దీనికితోడు, ఇప్పుడు ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. అక్కడ గెలుపోటములల్లో ఉద్యోగులు కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది. దీనికితోడు, బిహార్‌లోనూ అసెంబ్లీ ఎన్నికలు రానున్నాయి! ఇక, మధ్య తరగతి తమకు అండ దండ అనేది బీజేపీ అంచనా. అదే సమయంలో, కొనుగోలు శక్తి క్షీణించడంతో వృద్ధి రేటు మందగించిందని ఆర్థిక నిపుణులు స్పష్టం చేస్తున్నారు! కరోనా అనంతర పరిణామాలతో ప్రజలు పొదుపుపై ఎక్కువ దృష్టి పెట్టారు! కొనుగోలు శక్తి తగ్గిపోయింది! ఇది ఆర్థిక వృద్ధిపై ప్రభావం చూపుతోంది. అందుకే వృద్ధి రేటును పెంచడంపై ఈసారి బడ్జెట్లో దృష్టిసారించారు. ఇటు ఉద్యోగుల ఆశలను నెరవేరుస్తూనే అటు వృద్ధి రేటు అంచనాను పెంచడానికి వ్యూహం రచించారు. 'మీ చేతికి మరిన్ని డబ్బులు వచ్చేలా చేస్తాం.. వాటిని ఆదా చేయకుండా ఎంజాయ్ చేయండి' అంటూ బడ్జెట్లో పరోక్షంగా సంకేతమిచ్చారు. మొబైల్స్, కంప్యూటర్లు, కార్లు వంటి వాటిని కొనుక్కోండని సూచించారు. అందుకే, మేకిన్ ఇండియా లిథియం అయాన్ బ్యాటరీల తయారీకి పరోక్ష పన్ను నుంచి మినహాయింపు ఇచ్చారు. తద్వారా, ఫోన్లు, ఈవీ కార్లు, టీవీల ధరలు తగ్గనున్నాయన్న మాట. ఇక, ఆదాయ పన్ను మినహాయింపు పరిమితిని పెంచడం ద్వారా కేంద్రానికి రూ.లక్ష కోట్ల ఆదాయం తగ్గుతుందని అంచనా. ఉద్యోగుల జేబుల్లోకి వెళ్లే ఈ లక్ష కోట్లు తిరిగి మార్కెట్లోకి వస్తాయని, తద్వారా వృద్ధి రేటు పెరుగుతుందని కేంద్రం భావిస్తోంది. ఐటీ మినహాయింపుతో లక్ష కోట్ల ఆదాయం తగ్గుతుందని చెప్పినా.. కేంద్ర నికర పన్ను ఆదాయం రూ.25.57లక్షల కోట్ల నుంచి రూ.31.47 లక్షల కోట్లకు పెరుగుతుందని పేర్కొనడం గమనార్హం.

### అన్నదాతకు మరింత చేయూత

బడ్జెట్లో అన్నదాతపై వరాల జల్లులు కురిపించారు. కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా రుణాలను రూ.5 లక్షలకు పెంచారు. పీఎం ధన ధాన్య కృషి యోజన కింద వంద జిల్లాల్లో 1.7 కోట్ల మంది రైతులకు అగ్రి డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ అమలు చేయనున్నారు. పత్తి సాగు, ఉత్పత్తిని పెంచడానికి మిషన్ ఏర్పాటు, పప్పు ధాన్యాల్లో స్వయం సమృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోనున్నారు. కొత్తగా పరిశ్రమలు ప్రారంభించే 5లక్షల మందికి రాబోయే ఐదేళ్లలో రూ.2 కోట్ల వరకూ రుణాలు ఇచ్చేందుకు కొత్త పథకాన్ని ప్రకటించారు. ఇప్పటి వరకూ బొమ్మలు అంటే మేడిన్ చైనా కదా! ఇప్పుడు మేడిన్ ఇండియా బొమ్మల తయారీకి చర్యలు తీసుకోనుంది. బిహార్లో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీని ఏర్పాటు చేయనుంది.

### విద్య, వైద్యంపై ఫోకస్

విద్య, వైద్య రంగాలపై ఈసారి బడ్జెట్లో దృష్టి సారించారు. రాబోయే ఐదేళ్లలో అదనంగా 75 వేల మెడికల్ సీట్లను అందుబాటులోకి తీసుకురానున్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలోనే పది వేల సీట్లు పెరగనున్నాయి. దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో క్యాన్సర్ చికిత్సకు డేకేర్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. 36 ప్రాణాధార మందులపై పరోక్ష పన్ను తగ్గించారు. ఇక, విద్యా రుణాలు తీసుకున్న వారికి ఉపశమనం కలగనుంది. రూ.10 లక్షల వరకూ విద్యా రుణాలపై టీసీఎస్ (ట్యాక్స్ కలెక్షన్ ఎట్ సోర్స్)ను తొలగించింది. అన్ని ప్రభుత్వ మాధ్యమిక పాఠశాలలు, పీహెచ్‌సీలకు బ్రాడ్ బ్యాండ్ కనెక్టివిటీని అందించనున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 50 వేల అటల్ ల్యాబ్స్ ఏర్పాటు చేయనున్నారు. రూ.500 కోట్లతో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఇన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రారంభించనున్నారు. ఐఐటీల సామర్థ్యాన్ని పెంచడానికి భారీగా నిధులు కేటాయించారు. యువత నైపుణ్యం పెంచడానికి నేషనల్ సెంటర్స్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఫర్ స్కిల్లింగ్ ఏర్పాటు చేయనున్నారు. దేశవ్యాప్తంగా కోటి మంది గిగ్ వర్కర్లకు బీమా కల్పించడానికి పథకాన్ని అమలు చేయనున్నారు. వృద్ధులపైనా బడ్జెట్లో కనికరం చూపించారు. వడ్డీల రూపంలో వచ్చే ఆదాయం రూ.50 వేలు దాటితే గతంలో టీడీఎస్ కట్ చేసేవారు. ఇప్పుడు ఆ పరిమితిని లక్షకు పెంచారు. అలాగే, వడ్డీల రూపంలో వచ్చే ఆదాయంపై టీడీఎస్ మినహాయింపు పరిమితిని కూడా రూ.2.4 లక్షల నుంచి రూ.6 లక్షలకు పెంచారు.

### రాష్ట్రాలకూ మరిన్ని నిధులు

వచ్చే ఆర్థిక సంవత్సరంలో మరిన్ని నిధులు అందనున్నాయి. మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా రాష్ట్రాలకు 1.5 లక్షల కోట్ల వడ్డీ రహిత రుణాలను అందిస్తామని బడ్జెట్లో ప్రకటించారు. విద్యుత్తు సంస్కరణలను అమలుచేసిన రాష్ట్రాలకు జీఎస్డీపీలో అదనంగా 0.5శాతం రుణాలను అందిస్తామని తెలిపారు. జల్ జీవన్ మిషన్‌ను 2028 వరకూ కొనసాగిస్తుండడంతో రాష్ట్రాల్లో మంచినీటి సదుపాయాల కల్పనకు నిధులు రానున్నాయి. నగరాలను గ్రోత్ హబ్‌లుగా తీర్చిదిద్దడానికి 'అర్బన్ చాలెంజ్ ఫండ్' కింద లక్ష కోట్లను కేటాయించారు. ఇప్పటి వరకూ సౌర, పవన విద్యుత్తుపై దృష్టిసారించిన కేంద్రం.. ఇప్పుడు అణు విద్యుదుత్పత్తికి న్యూక్లియర్ ఎనర్జీ మిషన్‌ను ఏర్పాటు చేయనుంది. బడ్జెట్లో పర్యాటక రంగ అభివృద్ధికి కూడా పెద్దపీట వేసింది.

### బాకీల చెల్లింపులకు అగ్రస్థానం

కేంద్రానికి వచ్చే ప్రతి రూపాయిలో 66 పైసలు ప్రత్యక్ష, పరోక్ష పన్నుల ద్వారానే వస్తున్నాయి. మరో మాటలో చెప్పుకోవాలంటే.. కేంద్రానికి వచ్చే ప్రతి రూపాయిలో 24 శాతం అప్పుల ద్వారానే! మరో 22 శాతం ఆదాయ పన్ను ద్వారా వస్తుంటే.. 18 శాతం జీఎస్టీ, ఇతర పన్నుల ద్వారా వస్తోంది. ఇక, ఖర్చుల్లోనూ ఇదే తీరు. రాష్ట్రాలకు పన్నుల వాటా కింద 22 శాతం చెల్లిస్తుంటే..అప్పులపై తెచ్చిన బాకీలు, వడ్డీల చెల్లింపునకే మరో 20శాతం ఖర్చు చేస్తోంది. వచ్చే ఆర్థిక సంవత్సరంలో రూ.14.82లక్షల కోట్ల రుణం తీసుకుంటామని బడ్జెట్లో పేర్కొంది. ఇక, కేంద్ర పథకాలకు 16శాతం వెచ్చిస్తోంది. ఇక, మౌలిక సదుపాయాల కల్పనకు వెచ్చించే క్యాపెక్స్ కేటాయింపులను రూ.11.11లక్షల కోట్లుగా పేర్కొంది. నిజానికి, గత బడ్జెట్లోనూ ఇంతే మొత్తం కేటాయించింది. కానీ, ఈ ఆర్థిక సంవత్సరం మొదటి నాలుగు నెలల్లో ఎన్నికల హడావుడి ఉండడంతో దానిని రూ.10.18 లక్షల కోట్లకు తగ్గించింది.

## ప్రజల జేబులు నింపే బడ్జెట్: మోదీ

బడ్జెట్‌పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసలు కురిపించారు. ప్రజలను అభివృద్ధిలో భాగస్వాములను చేసే బడ్జెట్ అని కొనియాడారు. పొదుపు, పెట్టుబడులు పెరగడంతో పాటు వినియోగం, వృద్ధి సాధ్యమన్నారు. సాధారణంగా బడ్జెట్‌లన్నీ ప్రభుత్వ ఆదాయం పెంచేందుకు, ఖజానా నింపేందుకు రూపొందిస్తుంటారని, అయితే ఈ బడ్జెట్ మాత్రం ప్రజల జేబులు నింపుతుందని ప్రధాని చెప్పారు. యువత కోసం అనేక రంగాల్లో చర్యలు తీసుకోవడం ద్వారా వికసిత్ భారత్ వైపు దృఢంగా అడుగులు పడినట్లేనన్నారు. బడ్జెట్‌లో తయారీ పరిశ్రమకు సంబంధించి తీసుకున్న చర్యలతో భారత్‌లో తయారైన వస్తువులకు అంతర్జాతీయంగా గిరాకీ లభించబోతుందన్నారు. పన్ను మినహాయింపులతో మధ్యతరగతివారికి, ఉద్యోగులకు పెద్ద ఎత్తున ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు.

## 'వికసిత్ భారత్'కు బ్లూప్రింట్: బీజేపీ

రైతుల నుంచి మధ్యతరగతి ప్రజల వరకు ప్రతి వర్గాన్ని.. అలాగే పోషకాహారం నుంచి ఆరోగ్యం వరకు, స్టార్టప్‌ల నుంచి ఇన్నోవేషన్, పెట్టుబడుల వరకు ప్రతి రంగాన్నీ ఈ బడ్జెట్ కవర్ చేస్తోందని, మోదీ స్వయం సంపృద్ధి భారత్‌కు ఇది రోడ్ మ్యాప్ అని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా 'ఎక్స్'లో పేర్కొన్నారు. ప్రతి రంగంలోనూ అభివృద్ధి చెందిన గొప్ప భారత్ దిశగా మోదీ విజన్‌కు ఇది బ్లూప్రింట్ అన్నారు. వికసిత్ భారత్ దిశగా అద్భుత బడ్జెట్‌ను ప్రవేశపెట్టారంటూ నిర్మలకు రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అభినందనలు తెలిపారు. 140 కోట్ల మంది భారతీయుల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా విజనరీ రోడ్‌మ్యాప్ అంటూ బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా ప్రశంసలు కురిపించారు. మోదీకి కృతజ్ఞతలు, నిర్మలకు అభినందనలు తెలిపారు. ప్రభుత్వ సూక్ష్మగ్రాహ్యతను ఈ బడ్జెట్ ప్రతిబింబిస్తోందని కేంద్ర మంత్రి జితేంద్రసింగ్ కొనియాడారు. ఇది అభివృద్ధి దిశగా దృష్టి కేంద్రీకరించిన బడ్జెట్ అని, నిరంతర వృద్ధి, దృఢమైన స్వయం సంపృద్ధి, సుసంపన్నమైన వికసిత్ భారత్‌కు వేసిన పునాదిగా బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి సంబిత్ పాత్రా అభివర్ణించారు.

## కొత్త ఉడాన్ పథకం

- 120 నూతన విమాన మార్గాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: 2016లో ప్రారంభించిన ఉడాన్ పథకం ఆశించిన మేర ఫలితాలు సాధించలేదనే విమర్శలు ఉన్న నేపథ్యంలో తాజా బడ్జెట్‌లో కొత్త ఉడాన్ పథకాన్ని ప్రకటించారు. వచ్చే పదేళ్లలో 4 కోట్ల మందికి విమాన ప్రయాణ సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా దేశంలో మరో 120 మార్గాల్లో విమాన ప్రయాణాలు అందుబాటులోకి తీసుకురానున్నారు. కొత్త ఉడాన్ పథకం ద్వారా దేశంలోని కొండ ప్రాంతాలు, ఈశాన్య రాష్ట్రాల్లో చిన్న విమానాశ్రయాలు నిర్మించడంతో పాటు నూతన హెలీప్యాడ్‌లు ఏర్పాటు చేయనున్నారు. నూతన ఉడాన్ పథకానికి రూ.540 కోట్ల కేటాయింపులు మాత్రమే చేసింది. గతేడాది ఇచ్చిన రూ.800 కోట్లతో పోల్చుకుంటే ఇది 32 శాతం తక్కువ. డ్రోన్ల తయారీకి గత ఏడాది రూ. 33 కోట్లు ఇచ్చిన కేంద్రం ఈ సారి ఉత్పత్తి ఆధారిత పోత్సాహక (పీఎల్ఐ) పథకం కింద రూ.57 కోట్లను కేటాయించింది. డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్‌కు రూ. 302.64 కోట్లు, బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీకి రూ. 89 కోట్ల కేటాయింపులు చేసింది.

## విదేశీ వ్యవహారాల శాఖకు తగ్గిన కేటాయింపులు

ఆంధ్రజ్యోతి గల్ఫ్ ప్రతినిధి, ఫిబ్రవరి 1: తాజా బడ్జెట్‌లో విదేశీ వ్యవహారాలశాఖకు ఆశించిన మేర నిధుల కేటాయింపు జరగలేదు. ఈ శాఖకు గతేడాది రూ. 25,277 కోట్లు కేటాయించిన కేంద్రం తాజా బడ్జెట్‌లో రూ. 20,516 కోట్లను ఇచ్చింది. గతేడాదితో పోలిస్తే ఇది రూ. 4,761 కోట్లు తక్కువ. అత్యంత కీలకమైన విదేశీ వ్యవహారాలశాఖకు మొత్తం బడ్జెట్‌లో ఒక శాతం కూడా నిధుల కేటాయింపులు లేవు. విదేశాలలో ఇబ్బందులు ఎదుర్కొనె మహిళల గురించి ప్రత్యేకంగా ప్రస్తావించినా... ఇచ్చింది కేవలం రూ. కోటి మాత్రమే. పాస్‌పోర్టులు, ఇమ్మిగ్రేషన్ కోసం ఈ సారి రూ. 1,913 కోట్లు కేటాయించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా జారీ చేయనున్న ఎలక్ట్రానిక్ పాస్‌పోర్టుల జారీ దృష్ట్యా ఈ కేటాయింపులు జరిగాయి.

| | వివరం రూ. కోట్లలో | 2023-24 (వా. గ.) | 2024-25 (బ.అం.) | 2024-25 (స. అం.) | 2025-26 (బ.అం.) |
|---|---|---|---|---|---|
| 1) | రెవెన్యూ వసూళ్లు | 27,29,036 | 31,29,200 | 30,87,960 | 34,20,409 |
| | ఎ)పన్ను ఆదాయం | 23,27,251 | 25,83,499 | 25,56,960 | 28,37,409 |
| | బి) పన్నేతర ఆదాయం | 4,01,785 | 5,45,701 | 5,31,000 | 5,83,000 |
| 2) | మూలధన వసూళ్లు | 17,14,411 | 16,91,312 | 16,28,527 | 16,44,936 |
| | ఎ) రుణ వసూళ్లు | 26,646 | 28,000 | 26,000 | 29,000 |
| | బి) ఇతర వసూళ్లు | 33,122 | 50,000 | 33,000 | 47,000 |
| | సి) రుణాలు | 16,54,643 | 16,13,312 | 15,69,527 | 15,68,936 |
| 3) | మొత్తం వసూళ్లు | 44,43,447 | 48,20,512 | 47,16,487 | 50,65,345 |
| 4) | పథకాలకు వ్యయం | 34,94,252 | 37,09,401 | 36,98,058 | 39,44,255 |
| 5) | పథకేతర వ్యయం | 9,49,195 | 11,11,111 | 10,18,429 | 11,21,090 |
| 6) | మొత్తం వ్యయం | 44,43,447 | 48,20,512 | 47,16,487 | 50,65,345 |
| 7) | రెవెన్యూ లోటు | 7,65,216 | 5,80,201 | 6,10,098 | 5,23846 |
| 8) | ద్రవ్య లోటు | 16,54,643 | 16,13,312 | 15,69,527 | 15,68,936 |

వా.గ. - వాస్తవ గణాంకాలు బ.అం. - బడ్జెట్ అంచనా స.అం - సవరించిన అంచనా

## వృద్ధులకు ఉపశమనం!

- వడ్డీ ఆదాయంపై టీడీఎస్ పరిమితి లక్షకు పెంపు
- అద్దెల రాబడిపై రూ.6 లక్షల వరకు మినహాయింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: కేంద్ర బడ్జెట్‌లో వృద్ధులకు ఉపశమనం లభించింది. మూలం వద్ద పన్ను కోత (ట్యాక్స్ డిడక్టెడ్ యట్ సోర్స్- టీడీఎస్) రేట్లను హేతుబద్ధీకరించారు. సీనియర్ సిటిజన్లకు వడ్డీల రూపంలో వచ్చే ఆదాయం మీద టీడీఎస్ మినహాయింపు పరిమితిని రెట్టింపు చేశారు. ప్రస్తుతం రూ.50 వేలు ఉండగా.. దాన్ని లక్ష రూపాయలకు పెంచారు. అలాగే అద్దెలపై వచ్చే ఆదాయం మీద టీడీఎస్ మినహాయింపు పరిమితిని కూడా పెంచారు. ప్రస్తుతం ఏటా రూ.2.40 లక్షలుగా ఉన్న పరిమితిని రూ.6 లక్షలకు పెంచారు. ఈ పెంపు వల్ల చిన్నపాటి చెల్లింపులు తీసుకునే చిన్న పన్ను చెల్లింపుదారులకు ఊరట లభిస్తుంది. టీడీఎస్ పరిధిలోకి వచ్చే లావాదేవీల సంఖ్య తగ్గనుంది. కాగా, వర్చువల్ డిజిటల్ ఆస్తులను కూడా లెక్కచూపని ఆదాయంగానే పరిగణించనున్నట్లు నిర్మల తెలిపారు. క్రిప్టో కరెన్సీలపై నిఘా పెంచేందుకే ఈ చర్యలు తీసుకున్నారు. క్రిప్టో కరెన్సీపై నియంత్రణ లేకపోవడంతో అక్రమ లావాదేవీల నిర్వహణలో దీన్ని వాడుకుంటున్నారన్న ఆరోపణలున్న నేపథ్యంలో కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది.

# బిహార్‌పై వరాల వాన!

**తామరగింజల బోర్డు ఏర్పాటు.. జాతీయ ఫుడ్ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్ కూడా**

- పట్నా ఐఐటీ సామర్థ్యం, వసతులు పెంపు
- బిహటాలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు
- అక్టోబరు-నవంబరులో అసెంబ్లీ ఎన్నికలు
- ఆ దృష్టితోనే కేంద్ర బడ్జెట్‌లో ప్రాధాన్యం!

ఈ ఏడాది అక్టోబరు-నవంబరులో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న బిహార్‌పై కేంద్ర బడ్జెట్‌లో వరాలు గుప్పించారు. నితీశ్‌కుమార్ సారథ్యంలో అక్కడ ఎన్డీయే ప్రభుత్వం ఉన్న సంగతి తెలిసిందే. మరోసారి విజయం అందుకునే దిశగా ప్రజలను ఆకట్టుకోవడానికి కేంద్ర బడ్జెట్‌లో పలు ప్రకటనలు చేశారు. రాష్ట్ర రైతులు ఎన్నేళ్ల నుంచో కోరుతున్న తామరగింజల (మఖానా) బోర్డును ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. తామరగింజల ఉత్పత్తి ఈ రాష్ట్రంలోనే ఎక్కువ. అలాగే తూర్పు రాష్ట్రాల వికాసం(పూర్వోదయ)లో భాగంగా బిహార్‌లో జాతీయ ఫుడ్ టెక్నాలజీ-ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్-మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్‌ను నెలకొల్పనున్నారు. యావత్ తూర్పు భారతంలో ఫుడ్ ప్రాసెసింగ్ కార్యకలాపాలు దీనివల్ల ఊపందుకుంటాయి. రైతులు తమ ఉత్పత్తుల ధరలు పెంచుకోవడానికి, నైపుణ్యం, ఉపాధి పెంపు అవకాశాలు పెంచుకోవడానికి దోహదపడనుంది. దేశంలోని ఇతర ప్రాంతాలతో బిహార్‌కు కనెక్టివిటీ పెంచడానికి నాలుగు గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాల ఏర్పాటును బడ్జెట్‌లో ప్రకటించారు. అలాగే పాటలీపుత్ర లోక్‌సభ పరిధిలోని బిహటాలో బ్రౌన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేయనున్నారు. పట్నా విమానాశ్రయాన్ని విస్తరించబోతున్నారు. ఇక మిథిలాంచల్‌లో పశ్చిమ కోసి కెనాల్ ప్రాజెక్టుకు కూడా కేంద్రం ఆర్థిక సాయం అందించనుంది. దీనివల్ల 50 వేల హెక్టార్లకు సాగునీరు అందుతుంది. పట్నా ఐఐటీ సామర్థ్యం పెంచనున్నారు. విద్యార్థుల సంఖ్య పెంచడమే గాక మౌలిక, హాస్టల్ వసతులు మెరుగుపరుస్తారు. 2014 తర్వాత ఏర్పాటైన ఐఐటీల్లో ఇది కూడా ఉంది. కాగా.. బిహార్‌లో బుద్ధుడి జీవితంతో ముడిపడి ఉన్న బుద్ధగయ, నలంద, రాజ్‌గీర్, వైశాలి ప్రాంతాలను ప్రత్యేకంగా అభివృద్ధి చేయనున్నారు. 243 స్థానాల రాష్ట్ర అసెంబ్లీలో ఎన్డీయేకి 138, విపక్ష మహాకూటమికి 104 స్థానాలు ఉన్నాయి. ఎన్డీయేలో బీజేపీ 74 స్థానాలతో అతిపెద్ద పార్టీగా ఉన్నప్పటికీ.. 48 సీట్ల జేడీయూ అధినేత నితీశ్‌కుమార్‌కే సీఎం పగ్గాలు అప్పగించింది. అయితే ఆయన ఆర్‌జేడీ సారథ్యంలోని మహాకూటమిలోకి వెళ్లి.. మాజీ సీఎం లాలూప్రసాద్ యాదవ్‌తో పొసగక, తానే చొరవచూపిన ఇండియా కూటమికి తనను కన్వీనర్‌గా నియమించేందుకు కాంగ్రెస్, ఇతర పక్షాలు ఆసక్తి చూపకపోవడంతో.. కొంతకాలం తర్వాత మళ్లీ ఎన్డీయే గూటికి వచ్చారు. నిరుటి లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీయే ఓటమి తథ్యమని అంతా అనుకున్నారు. అయితే నితీశ్ నేతృత్వంలో మంచి విజయాలే సాధించింది. 40 లోక్‌సభ స్థానాలకు గాను అనూహ్యంగా 30 ఎంపీ స్థానాల్లో గెలిచింది. ఇందులో జేడీయూ 12 స్థానాలు సాధించింది. మహాకూటమి 9 స్థానాల్లో, ఇండిపెండెంట్ పప్పూ యాదవ్ ఒక చోట గెలిచారు. కేంద్రంలో బీజేపీకి ఈ దఫా పూర్తిమెజారిటీ రాలేదు. దీంతో ఆంధ్రప్రదేశ్‌లోని టీడీపీ(16), జేడీయూ(12) పైనే పూర్తిగా ఆధారపడి మోదీ మూడోసారి ప్రధాని అయ్యారు. మిత్రులను సంతృప్తిపరచడంలో భాగంగా గత బడ్జెట్‌లో ఆంధ్రకు, ఇప్పుడు బిహార్‌కు వరాలు ప్రకటించారని విపక్షాలు విమర్శిస్తున్నాయి. ఈ వాదనను ఎన్డీయే పక్షాదులైన బీజేపీ, జేడీయూ, ఎల్‌జేపీ (రాంవిలాస్) ఖండిస్తున్నాయి.

## తాగునీరు, పారిశుద్ధ్యానికి రూ.74,226 కోట్లు

- జల్ జీవన్ మిషన్‌కు భారీ కేటాయింపులు
- ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ కోసం రూ. 67 వేల కోట్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: తాగునీరు, పారిశుద్ధ్యానికి రూ. 74,226 కోట్లు ప్రకటించారు. గత బడ్జెట్‌తో పోలిస్తే ఈ సారి కేటాయింపులు కాస్త తగ్గాయి. 2024-25 బడ్జెట్‌లో రూ.77 వేల కోట్లు కేటాయించగా ఈ సారి రూ.3 వేల కోట్ల మేర కోత పడింది. జలవనరులు, నదుల అభివృద్ధి, గంగా పునరుజ్జీవనం కోసం రూ. 25,276 కోట్లు కేటాయించారు. ప్రతి గ్రామీణ గృహానికి తాగునీరు అందించే లక్ష్యంగా తీసుకువచ్చిన జల్ జీవన్ మిషన్(జేజేఎం)కు ఈ బడ్జెట్‌లో భారీ కేటాయింపులు జరిగాయి. ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ఏర్పాటు చేసి సురక్షిత మంచి నీటిని అందించడానికి రూ. 67 వేల కోట్లను కేంద్రం ప్రకటించింది. గత ఏడాది జేజేఎంకు రూ.22 వేల కోట్లు ఇవ్వగా ఈ సారి మూడింతలు పెరిగాయి. జేజేఎం ద్వారా దేశంలో ఇప్పటి వరకు 15 కోట్ల కుటుంబాలకు కుళాయి కనెక్షన్లు ఇచ్చినట్లు లోక్‌సభలో నిర్మలా సీతారామన్ తెలిపారు. 100 శాతం మంచి నీటి కుళాయిలను అందించడానికి జేజేఎంను 2028 వరకు పొడిగించామని, ఈ మేరకు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలతో ఒప్పందం జరిగిందని వెల్లడించారు. అన్ని గ్రామాలను బహిరంగ మల విసర్జన రహిత(ఓడీఎఫ్) ప్రాంతాలుగా మార్చడం, మురుగు నీటి నిర్వహణ, వ్యర్థాల శుద్ధి పథకం స్వచ్ఛ భారత్ మిషన్ కోసం రూ. 7 వేల కోట్లు, భూగర్భ జలాల నిర్వహణ, పునరుద్ధరణ పథకం అటల్ భుజల్ యోజన కోసం రూ.1,780 కోట్లు, గంగా నది పునరుజ్జీవనం పథకం నమామి గంగే మిషన్-2కు రూ. 3,400 కోట్లు, పోలవరం ప్రాజెక్టుకు రూ. 5936 కోట్లు కేటాయించారు.

**74 నిమిషాల ప్రసంగం**

వరుసగా ఎనిమిదో సారి కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్.. ఈసారి 74 నిమిషాల పాటు బడ్జెట్ ప్రసంగం కొనసాగించారు. ఎక్కువ సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన మహిళా మంత్రిగా ఆమె రికార్డు సృష్టించారు. ఇప్పటికి వరకు ఎక్కువ సార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టిన రికార్డు మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్(10 సార్లు) పేరిట ఉంది. ఆ తర్వాత పి చిదాంబరం 9 సార్లు, ప్రణబ్ ముఖర్జీ 8 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టారు. సుదీర్ఘ బడ్జెట్ ప్రసంగం చేసిన రికార్డు కూడా నిర్మలా సీతారామన్ పేరిట ఉంది. 2020లో రెండు గంట 40 నిమిషాల పాటు ఆమె బడ్జెట్ ప్రసంగం కొనసాగింది. భారత బడ్జెట్ చరిత్రలో ఇప్పటి వరకు అత్యధిక సేపు కొనసాగిన బడ్జెట్ ప్రసంగం అదే. ఇక 2024 మధ్యంతర బడ్జెట్ సందర్భంగా 56 నిమిషాల్లో నిర్మల బడ్జెట్ ప్రసంగం ముగించారు. ఆమె చేసిన అతి సంక్షిప్త బడ్జెట్ ప్రసంగం ఇదే. పదాల పరంగా చూస్తే 1991లో మన్మోహన్ సింగ్ 18,650 పదాలతో బడ్జెట్ ప్రసంగాన్ని రూపొందించి రికార్డు సృష్టించారు. 2018లో అరుణ్ జైట్లీ బడ్జెట్ ప్రసంగంలో 18,604 పదాలున్నాయి. ఇక 1977లో అప్పటి ఆర్థిక మంత్రి హీరూభాయ్ ఎం పటేల్ కేవలం 800 పదాలతోనే బడ్జెట్ ప్రసంగం ముగించారు.

# ప్రగతి పరుగు!

**4 ఇంజన్లతో వికసిత్ భారత్ వైపు.. సాగు, పరిశ్రమలు, పెట్టుబడులు, ఎగుమతులే మూలం**

పేదలు, రైతులు, మహిళలు, యువతే కీలకం
ప్రపంచవ్యాప్తంగా వృద్ధిరేటు మందగమనం
సవాలుగా తీసుకుని పురోగమిస్తున్నాం
మోదీ నేతృత్వంలో దేశం కోసం ప్రస్థానం
బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి నిర్మల

2047 నాటికి 'వికసిత్ భారత్' సాధించడమే లక్ష్యంగా 'ఎన్డీయే సర్కార్ 3.0' తొలి పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. 74 నిమిషాల్లో కాస్త క్లుప్తంగా సాగిన బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తమ ప్రభుత్వ ప్రాధాన్యాలను సూటిగా వివరించారు. 'శీఘ్రగతిన అభివృద్ధి, సమ్మిళిత అభివృద్ధి, ప్రైవేటు పెట్టుబడులకు ప్రోత్సాహం, కుటుంబాల ఆకాంక్షలకు ఊతం, మధ్యతర గతి భారతీయుల వ్యయ సామర్థ్యం పెంపు'... అనే తమ ప్రభుత్వ ప్రయత్నాలను కొనసాగించేలా ఈ బడ్జెట్ ఉంటుందని నిర్మల తెలిపారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశ సామర్థ్యాన్ని, సంపదను మరింత పెంచే దిశగా కొత్త ప్రయాణం మొదలుపెట్టామన్నారు. 21వ శతాబ్దిలో నాలుగోవంతు పూర్తి చేసుకున్న సమయంలో... ప్రపంచవ్యాప్తంగా మందగిస్తున్న వృద్ధి రేటు సవాళ్ల విసురుతున్నప్పటికీ 'వికసిత్ భారత్' నినాదం తమకు స్ఫూర్తిని స్తోందన్నారు. 'వ్యవసాయం, ఉత్పత్తి, పెట్టుబడులు, ఎగుమతులు... ఈ నాలుగు రంగాలను దేశాన్ని ముందుకు నడిపే 'ఇంజిన్లు'గా అభివర్ణించారు. ఈ రంగాల్లో వృద్ధి కోసం తీసుకుంటున్న చర్యలను వివరిస్తూ నిర్ణయాలను ప్రకటించారు. 2019 నుంచి ఇప్పటిదాకా గ్రామీణ భారతంలోని 80 శాతం ఇళ్లకు 'జల్ జీవన్' మిషన్ ద్వారా రక్షిత మంచినీటిని అందించామని... దీనిని వందశాతం చేసేందుకు వీలుగా 2028 వరకు ఈ పథకాన్ని కొనసాగిస్తామని ప్రకటించారు. 'మేక్ ఇన్ ఇండియా' మిషన్‌ను మరింత ముందుకు తీసుకెళ్లి... దేశంలో ఉత్పత్తిరంగానికి ఊతమిస్తామని చెప్పారు. రాబోయే పదేళ్లలో 120 కొత్త విమానాశ్రయాలను అనుసంధానించే లక్ష్యంతో 'ఉడాన్'ను కొనసాగిస్తామన్నారు. పర్యాటకాభివృద్ధిపై దృష్టి సారించామని తెలిపారు. 28 పేజీల ప్రసంగాన్ని ఏకధాటిగా చదివారు.

**'దేశమంటే మట్టికాదోయ్... దేశమంటే మనుషులోయ్' అనే గురజాడ మాట!**

**అందులోనూ... పేదలు, రైతులు, యువత, మహిళా వికాసమే లక్ష్యం!**

**సంస్కరణలే ఇంధనం.. సమ్మిళిత అభివృద్ధే మంత్రం... 'వికసిత భారత్' గమ్యం!**

**వ్యవసాయం, చిన్న-మధ్య తరహా పరిశ్రమలు, పెట్టుబడులు, ఎగుమతులు... అనే నాలుగు ఇంజన్లతో ప్రయాణం!**

**ఇదీ... 2025-26 కేంద్ర బడ్జెట్ దశా, దిశ!**

### మధ్య తరగతి కోసం...

మధ్యతరగతిలో... మరీముఖ్యంగా పన్ను చెల్లింపు దారుల్లో పెరుగుతున్న అసంతృప్తిని దృష్టిలో పెట్టుకుని కీలక నిర్ణయాలు ప్రకటించారు. 'మధ్యతరగతికి మంద హాసం' అంటూ రూ.12 లక్షల వరకు వ్యక్తిగత ఆదాయ పన్ను పడదు.... అంటూ నిర్మలా సీతారామన్ నగర్వంగా ప్రకటించారు. ఈ సమయంలో ప్రధాని నరేంద్ర మోదీతోపాటు అధికార పార్టీ సభ్యులు నిమిషానికిపైగా బల్లలు చరుస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం వల్ల పన్ను చెల్లింపుదారుల చేతిలో ఎక్కువ డబ్బులు మిగులుతాయన్నారు. అలాగే... ఉపాధి కల్పనకు వీలు కల్పించేలా తోలు, జౌళి, ఇతర ఉత్పత్తి రంగాల వృద్ధిపై దృష్టి సారించారు. ఇక... మూలధన వ్యయం కేటాయింపుల్లో ఈసారి పెద్దగా వృద్ధి కనిపించలేదు. గత బడ్జెట్‌లతో పోల్చితే ఇది భిన్నమైన ధోరణిగా చెప్పవచ్చు. మోదీ సర్కారు అధికారంలోకి వచ్చిన 11 ఏళ్లలో... తొలిసారి రెగ్యులేటరీ రిఫామ్స్‌పై దృష్టి సారించడం మరో విశేషం.

### ఇదీ వికసిత్ భారత్...

"పేదరిక నిర్మూలన, వందశాతం నాణ్యమైన విద్య, అందరికీ అందుబాటులో ఉత్తమ వైద్య సేవలు, వంద శాతం నిపుణులైన కార్మికులు - చక్కటి ఉపాధి, 70 శాతం మంది మహిళల్లో ఆర్థిక క్రియాశీలత, మన రైతులు దేశాన్ని ప్రపంచ ఆహార కేంద్రంగా మార్చడం.. ఇదే 'వికసిత్ భారత్' అని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. 2047 నాటికి కనీసం 100 గిగావాట్ల అణు ఇంధన ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

### 10 రంగాలపై కీలక దృష్టి..

పేదలు, రైతులు, మహిళలు, యువతను దృష్టిలో పెట్టుకుని 10 రంగాలపై కీలక దృష్టి. అవి... వ్యవసాయాభివృద్ధి-ఉత్పాదకత పెంపు, గ్రామీణ ప్రాంతాల బలోపేతం, సమ్మిళిత వృద్ధి, ఎంఎస్ఎంఈలకు ఊతం, ఉపాధి అవకాశాలు పెంచే వృద్ధి, ఆర్థికం - నైపుణ్యంపై వ్యయం, ఇంధన భద్రత, ఎగుమతులకు ప్రోత్సాహం, ఆవిష్కరణలకు అండగా నిలవడం.

**6 రంగాల్లో సంస్కరణలు..** 1 పన్నులు 2 విద్యుత్తు 3 పట్టణాభివృద్ధి 4 గనులు 5 ఆర్థికం 6 నియంత్రణ (రెగ్యులేటరీ)

## ఐఐటీల విస్తరణ

**అదనంగా 6,500 మంది విద్యార్థులకు చోటు**

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: ప్రతిష్టాత్మక విద్యాసంస్థలు ఐఐటీల్లో మరో 6,500 మంది విద్యార్థులకు చోటు కల్పించేలా ఐదు ఐఐటీల విస్తరణ, కొత్తగా 10 వేల మెడికల్ సీట్లు, కృత్రిమమేధకు మరింత ప్రోత్సాహం.. విద్యారంగానికి సంబంధించి కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించిన వరాలివీ. బడ్జెట్‌లో కేంద్ర విద్యామంత్రిత్వశాఖకు మొత్తంగా రూ.1.28లక్షల కోట్లు కేటాయించారు. ఇది 2024-25 ఆర్థిక సంవత్సరంలో జరిగిన కేటాయింపులు రూ.1.14 లక్షల కోట్ల (సవరించిన అంచనాలు) కన్నా అధికం. కాగా, ఈసారి విద్యారంగానికి జరిగిన కేటాయింపుల్లో ఉన్నత విద్యకు రూ.50,067 కోట్లు, పాఠశాల విద్యకు రూ.78,572 కోట్లు కేటాయించారు. గత పదేళ్లలో దేశంలోని మొత్తం 23 ఐఐటీల్లో సీట్ల సంఖ్య 65 వేల నుంచి 1,35,000కు పెరిగింది. ఈ క్రమాన్ని కొనసాగిస్తూ.. 2014 అనంతరం ప్రారంభించిన ఐదు ఐఐటీల్లో మరో 6,500 మంది విద్యార్థులు అదనంగా విద్యను అభ్యసించేలా మౌలిక సదుపాయాలను విస్తరించనున్నారు. ఐఐటీలకు బడ్జెట్‌లో రూ.11,349 కోట్లు కేటాయించారు. ఇది ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సవరించిన అంచనాలు రూ.10,467 కోట్ల కన్నా ఎక్కువ. వచ్చే ఐదేళ్లలో ఐఐటీలు, ఐఐఎస్‌సీలో సాంకేతిక పరిశోధనలకు పది వేల ఫెలోషిప్‌లు ఇవ్వనున్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేలా ప్రభుత్వ పాఠశాలల్లో 50 వేల 'అటల్ టింకరింగ్ ల్యాబ్స్'ను ఏర్పాటు చేస్తారు. వీటిలో రోబోటిక్స్, త్రీడీ ప్రింటింగ్ తదితర నూతన టెక్నాలజీలతో విద్యార్థులు ప్రయోగాలు చేసే సదుపాయాలు అందుబాటులో ఉంటాయి. అంతర్జాతీయ ప్రమాణాలతో నైపుణ్యాలను నేర్పించే ఐదు జాతీయ సంస్థలను (సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లను) నెలకొల్పుతారు. కృత్రిమమేధ (ఏఐ) రంగంలో విద్య కోసం రూ.500 కోట్లతో మరో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేస్తారు. పాఠశాల, ఉన్నతవిద్యకు సంబంధించిన డిజిటల్ పుస్తకాలను స్థానిక భాషల్లో అందించటం కోసం 'భారతీయ భాషా పుస్తక్' పథకాన్ని తీసుకురానున్నారు.'ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, ఎడ్యుకేషన్, రీసెర్చ్'కు కేటాయింపులను రూ.1000 కోట్ల నుంచి రూ.475 కోట్లకు తగ్గించారు.






## శాస్త్ర సాంకేతిక పరిశోధనలకు రూ. 20 వేల కోట్లు

న్యూఢిల్లీ, జనవరి1: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో శాస్త్ర సాంకేతిక పరిశోధనల కోసం రూ. 20 వేల కోట్లు కేటాయించారు. ప్రైవేట్ రంగంలో ఆవిష్కరణలను ప్రోత్సహించే లక్ష్యంతో సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగానికి ఈ ఫండ్ కేటాయించారు. గత జులైలో నిర్మల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో శాస్త్ర సాంకేతిక పరిశోధనల కోసం లక్ష కోట్ల రూపాయల ఫండ్ కేటాయిస్తామని ప్రకటించారు. ఇందులో భాగంగానే ప్రస్తుత బడ్జెట్‌లో రూ.20 వేల కోట్లు కేటాయిస్తున్నట్లు నిర్మల వెల్లడించారు. బయో టెక్నాలజీ రంగానికి రూ.3,446 కోట్లు, అణు శక్తి విభాగానికి 24,049 కోట్లు, అంతరిక్ష విభాగానికి రూ.13,416కోట్లు కేటాయించారు. ఇస్రో ప్రాజెక్టుల కోసం ప్రత్యేకంగా రూ.10,230 కోట్లు కేటాయించారు.





## గోధుమ రంగు మధుబనీ చీరలో

ప్రతీ బడ్జెట్‌కు నిర్మలా సీతారామన్ భారతీయ సంస్కృతిని ప్రతిబింబించేలా ప్రత్యేక చీరను ధరిస్తారు. ఈసారి ఆమె గోధుమవర్ణంలోని మధుబనీ చీరలో మెరిసారు. ఓసారి నిర్మల మధుబనీలోని మిథిలా ఆర్ట్ ఇన్‌స్టిట్యూట్‌కు వెళ్లినప్పుడు పద్మశ్రీ గ్రహీత, ప్రముఖ మిథిలా పెయింటింగ్ కళాకారిణి దులారీ దేవీ ఆ చీరను బహుమతిగా ఇచ్చారు. బడ్జెట్ సందర్భంగా దానిని ధరించాలని నిర్మలను కోరారు. ఆమె కోరిక మేరకు బడ్జెట్ వేళ మధుబనీ చీరలో మెరిశారు.

## నిర్మల నోట గురజాడ గీతం

తెలుగు కవి గురజాడ అప్పారావు గీతం కేంద్ర బడ్జెట్ ప్రసంగంలో వినిపించింది. ఆయన రచించిన దేశభక్తి గీతంలోంచి ఒక చరణం నిర్మల చదివి వినిపించారు. వికసిత్ భారత్ లక్ష్యాలను ప్రస్తావిస్తూ.. 'దేశమంటే మట్టి కాదోయ్...దేశమంటే మనుషులోయ్..' అన్న గురజాడ స్ఫూర్తితో ప్రభుత్వం నడుస్తోందని అన్నారు. ఆమె బడ్జెట్ ప్రసంగాల్లో తమిళ కవుల కృతులు సాధారణంగా దొర్లుతుంటాయి. అలాంటిది ఇప్పుడు గురజాడ ప్రస్తావన రావడంతో... ఎవరీయన అంటూ పార్లమెంటులో ఆసక్తి రేగింది. గురజాడ స్వాతంత్ర్య పూర్వ కాలానికి చెందిన ప్రముఖ నాటక రచయిత, కవి, సంఘ సంస్కర్త. ఆధునిక భావాలు కలిగిన ఆయనను తెలుగు సాహిత్య వైతాళికునిగా అందరూ గౌరవిస్తారు. ఉమ్మడి విజయనగరంలో సెప్టెంబరు 21, 1862లో జన్మించారు. ఆయనకు పేరు తెచ్చిపెట్టిన నాటకం కన్యాశుల్కం. అప్పారావు నవంబరు 30, 1915లో, 53వ యేట మరణించారు. దేశమంటే.....అనే గీతం గురజాడ కవితలు అనే పుస్తకంలో ఉంది. ఈ పుస్తకం 1910లో వెలువడింది.

## విదేశీ విద్యా రుణాలపై 'టీసీఎస్' లేదు

విదేశాల్లో చదువుకుంటున్న, విదేశీ విద్య ప్రణాళికల్లో ఉన్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. విదేశాల్లో చదువుకునేందుకు విద్యార్థులు తీసుకునే విద్యా రుణాలపై ప్రస్తుతం వసూలు చేస్తోన్న టీసీఎస్(ట్యాక్స్ కలెక్షన్ ఎట్ సోర్స్)ను పూర్తిగా ఎత్తేసింది. అంతేకాక, విదేశాలకు చేసే నగదు బదిలీలపై రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా. ఎల్ఆర్ఎస్(లిబరలైజ్డ్ రెమిటెన్స్ స్కీమ్) పథకం కింద వసూలు చేసే టీసీఎస్ మినహాయింపు పరిమితిని రూ.7లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచింది. రూ.10 లక్షల కంటే ఎక్కువ మొత్తాన్ని విదేశాలకు పంపిస్తే దానిపై టీసీఎస్ చెల్లించాలి. ప్రస్తుతం అమలులో ఉన్న విధానం ప్రకారం.. రూ.7లక్షల లోపు విదేశీ నగదు బదిలీలపై టీసీఎస్ మినహాయింపు ఉంది. పంపే సొమ్ము రూ.7లక్షలు దాటితే 20 శాతం టీసీఎస్ చెల్లించాలి. ఇక, విద్యా అవసరాల కోసం రూ.7లక్షల లోపు సొమ్ము విదేశాలకు పంపినా టీసీఎస్ చెల్లించాల్సిన అవసరం లేదు. రూ.7 లక్షల కంటే ఎక్కువ సొమ్ము విద్యా రుణంగా బ్యాంకు ద్వారా పంపిస్తే ఆ మొత్తంపై 0.5 శాతం టీసీఎస్ చెల్లించాలి.

## పీఎం ఇంటర్న్‌షిప్ పథకానికి నిధుల పెంపు

పీఎం ఇంటర్న్‌షిప్ పథకానికి కేంద్ర బడ్జెట్‌లో నిధుల కేటాయింపులను పెంచారు. దీంతో విద్యార్థులు, శిక్షణ పొందిన యువతకు మరింత లబ్ధి చేకూరనుంది. మొదట రూ.2 వేల కోట్ల బడ్జెట్‌తో 2024-25లో ఈ పథకాన్ని పైలట్ ప్రాజెక్టుగా ప్రకటించారు. దేశవ్యాప్తంగా 500 ప్రముఖ కంపెనీలలో యువత ఇంటర్న్‌షిప్ చేసేలా కేంద్రం దృష్టి పెట్టింది. ఐదేళ్లలో కోటి మంది యువత ఆయా కంపెనీలలో ఇంటర్న్‌షిప్ అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. 2024-25లో 1.25 లక్షల మందికి అవకాశాలను అందించాలన్న ఉద్దేశంతో.. అక్టోబరు 3, 2024లో ఈ పథకాన్ని ప్రారంభించారు. దీని కింద ప్రతి ఇంటర్న్‌కు 12 నెలల పాటు నెలకు రూ. 5000 చొప్పున అందిస్తారు. వీటితో పాటు ఒకేసారి రూ. 6 వేలను కూడా చెల్లిస్తారు. ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా ఈ పథకం అమలవుతోంది. రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, మారుతి సుజుకి వంటి దిగ్గజ పరిశ్రమలతో పాటు ఇతర సంస్థలు ఇంటర్న్‌షిప్‌లను అందించడానికి పోర్టల్‌ను ఉపయోగించుకుంటున్నాయి.

## ఎస్సీ, ఎస్టీ మహిళలకు ఒక్కొక్కరికి 2 కోట్ల రుణం!

మహిళా సాధికారత, సంక్షేమమే ధ్యేయంగా బడ్జెట్‌లో కేంద్రం పలు కీలక నిర్ణయాలు ప్రకటించింది ఎస్సీ, ఎస్టీ మహిళల కోసం టర్మ్ లోన్ పథకాన్ని తెచ్చింది. కొత్తగా వ్యాపారం చేయాలనుకునే ఆయా వర్గాల మహిళలకు వచ్చే ఐదేళ్లలో ఒక్కొక్కరికి రూ.2 కోట్ల వరకు రుణాలను అందించనున్నారు. దీంతో 5 లక్షల మంది మహిళలకు లబ్ధి చేకూరనుంది. ఈ పథకం ద్వారా మహిళలు, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వారికి కొత్త ఉద్యోగాలు, ఉపాధి కల్పించనున్నారు. ఇప్పటికే మహిళా పారిశ్రామిక వేత్తల కోసం ముద్ర యోజన, స్టాండప్ ఇండియా పథకం, ప్రధాన మంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (పీఎంఈజీపీ), ఉద్యమ్ శక్తి పోర్టల్ వంటి పథకాలు తీసుకొచ్చినట్లు కేంద్రం తెలిపింది.




నగరాలను 'గ్రోత్ హబ్'లుగా మార్చేందుకు కేంద్రం సంకల్పించింది. నగరాల విస్తరణ, పునరాభివృద్ధి.. నీరు, పారుశుధ్యం లాంటి మౌలిక సదుపాయాల కల్పన కోసం 'అర్బన్ చాలెంజ్ ఫండ్' పేరుతో బడ్జెట్‌లో రూ.లక్ష కోట్ల నిధిని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. దీనికి 2025-26 రూ.10వేల కోట్ల కేటాయింపులను ప్రతిపాదించారు. నగరాల్లో సుస్థిరమైన అభివృద్ధి కోసం 2022 నుంచి మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టిపెట్టింది. ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల అభివృద్ధి కోసం అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ (యూఐడీఎఫ్) పేరుతో రూ.10వేల కోట్ల నిధిని ఏర్పాటు చేసింది. గృహ, పట్టణాభివృద్ధి శాఖకు రూ. 82,576.57 కోట్ల నుంచి రూ.96,777 కోట్లకు నిధులు పెంచింది. నగరాల సుస్థిర అభివృద్ధిపై దృష్టిపెట్టడం ఆహ్వానించదగ్గ పరిణామమని ఢిల్లీ స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రొఫెసర్, పట్టణాభివృద్ధి నిపుణుడు పీఎస్ఎన్ రావు పేర్కొన్నారు.

## కీలక పథకాలకు కేటాయింపులు

(రూ. కోట్లలో)

## వచ్చే వారమే కొత్త ఆదాయపన్ను బిల్లు!

**'న్యాయ' స్ఫూర్తికి ప్రతిరూపం**
**నిర్మలా సీతారామన్**

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: కొత్త ఆదాయపన్ను బిల్లును వచ్చే వారమే పార్లమెంటులో ప్రవేశ పెట్టనున్నట్టు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశ పెట్టిన అనంతరం.. శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ఈ కొత్త బిల్లు న్యాయ స్ఫూర్తికి ప్రతిబింబంగా ఉంటుందన్నారు. బడ్జెట్ ప్రసంగంలో కూడా.. భారతీయ దండ సంహిత స్థానంలో భారతీయ న్యాయ సంహితను తీసుకువచ్చామని పేర్కొన్న నేపథ్యంలో కొత్త ఆదాయ పన్ను చట్టంలో భారీ మార్పులు చేసినట్టు తెలిపారు. 'ముందు విశ్వసించు- తర్వాత పరిశీలించు' అనే విధానంతో ఈ బిల్లును ముందుకు తీసువెళ్తామని పేర్కొన్నారు. 1961 నాటి ఆదాయ పన్ను చట్టం స్థానంలో దీనిని తీసుకువస్తున్నామన్నారు. "కొత్త బిల్లును చాలా సరళతరం చేశాం. ప్రస్తుత చట్టంతో పోల్చుకుంటే అధ్యాయాలు, పదాలు వంటివాటిని సగానికిపైగా తగ్గించాం. కొత్త బిల్లును అర్థం చేసుకోవడం చాలా తేలిక. పైగా వివాదాలు, వ్యాజ్యాలు కూడా తగ్గుముఖం పడతాయి" అని మంత్రి తెలిపారు. ఆదాయ పన్ను చెల్లింపులకు సంబంధించి అనేక సంస్కరణలు తీసుకువచ్చామన్నారు. తాజాగా కొత్త ఆదాయపన్ను బిల్లును వచ్చే వారమే సభలో ప్రవేశ పెట్టనున్నట్టు తెలిపారు. "ఎలాంటి ఇబ్బంది లేకుండానే ఈ బిల్లు ఆమోదం పొందుతుందని భావిస్తున్నా. ఈ బిల్లును స్థాయీ సంఘానికి కూడా పంపనున్నాం" అని నిర్మలా సీతారామన్ వివరించారు. కాగా, ఈ కొత్త బిల్లుపై 6,500 మంది స్టేక్ హోల్డర్ల నుంచి వచ్చిన అభిప్రాయాలను పరిశీలించారు.

# 12.75 లక్షల దాకా.. పన్ను లేదు!

## వేతనజీవులకు భారీ ఊరట

**పాత పన్ను విధానం జోలికే పోని నిర్మల**
**కొత్త విధానంలో ఉన్న శ్లాబుల పెంపు**

**పన్ను రిబేటు పరిమితి పెంపుతో భారీగా లబ్ధి..**
**రూ.12.75 లక్షలకు మించి ఒక్కరూపాయిఎక్కువ ఆదాయం ఉన్నా రూ.4 లక్షల నుంచీ పన్ను**
**ఈ సవరింపులతో సర్కారుకు రూ.లక్ష కోట్ల మేర ప్రత్యక్ష పన్నుల ఆదాయం తగ్గుతుందన్న ఆర్థికమంత్రి**
**పన్ను మినహాయింపు పరిధిలోకి మరో కోటిమంది!**
**ఇకపై రెండో గృహానికీ పన్ను ప్రయోజనాలు .. ఎన్‌పీఎస్ వాత్సల్య కింద రూ.50 వేల మినహాయింపు**

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: ఆదాయపన్ను పరిమితి పెంపుపై కళ్లు కాయలు కాచేలా వేచి చూస్తున్న వేతనజీవులు, మధ్యతరగతి వర్గాలకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఎట్టకేలకు తీపి కబురు చెప్పారు. మూలధన లాభాల వంటి ప్రత్యేక పన్ను రేటు వర్తించే ఆదాయాలు మినహా రూ.12 లక్షల వార్షిక ఆదాయం ఉన్నవారు కొత్త విధానం ప్రకారం అసలు పన్నే చెల్లించాల్సిన పని లేకుండా వెసులుబాటు కల్పించారు. ఆ ఆదాయానికి రూ.75 వేల ప్రామాణిక తగ్గింపును కూడా కలుపుకొంటే.. రూ.12.75 లక్షల దాకా పన్ను చెల్లించక్కర్లేదు సరికదా.. వారికి ప్రస్తుత విధానంతో పోలిస్తే పన్ను రిబేటు రూపంలో అత్యధికంగా రూ.80 వేల మేర ఆదాయపన్ను లబ్ధి చేకూరుతుంది. అయితే, ఈ కొత్త పన్ను శ్లాబులు 2025-26 ఆర్థిక సంవత్సరం నుంచి అమల్లోకి వస్తాయి. కాగా.. కొత్త పన్ను విధానాన్ని ఇంత భారీగా సవరించిన నిర్మలమ్మ.. పాత పన్ను విధానం జోలికే పోకపోవడం గమనార్హం. ప్రజల ఆకాంక్షలకు స్పందించి తాము తీసుకున్న మధ్యతరగతి ప్రజలపై పన్ను భారాన్ని గణనీయంగా తగ్గిస్తుందని.. వారి చేతుల్లో ఎక్కువ డబ్బు ఉండేలా చేస్తుందని ఆమె పేర్కొన్నారు. పన్ను రిబేటు పరిమితిని ఇంతగా పెంచడం వల్ల మరో కోటి మంది ప్రజలు పన్ను చెల్లించాల్సిన అవసరం ఉండదని.. ఫలితంగా సర్కారుకు రూ.లక్ష కోట్ల మేర ప్రత్యక్ష, రూ.2600 కోట్ల మేర పరోక్ష పన్నుల ఆదాయం తగ్గుతుందని వివరించారు. ప్రజల చేతిలో ఉండే ఈ డబ్బు.. గృహవినియోగాన్ని, పొదుపును, పెట్టుబడులను పెంచుతుందని ఆమె పేర్కొన్నారుగానీ.. ప్రజలు ఎంత పొదుపు చేసినా కొత్త పన్ను విధానం ప్రకారం ఎలాంటి మినహాయింపులూ వర్తించవు కాబట్టి చాలా మంది ఆ డబ్బును ఖర్చు చేయడానికే వినియోగిస్తారని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

### ఆదాయం రూ.12 లక్షలు దాటితే?

ఆర్థిక మంత్రి తాజా ప్రతిపాదన ప్రకారం వార్షిక సంపాదన రూ.12 లక్షల వరకూ పన్ను లేదు సరే.. అంతకుమించి ఆదాయం వస్తే? అప్పుడు ఆ ఆదాయంలో మొదటి రూ.4 లక్షల వరకూ ఎలాంటి పన్నూ చెల్లించక్కర్లేదు. రూ.4,00,001 నుంచి వివిధ శ్లాబుల ప్రకారం పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ఉదాహరణకు.. కిషోర్ అనే ప్రైవేటు ఉద్యోగి నెల జీతం రూ.లక్ష అనుకోండి. అంటే వార్షిక ఆదాయం రూ.12 లక్షలు కాబట్టి.. కొత్త విధానం ప్రకారం అతడు వచ్చే ఆర్థిక సంవత్సరంలో పైసా పన్ను చెల్లించక్కర్లేదు. ఆ తర్వాత అతడి జీతం రూ.10 వేల మేర పెరిగి.. రూ.1.1 లక్షలు అయ్యిందనుకుంటే.. వార్షిక వేతనం రూ.13,20,000 అవుతుంది. అప్పుడు కొత్త విధానం ప్రకారం.. స్టాండర్డ్ డిడక్షన్ పోను రూ.12.45 లక్షలకు పన్ను కట్టాల్సి వస్తుంది. అందులో మొదటి రూ.నాలుగు లక్షలకూ ఎలాంటి పన్నూ ఉండదు. రూ.4 లక్షల నుంచి రూ.8 లక్షల దాకా 5 శాతం పన్ను, రూ.8 లక్షల నుంచి రూ.12 లక్షల దాకా 10%, మిగిలిన రూ.45 వేలకు 15% పన్ను చొప్పున.. సుంకాలను కలుపుకొని మొత్తం రూ.రూ.26 వేలు కట్టాల్సి వస్తుంది.

### వారికి భారీ లబ్ధి..

భారతీయులకు అలవాటైన 'పొదుపు' నుంచి మళ్లించి.. వారితో ఎక్కువ ఖర్చు పెట్టించడమే లక్ష్యంగా 2020-21 ఆర్థిక సంవత్సరం నుంచి నిర్మలా సీతారామన్ కొత్త పన్ను విధానాన్ని తెచ్చిన సంగతి తెలిసిందే. అయితే, పాత పన్ను విధానంలో లభించే మినహాయింపుల కారణంగా చాలా మంది దానికే అంటిపెట్టుకుని ఉండడంతో.. వారిని కొత్త విధానం వైపు మళ్లించేందుకు ఆమె ఆ తర్వాతి సంవత్సరాల్లో రకరకాల ప్రయోగాలు చేశారు. అందులో భాగంగానే గత ఏడాది సైతం కొత్త పన్ను విధానంలో శ్లాబుల సంఖ్యను మార్చారు. పన్ను కట్టక్కర్లేని ఆదాయ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.7 లక్షలకు పెంచేశారు. ఇప్పుడా పన్ను శ్లాబులను ఏడుకు పెంచారు. అలాగే.. ప్రస్తుతం అమల్లో ఉన్న కొత్త పన్ను విధానం ప్రకారం రూ.15 లక్షలకు మించి ఆదాయం ఉన్నవారు 30% పన్ను చెల్లించాలి. నిర్మల తాజాగా 30% పన్ను చెల్లించాల్సిన పరిమితిని ఏకంగా రూ.24 లక్షలకు పెంచుతూ ప్రతిపాదన చేశారు. అంతేకాదు.. రూ.16 లక్షల నుంచి రూ.20 లక్షల శ్లాబు (20% పన్ను), రూ.20 లక్షల నుంచి రూ.24 లక్షల శ్లాబులను (25% పన్ను) కూడా అందుబాటులోకి తెచ్చారు. కాబట్టి రూ.15 లక్షల నుంచి రూ.24 లక్షలలోపు వార్షికాదాయం ఉన్నవారికి కొత్త పన్ను విధానం ప్రకారం భారీగా లబ్ధి చేకూరనుంది. పాత పన్ను విధానంలో శ్లాబులను యథాతథంగా ఉంచిన నిర్మలమ్మ.. ఆ విధానంలో ఉన్నవారికి ఒకే ఒక్క ఊరట కల్పించారు. నేషనల్ పెన్షన్ స్కీమ్‌లో పొదుపుచేస్తే లభించే పన్ను ప్రయోజనాలను.. ఎన్‌పీఎస్ వాత్సల్యలో జమ చేసేవారికీ కల్పించాలనే ప్రతిపాదన చేశారు. తల్లిదండ్రులు, లేదా సంరక్షకులు పిల్లల కోసం ఎన్‌పీఎస్ ఖాతాలు ప్రారంభించే అవకాశం కల్పించే పథకమే ఈ 'ఎన్‌పీఎస్ వాత్సల్య'. 2024 సెప్టెంబరులో ఈ పథకం ప్రారంభమైంది. దీనికింద తల్లిదండ్రులు/సంరక్షకులు పిల్లల పేరిట ఏడాదికి కనీసం రూ.1000 జమ చేయవచ్చు. గరిష్ఠ పరిమితి లేదు. ఆ పిల్లలకు 18 సంవత్సరాలు వచ్చాక ఆ ఖాతా పూర్తిగా వారి పేరిట మారుతుంది. తాజాగా నిర్మలా సీతారామన్ చేసిన ప్రతిపాదన ప్రకారం ఈ పథకంలో చేసే 'జమ'లకు రూ.50 వేల దాకా పన్ను మినహాయింపు పొందొచ్చు.

### రెండో ఇంటికీ..

ప్రస్తుత నిబంధనల ప్రకారం.. రెండు ఇళ్లు ఉన్నవారు వాటిలో ఒక ఇంటిని మాత్రమే సెల్ఫ్ ఆక్యుపైడ్ (స్వీయ ఆక్రమిత) నివాసంగా చూపే అవకాశం ఉంది. రెండో ఇంటిని అద్దెకు ఇవ్వకున్నా.. ఇచ్చినట్టుగా భావించి ఆ నోషనల్ అద్దె ఆదాయంపై పన్ను కట్టాల్సి వచ్చేది. కానీ, వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి రెండో ఇంటిని కూడా తాము నివాసం ఉంటున్న ఇల్లుగా క్లెయిమ్ చేసుకుని పన్ను ప్రయోజనాలను పొందే వీలు నిర్మలా సీతారామన్ కల్పించారు. ఉదాహరణకు హైదరాబాద్‌లో సొంత ఇంటిలో నివాసం ఉండే రామారావుకు.. విజయవాడలోనూ మరో ఇల్లు ఉంది. అందులో అతడి తల్లిదండ్రులు నివాసం ఉంటారు. ప్రస్తుత నిబంధనల ప్రకారం విజయవాడ ఇంటిని అద్దెకు ఇచ్చినట్టుగా భావించి దానిపై అతడు పన్ను చెల్లించాల్సి వచ్చేది. ఇది అతడిపై భారమే. కానీ, నిర్మలా సీతారామన్ శనివారం బడ్జెట్‌లో చేసిన కొత్త ప్రతిపాదన ప్రకారం అతడు ఆ ఇంటిని కూడా తాను నివాసం ఉండే ఇల్లుగానే పేర్కొనవచ్చు. నోషనల్ అద్దెపై పన్ను చెల్లించాల్సిన పని లేదు. అలాగే. పన్ను చెల్లింపుదారులు తమ రిటర్నుల్లో మార్పుచేర్పులు చేసి, సవరించిన రిటర్నులు దాఖలు చేయడానికి ప్రస్తుతం ఉన్న రెండేళ్ల కాలపరిమితిని నాలుగేళ్లకు పెంచుతున్నట్టు నిర్మల పేర్కొన్నారు. సవరించిన రిటర్నుల దాఖలుకు అవకాశం కల్పిస్తూ తాము తీసుకున్న నిర్ణయం సత్ఫలితాన్నిచ్చిందని.. ఇప్పటిదాకా దాదాపు 90 లక్షల మంది పన్ను చెల్లింపుదారులు స్వచ్ఛందంగా తమ రిటర్నులను సవరించి, అదనపు పన్నులను చెల్లించారని ఆమె వివరించారు.



పన్ను మినహాయింపును ప్రకటించిన సమయంలో బల్ల గుద్ది హర్షం వ్యక్తం చేస్తున్న ప్రధాని మోదీ

### పాత పన్ను విధానంలో శ్లాబులు

| ఆదాయం | పన్ను % |
|---|---|
| రూ.0-2.5 లక్షలు | 0 |
| రూ.2.5-5 లక్షలు | 5 |
| రూ.5-10 లక్షలు | 20 |
| రూ.10 లక్షల పైన | 30 |

## పాతదా? కొత్తదా?

కొత్త పన్ను విధానం ప్రకారం ఏకంగా రూ.12.75 లక్షల దాకా ఎలాంటి పన్నూ పడదంటూనే.. ఆదాయం అంతకు మించితే మళ్లీ రూ.4 లక్షల నుంచీ వివిధ శ్లాబుల ప్రకారం పన్ను పడుతుందని ఆర్థిక మంత్రి ప్రకటించడంతో చాలా మంది వేతన జీవులు డైలమాలో పడ్డారు! తమకు వస్తున్న జీతం ప్రకారం పాత పన్ను విధానం మంచిదా? లేక కొత్త పన్ను విధానానికి వెళ్తే మేలా? తేల్చుకోలేక సతమతమవుతున్నారు. నిజానికి దేశవ్యాప్తంగా పన్ను రిటర్నులు దాఖలు చేసేవారిలో దాదాపు 71 శాతం మంది ఇప్పటికే కొత్త పన్ను విధానానికి మారినట్టు గణాంకాలు చెబుతున్నాయి. ఇప్పుడు పన్ను పరిమితిని ఏకంగా రూ.12 లక్షలకు పెంచేయడం, పన్ను శ్లాబులను కూడా పెంచడంతో ఇకపై మరింత మంది ఈ విధానం వైపు మొగ్గుచూపుతారని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే, పెద్ద మొత్తంలో సేవింగ్స్ లేనివారికి, పిల్లల స్కూల్ ఫీజులు, గృహరుణాలు వంటివి లేనివారికి కొత్త పన్ను విధానం మంచిదని.. గరిష్ఠంగా తగ్గింపులను చూపించుకోగలిగితే మాత్రం ఇప్పటికీ పాత పన్ను విధానమే మెరుగని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు.

| అంశం | పాత విధానం | కొత్త విధానం (ప్రస్తుతం) | బడ్జెట్‌లో ప్రతిపాదించిన కొత్త విధానం |
|---|---|---|---|
| స్థూల ఆదాయం | 8 లక్షలు | 8 లక్షలు | 8 లక్షలు |
| డిడక్షన్స్ | 4 లక్షలు | 7.5 లక్షలు | 0 |
| పన్ను విధించదగ్గ ఆదాయం | 4 లక్షలు | 7.25 లక్షలు | 8 లక్షలు |
| ఆదాయపన్ను | 7,500 | 22,500 | 20,000 |
| రిబేటు (87ఏ ప్రకారం) | 7,500 | - | 20,000 |
| విద్యాసెస్సు | - | 900 | - |
| చెల్లించే పన్ను | - | 23,400 | - |
| **స్థూల ఆదాయం** | **13 లక్షలు** | **13 లక్షలు** | **13 లక్షలు** |
| డిడక్షన్స్ | 4.5 లక్షలు | 75,000 | 75,000 |
| పన్ను విధించదగ్గ ఆదాయం | 8.5 లక్షలు | 12.25 లక్షలు | 12.25 లక్షలు |
| ఆదాయపన్ను | 82,500 | 85,000 | 25,000 |
| ఆరోగ్య, విద్యా సెస్సు | 3,300 | 3,400 | 1,000 |
| కట్టాల్సిన పన్ను | 85,800 | 88,400 | 26,000 |
| **స్థూల ఆదాయం** | **15 లక్షలు** | **15 లక్షలు** | **15 లక్షలు** |
| డిడక్షన్స్ | 6.5 లక్షలు | 75,000 | 75,000 |
| పన్ను విధించదగ్గ ఆదాయం | 8.5 లక్షలు | 14.25 లక్షలు | 14.25 లక్షలు |
| ఆదాయ పన్ను | 82,500 | 1,25,000 | 93,750 |
| ఆరోగ్య, విద్యా సెస్సు | 3,300 | 5,000 | 3,750 |
| చెల్లించే పన్ను | 85,800 | 1,30,000 | 97,500 |
| **స్థూల ఆదాయం** | **18 లక్షలు** | **18 లక్షలు** | **18 లక్షలు** |
| డిడక్షన్స్ | 4.5 లక్షలు | 75,000 | 75,000 |
| పన్ను విధించదగ్గ ఆదాయం | 13.5 లక్షలు | 17.25 లక్షలు | 17.25 లక్షలు |
| ఆదాయ పన్ను | 2,17,500 | 2,07,500 | 1,45,000 |
| ఆరోగ్య, విద్యా సెస్సు | 8,700 | 8,300 | 5,800 |
| కట్టాల్సిన పన్ను | 2,26,200 | 2,15,800 | 1,50,800 |
| **స్థూల ఆదాయం** | **20 లక్షలు** | **20 లక్షలు** | **20 లక్షలు** |
| డిడక్షన్స్ | 4.5 లక్షలు | 75,000 | 75,000 |
| పన్ను విధించదగ్గ ఆదాయం | 15.5 లక్షలు | 19.25 లక్షలు | 19.25 లక్షలు |
| ఆదాయ పన్ను | 2,77,500 | 2,67,500 | 1,85,000 |
| ఆరోగ్య, విద్యా సెస్సు | 11,100 | 10,700 | 7,400 |
| కట్టాల్సిన పన్ను | 2,88,600 | 2,78,200 | 1,92,400 |
| **స్థూల ఆదాయం** | **24 లక్షలు** | **24 లక్షలు** | **24 లక్షలు** |
| డిడక్షన్స్ | 4.5 లక్షలు | 75,000 | 75,000 |
| పన్ను విధించదగ్గ ఆదాయం | 19.5 లక్షలు | 23.25 లక్షలు | 23.25 లక్షలు |
| ఆదాయ పన్ను | 3,97,500 | 3,87,500 | 2,81,250 |
| ఆరోగ్య, విద్యా సెస్సు | 15,900 | 15,500 | 11,250 |
| కట్టాల్సిన పన్ను | 4,13,400 | 4,03,000 | 2,92,500 |

### మీకేది మెరుగో ఇక్కడ చూడండి

**సులువుగా లెక్కేసే ఈజీట్యాక్స్ పన్ను కాలుక్యులేటర్**

మనకు వచ్చే వార్షిక ఆదాయం, చూపగలిగే మినహాయింపులు/సేవింగ్స్/తగ్గింపుల ఆధారంగా.. పాత, కొత్త పన్ను విధానాల్లో ఏది ఎంచుకుంటే మనకు ఎక్కువ ఉపయోగమో నులభంగా తెలుసుకునేలా 'ఈజీట్యాక్స్' వెబ్‌సైట్ ఒక పన్ను కాలుక్యులేటర్‌ను రూపొందించింది. ఇదీ ఆ వెబ్ పేజీ చిరునామా.. https://eztax.in/incometaxcalculator (లేదా) ఇక్కడున్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా ఆ పేజీలోకి వెళ్లొచ్చు.

## దేశ భవిష్యత్తుకు ఈ బడ్జెట్ బ్లూప్రింట్

**» వికసిత్ భారత్ దార్శనికతను ఇది ప్రతిబింబిస్తోంది: సీఎం చంద్రబాబు**

అమరావతి, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): 'కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్... సమగ్ర, సమ్మిళిత బ్లూ ప్రింట్. ఇది దేశ సుసంపన్న భవిష్యత్తుకు హామీ' అని సీఎం చంద్రబాబు ప్రశంసించారు. శనివారం ఆయన ఎక్స్ వేదికగా కేంద్ర బడ్జెట్ 2025-26ను స్వాగతిస్తూ స్పందించారు. 'దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అయిన మధ్యతరగతి ప్రజలకు పన్ను ఉపశమనం కలిగిస్తుంది. బడ్జెట్లో మహిళలు, పేదలు, యువత, రైతుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చారు. రాబోయే ఐదేళ్లలో వృద్ధికి ఆరు కీలక రంగాలను గుర్తించి బడ్జెట్ రూపొందించారు. జాతీయ శ్రేయస్సు వైపునకు కీలక అడుగులను ఈ బడ్జెట్ సూచిస్తోంది. ప్రధాని మోదీ వికసిత్ భారత్ దార్శనికతను ప్రతిబింబిస్తోంది. ప్రజానుకూల, ప్రగతిశీల బడ్జెట్‌ను ప్రవేశపెట్టినందుకు కేంద్ర ప్రభుత్వానికి, కేంద్ర ఆర్థిక మంత్రికి అభినందనలు' అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌తో సమ్మిళిత అభివృద్ధి సాకారం

**» రాష్ట్రానికి కొనసాగిన అండదండలు: డిప్యూటీ సీఎం పవన్**

అమరావతి, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): 'దేశ సమ్మిళిత అభివృద్ధి లక్ష్యంతో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. కేంద్ర ప్రభుత్వం శనివారం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను స్వాగతిస్తున్నాం. ఈ బడ్జెట్ మన దేశాన్ని వికసిత్ భారత్ వైపు నడిపించేలా ఉంది. రాజకీయ అవసరాల కంటే దేశం, ప్రజలు ముఖ్యమనే కేంద్ర ప్రభుత్వ సమున్నత దృక్పథం బడ్జెట్లో కనిపించింది' అని జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రధాని మోదీ ఇస్తున్న అండదండలు కేంద్ర బడ్జెట్లోనూ కొనసాగిందని తెలిపారు. పోలవరం సవరించిన అంచనాలకు ఆమోదం తెలపడం మూలంగా రాష్ట్రానికి జీవనాడి అయిన ప్రాజెక్టును వేగంగా పూర్తి చేసే అవకాశం లభిస్తుంది. పోలవరం ప్రాజెక్టుకి రూ.5,936 కోట్లు, బ్యాలెన్స్ గ్రాంటుగా రూ.12,157 కోట్లు ప్రకటించడం శుభపరిణామం. కేంద్రం ఇచ్చిన అవకాశాన్ని సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సద్వినియోగం చేసుకుంటుంది. విశాఖ ఉక్కు పరిశ్రమకి రూ.3,295 కోట్లు కేటాయించడం ద్వారా ఆ ప్లాంట్ పరిరక్షణకు ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోసారి సృష్టంచేశారు. విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు నిధులు ఇవ్వడం ద్వారా పోర్టు సామర్థ్యం పెరుగుతుంది. 2019-24 మధ్య రాష్ట్రం పాలనపరమైన, ఆర్థికపరమైన విధ్వంసాన్ని అనుభవించింది. ఆ విపత్కర పరిస్థితుల నుంచి బయటపడుతున్న తరుణంలో రాష్ట్రానికి అమూల్యమైన ప్రోత్సాహాన్ని ఇస్తున్న ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కు ధన్యవాదాలు' అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. కాగా, సామాన్యులకు, రైతులకు వెన్నుదన్నుగా నిలిచేలా కేంద్ర బడ్జెట్ ఉందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు.




## సామాన్య.. మధ్యతరగతికి మేలు చేసే బడ్జెట్

**» స్టీల్‌ప్లాంట్‌కు రూ.3 వేల కోట్ల కేటాయింపు: శ్రీనివాసవర్మ**

న్యూఢిల్లీ, భీమవరం టౌన్, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): కేంద్ర బడ్జెట్ సామాన్య, మధ్యతరగతి ప్రజలకు మేలు చేసేదిగా ఉందని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ అన్నారు. కేంద్రబడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు సముచిత రీతిలో ప్రాధాన్యం దక్కిందన్నారు. సవరించిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణ వ్యయాన్ని ఆమోదిస్తూ బడ్జెట్‌లో ప్రస్తావన ఉందన్నారు. శనివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలవరం ప్రాజెక్టుకు సవరించిన అంచనా రూ.35,400 కోట్లలో ఇంకా రూ.12 వేల కోట్లు ఇస్తామని బడ్జెట్ స్పష్టం చేసిందన్నారు. జలజీవన్ మిషన్ పనుల పొడగింపుతో రాష్ట్రానికి ప్రయోజనం కలుగుతుందన్నారు. ఉద్యోగులకు రూ.12 లక్షల ఆదాయం వరకు పన్ను మినహాయింపు ఇవ్వడం చరిత్రాత్మక నిర్ణయమన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ 8,400వేల కోట్లు, కొత్త బడ్జెట్‌లో దాదాపు రూ.3 వేల కోట్లు కేటాయింపులు జరిగాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కట్టుబడి ఉందని ఈ బడ్జెట్ నిరూపించిందని చెప్పారు.

## రైతుకు ఊతమిచ్చే బడ్జెట్: మంత్రి అచ్చెన్న

అమరావతి, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): కేంద్ర బడ్జెట్ వ్యవసాయ రంగానికి, రైతాంగానికి మరింత ఊతమిచ్చేలా ఉందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు అన్నారు. 'ఈ బడ్జెట్ ద్వారా ఎన్డీయే సర్కార్ రైతు పక్షపాత ప్రభుత్వమని రుజువైంది. రూ.50,65,345కోట్ల బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి రూ.1,71,437 కేటాయించి, వ్యవసాయ రంగ కేంద్రీకృత బడ్జెట్‌గా నిలిచి రైతుల మన్ననలు పొందింది. కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా రుణ పరిమితిని 3 నుంచి 5లక్షలకు పెంచడం, కాటన్ మిషన్ ఏర్పాటు, జాతీయ విత్తన మిషన్ ఏర్పాటు, మత్స్య సంపద వృద్ధికి, ఆక్వా రైతులకు తోడ్పాటు కల్పించే చర్యలు, కొత్తగా అసోంలో యూరియా ప్లాంట్, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించడం ద్వారా రైతాంగానికి మేలు చేసేలా కేంద్ర బడ్జెట్ ఉంది' అని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాగా, కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా ఉందని రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టుకు, విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు నిధులు కేటాయించిన ప్రధాని మోదీ, ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్‌కు ధన్యవాదాలు తెలిపారు. ప్రజల కొనుగోలు శక్తిని పెంచేలా, యువతకు ఉపాధి అవకాశాలు పెంచేలా, రైతులకు వ్యవసాయాన్ని లాభసాటి చేసేలా కేంద్ర బెడ్జెట్ ప్రవేశపెట్టారని అన్నారు.

రోడ్డు రవాణా, జాతీయ రహదారులకు

## రూ. 2.87 లక్షల కోట్లు

కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖకు 2025-26 ఏడాదికి ప్రభుత్వం రూ.2.87లక్షల కోట్ల బడ్జెట్ కేటాయించింది. 2024-25 ఏడాది కేటాయింపులతో పోలిస్తే ఇది 2.41 శాతం అధికం. ఇక, ఈ బడ్జెట్‌లో జాతీయ రహదారుల సంస్థ, ఎన్‌హెచ్‌ఏఐకు రూ.1878.03 కోట్లు కేటాయించింది. ఎన్‌హెచ్‌ఏఐ అప్పులు తగ్గించేందుకు ఈ చర్యలు తీసుకున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో రూ.3.35లక్షల కోట్లుగా ఉన్న ఎన్‌హెచ్‌ఏఐ అప్పులు.. ఈ ఏడాది మూడో త్రైమాసికం ముగిసే నాటికి రూ.2.76లక్షల కోట్లకు తగ్గాయి.

### అవి ప్రభుత్వ సామర్థ్యానికి మించినవే..

కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించిన అనేక కొత్త పథకాలు, కార్యక్రమాల్లో చాలావరకూ ప్రభుత్వ సామర్థ్యానికి మించినవే. ఈ ప్రకటనలను బిహార్‌లోని 3.2 కోట్ల మంది మధ్యతరగతి పన్ను చెల్లింపుదారులు, 7.65 కోట్ల మంది ఓటర్లు స్వాగతిస్తారు. మిగిలిన భారతావనికి మాత్రం ఆర్థిక మంత్రి ఓదార్పు మాటలు తప్ప ఇంకేమీ దక్కలేదు. నిర్మల బాగా పాత బడిన మార్గంలో నడుస్తున్నారు. 1991, 2004లో కాంగ్రెస్ చేసిన తర హాలో ఆ దారి నుంచి బయటపడటానికి ఆమె ఇష్టపడటం లేదు.

- కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పి.చిదంబరం

## 200 వందే భారత్‌లు

- 17,500 సాధారణ బోగీలు కూడా..

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): రైల్వే శాఖకు రూ.2.52 లక్షల కోట్లు కేటాయించారు. 200 వందే భారత్ రైళ్ల తయారీ, 17,500 సాధారణ బోగీల తయారీ తదితర ప్రాజెక్టులు చేపట్టనున్నారు. "నాలుగైదేళ్లలో పూర్తి చేయనున్న రూ.4.6 లక్షల కోట్ల విలువైన కొత్త ప్రాజెక్టులను కూడా బడ్జెట్‌లో పొందుపర్చాం. ఇందులో కొత్త రైల్వే లైన్లు, డబ్లింగ్, క్వాడ్రప్లింగ్, కొత్త నిర్మాణాలు, స్టేషన్ల పునర్నిర్మాణం- అభివృద్ధి, ఆర్వోబీలు, అండర్ పాస్‌లు వంటి ప్రాజెక్టులు ఉన్నాయి" అని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. స్లీపర్, ఛైర్‌కార్ రెండు రకాల్లోనూ 100 అమృత్ భారత్, 50 నమో భారత్, 200 వందే భారత్ రైళ్లను రాబోయే రెండుమూడేళ్లలో తయారు చేయనున్నట్లు తెలిపారు. అమృత్ భారత్ రైళ్లతో మరిన్ని స్వల్పదూరాల నగరాలను అనుసంధానం చేస్తామన్నారు. ఈ ఏడాది మార్చి 31 నాటికి మన రైల్వేలు మరో రికార్డు సృష్టించనున్నాయని మంత్రి చెప్పారు. ఈ ఏడాది మార్చి 31 నాటికి రైల్వేల్లో 100 శాతం విద్యుదీకరణ పూర్తవుతుందన్నారు.

# జిల్లాకో క్యాన్సర్ కేర్ సెంటర్

### ఈ ఏడాది తొలుత 200 చోట్ల ఏర్పాటు.. మూడేళ్లలో అన్ని జిల్లా ఆస్పత్రుల్లో

- చికిత్సను అందుబాటులోకి తెచ్చేందుకే
- ఐదు సంవత్సరాల్లో 75 వేల మెడికల్ సీట్లు
- ఆరోగ్య శాఖకు రూ.99,858 కోట్లు
- ప్రైవేటుతో కలిసి 'హీల్ ఇన్ ఇండియా'
- వైద్య పర్యాటకం పెంపునకు పెద్దపీట





న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: క్యాన్సర్ రోగుల చికిత్సపై కేంద్రం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వారికి వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు దేశంలోని అన్ని జిల్లా ఆస్పత్రుల్లో మూడేళ్లలో డే కేర్ క్యాన్సర్ సెంటర్లు ఏర్పాటు చేయనుంది. రాబోయే ఆర్థిక సంవత్సరంలోనే 200 సెంటర్లను నెలకొల్పనుంది. ఈ మేరకు బడ్జెట్‌లో ప్రతిపాదించింది. వైద్య పర్యాటకం, భారత్‌లో స్వస్థత (హీల్ ఇన్ ఇండియా) కార్యక్రమాన్ని ప్రైవేటు భాగస్వామ్యంతో ముందుకు తీసుకెళ్తామని ప్రకటించింది. ఈ మేరకు వైద్య వసతుల సామర్థ్యం పెంపుతోపాటు వీసా నిబంధనలు సరళతరం చేయనుంది. మరోవైపు వైద్య విద్య చదవాలనుకునే వారికి శుభవార్త చెప్పింది. ఐదేళ్లలో 75 వేల సీట్లను అందుబాటులోకి తీసుకురానుంది. వచ్చే ఏడాది నుంచి కనీసం 10 వేల సీట్లను పెంచనున్నట్లు బడ్జెట్‌లో పేర్కొంది. ఇక ఆన్‌లైన్ డెలివరీ సంస్థల కార్మికులకు (గిగ్ వర్కర్ల) గుర్తింపు కార్డులు ఇవ్వనున్నారు. వీరందరినీ ఈ శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేయడంతో పాటు ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన (పీఎం-జేఏవై) కింద బీమా కల్పించనున్నారు. దీంతో కోటి మందికి లబ్ధి చేకూరనుంది. మరోవైపు 36 ప్రాణాధార ఔషధాలకు కస్టమ్ డ్యూటీ మినహాయింపు ఇవ్వనున్నట్లు బడ్జెట్‌లో ప్రకటించారు. గ్రామీణ ప్రాంతాల్లోని అన్ని పీహెచ్‌సీలకు భారత్ నెట్ ప్రాజెక్టు కింద ఇంటర్నెట్ కనెక్షన్ ఇవ్వనున్నారు.

*8 కోట్లమంది పైగా చిన్నారులు, కోటిమంది గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందించేందుకు సాక్షం అంగన్‌వాడీ-పోషణ్ 2.0 ను ప్రకటించారు. ఈశాన్య రాష్ట్రాల్లో వెనుకబడిన జిల్లాలకు చెందిన 20 లక్షల మంది కౌమార బాలికలకూ దీనిని వర్తింపజేయనున్నారు.*

### 11 శాతం పెరిగిన కేటాయింపులు

నిరుటి బడ్జెట్‌లో ఆరోగ్య శాఖకు రూ.89,974 కోట్లు ఇవ్వగా.. ఈసారి 11 శాతం పెంపుతో రూ.99,858.56 కోట్లను కేటాయించారు. ఆయుష్ శాఖకు నిధులను రూ.3,497 కోట్ల నుంచి రూ.3,992 కోట్లకు పెంచారు. జాతీయ ఆరోగ్య మిషన్‌కు నిరుడు రూ.36 వేల కోట్లు ఇవ్వగా ఈసారి రూ.37,226 కోట్లు ఇచ్చారు. ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన (ఏబీవీఎం-జేఏవై)కు కేటాయింపును రూ.7,605 కోట్ల నుంచి రూ.9,406 కోట్లకు పెంచారు. జాతీయ టెలీ మెంటల్ హెల్త్ ప్రోగ్రాంకు రూ.79 కోట్లు, నేషనల్ డిజిటల్ హెల్త్ మిషన్‌కు రూ.340 కోట్లు, స్వతంత్ర సంస్థలకు రూ.20,046 కోట్లు, డిల్లీ ఎయిమ్స్‌కు రూ.5,200 కోట్లు, ఐసీఎంఆర్‌కు రూ.3,125 కోట్లు కేటాయించారు.

## పెరిగేవి

స్మార్ట్ మీటర్లు

సోలార్ సెల్స్

విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న పాదరక్షలు

విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న పడవలు

విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న కొన్నిరకాల వస్త్రాలు

పీవీసీ ఫ్లెక్స్ ఫిల్మ్, పీవీసీ ఫ్లెక్స్ షీట్స్, పీవీసీ ఫ్లెక్స్ బ్యానర్

## తగ్గేవి

ప్రాణాలు నిలబెట్టే 36 రకాల క్యాన్సర్ మందులు. మరో 6 రకాల మందులు

# రక్షణ శాఖకు అంతంతే!

## రూ.6.81 లక్షల కోట్ల కేటాయింపులు

- గత ఏడాదితో పోలిస్తే 9% అధికం
- మన జీడీపీలో 1.9% మాత్రమే
- చైనాలో మనకంటే 3 రెట్లు అధికం!
- రక్షణ శాఖ ఆధునికీకరణకు రూ.1.8 లక్షల కోట్లు మాత్రమే..!

**చైనా-భారత్ కేటాయింపులు ఇలా..**

| (రూ. లక్షల కోట్లలో) | జీడీపీ | కేటాయింపులు | శాతం |
|---|---|---|---|
| చైనా | 1,625 | 20.11 | 1.23% |
| భారత్ | 324.11 | 6.8 | 1.9% |

ఓ వైపు చైనా.. మరోవైపు పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లతో ముప్పు పొంచి ఉన్నా.. కేంద్ర బడ్జెట్‌లో రక్షణ శాఖకు కేటాయింపులు అంతంతమాత్రంగానే ఉన్నట్లు నిపుణులు పెదవి విరుస్తున్నారు. నిర్మలమ్మ తాజా బడ్జెట్‌లో రక్షణ శాఖకు రూ.6.81 లక్షల కోట్లను కేటాయించగా వాటిల్లో మిలటరీ మోడ్రనైజేషన్, కొత్త ఫైటర్ జెట్లు, హెలికాప్టర్లు, యుద్ధ నౌకలు, జలాంతర్గాములు, యుద్ధ ట్యాంకులు, ఆర్టిలరీ తుపాకులు, డ్రోన్లు, రాకెట్లు, క్షిపణుల కొనుగోలుకు వెచ్చించనున్నది కేవలం రూ.1.8 లక్షల కోట్లు మాత్రమే..! గత ఏడాదితో పోలిస్తే.. ఈ ఏడాది బడ్జెట్‌లో పెరుగుదల 9%, సవరించిన అంచనాల(రూ.6.41 లక్షల కోట్లు)తో పోలిస్తే 6శాతంగా ఉంది. మొత్తానికి భారత జీడీపీ(రూ.324.11 లక్షల కోట్లు)లో రక్షణ శాఖకు జరిగిన కేటాయింపులు 1.9 శాతంగా ఉన్నాయి. మొత్తం రక్షణ బడ్జెట్‌లో రూ.3.11 లక్షల కోట్లు రెవెన్యూ వ్యయం కాగా.. పింఛన్లకు రూ.1.6 లక్షల కోట్లను కేటాయించారు.

**వెనుకబాటే..!**

చైనాతో పోలిస్తే రక్షణ రంగంలో భారత్ చాలా వెనుకబడి ఉంది. "యుద్ధ విమానాల్లో మనం చాలా వెనకబడి ఉన్నాం. దశాబ్దన్నర క్రితం ఆర్డర్ చేసిన ఫైటర్ జెట్లు ఇంకా రానే లేదు" అంటూ వాయుసేన చీఫ్ ఏపీ సింగ్ ఇటీవలే ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన ఆందోళనకు బలాన్ని చేకూరుస్తూ చైనా ఇటీవల ఆరవ తరానికి చెందిన రెండు ఫైటర్ జెట్లను పరీక్షించింది. మన దగ్గర పరిస్థితిని చూస్తే ఏఎంసీఏ ఐదో తరం యుద్ధ విమానాలు 2035 కల్లా వచ్చే అవకాశాలున్నట్లు ప్రభుత్వం చెబుతోంది. అటు రాఫెల్ విమానాల కొనుగోలు విషయంలో 126 నుంచి 36కు తగ్గించిన ప్రభుత్వం 114 తేజస్‌లపై దృష్టి సారించినా.. అమెరికా నుంచి ఇంజన్ల దిగుమతిలో ఆలస్యంతో ప్రాజెక్టు నత్తనడకన సాగుతోంది. నౌకాదళం విషయానికి వస్తే భారత్ వద్ద యుద్ధ విమానాలను తరలించే నౌక ఒక్కటే ఉండగా రష్యా నుంచి తీసుకున్న మరో యుద్ధ నౌక సమస్యలకు నిలయంగా మారింది. అదే సమయంలో చైనా రెండు క్యారియర్ యుద్ధ నౌకలను వినియోగిస్తుండగా.. మూడోది ఇటీవలే ప్రారంభమైంది. ఆరు క్యారియర్ నౌకలపై చైనా దృష్టి సారించింది. నౌకాదళం విషయంలో చైనా ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉన్నా మనం చాలా వెనకబడి ఉన్నాం. ఇక పదాతిబలగాలకు సంబంధించిన ఆయుధాలు, డ్రోన్లు, యుద్ధ ట్యాంకులు, క్షిపణులపరమైన సంపత్తిని పెంచుకునేందుకు రక్షణ శాఖకు బడ్జెట్ కేటాయింపులు పెరగాలని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మిరా అసెట్స్ షేర్‌ఖాన్ ఉపాధ్యక్షుడు గౌరవ్ దువా ఈ అంశంపై రాయిటర్స్‌తో మాట్లాడుతూ.. మోడ్రనైజేషన్‌కు చాలా తక్కువగా రూ.1.8 లక్షల కోట్లను కేటాయించారని పేర్కొన్నారు.



## రెండోసారి ఆస్తుల నగదీకరణ!

- ఐదేళ్లలో రూ.10 లక్షల కోట్లు లక్ష్యం
- బడ్జెట్‌లో వెల్లడించిన కేంద్రం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: కేంద్ర ప్రభుత్వం రెండోసారి ఆస్తుల నగదీకరణ కార్యక్రమాన్ని ప్రకటించింది. 2025-30 మధ్య ఈ కార్యక్రమాన్ని చేపట్టనుంది. ఐదేళ్లలో ప్రభుత్వ ఆస్తులను నగదీకరించడం ద్వారా రూ.10 లక్షల కోట్ల సాధనే లక్ష్యంగా పెట్టుకున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. దేశంలో కొత్త మౌలిక సదుపాయాల కల్పనకు ఈ సొమ్మును వినియోగించనున్నారు. ఈ ప్రణాళికను విజయవంతంగా అమలు చేసేందుకు గాను నియంత్రణ, ఆర్థిక కార్యకలాపాలను మెరుగుపర్చనున్నట్లు మంత్రి తెలిపారు. తొలిసారి 2021లో ప్రవేశపెట్టిన ఆస్తుల నగదీకరణ విజయవంతమైందని, ఈ కార్యక్రమం ద్వారా రూ.6 లక్షల కోట్ల విలువైన ఆస్తులను గుర్తించినట్లు చెప్పారు. అప్పట్లో తొలి రెండేళ్ల (2021-22, 2022-23)కు రూ.2.5 లక్షల కోట్లు లక్ష్యంగా పెట్టుకోగా.. రూ.2.3 లక్షల కోట్లు సాధించినట్లు తెలిపారు. అలాగే 2023-24లో రూ.1.8 లక్షల కోట్లకు గాను రూ.1.56 లక్షల కోట్లు సాధించినట్లు వివరించారు. తొలి ప్రణాళిక విజయవంతమైన నేపథ్యంలో 2025-30కి గాను రూ.10 లక్షల కోట్లు లక్ష్యంగా రెండోసారి ఆస్తుల నగదీకరణను ప్రారంభిస్తున్నట్లు నిర్మల చెప్పారు. 2023-24లో రోడ్డు రవాణా, జాతీయ రహదారులు, బొగ్గు గనుల శాఖలు ఆస్తుల నగదీకరణ ద్వారా అత్యధికంగా రూ.97 వేల కోట్లు సాధించాయని తెలిపారు.


శీతలీకరించిన ఫిష్ పేస్ట్

లెదర్ చెప్పులు, బూట్లు, బెల్టులు, జాకెట్స్

ఎల్‌ఈడీలు, ఎల్‌ఈడీల్లో వాడే ఓపెన్ సెల్స్

లిథియం-అయాన్ బ్యాటరీలు, లెడ్, జింక్, 12 రకాల క్రిటికల్ మినరల్స్

సముద్ర ఉత్పత్తులు

లేబొరేటరీ కెమికల్స్, కోబాల్ట్ ఉత్పత్తులు

పది, అంతకన్నా ఎక్కువ సీటింగ్ సామర్థ్యం గల మోటారు వాహనాలు
విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న కార్లు, బైక్‌లు

## పేద ఖైదీల కోసం రూ. 5 కోట్లు!

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: జరిమానాలు, బెయిల్ కోసం డబ్బులు కట్టలేక జైళ్లలో మగ్గుతున్న పేద ఖైదీల కోసం కేంద్రం రూ.5 కోట్లు కేటాయించింది. గత బడ్జెట్‌లోనూ ఇందుకోసం రూ.20 కోట్లు కేటాయించింది. అయితే రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు అందులో రూ.కోటి మాత్రమే వినియోగించుకోగలిగాయి. ప్రతి రాష్ట్రం పేద ఖైదీల కోసం ఇబ్బందులు లేకుండా ఈ నిధులను పొందడం కోసం ఓ ప్రత్యేక ఖాతాను తెరవాలని గతంలోనే కేంద్ర హోం శాఖ సూచించింది. జిల్లా స్థాయి ఎంపావర్డ్ కమిటీకి జిల్లా న్యాయ సేవల అథారిటీ, జైలు అథారిటీల సహకారంతో అర్హత కలిగిన ఖైదీల కేసులను పరిశీలించి అవసరమైన జరిమానా లేదా బెయిల్ కోసం డబ్బు అందించే అధికారం ఉంది.

## ఈ ఏడాదీ జనాభా లెక్కలు లేనట్లేనా?

- కేంద్ర బడ్జెట్‌లో స్వల్పంగా కేటాయింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: కేంద్ర బడ్జెట్ కేటాయింపులు చూస్తే ఈ ఏడాది కూడా జనాభా లెక్కలు ఉండకపోవచ్చనే విషయం స్పష్టమవుతోంది. 2025-26 బడ్జెట్‌లో జనాభా లెక్కల కోసం కేవలం రూ. 574.80 కోట్లు మాత్రమే కేటాయించారు. నిజానికి రూ. 12,000 కోట్లకు పైగా ఖర్చుతో 2021లో జనాభా లెక్కలు చేపట్టేందుకు, జాతీయ జనాభా రిజిస్టర్ (ఎన్‌పీఆర్)ను నవీకరించేందుకు 2019లో కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. 2020 ఏప్రిల్ - సెప్టెంబరు మధ్య దానిని పూర్తి చేయాల్సి ఉన్నా.. కోవిడ్ మహమ్మారి కారణంగా ఆ నిర్ణయం వాయిదా పడింది. 2021-22 బడ్జెట్‌లో రూ. 3,768 కోట్లు కేటాయింపుతో పోలిస్తే గతేడాది బడ్జెట్‌లో కేటాయింపులు గణనీయంగా తగ్గిపోయాయి. 2024-25 బడ్జెట్‌లో రూ. 572 కోట్లు మాత్రమే కేంద్ర ప్రభుత్వం కేటాయించింది. ఇక ఈ బడ్జెట్‌లో కూడా నామమాత్రంగా నిధులివ్వడంతో ఈ ఏడాది కూడా జనాభా లెక్కల ప్రక్రియ ముందుకెళ్లే పరిస్థితి లేదని జనాభా లెక్కల అధికారి ఒకరు చెప్పారు. ఈసారి డిజిటల్ విధానంలో జనాభా లెక్కలు నిర్వహించడానికి ఎన్యూమరేషన్ పోర్టల్ సిద్ధం చేశామని, దీనిలో ప్రజలే స్వయంగా వివరాలు నమోదు చేయవచ్చని ఆయన తెలిపారు. ఆ పోర్టల్‌ను అధికారికంగా ఇంకా ప్రారంభించాల్సి ఉందన్నారు.

## 50 పర్యాటక ప్రదేశాల అభివృద్ధి

### రాష్ట్రాల భాగస్వామ్యంతో అమలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 : రాష్ట్రాల భాగస్వామ్యంతో దేశంలోని 50 ప్రధాన పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేయనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. తద్వారా ఉద్యోగ కల్పనతోపాటు ఆయా ప్రాంతాల్లో మౌలిక వసతులు మెరుగవుతాయన్నారు. దీన్ని 'ఉపాధి కోసం పర్యాటకం-వృద్ధికి ఊతం'గా ఆమె పేర్కొన్నారు. పర్యాటక ప్రాంతాలకు వచ్చేందుకు రోడ్లు, ఇతర వసతులను కల్పించేందుకు రాష్ట్రాలకు రుణాలతోపాటు ప్రోత్సాహకాలను ఇవ్వనున్నారు. విదేశీ పర్యాటకుల సంఖ్యను పెంచేందుకు ఈ వీసా సదుపాయంతోపాటు వీసా రుసుం తగ్గింపు కూడా ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. పర్యాటక ప్రాంతాల్లోని హోమ్ స్టేస్ నిర్వాహకులకు ముద్రా రుణాలు, హోటళ్లకు రుణాలు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. దేశంలోని బౌద్ధ వారసత్వ ప్రదేశాలకు రోడ్లు, ఇతర వసతులను కల్పించేందుకూ నిధులు కేటాయించనున్నారు. ప్రైవేటు రంగం భాగస్వామ్యంతో 'హీల్ ఇన్ ఇండియా' పేరిట వైద్య పర్యాటకాన్ని ప్రోత్సహించనున్నారు. ఇందుకు విదేశీ రోగులకు వీసా నిబంధనలు సడలిస్తారు. దేశంలో స్వదేశీ, విదేశీ పర్యాటకుల సంఖ్యను పెంచాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

ఎలక్ట్రానిక్ బొమ్మలు

బంగారు, వెండి నగలు

ఆహార పదార్థాలు, పానీయాల్లో కలిపే సింథటిక్ ఫ్లేవర్స్


పరుపులు



## ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం

ద్రవ్యోల్బణం, నిరుద్యోగ సమస్యలతో దేశం సతమతమవుతుంటే.. కేంద్ర బడ్జెట్‌పై ప్రశంసలు కురిపించడంలో బీజేపీ ప్రభుత్వం బిజీగా ఉంది. ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నమిది. తొమ్మిది వందల ఎలుకలను తిన్న పిల్లి.. తీర్థ యాత్రలకు పోయినట్లు..అన్న సామెతకు ఇది సరిగ్గా సరిపోతుంది.

- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే

## ప్రైవేటీకరణకు పెద్దపీట

బడ్జెట్‌లో ప్రైవేటీకరణకు పెద్దపీట వేస్తున్నట్లు అనిపిస్తోంది. ప్రభుత్వ రంగంలో లాభాలు తెచ్చిపెట్టే బీమా రంగంలో వంద శాతం ఎఫ్‌డీఐలకు అనుమతించడం అందులో భాగమే..! ఆదాయపన్ను విధానంలో మార్పులు, అందులో సవరించిన శ్లాబులు మధ్యతరగతికి ఊరటకలిగించేలా ఉన్నమాట వాస్తవమే అయినా.. ఉద్యోగుల వేతనాలలో మార్పు లేకపోవడం, నిరుద్యోగం వంటి కారణాలతో కొనుగోలు శక్తి తగ్గింది. దాంతో ప్రైవేటు పెట్టుబడులు పెరగడం లేదు. కొత్త పన్ను విధానం వల్ల రూ.7లక్షలకు పైన ఆదాయం ఉన్న వారు కొంత వరకు లబ్ధి పొందినా.. వారి సంఖ్య చాలా తక్కువ. ఉద్యోగ కల్పన మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టడం, దిగువ, పేద వర్గాల ఆదాయ మార్గాన్ని పెంచకుండా ఇలాంటి సంకుచిత చర్యల వల్ల ఒరిగేదేమీ ఉండదు.

- ప్రొఫెసర్ డి.నరసింహారెడ్డి, ఆర్థిక విశ్లేషకుడు



## కీలక రంగాలు.. కేటాయింపులు (రూ. కోట్లలో)

1,71,437 వ్యవసాయం

2,33,211 హోం శాఖ

1,28,650 విద్య

6,81,210 రక్షణ

5,48,649 రవాణా

2,66,817 గ్రామీణాభివృద్ధి

98,311 ఆరోగ్యం

96,777 పట్టణాభివృద్ధి

95,298 ఐటీ, టెలికాం

81,174 విద్యుత్తు

60,052 సాంఘిక సంక్షేమం

# 6 కొత్త పథకాలతో వ్యవసాయం

కిసాన్ క్రెడిట్ కార్డు పరిమితి 5 లక్షలకు పెంపు

వ్యవసాయం 1,71,437 కోట్లు

## పప్పుధాన్యాల్లో స్వయంసమృద్ధి లక్ష్యం.. ఎంత పండిస్తే అంతా కొనేలా స్కీమ్

- 100 జిల్లాల్లో 'ధన ధాన్య కృషి యోజన'
- రైతుల వలసలు తగ్గించేందుకు చర్యలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: వ్యవసాయ రంగానికి ఊతమిచ్చేందుకు కేంద్రం బడ్జెట్‌లో ఆరు కొత్త పథకాలను ప్రకటించింది. పప్పుధాన్యాల ఉత్పత్తిలో 'ఆత్మనిర్భరత' సాధించడం, దిగుమతులకు స్వస్తి పలకడం లక్ష్యంగా కీలక పథకం ప్రవేశపెడుతున్నట్లు తెలిపింది. ఆరేళ్ల పాటు అమలయ్యే 'జాతీయ పప్పుధాన్యాల కార్యక్రమం'లో కంది, మినప, ఎర్ర పప్పులపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తుంది. నాఫెడ్, ఎన్‌సీసీఎఫ్‌తో కాంట్రాక్టు ఒప్పందం చేసుకున్న రైతులు వచ్చే నాలుగేళ్ల పాటు రైతులు ఎంత పండిస్తే అంతా ఆ సంస్థల ద్వారా కొనుగోలు చేస్తుంది. మరో పథకం.. 'ప్రధాన మంత్రి ధన ధాన్య కృషి యోజన'ను 100 జిల్లాల్లో రాష్ట్రాల భాగస్వామ్యంతో అమలు చేయనుంది. తక్కువ ఉత్పాదకత, పరిమితంగా పంటల సాగు, రుణాల చెల్లింపులో వెనుకబడిన జిల్లాలను ఈ పథకానికి ఎంపిక చేస్తారు. దీని ద్వారా ఉత్పాదకత పెంచడం, పంటల మార్పిడి విధానం, కోతల తర్వాత అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో కోటి 70 లక్షల మంది రైతులకు ప్రయోజనం చేకూరుతుందని కేంద్రం పేర్కొంది. వ్యవసాయ పరిశోధనలను ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపిన కేంద్రం... అధిక దిగుబడినిచ్చే, చీడ పీడలను, ప్రతికూల వాతావరణాన్ని తట్టుకునే విత్తనాల అభివృద్ధికి ప్రత్యేక పథకం అమలు చేస్తామని ప్రకటించింది. ఇప్పటికే అభివృద్ధి చేసిన వందకు పైగా కొత్త వంగడాలను వాణిజ్యపరంగా విడుదల చేయడం లక్ష్యంగా నిర్దేశించుకుంది. పత్తి దిగుబడి పెంచేందుకు, మరింత నాణ్యమైన రకాలను ప్రోత్సహించేందుకు ఐదేళ్ల పాటు ప్రత్యేక పథకం అమలు చేస్తామని కేంద్రం తెలిపింది. గ్రామీణ ప్రాంతాల్లో వివిధ అవకాశాలు కల్పించడం, ఉపాధి కోసం వలసలను నిరోధించడానికి సమగ్ర పథకం ప్రవేశపెడతామని ప్రకటించింది. ఈ పథకంలో గ్రామీణ మహిళలు, యువత, చిన్న సన్నకారు రైతులు, భూమి లేని కుటుంబాలపై ప్రత్యేకంగా దృష్టి పెడతామని తెలిపింది. తృణధాన్యాలు, కూరగాయలు, పండ్లు సాగు చేసే రైతులకు గిట్టుబాటు ధర దక్కేందుకు రాష్ట్రాలతో కలిసి సమగ్ర పథకాన్ని అమలు చేస్తామని పేర్కొంది. చేపలు, రొయ్యల పెంపకాన్ని ప్రోత్సహించేందుకు కూడా పథకం ప్రవేశపెడతామని వెల్లడించింది. కిసాన్ క్రెడిట్ కార్డు (కేసీసీ)పై స్వల్ప కాలిక రుణ పరిమితి రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచింది. దీని వల్ల 7.7 కోట్ల మంది రైతులు, పాడి రైతులు, మత్స్యకారులకు లబ్ధి చేకూరుతుందని తెలిపింది. బిహార్‌లో మఖానా (తామరగింజలు) బోర్డు, అస్సోంలో 12.7 లక్షల టన్నుల సామర్థ్యంలో యూరియా ప్లాంటు ఏర్పాటు చేస్తామని ప్రకటించింది.

## స్వామి ఫండ్-2కు 15 వేల కోట్లు

- నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణాల కోసం కేటాయింపు
- మరో లక్ష నివాస సముదాయాల పూర్తికి అవకాశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: మధ్య తరగతి ప్రజల కోసం నిర్మాణం చేపట్టి.. అర్ధంతరంగా నిలిచిపోయిన నివాస సముదాయాలను పూర్తి చేసేందుకు కేంద్రం మరోసారి ఆర్థికసాయం ప్రకటించింది. స్వామి (స్పెషల్ విండో ఫర్ అఫర్డబుల్ అండ్ మిడ్-ఇన్‌కమ్ హౌసింగ్) ఫండ్ కింద ఇందుకోసం రూ.15 వేల కోట్లు కేటాయిస్తున్నట్లు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. స్వామి ఫండ్-2 పేరిట కేటాయిస్తున్న ఈ నిధులతో మరో లక్ష నివాస సముదాయాల నిర్మాణం పూర్తయ్యే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. మధ్య తరగతి ప్రజలు నెలవారీ వాయిదాలు (ఈఎంఐ) చెల్లిస్తూ కొనుగోలు చేసేలా నిర్మాణం చేపట్టి.. ఆర్థిక సమస్యల కారణంగా చిక్కుల్లో పడ్డ నివాస సముదాయాలు, అపార్ట్‌మెంట్లను పూర్తి చేసేందుకు స్వామి ఫండ్‌ను 2019లో ఏర్పాటు చేశారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రూప్ కంపెనీ అయిన ఎస్‌బీఐ క్యాప్ వెంచర్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో దీనిని చేపట్టారు. ఈ ఫండ్ కోసం ప్రభుత్వంతోపాటు బ్యాంకులు, ప్రైవేటు పెట్టుబడిదారులు నిధులు సమకూరుస్తున్నారు. ఈ నిధులతో ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి.. ఆయా లబ్ధిదారులకు అందజేస్తున్నారు.

# అణు విద్యుత్‌కు ఊతం

## రూ. 20వేల కోట్లతో న్యూక్లియర్ ఎనర్జీ మిషన్

2047 నాటికి 100 గిగావాట్ల అణు విద్యుదుత్పత్తి సాధన లక్ష్యం దిశగా అడుగులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: దేశంలో అణు విద్యుత్ ఉత్పత్తికి ఊతమిచ్చే చర్యలకు కేంద్రం ఉపక్రమించింది. రూ.20,000 కోట్లతో న్యూక్లియర్ మిషన్‌ను ఏర్పాటు చేయనుంది. 2047 నాటికి కనీసం 100 గిగావాట్ల అణు విద్యుత్ ఉత్పత్తిని సాధించాలన్న లక్ష్యానికి ఇది దోహదపడనుంది. ఈ లక్ష్యాన్ని చేరుకునేందుకు వీలుగా ప్రైవేటు సంస్థలు భాగస్వాములయ్యేలా అణు ఇంధన చట్టం, సివిల్ లయబిలిటీ ఫర్ న్యూక్లియర్ డ్యామేజ్ యాక్ట్‌లకు సవరణలు చేయనున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా పర్యటనకు వెళ్లనున్న నేపథ్యంలో ఈ చట్టాలకు సంబంధించిన సవరణల ప్రకటన చేసినట్టు తెలుస్తోంది. స్మాల్ మాడ్యులర్ రియాక్టర్స్ (ఎస్ఎంఆర్) పరిశోధన, అభివృద్ధికి రూ.20వేల కోట్లతో న్యూక్లియర్ ఎనర్జీ మిషన్‌ను ఏర్పాటు చేస్తారు. 2033 నాటికి కనీసం ఐదు దేశీయంగా అభివృద్ధి చేసిన ఎస్ఎంఆర్‌లు పని చేయడం ప్రారంభించనున్నాయి. ప్రస్తుతం భారత్ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 462 గిగావాట్లుగా ఉంది. ఇందులో అణు విద్యుత్ వాటా 8 గిగావాట్లుగా ఉంది. 2013-14లో 4,780 మెగావాట్లున్న అణు విద్యుత్‌సామర్థ్యం ప్రస్తుతం 8,180 మెగావాట్లకు చేరుకుంది. అణు విద్యుత్ ప్లాంట్లలో వార్షిక విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 2023-24లో 47,941 మిలియన్ యూనిట్లకు పెరిగినట్లు గత జూలైలో కేంద్రం ప్రకటించింది. గత ఏడాది నవంబరు నాటికి 8 అణు విద్యుత్ ప్లాంట్లలో 24 అణు రియాక్టర్లున్నాయి.

## కేంద్ర ప్రభుత్వం మొత్తం అప్పు 1,81,74,284 కోట్లు (మార్చి 1, 2025 నాటికి)

ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) కేంద్ర ప్రభుత్వం చేయనున్న అప్పు 15,66,452 కోట్లు

వడ్డీ లేకుండా రూ.1.5 లక్షల కోట్ల అప్పులు

మౌలిక సౌకర్యాల కల్పన కోసం కేటాయింపు

# రాష్ట్రాలకు రుణానందం!

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: కేంద్ర ప్రభుత్వం అప్పుల పరంగా రాష్ట్రాలకు ఓ శుభ వార్త చెప్పింది. రూ.1.5 లక్షల కోట్ల వడ్డీలేని రుణాలను రాష్ట్రాలకు ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు బడ్జెట్‌లో కేటాయింపులు చేసింది. 50 ఏళ్లకు గాను ఈ రుణాలు ఇవ్వనుంది. అయితే రాష్ట్రాల్లో మౌలిక సౌకర్యాల కల్పన కోసం మాత్రమే ఈ రుణాలను వినియోగించాల్సి ఉంటుంది. దీంతో రాష్ట్ర ప్రభుత్వాలు తమ మూలధన వ్యయం పెంచుకునేందుకు ప్రోత్సాహం అందించడంతోపాటు దేశ వ్యాప్తంగా మౌలిక సౌకర్యాల అభివృద్ధి సాధ్యమవుతుందని కేంద్రం భావిస్తోంది. ప్రత్యేకించి.. కీలకమైన మౌలిక సౌకర్యాల ప్రాజెక్టులకు నిధులు ఖర్చు చేసేలా, తద్వారా ప్రజలకు అందించే సేవలను మెరుగుపరుస్తూ ఆర్థిక ప్రగతిని సాధించేలా రాష్ట్రాలను ప్రోత్సహించడమన్నదే ఈ రుణాల ముఖ్య ఉద్దేశమని కేంద్రం పేర్కొంటోంది. గత కొన్నేళ్లుగా సాధించిన విజయాలను దృష్టిలో ఉంచుకొని మౌలిక సౌకర్యాలతో కూడిన ప్రగతి లక్ష్యంగా.. పీపీపీ పద్ధతిలో ప్రాజెక్టులు చేపట్టాలని సూచిస్తోంది. ఈ దిశగా ఆయా మంత్రిత్వ శాఖలు పీపీపీ ప్రాజెక్టుల ఏర్పాటుపై దృష్టి పెట్టాలని బడ్జెట్ ప్రసంగంలో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సూచించారు.

# ఆప్‌పై మోదీ ఐటీ గూగ్లీ!

- ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా బడ్జెట్ తీరు
- ఆదాయపన్ను రాయితీకి అసలు కారణమిదే?
- రాజధానిలో అత్యధికులు మధ్యతరగతి వారే
- పన్ను చెల్లింపులో వారికి ఊరట కల్పించి.. ఎన్నికల్లో తమ వైపునకు తిప్పుకొనే వ్యూహం
- ఎన్డీయే పాలిత బిహార్‌పై వరాల వర్షం
- ఏపీలో టీడీపీని సంతృప్తిపరిచే ప్రయత్నం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): ఢిల్లీ అసెంబ్లీకి నాలుగు రోజుల్లో ఎన్నికలు.. కోడ్ రీత్యా ప్రత్యక్షంగా వరాలు ప్రకటించలేని పరిస్థితి. మరోవైపు ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) చేతిలో వరుసగా రెండుసార్లు పరాజయం. ఈ నేపథ్యంలో మూడోసారి ఎట్టి పరిస్థితుల్లోనూ గెలవాలని లక్ష్యంగా పెట్టుకున్న బీజేపీ.. కేంద్ర బడ్జెట్‌నే తమ ఆయుధంగా మార్చుకునే ప్రయత్నం చేసిందా? దేశ రాజధానిలో అధిక సంఖ్యలో ఉండే మధ్య తరగతి ప్రజలను తమవైపు తిప్పుకొనేందుకే ఆదాయ పన్నులో రాయితీ ప్రకటించిందా? అంటే అవుననే అభిప్రాయాలే వ్యక్తమవుతున్నాయి. అంతేకాదు.. రూ.12 లక్షల వరకు పన్ను రాయితీ ప్రకటించడం ద్వారా ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌పై ప్రధాని మోదీ తిరుగులేని గూగ్లీ సంధించారని అంటున్నారు. ఆదాయ పన్ను రాయితీని రూ.10 లక్షలకు పెంచాలని, కేంద్రం మధ్యతరగతిని ఏటీఎంగా భావించకూడదంటూ కేజ్రీవాల్ ఇటీవల వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. అయితే ఇదే సమయంలో కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెడుతుండడాన్ని మోదీ సర్కారు అవకాశంగా మలచుకుంది. కేజ్రీవాల్ డిమాండ్ కన్నా ఎక్కువగానే ప్రయోజనం కల్పిస్తూ నిర్ణయం తీసుకుంది. రూ.12 లక్షల వరకు ఆదాయపన్ను రాయితీ అనేది దేశవ్యాప్తంగా అందరికీ ప్రయోజనం కలిగించేదే అయినా.. ప్రధానంగా ఢిల్లీలో ఉన్న 40 లక్షల మంది పన్ను చెల్లింపుదారులను దృష్టిలో పెట్టుకునే దీనిని ప్రకటించారని రాజకీయ వర్గాలు అంటున్నాయి. 1.55 లక్షల మంది ఓటర్లలో 67 శాతం మధ్యతరగతి వారే అయినందున అసెంబ్లీ ఎన్నికల్లో వారి ఓట్లను ఆకర్షించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నారని చెబుతున్నారు. ఆదాయ పన్ను రూపేణా రూ.1.78 లక్షల కోట్లు చెల్లిస్తున్న ఢిల్లీ వాసులకు ఇది ఊరటే అవుతుందని, ఈ రాయితీతో మధ్యతరగతి ప్రజలు ఢిల్లీలో బీజేపీ వైపే మొగ్గు చూపుతారని ఆ పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

## విద్యుత్ వాహనాలకు దన్ను

విద్యుత్ వాహనాల (ఈవీ)ను మరింతగా ప్రోత్సహించేందుకుగాను ఈవీ బ్యాటరీ తయారీకి అవసర మైన మరో 35 క్యాపిటల్ గూడ్స్‌ను, మొబైల్‌ఫోన్ బ్యాటరీకి సంబంధించిన మరో 28 మూలధన సరుకులను సుంకాల నుంచి మినహాయించారు. దీని వల్ల దేశీయంగా మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రిక్ వాహనాలకు అవసర మైన లిథియం అయాన్ బ్యాటరీల తయారీకి ఊతం లభించనుంది.

కోబాల్ట్ పౌడర్, వేస్ట్, లిథియం అయాన్ బ్యాటరీ తుక్కు, లెడ్, జింక్, మరో 12 కీలక ఖనిజాలపై పూర్తిగా దిగుమతి సుంకం మినహాయింపును ప్రతిపాదించారు. దీనివల్ల దేశీయంగా తయారీకి వీటి లభ్యత పెరిగేందుకు, యువతకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అవకాశం ఏర్పడనుంది.

## ధిల్లీ పోలీసుకూ భారీ కేటాయింపులు..

ఆదాయ పన్ను రాయితీ మాత్రమే కాకుండా ఇతర విషయాలో కూడా బడ్జెట్‌లో ఢిల్లీకి పెద్దపీట వేసేందుకు కేంద్రం ప్రయత్నించింది. దేశ రాజధాని ఢిల్లీకి రూ.1,348 కోట్లు కేటాయించిన ఆర్థిక మంత్రి నిర్మల.. అక్కడ శాంతి భద్రతలను పర్యవేక్షించే పోలీసుకే ప్రత్యేకంగా హోంశాఖ నుంచి రూ.12,259 కోట్లు కేటాయించారు. ఇక ఢిల్లీతోపాటు మరో ఎనిమిది నెలల్లో జరిగే బిహార్ అసెంబ్లీలోనూ ప్రయోజనం పొందడం, ఎన్డీఏ కూటమిలో కీలక భాగస్వామి అయిన ఏపీలోని తెలుగుదేశం పార్టీని సంతృప్తిపరిచేందుకు ఆర్థిక మంత్రి నిర్మల బడ్జెట్‌లో పలు విన్యాసాలు చేశారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఏపీలో విశాఖ ఉక్కు కర్మాగారం, పోలవరం ప్రాజెక్టు, రాజధాని అమరావతి నిర్మాణానికి నిధులతోపాటు విభజన చట్టంలో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ప్రయత్నం చేశారు. బిహార్‌పై మాత్రం అన్ని రాష్ట్రాల కంటే ఎక్కువగా వరాల వర్షం కురిపించారు. అక్టోబరు-నవంబరులో అక్కడ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతుండడంతో ఆ రాష్ట్రానికి నిధుల కేటాయింపులో అధిక ప్రాధాన్యం ఇచ్చారు. దీనిపై కాంగ్రెస్ నేత జయరాం రమేశ్ స్పందిస్తూ.. ఇది కేంద్ర ప్రభుత్వ బడ్జెట్టా? లేక బిహార్ ప్రభుత్వ బడ్జెట్టా? అని ప్రశ్నించడం గమనార్హం.

## సబ్సిడీల్లో దేనికెంత? (రూ.కోట్లలో)

| | 2023-24 | 2024-25 | 2025-26 |
|---|---|---|---|
| ఆహారం | 2,11,814 (వాస్తవ) | 1,97,420 (సవరించిన | 2,03,420 (బడ్జెట్ అంచనా) |
| ఎరువులు | 1,88,292 (వాస్తవ) | 1,71,299 (సవరించిన | 1,67,887 (బడ్జెట్ అంచనా) |
| పెట్రో ఉత్పత్తులు | 12,240 (వాస్తవ) | 14,700 (సవరించిన | 12,100 (బడ్జెట్ అంచనా) |

రూ. కోట్లలో

| | |
|---|---|
| 2023-24 (వా.గ) | 10,63,872 |
| 2024-25 (స.అ.) | 11,37,940 |
| 2025-26 (బ.అ.) | 12,76,338 |




# త్వరలో తల్లికి వందనం

## అన్నదాత సుఖీభవకూ నిధులు

- చెప్పినదాని కంటే ఎక్కువే చేసి చూపిస్తాం
- పేదల సేవ సభలో చంద్రబాబు ప్రకటన
- అన్నమయ్య జిల్లా సంబేపల్లెలో పింఛన్ల పంపిణీ

రాయచోటి, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): గోదావరి-బనకచర్ల అనుసంధానంతో రాయలసీమలోని ప్రతి ఎకరానికీ నీరు అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రతనాల రాయలసీమను చేసి చూపిస్తామని తెలిపారు. దీనికోసం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఉద్యాన, వ్యవసాయ రంగాలను మేళవిస్తామని చంద్రబాబు తెలిపారు. "గత ప్రభుత్వం సాగునీటి రంగాన్ని నిర్వీర్యం చేసింది. 2019లో మేం తిరిగి అధికారంలోకి వచ్చి ఉంటే.. ఏడాదిలోనే హంద్రీనీవా సుజల స్రవంతిని పూర్తి చేసేవాళ్లం. జగన్ ప్రభుత్వం ఐదేళ్లలో ఈ ప్రాజెక్టు కోసం పైసా ఖర్చు చేయలేదు. దీంతో ఈ ప్రాంతం ఎడారిలాగా మారిపోయింది. త్వరలోనే తంబళ్లపల్లె నుంచి శ్రీనివాసపురం రిజర్వాయర్‌కు ఒక కాలువ వస్తుంది. వీలైనంత త్వరలో టెండర్లు పూర్తి చేసి ప్రాజెక్టును పూర్తి చేస్తాం" అని చంద్రబాబు పేర్కొన్నారు. పేదల సేవలో.... కార్యక్రమంలో భాగంగా శనివారం అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం సంబేపల్లె మండలంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లను లబ్ధిదారుల ఇంటికే వెళ్లి స్వయంగా అందించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసి ప్రజావేదిక కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. ఆయన ఏమన్నారంటే..

### పేదరికం లేని రాష్ట్రమే లక్ష్యం

"2047 నాటికి పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం. ఐదేళ్ల విధ్వంసకర పాలనతో రాష్ట్రం సర్వనాశనం అయింది. అప్పటి పాలకులు రాష్ట్రాన్ని అడవిపందుల్లా దోచుకుతిన్నారు. రూ.10లక్షల అప్పు నెత్తిన పెట్టి పోయారు. వ్యవస్థలను గాడిలో పెడుతూ.. ఏడు నెలల్లోనే.. ఏడు లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చాం. గత ప్రభుత్వం పెట్టిన రూ.22,252 కోట్ల బకాయిలు చెల్లించాం. నాలెడ్జ్ పెంచుకుని కష్టపడి పని చేస్తే ఆకాశమే హద్దుగా ఎదగవచ్చు. నా మాటను నమ్మినవాళ్లు బాగుపడ్డారు"

"యువగళం పాదయాత్ర సమయంలో లోకేశ్ ఆలోచనల నుంచి వచ్చిందే వాట్సాప్ గవర్నెన్స్. దీని ద్వారా పౌరులకు 161 ప్రభుత్వ సేవలు అందిస్తున్నాం. అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించాం. ఇంట్లో ఎందరు పిల్లలుంటే, అందరికీ తల్లికి వందనం త్వరలో అందిస్తాం. కేంద్రం ఇచ్చే నిధులను కలుపుకొని అన్నదాత సుఖీభవ కింద మేనెల నుంచి రూ.20వేలు ఇస్తాం. చెప్పినదాని కంటే ఎక్కువే చేసి చూపిస్తాం. ప్రజల రుణం తీర్చుకుంటాం" - సీఎం చంద్రబాబు

### వర్క్ ఫ్రమ్ హబ్‌గా మారుస్తాం

సార్వత్రిక ఎన్నికల్లో ఇంటి నుంచి పనిచేసే విధానాన్ని ఒక నినాదంగా ప్రచారం చేశాం. కో వర్కింగ్ స్పేస్, వర్క్ ఫ్రమ్ హోమ్‌తో మానవవనరుల సమర్థ వినియోగం జరుగుతుంది. భవిష్యత్తులో చిన్న పట్టణాలు, గ్రామాల్లో ఉన్న వారికి శిక్షణ అందించి అవకాశాలు కల్పిస్తాం"

### నాడు ఐటీ.. నేడు ఏఐ

"ఒకప్పుడు నేను ఐటీని ప్రోత్సహించాను. అప్పుడు ఎవరికీ ఐటీ అంటే తెలియదు. హైటెక్ సిటీ కట్టేందుకు చాలా కష్టపడ్డాను. హైటెక్ సిటీ చూశాక యువతకు బాగా చదువుకోవాలనే ఆశ పుట్టింది. 9 ఏళ్లలో 300 ఇంజనీరింగ్ కాలేజీలు తెచ్చాను. ఆ కాలేజీలలో యువత చదువుకున్నారు. నేడు అమెరికా పౌరుల తలసరి ఆదాయం.. 60వేల డాలర్లు ఉంటే.. అక్కడి మన తెలుగువారి తలసరి ఆదాయం రూ.లక్షా 20వేల డాలర్లగా ఉంది"

### రాష్ట్రాభివృద్ధికి కేంద్ర సహకారం

"వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి కేంద్రం ఆక్సిజన్ అందిస్తోంది. పోలవరానికి 12వేల కోట్లు మంజూరు చేశారు. అమరావతి, విశాఖ, కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక పార్కులకు నిధులు కేటాయించారు. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తిచేస్తాం. ఒకప్పుడు హైదరాబాద్‌ను అభివృద్ధి చేశాం. ఇప్పుడు అమరావతిని అభివృద్ధి చేస్తున్నాం. నన్ను నమ్మి 35వేల ఎకరాలను రైతులు ఒకపైసా తీసుకోకుండా ఇచ్చారు. అమరావతి దేవతల రాజధాని. దేవేంద్రుడు పాలించిన రాజధాని పేరు అమరావతి. నేను రాజధానికి శ్రీకారం చుడితే..వైసీపీ ప్రభుత్వంలో మూడుముక్కలాట ఆడారు. శ్మశానం అని దిగజారి మాట్లాడారు"

సంబేపల్లెలోని సంతగేటు కాలనీలో దివ్యాంగుడు గోళ్ల చలపతి ఇంటికి వెళ్లి పెన్షన్ అందజేసి అతడితో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

### ఇంటికెళ్లి స్వయంగా పింఛన్ ఇచ్చి...

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి నెలా ఒక జిల్లాకు వెళ్లి స్వయంగా ముఖ్యమంత్రే పెన్షనర్ల చేతికి డబ్బులు అందిస్తున్నారు. శనివారం ఆయన రాయచోటి మండల కేంద్రమైన సంబేపల్లెలోని సంతగేటు కాలనీలో గోళ్ల చలపతి అనే వికలాంగ యువకుడికి పెన్షన్ అందజేశారు. ఇతనికి తండ్రి చనిపోయాడు. తల్లి కువైట్‌లో ఉంది. అమ్మమ్మ సంరక్షణలో చలపతి ఉన్నాడు. ఇతనికి బ్యాటరీ ట్రైసైకిల్ ముఖ్యమంత్రి అందజేశారు. అనంతరం కొప్పుల మంగమ్మ అనే 82 వృద్ధురాలి ఇంటికి వెళ్లి పెన్షన్‌ను అందజేశారు. ఆమె కూతురు....ఇద్దరూ చనిపోయారు. కొడుకు బిడ్డ మంగమ్మ దగ్గరే చదువుకుంటోంది. పెన్షన్ డబ్బు చాలా ఆదుకుంటోందని ఆమె పేర్కొన్నారు. తనకు ఇల్లు లేదని ఆమె చెప్పడంతో.. అప్పటికప్పుడే మంజూరు చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె మనుమరాలికి పెన్షన్ మంజూరు చేశారు. సూర్యఘర్ కింద ఉచితంగా సోలార్ విద్యుత్ యూనిట్, దీపం-2 కింద ఉచిత గ్యాస్ కనెక్షన్ మంజూరు చేశారు. అనంతరం సీఎం చేతుల మీదుగా.. ఆరు ఆటోలను పంపిణీ చేశారు. సంబేపల్లె మండలంలో పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన మావోయిస్టుల మృతదేహాలను వ్యాన్‌లో బీజాపూర్ హెడ్ క్వార్టర్‌కు తరలిస్తున్న దృశ్యం

# ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

## 8 మంది మావోయిస్టులు మృతి

- భారీగా ఆయుధాలు లభ్యం
- కొనసాగుతున్న కూంబింగ్

చింతూరు, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఘటనలో 8మంది మావోయిస్టులు మృతి చెందారు. మృతుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉన్నట్లు పోలీసు వర్గాలు చెబుతున్నాయి. బీజాపూర్ జిల్లా గంగులూర్ పోలీస్‌స్టేషన్ పరిధి తోడ్కా అటవీ ప్రాంతంలో పశ్చిమ బస్తర్ డివిజన్ ఏరియా కమిటీకి చెందిన మావోయిస్టులు గుమిగూడి ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. వెనువెంటనే వెయ్యిమందికి తగ్గకుండా డిస్ట్రిక్ రిజర్వ్ గార్డ్, స్పెషల్ టాస్క్ ఫోర్స్, సెంట్రల్ రిజర్వు ఫోర్స్, కోబ్రా 202 బలగాలు సంయుక్తంగా కూంబింగ్‌కు బయలుదేరాయి. మావోయిస్టులు గుమిగూడి ఉన్న ప్రదేశానికి చేరుకున్న బలగాలు వారికి మూడు వైపులా కేంద్రీకరించి కాల్పులకు దిగారు. దీంతో ఇరుపక్షాల మధ్య కాల్పులు జరిగాయి. శుక్రవారం ఉదయం మొదలైన ఆపరేషన్ శనివారం సాయంత్రానికి కూడా కొనసాగుతూనే ఉంది. ఇప్పటికే బలగాలు 8మంది మావోయిస్టుల మృతదేహాలు కనుగొన్నాయి. వాటితోపాటు అక్కడ పడిఉన్న పేలుడు సామగ్రి, తుపాకీలు స్వాధీనం చేసుకున్నాయి. ఆపరేషన్‌కు వెళ్లిన బలగాల్లో కొందరు మావోయిస్టుల మృతదేహాలను బీజాపూర్‌కు తరలించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు పోలీసు ఉన్నతాధికారులు సమీక్షిస్తున్నారు.

## బిహార్‌కు పుల్లు... ఏపీకి నిల్లు: షర్మిల

అమరావతి, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): బడ్జెట్‌లో బిహార్‌కు పుల్లు, ఏపీకి నిల్లు' అని మోదీ ప్రభుత్వం తేల్చిచెప్పిందని పీసీసీ అధ్యక్షురాలు షర్మిల అసంతృప్తి వ్యక్తం చేశారు. 'ఇది బిహార్ ఎన్నికల బడ్జెట్‌లా ఉంది. ఎన్డీయే భాగస్వామ్య పక్షంలో 12మంది ఎంపీలు ఉన్న నితీశ్ కుమార్ ప్రభుత్వానికి ప్రధాని వత్తాసు పలుకుతున్నారు. 21మంది ఎంపీలతో పెద్దన్న పాత్ర వహిస్తున్న చంద్రబాబుకు చిప్ప చేతిలో పెట్టాడు. రాష్ట్రానికి తీరని ద్రోహం చేశారు. ఇంత అన్యాయం జరిగినా ఈ బడ్జెట్‌ను ప్రగతిశీల బడ్జెట్‌గా చంద్రబాబు పేర్కొనడం హాస్యాస్పదం' అని షర్మిల మండిపడ్డారు.

## దేశ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే బడ్జెట్: పురందేశ్వరి

రాజమహేంద్రవరం అర్బన్, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): కేంద్ర బడ్జెట్ కోట్లాది మంది దేశ పౌరుల ఆకాంక్షలను నెరవేరుస్తుందని ఎంపీ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. శనివారం బడ్జెట్‌పై ఆమె స్పందిస్తూ ఆర్థికాభివృద్ధిని, దేశాభివృద్ధిని ప్రోత్సహించేలా బడ్జెట్ రూపొందించారన్నారు. మధ్యతరగతి ప్రజలకు ఊరటనిచ్చేలా వృద్ధిని ప్రోత్సహించే విధంగా బడ్జెట్ ఉందని సంతోషం వ్యక్తం చేశారు.

## కార్పొరేట్లకు మేలు చేసే బడ్జెట్: లెఫ్ట్ నేతలు

నెల్లూరు వైద్యం, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): కేంద్ర బడ్జెట్ పూర్తిగా కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉందని సీపీఎం, సీపీఐ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల్లూరులో సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు మాట్లాడుతూ పారిశ్రామికవేత్తలు అదానీ, అంబానీలకు కొమ్ముకాసే విధంగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని దుయ్యబట్టారు. రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ బడ్జెట్‌లో రాష్ట్రానికి మొండి చేయి చూపించారని అన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ బడ్జెట్ ప్రసంగంలో ఏపీ ప్రస్తావన లేకపోవడం విచారకరమని పేర్కొన్నారు.

## రైతాంగానికి ప్రాధాన్యం లేదు: ఏపీ కౌలు రైతు సంఘం

గవర్నర్‌పేట, ఫిబ్రవరి 1: కేంద్ర బడ్జెట్‌లో రైతాంగానికి ప్రాధాన్యం ఇవ్వలేదని ఏపీ కౌలు రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వై.రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు ఆరోపించారు. కౌలు రైతుల ప్రస్తావన లేదని, వ్యవసాయ రంగానికి అదనపు కేటాయింపులు లేవని, గ్రామీణ అభివృద్ధికి కేటాయింపులు శూన్యమని అన్నారు.

## మధ్య తరగతి కొనుగోలు శక్తి పెరుగుతుంది: సీఐఐ

విశాఖపట్నం, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): కేంద్ర బడ్జెట్ రాబోయే ఐదేళ్లకు రోడ్‌మ్యాప్‌లా పనిచేస్తుందని, ఆదాయ పన్ను పరిమితి రూ.12లక్షలకు పెంచడం వల్ల వారి కొనుగోలు శక్తి భారీగా పెరుగుతుందని, దీంతో ఆర్థిక వ్యవస్థ ఊపందుకుంటుందని సీఐఐ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ వి.మురళీకృష్ణ అన్నారు. కాగా, కేంద్ర బడ్జెట్ దేశంలో విప్లవాత్మక మార్పులకు దోహదం చేస్తుందని సీఐఐ అభిప్రాయపడింది.

## అమరావతికి నిధులు కేటాయించాలి

విజయవాడ, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి ప్రత్యేక కేటాయింపులు లేకపోవడం బాధాకరమని.. అమరావతికి నిధులు కేటాయించాలని ఏపీ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ కోరింది. దేశంలో మొదటిసారిగా గ్రీన్‌ఫీల్డ్ సిటీ నిర్మాణం జరుగుతోందని, దీనికి బడ్జెట్‌లో నిధులు కేటాయించాల్సి ఉందని చాంబర్స్ ప్రెసిడెంట్ పొట్లూరి భాస్కరరావు తెలిపారు. స్టీల్‌ప్లాంట్‌కు నిధులు మరికొంత పెంచి ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు.

## ఆదాయ పన్ను పరిమితి పెంపు భేష్: ఏపీ ఎన్జీవో

ఆదాయ పన్ను పరిమితిని పెంచుతూ బడ్జెట్‌లో ప్రతిపాదన చేయటం పట్ల ఎన్జీవో సంఘం హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.విద్యాసాగర్ శనివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ గత ఎన్నో సంవత్సరాలుగా ఆదాయ పన్ను పరిమితి పెంపు గురించి ఉద్యోగులు, మధ్యతరగతి ప్రజలు ఎదురు చూస్తున్నారని తెలిపారు.

## పాడుపును ప్రోత్సహించని బడ్జెట్: ఎస్టీయూ

అమరావతి, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): కేంద్ర బడ్జెట్ పొదుపును ప్రోత్సహించే విధంగా లేదని రాష్ట్రోపాధ్యాయ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్.సాయి శ్రీనివాస్, ఎం.రఘునాథరెడ్డి పేర్కొన్నారు. కాగా, కేంద్ర బడ్జెట్‌లో విద్యకు ప్రాధాన్యత కనిపించలేదని, కేవలం 2.5శాతం నిధులు మాత్రమే విద్యకు కేటాయించడం సబబుగా లేదని ఏపీటీఎఫ్-1938 అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.హృదయరాజు, ఎస్.చిరంజీవి అభిప్రాయపడ్డారు. కాగా, ఆదాయపు పన్ను పరిమితి రూ.12 లక్షలకు పెంచడంతో మధ్యతరగతి ప్రజలు, ఉద్యోగ ఉపాధ్యాయులకు పెద్ద ఊరట లభించిందని ఏపీ ఉపాధ్యాయ సంఘం(ఆవస్) అధ్యక్షుడు ఎస్.బాలాజీ అన్నారు.

## పబ్‌లో పోలీసులపై కాల్పులు

- హైదరాబాద్‌లోని ప్రిజమ్‌లో ఘటన
- నిందితుడిపై ఏపీ, తెలంగాణల్లో.. 80కి పైగా దోపిడీ, చోరీ కేసులు
- అనకాపల్లిలో పోలీసు కస్టడీ నుంచి పరారీ

రాయదుర్గం, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): అరెస్టు చేసేందుకు వచ్చిన పోలీసులపై ఓ దొంగ కాల్పులు జరిపిన ఉదంతమిది. గచ్చిబౌలి ఠాణా పరిధిలోని ప్రిజమ్ పబ్‌లో జరిగిన ఈ ఘటనలో ఓ హెడ్‌కానిస్టేబుల్‌కు బుల్లెట్ గాయాలయ్యాయి. పోలీసుల కథనం ప్రకారం.. శనివారం సాయంత్రం 8 గంటల సమయంలో మోస్ట్ వాంటెడ్‌గా ఉన్న బత్తుల ప్రభాకర్ అనే దొంగకు సంబంధించిన సమాచారాన్ని అందుకున్న మాదాపూర్ సీసీఎస్ హెడ్‌కానిస్టేబుల్ వెంకట్రామిరెడ్డి, మరో ఇద్దరు కానిస్టేబుళ్లు ఫైనాన్షియల్ డిస్ట్రిక్ ప్రాంతానికి వెళ్లారు. వీరిని చూసిన ప్రభాకర్ తప్పించుకునే క్రమంలో ప్రిజమ్ పబ్‌లోకి దూరాడు. పోలీసులు అతణ్ని వెంబడించగా.. ప్రభాకర్ పబ్‌లో దేశవాళీ పిస్టల్‌తో పోలీసులపై రెండు రౌండ్ల కాల్పులు జరిపారు. ఈ ఘటనలో వెంకట్రామిరెడ్డి తొడలోకి తూటా దూసుకెళ్లింది. ఇద్దరు పబ్ బౌన్సర్లకు గాయాలయ్యాయి. ఇద్దరు కానిస్టేబుళ్ల వెంటనే ప్రభాకర్‌ను పట్టుకుని, అతని చేతుల్లోని తుపాకీని లాక్కొన్నారు. ఆ పిస్టల్‌లో 23 తూటాలున్నాయని.. దుండగుడిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. ప్రభాకర్ జాకెట్‌లో మరో తుపాకీ లభించినట్లు చెప్పారు. తూటా గాయాలైన వెంకట్రామిరెడ్డిని చికిత్స నిమిత్తం ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. కాగా.. బత్తుల ప్రభాకర్‌పై తెలుగు రాష్ట్రాల్లో 80 దోపిడీ, ఇంటి దొంగతనాల కేసులున్నట్లు సైబరాబాద్ సీపీ అవినాశ్ మొహంతి వెల్లడించారు. ఇంజనీరింగ్ కళాశాలలు ఎక్కువగా ఉండే ప్రాంతాలను అతను లక్ష్యంగా చేసుకుంటాడన్నారు. అడ్మిషన్లు, పరీక్షలు.. ఇలా ఏడాదంతా నగదు లావాదేవీలు జరుగుతాయనే కారణంతో అతను ఆ ప్రాంతాలను టార్గెట్‌గా చేసుకుంటాడని వివరించారు. ఇటీవల మొయినాబాద్ ఠాణా పరిధిలో జరిగిన చోరీ కేసులో అతని వేలిముద్రలు దొరికాయని, ఆ డేటాతో సీసీకెమెరాలను జల్లెడ పట్టి, రెండేళ్లుగా అతను తప్పించుకు తిరుగుతున్న ప్రభాకర్ వివరాలను రాబట్టామన్నారు. "ప్రభాకర్ తెలివిగా సీసీకెమెరాలకు చిక్కకుండా మాస్కులను ధరిస్తాడు. చోరీ సొత్తును జల్సాలకు కేటాయిస్తాడు. ఈ క్రమంలో ప్రిజమ్ పబ్‌కు తరచూ వస్తుంటాడనే సమాచారం మాదాపూర్ సీసీఎస్ పోలీసులకు అందింది" అని వివరించారు.

**వైజాగ్ పోలీసు కస్టడీ నుంచి పరారీ:** ప్రభాకర్ 2022లో ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ జిల్లా పోలీసుల కస్టడీ నుంచి తప్పించుకున్నాడు. అనకాపల్లి కోర్టు నుంచి వైజాగ్ కేంద్ర కారాగారానికి తరలిస్తుండగా.. ఎస్కార్టు పోలీసుల కళ్లుగప్పి పారిపోయాడు. ఈ ఘటనపై ఓ కేసు ఉన్నట్లు సైబరాబాద్ పోలీసులు వివరించారు.

# రాష్ట్రానికి కేంద్రం దన్ను

## రాజధానికి ఈ ఏడాదే 15 వేల కోట్లు

- రానున్న కాలంలో మరింతగా సాయం
- 2025-26 బడ్జెట్‌లో విశాఖ ఉక్కుకు రూ.3,295 కోట్లు
- పోలవరానికి 5,936 కోట్లు కేటాయింపు

న్యూఢిల్లీ/అమరావతి, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర విభజన హామీలకు సంబంధించి కేంద్రం తాజా బడ్జెట్‌లో మాట నిలబెట్టుకుంది. రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణాలకు కేటాయింపులు చేసింది. విశాఖ ఉక్కుకి కూడా నిధులు సమకూర్చింది. రాష్ట్ర విభజన చట్టంలో ఉన్న అన్ని హామీలను నెరవేర్చేందుకు, పోలవరాన్ని పూర్తి చేసేందుకు కట్టుబడి ఉన్నామని ప్రకటించింది. పోలవరం ప్రాజెక్టుకు రూ.5,936 కోట్లు కేటాయించింది. అమరావతికి వివిధ ఏజెన్సీల ద్వారా ప్రత్యేక ఆర్థిక సాయం అందిస్తామని.. ఈ ఆర్థిక సంవత్సరంలోనే రూ.15 వేల కోట్లు సమకూరుస్తామని వెల్లడించింది. రానున్న సంవత్సరాల్లో రాజధానికి మరిన్ని నిధులు సమకూరుస్తామంది. విదేశీ సాయం కోసం ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకులను సంప్రదించామని, ఈ రెండు సంస్థలతో లీగల్ ఒప్పందాలపై డిసెంబరు 20, 26 తేదీల్లో సంతకాలు కూడా జరిగాయని వివరించింది. సవరించిన అంచనాల ప్రకారం.. పోలవరం తొలి దశ పూర్తవడానికి రూ.30,436.95 కోట్ల వ్యయమవుతుందని.. ఇందులో ఇప్పటికే రీయింబర్స్ చేసిన మొత్తం పోగా.. మరో రూ.12,157.36 కోట్లు ఇవ్వాల్సి ఉందని తెలిపింది. దీనిలో ఈ ఏడాది రూ.5,936 కోట్లు కేటాయించింది. పోలవరం తొలి దశలో 41.15 మీటర్ల కాంటూరులో ప్రధాన డ్యాం పనులు, కాలువల నిర్మాణానికి నిధులు కేటాయించి కొత్త ఆయకట్టు అభివృద్ధికి, ప్రస్తుత ఆయకట్టు స్థిరీకరణకు వీలు కల్పించాలని నిర్ణయించినట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారానికి ఇటీవలే కేంద్రం రూ.11,921 కోట్ల ప్యాకేజీ ప్రకటించింది. దీనిలో భాగంగా ఈ ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో ఈక్విటీ వాటా మూలధనం కింద రూ.3,295 కోట్లు కేటాయించింది(ఇందులో బడ్జెటరీ మద్దతు రూ.2,955 కోట్లు, అంతర్గత అదనపు బడ్జెటరీ రూ.300 కోట్లు). 2024-25లో ఈ కర్మాగారానికి రూ.8,622 కోట్లు కేటాయించారు. విభజన హామీల్లో 2024నాటికి ఎన్ని నెరవేర్చారో కూడా బడ్జెట్ పత్రాల్లో వివరించారు.

### 35,491 కోట్ల ప్రత్యేక గ్రాంటు

2024 డిసెంబరు 24 నాటికి రాష్ట్రానికి రూ.3,950.31 కోట్ల మేరకు మూలధన వ్యయాన్ని ఆమోదించామని కేంద్రం తెలిపింది. ప్రత్యేక సాయం కింద రూ.3,685.31 కోట్లు విడుదల చేసినట్లు వెల్లడించింది. 2015 జూన్ నుంచి గత డిసెంబరు వరకూ విభజన చట్టం కింద రాష్ట్రానికి రూ.35,491.57 కోట్ల ప్రత్యేక గ్రాంటు మంజూరు చేశామంది.

- పూర్వోదయ ప్రాజెక్టు క్రింద విజన్ పత్రాలను రూపొందించాలని ఏపీ, ఒడిశా, బిహార్ రాష్ట్రాలను కోరినట్లు కేంద్రం తెలిపింది. స్థూల ప్రణాళికలకు అడ్వైజరీ కమిటీని ఏర్పాటు చేశామని పేర్కొంది.
- విభజన చట్టంలో భాగంగా రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్రలోని వెనుకబడిన ప్రాంతాలకు ఇప్పటికే రూ.1,750 కోట్లు విడుదల చేయగా మరో రూ.350 కోట్లు ఇవ్వాల్సి ఉందని.. యూనిల కోసం ఎదురు చూస్తున్నట్లు కేంద్రం పేర్కొంది.
- రాష్ట్రంలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్(ఎన్ఐడీ), సెంట్రల్ యూనివర్సిటీ, గిరిజన వర్సిటీకి నిధులు కేటాయించారు. ప్రధాన మంత్రి స్వాస్థ్య సురక్షా యోజన కింద మంగళగిరి ఎయిమ్స్‌కు కూడా నిధులు మంజూరు చేశారు.

### పన్నుల్లో వాటా రూ.57,566.31 కోట్లు

2025-26లో ఏపీకి మొత్తం పన్నుల్లో 4.067 శాతం.. అంటే రూ.57,566.31 కోట్లు లభిస్తుందని కేంద్ర బడ్జెట్ పత్రాల్లో పేర్కొన్నారు. ఇందులో కార్పొరేషన్ టాక్స్ రూపంలో రూ.16,074.48 కోట్లు, ఆదాయ పన్ను రూపంలో రూ.21,448.05 కోట్లు, కేంద్ర జీఎస్టీ 16,759.03 కోట్లు, కస్టమ్స్ సుంకం రూ.2,649.66 కోట్లు, ఎక్సైజ్ సుంకం రూపంలో రూ.550.47 కోట్లు, సర్వీస్ ట్యాక్స్ రూ.1.66 కోట్లు లభిస్తాయని తెలిపారు.

## కేసీసీ రుణ పరిమితి పెంపుతో రైతులకు మేలు

- రాష్ట్రంలో లక్షలాది మందికి కిసాన్ కార్డులు
- కాటన్, విత్తన మిషన్లతో పత్తి రైతులకు నాణ్యమైన వంగడాలు, గిట్టుబాటు ధరలు

అమరావతి, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): కిసాన్ క్రెడిట్ కార్డు(కేసీసీ)పై రుణ పరిమితిని రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచుతూ కేంద్రం తాజా బడ్జెట్‌లో ప్రకటన చేయడంపై రైతుల్లో హర్షం వ్యక్తమౌతోంది. వ్యవసాయ, ఉద్యాన రైతులు, కౌలు సాగుదారులు, పశుపోషకులు, ఆక్వా రైతులు పెట్టుబడుల కోసం తీసుకునే రుణాల పరిమితి పెరగనున్నది. కేసీసీపై తీసుకునే రుణంపై రైతులు కేవలం 4 శాతం వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది. వాస్తవానికి 7 శాతం వడ్డీ పడనుండగా, అందులో కేంద్రం 3 శాతం రాయితీ ఇవ్వనున్నది. పైగా కేసీసీపై రుణానికి ఐదేళ్ల కాలపరిమితి ఉంటుంది. దేశంలోని ఏ బ్యాంకులోనైనా ఈ రుణం తీసుకోవచ్చు. ఇందులో రూ.2 లక్షల లోపు రుణానికి ఎలాంటి హామీ అవసరం ఉండదు. ఏపీలో లక్షలాది మందికి కిసాన్ క్రెడిట్ కార్డులున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్రం నిర్ణయంతో రైతులకు మేలు జరగనున్నది. మరోవైపు కేంద్రం 2025-26 బడ్జెట్‌లో కాటన్ మిషన్, జాతీయ విత్తన మిషన్‌ను ప్రతిపాదించింది. ఇవి ఏర్పాటైతే పత్తి అధికంగా పండించే ఏపీ రైతులకు నాణ్యమైన వంగడాలు లభ్యం కావడంతో పాటు పత్తికి గిట్టుబాటు ధరలు లభించే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## షర్మిలతో సాయిరెడ్డి భేటీ!

- హైదరాబాద్‌లో మూడు గంటలపాటు సమావేశం

అమరావతి/హైదరాబాద్, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): ఇటీవలే రాజ్యసభకు, వైసీపీకి, రాజకీయాలకు గుడ్‌బై చెప్పిన విజయసాయిరెడ్డి... రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు, జగన్ సోదరి షర్మిలతో భేటీ అయినట్లు తెలిసింది. 2 రోజులకిందట హైదరాబాద్ లోటస్‌పాండ్‌లో దాదాపు 3 గంటలపాటు షర్మిలతో చర్చలు జరిపినట్లు విశ్వసనీయ సమాచారం. షర్మిల-జగన్ మధ్య నెలకొన్న ఆస్తుల వివాదంలో సాయిరెడ్డి గతంలో జగన్ వైపే నిలిచారు. దీంతో అప్పట్లో ఆయనపై షర్మిల తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వైఎస్ విజయలక్ష్మి కూడా సాయిరెడ్డి నిజాలు చెప్పాలంటూ పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఇటీవల వైసీపీకి సాయిరెడ్డి రాజీనామా చేసిన అనంతరం షర్మిల ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. "జగన్‌కు విజయ సాయిరెడ్డి అత్యంత సన్నిహితుడు. జగన్ ఏం చెబితే అది చేయడం, ఎవరిని తిట్టమంటే వారిని తిట్టడం ఆయన పని. రాజకీయంగానే కాకుండా వ్యక్తిగతంగానూ నా బిడ్డల విషయంలో అబద్ధాలు చెప్పిన వ్యక్తి ఆయన. జగన్ ఆదేశిస్తేనే ఆయన ఇలా చేశారు అలాంటి వ్యక్తి వైసీపీకి రాజీనామా చేశాడంటే చిన్న విషయం కాదు" అని షర్మిల పేర్కొన్నారు. అలాంటిది... ఇప్పుడు సాయిరెడ్డే షర్మిలతో సమావేశం కావడం విశేషం. ఈ భేటీ జ